జగనన్న చొరవతోనే తిరుపతి సర్వతోముఖాభివృద్ధి సాధిస్తోందని భూమన అన్నారు. తిరుపతిలో సార్వత్రిక ఎన్నికల్లో 80వేలమంది వైసిపికి ఓట్లేస్తే నేడు 2.10లక్షలమంది ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్ వంటి దుష్టశక్తుల వల్ల ప్రజ లకు ఒరిగేదేమీ లేదన్నారు. అర్హత ఉంటేనే నా బిడ్డకు ఓటేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని కరు ణాకర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.వెంకటేశ్వరస్వామి పాదాలచెంత సామాజిక బస్సు యాత్రను వైసిపి జైత్రయాత్రలా మలి చిన విజయ సాయిరెడ్డి అంటూ కరుణాకర్‌రెడ్డి కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి శ్రేణులు పాల్గొన్నారు.

**CSB Bank** Trusted Heritage Smart Future

**PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS**

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal https://gold.samil.in on 6th November2023 at 10.30 AM. The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No of Acc. | Bal Outstanding as on 26-10-2023 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 1 | VISAKHAPATNAM | ALIGI RAJU | 7588902 | 1 | 53109.06 | 11.5 |
| 2 | VISAKHAPATNAM | ALLA SATISH KUMAR | 7575231 | 1 | 2308629.88 | 508.9 |
| 3 | VISAKHAPATNAM | ALLA SRI KRISHNA VASTAV | 7578282 | 1 | 589195.6 | 128 |
| 4 | VISAKHAPATNAM | APPURUBUKTA PADMAVATHI | 7647535 | 1 | 112397.84 | 24.2 |
| 5 | VISAKHAPATNAM | BALAGA NARESH | 7644661 | 3 | 258601.33 | 56.89 |
| 6 | VISAKHAPATNAM | BHIMARASETTI UPENDRA | 7320517 | 2 | 316070.89 | 69.5 |
| 7 | VISAKHAPATNAM | BONDA DEVI | 3470172 | 1 | 293899.93 | 63.8 |
| 8 | VISAKHAPATNAM | BOORA KRISHNA | 7673728 | 1 | 635651.1 | 137 |
| 9 | VISAKHAPATNAM | BORA JYOTHI | 7414735 | 2 | 392469.42 | 91.5 |
| 10 | VISAKHAPATNAM | DODDI LAKSHMI ANUSHA | 4134785 | 1 | 1298728.46 | 281 |
| 11 | VISAKHAPATNAM | GUDIVADA ANIL KUMAR | 7675242 | 1 | 213355.04 | 46 |
| 12 | VISAKHAPATNAM | GUMMULURI SIVARAMA KRISHNA | 7645686 | 1 | 122619.5 | 27 |
| 13 | VISAKHAPATNAM | GUNTU RAMESH | 7625119 | 1 | 177901.5 | 39 |
| 14 | VISAKHAPATNAM | KELLA KRISHNA | 7384191 | 12 | 1056552.5 | 245.2 |
| 15 | VISAKHAPATNAM | KONA GOWRINAIDU | 7697715 | 1 | 662107 | 175 |
| 16 | VISAKHAPATNAM | KUNDRAPU SWARNA LATHA | 7469488 | 1 | 176799.8 | 38.3 |
| 17 | VISAKHAPATNAM | KUTIKUPPALA RAMANA MURTHY | 7668910 | 1 | 273687.77 | 59.5 |
| 18 | VISAKHAPATNAM | MADETI KUMAR KANNA | 4234816 | 5 | 2189800.34 | 476.3 |
| 19 | VISAKHAPATNAM | MADU SESI REKHA | 4161201 | 1 | 925703.68 | 201 |
| 20 | VISAKHAPATNAM | MANNEPURI RAMAKRISHNA | 7574307 | 6 | 1627539.94 | 371.5 |
| 21 | VISAKHAPATNAM | MARADANA KIRAN | 7588318 | 4 | 565063.5 | 122.7 |
| 22 | VISAKHAPATNAM | MARADAPUDI BHASKAR RAJU | 7676389 | 1 | 662728.93 | 143 |
| 23 | VISAKHAPATNAM | MAROJU VENKATA RAMANA | 7548886 | 5 | 671543.25 | 145.1 |
| 24 | VISAKHAPATNAM | PEDDOJU KRUPANAND BABU | 7216351 | 2 | 29637.7 | 8.4 |
| 25 | VISAKHAPATNAM | PENKEY ANIL KUMAR | 7398994 | 2 | 962147.06 | 208.1 |
| 26 | VISAKHAPATNAM | PUKKALLA NARESH KUMAR | 4037013 | 2 | 348590.78 | 77 |
| 27 | VISAKHAPATNAM | PUPPALA PADMAVATHI | 7620202 | 1 | 850685.32 | 183 |
| 28 | VISAKHAPATNAM | RAVINDRA BASA | 7516411 | 1 | 117239.18 | 36 |
| 29 | VISAKHAPATNAM | REDDY KRISHNAVENI | 7582916 | 2 | 1492737.71 | 323.1 |
| 30 | VISAKHAPATNAM | RIKKA GITHA | 4185268 | 3 | 134891.61 | 29.6 |
| 31 | VISAKHAPATNAM | SADI JYOTHI | 7387720 | 1 | 142604.69 | 30.8 |
| 32 | VISAKHAPATNAM | SESETTI SATYA RAVI KUMAR | 4200800 | 1 | 55617.55 | 13 |
| 33 | VISAKHAPATNAM | SRIDHARALA SEETHA MAHALAXMI | 4176019 | 1 | 103539.55 | 27 |
| 34 | VISAKHAPATNAM | THADIPALLI ANITHA | 7673059 | 1 | 532662.28 | 114.9 |
| 35 | VISAKHAPATNAM | UMA MAHESWARA RAO MUDADLA | 7439254 | 2 | 554895.88 | 123 |
| 36 | VISAKHAPATNAM | UMMIDI MAHESH | 7460798 | 3 | 893205.6 | 191.7 |
| 37 | VISAKHAPATNAM | VANKAYALA NAGESH | 7668041 | 4 | 733666.84 | 156.9 |
| 38 | VISAKHAPATNAM | VANUMU ARJUNA | 3989010 | 1 | 21109.32 | 6 |
| 39 | VISAKHAPATNAM | YENUGUPALLI RAJA SEKHAR | 7266973 | 1 | 662472.12 | 143 |
| 40 | NARSIPATNAM | BEEJA JAGANNADAM | 4581648 | 1 | 22319 | 5 |
| 41 | NARSIPATNAM | GANISETTI RAVI KUMAR | 7675929 | 1 | 214279.14 | 46.2 |
| 42 | NARSIPATNAM | JALLURI RAMYA | 4580864 | 2 | 65651.44 | 14.6 |
| 43 | NARSIPATNAM | LAVUDU SIVAPRASAD | 7462694 | 2 | 386067.28 | 83.3 |
| 44 | NARSIPATNAM | NANDIPALLI VENKATA RAMANA | 7671086 | 3 | 1064282.45 | 229.1 |
| 45 | NARSIPATNAM | TADAPATLA KANTHAMANI TADAPATLA | 7406432 | 1 | 440769.29 | 94.9 |
| 46 | NARSIPATNAM | YELLETI SATHIBABU | 7663897 | 2 | 265310.06 | 58.1 |
| 47 | ANAKAPALLE | DODDI JEEVAN | 4593987 | 1 | 179475.93 | 38.7 |
| 48 | ANAKAPALLE | KAKARA VIJAYKUMAR | 4334157 | 1 | 121101.93 | 25.9 |
| 49 | ANAKAPALLE | KARRI SAI KISHOR | 4494890 | 1 | 86924.33 | 18.7 |
| 50 | ANAKAPALLE | KONA NOOKA PARADESHI RAO | 4594040 | 1 | 118574.98 | 25.6 |
| 51 | ANAKAPALLE | PENTIBOYINA JYOTHI SANTOSH | 4591647 | 1 | 77775.02 | 16.7 |
| 52 | GAJUWAKA | BOBBARI LOKESH | 7381297 | 2 | 104320.27 | 22.5 |
| 53 | GAJUWAKA | CHILLA SARITA | 7534987 | 1 | 9030.62 | 2.1 |
| 54 | GAJUWAKA | DWARAPUREDDI VIGNESHWARA RAO | 7566418 | 2 | 299594.33 | 67.4 |
| 55 | GAJUWAKA | GARIKINA NOOKA RAJU | 7661126 | 1 | 44401.05 | 9.6 |
| 56 | GAJUWAKA | GOLAGANI BHAGYA LAKSHMI | 7668564 | 4 | 608412.83 | 134.7 |
| 57 | GAJUWAKA | GONDESI APPALA REDDY | 7668162 | 3 | 496343.69 | 111.5 |
| 58 | GAJUWAKA | GONNA YERUKU NAIDU | 4320616 | 4 | 575351.63 | 121.8 |
| 59 | GAJUWAKA | GUNTI DHANRAJ | 7589969 | 2 | 317785.41 | 69.2 |
| 60 | GAJUWAKA | KONA RAVI | 7674434 | 1 | 223611.88 | 48.4 |
| 61 | GAJUWAKA | KORUKONDA NARASIMHA MURTHY | 7674151 | 1 | 87041.78 | 19 |
| 62 | GAJUWAKA | NAMMI MAHESH | 7515640 | 1 | 503416.35 | 108.8 |
| 63 | GAJUWAKA | PEDDIREDLA SUMAN KUMAR | 7636531 | 2 | 173356.38 | 36.8 |
| 64 | GAJUWAKA | POLISETTI PRASAD | 7675917 | 1 | 51689.11 | 11.4 |
| 65 | GAJUWAKA | RAJIYA BEGAM | 7658094 | 1 | 439473.39 | 97.22 |
| 66 | GAJUWAKA | RAJUBABU KONA KONA | 7397836 | 2 | 124896.96 | 27.5 |
| 67 | GAJUWAKA | RAYI VENKATARAMANA | 7579983 | 1 | 204658.45 | 44.2 |
| 68 | GAJUWAKA | TIPPALA REDDY | 7627274 | 1 | 110177.69 | 24 |
| 69 | CHODAVARAM | BAGGU SYAMALA | 4593467 | 1 | 110733.45 | 24.08 |
| 70 | CHODAVARAM | BUDDHA JYOTHI KIRAN | 4594761 | 1 | 152081.59 | 32.77 |
| 71 | CHODAVARAM | C S SAIRAJ KONETI | 7521066 | 4 | 511748.66 | 113.46 |
| 72 | CHODAVARAM | GURAJAPU VENKATESH | 4594740 | 1 | 129442.66 | 29.51 |
| 73 | CHODAVARAM | KANDIPILLI THRINADH | 7468823 | 2 | 368427.64 | 79.12 |
| 74 | CHODAVARAM | MANEPALLI UMASANKARA RAO | 4364786 | 2 | 150710.36 | 33.28 |
| 75 | CHODAVARAM | NAMBARU RAMU | 4590788 | 2 | 273867.3 | 59.71 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal https://gold.samil.in

Authorised Officer
CSB Bank

VISHAKHAPATNAM 28 October 2023

# విద్యాప్రమాణాలు పెంపునకు టిటిడి విద్యాకానుక కిట్




**తిరుమల,అక్టోబర్ 27ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రసిద్ధ ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నడుస్తున్న పాఠశాలల్లో విద్యార్థులు మరింత ఉన్నతప్రమాణాలతో విద్యనభ్యసించేలా అవసరమైన విద్యాకానుకల కిట్‌లను పంపిణీచేయడం జరిగిందని టిటిడి జెఇఒ సదా భార్గవి తెలిపారు. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి సహాయసహకారాలతో టిటిడి విద్యాసంస్థలు ప్రగతి పథంలో నడుస్తున్నాయన్నారు. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న జగనన్న విద్యాకానుకను స్ఫూర్తిగా తీసుకుని టిటిడి అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న ఈ విద్యాకానుకల వారికి ఎంతగానో ఉపక రిస్తుందని తెలిపారు. శుక్రవారం తిరుపతిలోని కోదండరామ స్వామి ఆంగ్లమా ధ్యమ ఉన్నత పాఠశాలలోవిద్యాకానుకలోగోను ఆవిష్కరించారు.2,327 మంది విద్యార్థులకు యూనిఫారమ్, నోటుపుస్తకాలు, బెల్టు,షూస్ ఉన్నాయని తెలిపారు.వచ్చే విద్యా సంవ త్సరం నుండి జూన్‌నెలలోనే ఈ విద్యాకానుకను విద్యా ర్థులకు అందజేస్తామని జెఇఒ సదాభార్గవి తెలిపారు . టిటిడి పాఠశాలల్లో మరింత విద్యాప్రమాణాలు పెం చేందుకు ‘పేరెంట్స్ టీచర్స్’ సమావేశాలు నిర్వహించాలని ప్రదానోపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిటిడి డిఇఒ డాక్టర్ ఎం. భాస్కర్‌రెడ్డి, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సామాన్యప్రజలకు చేరువగా ఆయుర్వేద వైద్యం

## రుమాశాప్ పెయిన్‌బామ్ విడుదల



**తిరుమల,అక్టోబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** భారతీయ ఆయుర్వేదాన్ని క్షేత్రస్థాయికి తీసుకెళ్ళి ,సామాన్యప్రజలకు చేరువచేసేందుకు భారత ప్రభుత్వం ఆయుష్‌మంత్రిత్వశాఖ తిరుమల తిరుపతి దేవస్థానానికి సహకారం అందించిందని టిటిడి జెఇఒ సదాభార్గవి తెలిపారు. శ్రీవేంకటేశ్వరస్వామి కొలువై ఉన్న శేషాచలం కొండల్లో అపూర్వమైన ఔషధ గుణాలున్న వనమూలికలు ఉన్నాయన్నారు. శ్రీవారి ఆశీస్సులతో ఆధ్యాత్మిక నగరమైన తిరుపతి నుండి ఆయుర్వేదం విస్తృతంగా వ్యాప్తిచెందాలని ఆమె ఆకాంక్షించారు. తిరుపతిలోని కచ్చపి ఆడిటోరియంలో శుక్ర వారం భారత ప్రభుత్వ ఆయుష్ మంత్రిత్వశాఖ, టిటిడికి చెందిన ఎస్వీ ఆయుర్వేద కళాశాల సంయుక్తంగా న్యూఢిల్లీకి చెందిన అఖిల భారత ఆయుర్వేద మహాసమ్మేళనం -2023 నిర్వహించింది. మూడురోజుల ఆయుర్వేద పర్వం కార్యక్రమం ప్రారంభమైంది. ముఖ్యఅతిధిగా జెఇఒ సదాభార్గవి మాట్లాడుతూ టిటిడి ఆధ్వర్యంలోని శ్రీనివాస ఆయుర్వేద ఫార్మశీలో 30 ఔషధాలను సొంతంగా తయా రుచేస్తున్నట్లు చెప్పారు. మరిన్ని ఔషధాలకు లైసెన్స్‌లు పొందేందుకు ఆయుష్‌శాఖకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. తిరుపతిలోని ఎస్వీ ఆయుర్వేద ఆస్పత్రిలో పంచకర్మ చికిత్సకు విశేష ఆదరణ లభిస్తోందన్నారు.

**రుమాశాప్ పెయిన్‌బామ్ ఆవిష్కరణ:** తిరుపతి జిల్లా చంద్రగిరి సమీపంలోని నరసింగాపురంలోని శ్రీనివాస ఆయుర్వేద ఫార్మశీలో రుమాశాప్ పేరుతో టిటిడి సొంతంగా తయారుచేసిన పెయిన్ బామ్‌ను ఈ సందర్భంగా జెఇఒ సదాభార్గవి ఆవిష్కరించారు. టిటిడి ఆయుర్వేద కళాశాల అలూమినీ అసోసియేషన్ లోగోను జెఇఒ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్‌మంత్రి త్వశాఖ సంయుక్త కార్యదర్శి బిశ్వజిత్ కుమార్‌సింగ్, రాష్ట్రీయ ఆయుర్వేద విద్యాపీఠం అధ్యక్షుడు డాక్టర్ దేవేం దర్‌త్రిగుణ, ఆయుష్‌సలహాదారుడు డాక్టర్ మనోజ్‌నేసరి, ఎన్‌సిఐఎస్‌ఎం ఛైర్మన్ డాక్టర్ జయంత్ డియోపూజారి, ఎస్వీఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రేణుదీక్షిత్, అధ్యాపకులు పాల్గొన్నారు.

వార్త

శరీరం, మనస్సు, ఆత్మల కూడికయే మానవత్వం.

-సత్యసాయి బాబా

# అవినీతిరహిత సమాజం సాధ్యమేనా?

ఒర్లిఒర్లి వారుపోతారు వండుకతిని మనం పోదాం అన్నట్లుగా ఉంది అవినీతిపరులైన అధికారుల వ్యవహారశైలి. ఒక పక్క అవినీతి అధికారులను వలపన్ని పట్టుకుంటున్నారు. ఆదాయానికి మించిన అక్రమ ఆస్తులపై దాడులు చేసి సీజ్ చేస్తున్నారు. జైళ్లకు పంపుతున్నారు. ఆ మధ్య తెలంగాణలో కోటి రూపాయల లంచం తీసుకుంటూ ఒక ప్రభుత్వఉద్యోగి పట్టుబడి ఆ తర్వాత జైలులోనే ఆత్మహత్య చేసుకున్నాడు. అయినా మరొకపక్క జంకుబొంకు లేకుండా కొందరు అధికారుల అవినీతి నిరాటంకంగా కొనసాగుతున్నది. గత రెండు, మూడు నెలలుగా తెలుగురాష్ట్రాల్లో ఏదోఒకచోట పట్టుబడుతూనే ఉన్నారు. ఈ దాడులు కానీ, కేసులు కానీ అవినీతిని ఆపలేకపోతున్నాయి. అంతకంతకు విస్తరిస్తూనే ఉన్నది. అవినీతికి పాల్పడేవారిసంఖ్య దేశవ్యాప్తంగా చూస్తే కోట్ల సంఖ్యలో ఉండొచ్చు. అవినీతి నిర్మూలనకు దశాబ్దాల తరబడి ప్రయత్నాలు చేస్తున్నామని నేతలు చెప్పుకుంటున్నా అది అంతకంతకు పెరుగుతున్నదే తప్పతగ్గడం లేదు. అవినీతికి పాల్పడినట్లు రుజువైతే ఎంతటివారినైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదు. మంత్రులు కూడా ఇందుకు మినహాయింపుకాదని తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఏనాటి నుంచో హెచ్చరిస్తూనే ఉన్నారు. దశాబ్దాలుగా కొనసాగుతున్న భారీ అవినీతి దేశానికి పెను సవాలు విసురుతున్నదని, చెదలపురుగులా పట్టిపీడిస్తున్నదని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ మొన్న ఆ మధ్య తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ విజిలెన్స్ యాంటికరప్షన్' సదస్సును ఉద్దేశించి ప్రసంగిస్తూ వారసత్వంగా మారిన కుంభకోణాలు, కొన్ని రాష్ట్రాల రాజకీయాల సంస్కృతిలో అంతర్భాగమైపోయాయని, అక్రమాలకు పాల్పడినవారికి సరైన శిక్షలు పడకపోతే వచ్చేతరం మరింతగా రెచ్చిపోతుందని ఆ సందర్భంగా ఆయన హెచ్చరించారు. అలాగే నల్లధనం కూడబెట్టే వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోయినా చిన్నచిన్న శిక్షలతో సరిపెట్టినా చుట్టుపక్కల వారికి మరింత ధైర్యం ఇస్తుందన్నారు. అవినీతి కేసుల దర్యాప్తులో జరిగే జాప్యం అది ఆ ఒక్కకేసుకే పరిమితం కాదని, అది ఒక శృంఖలాన్ని తయారు చేస్తుందని, భవిష్యత్‌లో కుంభకోణాలకు పునాదిరాయి అవుతుందని అభిప్రాయపడ్డారు. అప్పుడే కాదు ఏ సందర్భంవచ్చినా అవినీతి ప్రస్తావన వచ్చినప్పుడు ప్రధానమంత్రి ఘాటుగా స్పందిస్తున్నారు. అవినీతి దేశాభివృద్ధికి తీవ్ర అవరోధంగా మారుతున్నదని హెచ్చరించారు. అవినీతి ప్రభావం దీర్ఘకాలంగా ఉంటుందని, అలాగే భవిష్యత్‌లో మన బిడ్డలే బలికావాల్సి వస్తుందని సోదాహరణగా వివరించారు. ప్రజాపనుల విభాగంలో ఒక ఇంజినీర్ నాసిరకం వంతెన నిర్మిస్తున్నా పట్టించుకోకుండా దొడ్డిదారి వద్దనుండి డబ్బులు తీసుకుంటే అతన్ని ఎవరూ పట్టుకోకపోతే ఆనందంగా రిటైర్డ్ అయిపోతాడు. ఒకరోజు ఆ వంతెన కూలిపోయి ప్రమాదంలో యుక్తవయసులో ఉన్న ఆయన కుమారుడే చిక్కుకొని ప్రాణాలు కోల్పోతే ఈ అవినీతికి ఎంతటి భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందో ఆ ఇంజినీర్‌కు అప్పుడు తెలిసి వస్తుందన్నారు. అందుకే అటువంటి పరిస్థితులను మార్చే బాధ్యత దేశపౌరులపై అందరిపై ఉందని ప్రధాని వివరించారు. ఆయన ఆవేదనలో, మాటల్లో ఎంతో అర్థం ఉంది. ఆయనేకాదు లాల్‌బహాదుర్‌శాస్త్రి, గుల్జారీలాల్‌నంద వంటి వారు తెలుగురాష్ట్రాలకు చెందిన దామోదరంసంజీవయ్య, వావిలాల గోపాలకృష్ణయ్య, జువ్వాడి చొక్కారావు వంటి ఎందరో నేతలు అవినీతికి ఆమడదూరంలో ఉంటూ దానిని నిర్మూలించేందుకు తమవంతు కృషి చేశారు. కానీ అవినీతి ముందు వారు ఓడిపోయారని చెప్పలేం కానీ విజయం సాధించలేకపోయారు. ఫలితంగా పొగమంచులా విస్తరించిపోయింది. అధినేతలు ఎంతగా అరచికేకలు పెడుతున్నారో అంతకురెట్టింపు స్థాయిలో అవినీతి పెరుగుతుందనడంలో సందేహం లేదు. గతంలో లేదనికాదు. కానీఇప్పుడు అది శృతిమించిపోతున్నది. దేనికైనా హద్దూ పద్దూ ఉండాలి. దారులుకొట్టి బతికే బందిపోటు దొంగలు సైతం దోపిడీ తర్వాత దోపిడీకి కొంత వ్యవధి ఇస్తారు. కానీ కొందరు అధికారులు ఆసమయం కూడా ఇవ్వడం లేదు. అవినీతి నిర్మూలనకు ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. వలపన్ని పట్టుకుంటున్నారు. ఆదాయానికి మించిన ఆస్తులను అక్రమార్కులపై దాడులు చేసి, కేసులు నమోదు చేస్తున్నారు. సంఖ్యాపరంగా కూడా తక్కువేమీ కాదు. ఇంతపెద్ద ఎత్తున దాడులు జరుగుతున్నా అవినీతి పరులుగా ప్రచారం అవుతున్నా వారిలో ఏమాత్రం భయభక్తులు లేకుండాపోతు న్నాయి. రాష్ట్రంలో ఎసిబి కానీ, కేంద్రస్థాయిలో సిబిఐ అధికారుల దాడులంటే ప్రస్తుతం అంతగా పట్టించుకోవడం లేదు. గతంలో అంతోఇంతో భయభక్తులుండేవి. పట్టుబడి అరెస్టు అయి జైలుకు వెళ్లితే సమాజంలో విలువ ఉండదని జంకుబిడియం ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితి మారిపోయింది. అవినీతిపరులకు వత్తాసుపలికే రాజకీయ నాయకులు లేకపోలేదు. కొందరు వీరికి రక్షకులుగా నిలబడుతున్నారు. వీగిపోతున్న కేసులను చూస్తే ఇందుకు బలం చేకూరుతున్నది. పట్టుబడిన కేసులు ఏమవుతున్నాయి? న్యాయస్థానాల్లో రుజువుకాక శిక్షల నుంచి తప్పించుకొని నిర్దోషులుగా ఎలా బయట పడుతున్నారు? అసలు ఈ కేసుల వెనుక ఏం జరుగుతున్నది? ఎన్ని కేసుల్లో శిక్షలు పడుతున్నాయి? తదితర విషయాలు పరిశీలిస్తే విస్తుపోయే సంగతులు వెలుగులోకి వస్తాయి. ప్రభుత్వ విభాగాలు కానీ, చట్టాలు కానీ ఏమీ చేయలేకపోతున్నాయనేది ఎన్నో సార్లు బయటపడింది. రాజకీయాలతో ముడిపడి ఉన్న అవినీతిని నిర్మూలించలేకపోతే పోయారు. కనీసం నిత్యం ప్రజలను వేధిస్తున్న అవినీతి విషయంలో అయినా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ప్రజల ముందు బాహాటంగా జరుగుతున్న అవినీతి నిర్మూలనకు అయినా తక్షణం నడుం కట్టాలి.

---

"మాట మానవత్వానికి ప్రతీక, నిశ్శబ్దత దైవత్వానికి సంకేతం."



థామస్ కార్లైల్

"మన అదృష్ట, దురదృష్టాలకు తరచు కారణమయ్యేది మన మాటలు."



సర్.డబ్ల్యు ర్యాలీ

---

# ప్రజావాక్కు

## ప్రాణాలు హరిస్తున్న పొగమంచు

ఉష్ణోగ్రతల్లో ఈవారం ప్రారంభం నుంచి మార్పు కనిపిస్తుంది. ఎండ తీవ్రత తగ్గి సాయంత్రం వేళల్లో చలిగాలులు, తెల్లవారు జామున పొగమంచు కురుస్తుంది. రాత్రివేళల్లో ఉష్ణోగ్రతలు తక్కువగా నమోదవుతున్నాయి. ఉదయం 7 గంటల వరకు పొగమంచు చట్టంగా అలముకుంటుంది. దీంతో రోడ్లపై ప్రయాణించే వాహన డ్రైవర్లకుఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముందున్నవాహనాలు, రోడ్డుమార్జిన్లు స్పష్టంగా కనిపించడం లేదు. జాతీయ రహదారులపై ప్రయాణం ఇబ్బందిగా మారుతుంది. డ్రైవర్లు వాహనాల హెడ్లైట్లు ఇష్టానుసారం మారుస్తుండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. పొగమంచు కారణంగా కర్ణాటకలో జరిగిన ప్రమాదంలో 13 మంది మృత్యువాత పడడం కలచివేస్తుంది. వీలైనంతవరకు పొగమంచులోప్రయాణం చేయరాదు. ఒకవేళ ప్రయాణించాల్సి వస్తే లోబీమ్ లైట్లు వాడుతూ ప్రయాణించాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## ఓట్ల అంచనాలు

నవంబర్ 30వ తేదీన జరిగే ఎన్నికలకు పోటీ చేసే అభ్యర్థులుప్రతినియోజకవర్గంలో, ప్రతిమండలంలో, ప్రతి గ్రామంలో, ప్రతి బూతులలో ఓట్లు తమ అభ్యర్థులకు రావడం కోసం ఎవరికివారుగా అంచనాలు వేసుకుంటున్నారు. ఆయా రాజకీయ పార్టీలు కులాలవారీగా, వర్గాలవారీగా ఓట్ల లెక్కింపు చేసుకుంటున్నారు. ప్రతి రాజకీయ పార్టీ ఆయా అనుబంధ సంఘాలు వారి సంఖ్యతోపాటుగా వారి కుటుంబాలు, బంధువులు రక్త సంబంధీకులు స్నేహితులు శ్రేయోభిలాషులు వారిగా లెక్కలు వేసుకుంటున్నారు. ఎవరికివారు అంచనాలు వేసుకోవడంతో అభ్యర్థులను అయోమయానికి గురిచేస్తుంది.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

## అమలుకాని పథకాలు వద్దు

శాసనసభ ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందుగానే రాజకీయ పార్టీలన్నీ గెలుపు కోసం అడ్డదారులు తొక్కడం ఆందోళన కలిగిస్తోంది. అధికార పార్టీకి చెక్‌పెట్టాలన్న ఉద్దేశ్యంతో ఇటీవల కాంగ్రెస్ పార్టీ పెన్షన్ డబ్బుల్ని నాలుగువేలకు పెంచుతాం అనగానే దివ్యాంగుల పెన్షన్ నాలుగువేల పదహారుకు పెంచుతున్నట్టు కెసిఆర్ ప్రకటించడం, ఆ వెంటనే అమలు చేయడం ఆశ్చర్యం కలిగించింది. తాజాగా దళితబంధు రూపాయలు పది లక్షల్ని కాంగ్రెస్ 12 అనగానే 15 లక్షలకు మేము రెడీ అన్నట్లుగా బిఆర్ఎస్ ఆలోచనలు గుప్పుమన్నాయి.

-పి. శ్రీనివాస్, జగిత్యాలజిల్లా

## విజ్ఞతతో ఓటువాక్కును వినియోగించుకోండి

ఇప్పటికే మనుగడ సాగిస్తున్న లేక రేపు ఎన్నికల్లో కొత్తగా కొలువుతీరబోతున్నకేంద్ర, రాష్ట్రాల్లో ఏపార్టీ ప్రభుత్వాలైనా పూర్తిగా ప్రజాసమస్యలపై దృష్టి పెట్టే నాయకులను ఎన్నుకోవాలని, కనీస ప్రజావసరాలకు తగినంత ప్రాధాన్యత కల్పించడం, ఆర్థిక భారంతోప్రజల నడ్డివిరుస్తున్న ధరలపై దృష్టిపెట్టడం, ప్రభుత్వ పరంగా ప్రజలపైపన్నుల భారం వేయకుండా ఆదాయం పెంచుకునే మార్గాన్ని ఎంచుకోవడం, కరెంటు మున్సిపల్ బిల్లులు లాంటివి నిత్యావసరవస్తువుల ధరలుఅదుపులో ఉంచి ప్రజలకు భారం కాకుండా చూడడం ప్రతిపార్టీ అజెండాలోనూ భాగం కావాలి. మేనిఫెస్టోను అమలుచేసే కార్యాచరణ కావాలి. ప్రభుత్వం ఏర్పడ్డ మరుసటి రోజు నుండే ప్రజలే అజెండాగా వారి తక్షణ అవసరాలు, దీర్ఘకాలిక ప్రయోజనాలు, తర్వాత తరాలకు సరిపడాఅభివృద్ధిప్రణాళికలు వేసివెంటనే బడ్జెట్‌లో కేటాయించి నిబద్ధతతోఅమలుచేయగలిగిన నాయకులకు ప్రాధాన్యమివ్వాలి.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

## రిజిస్ట్రేషన్ల విషయంలో బహుపరాక్!

నేటి సమాజంలో వృద్ధులను ఏ మార్చి, కళ్లుగప్పి, వారికి ఏవో కల్లబొల్లి కబుర్లు చెప్పి, నయానో, భయానో వారిపై ఒత్తిడి తెచ్చి ఒక కుటుంబంలో అందరికి సంక్రమించాల్సిన ఆస్తులను దొడ్డిదారిలో ఒక్కరే రిజిస్ట్రేషన్ చేసుకుంటున్న దారుణ, దగాకోరు చేసే పరిస్థితులు ప్రస్తుతం మన కళ్లముందు తరచుగా సాక్షాత్కరిస్తున్నాయి అనేమాట సత్యదూరంకాదు. ఒక్కొక్కసారి నయవంచన అనే వక్రబుద్ధి గల సొంత ఇంటి మనుషులలోని కొంత మంది తిన్నింటివాసాలు లెక్కబెట్టేవారు అందరికి చెందాల్సిన ఆస్తులను అక్రమ మార్గంలో చట్టవిరుద్ధంగా తమ కుటుంబ సభ్యులకు తెలియకుండా అత్యంత గోప్యంగా రిజిస్ట్రేషన్ చేసుకొని, తమ ఆధీనంలోకి తెచ్చుకొని మరీ ఆస్తులను అడ్డదారిలో తమ పేర రిజిస్ట్రేషన్ చేసుకుంటున్న సంఘటనలు కోకొల్లలుగా ప్రస్తుత సమాజంలో సంభవిస్తున్నాయి.

-బుగ్గన మధుసూదనరెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

## మాట తప్పడం మంచిదికాదు

తెలంగాణ ప్రజల కలను సాకారం చేసిన సోనియాగాంధీ దేవత అని ఆవిడకి కోటి దండాలు పెట్టినా తక్కువే అని టిఆర్ఎస్‌ని కాంగ్రెస్‌పార్టీలో విలీనం చేసి సోనియా గాంధీ రుణం తీర్చుకుంటానని విభజిత తెలంగాణ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి నేనుండనని, దళితుడిని ఆపదవిలో కూర్చుండబెడతానని, మాట్లాడిన కెసిఆర్ ఆ తరువాత తన మాటలను మరిచిపోయారు. రాష్ట్రం తనచేతుల్లోకి వచ్చాక సోనియాగాంధీ మొహం అయినా చూడలేదు.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

---

# ప్రజాస్వామ్యాన్ని ప్రశ్నార్థకం చేస్తున్న మేనిఫెస్టోలు

**మేనిఫెస్టో ప్రకటించడం అంటే తాము చేస్తున్న వాగ్దానాలు త్రికరణశుద్ధిగా నిబద్ధతతో నెరవేరుస్తామని కోట్లాది మంది ప్రజలకు తిరుగులేని హామీ ఇవ్వడం. అలా ప్రజల ముందు పెట్టిన ప్రమాణ పత్రంలోని అంశాలను పట్టించుకోకపోతే ఏమనుకోవాలి? ఎవరికి చెప్పుకోవాలి? అందుకే ఎన్నికల విధానంలో సమగ్ర మార్పులు తీసుకురావాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రజాస్వామ్యానికి ఎన్నికలు ఎంతో కీలకమైనవి. ఆ ఎన్నికల్లో ఏ పార్టీ అయినా తమ మేనిఫెస్టోలతోనే ఎన్నికల రణక్షేత్రంలో పోరాడుతాయి. అందుకే రాజకీయ పార్టీలకు మేనిఫెస్టోలు ఊపిరి. అలాంటి మేనిఫెస్టోల ద్వారా ఆచరణసాధ్యంకానీ హామీలు ప్రకటించి ఆ తర్వాత విస్మరించడమో లేక మాటమార్చి ప్రజల జీవితాలతో ఆటలాడుకోవడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే.**

దామెర్ల సాయిబాబ

ఆచరణయోగ్యమైనవే చెప్పాలి. చెప్పిన తర్వాత ఎంతటి కష్టాన్ని అయినా భరించి ఆచరించాలి. అంతేకానీ ముందూ వెనుక ఆలోచించకుండా తాత్కాలిక అవసరాలకోసమో, లేక ఆవేశంతోనో ప్రకటించడం, ఆ తర్వాత మాటమార్చడం, ప్రజాభిమానం ఉన్న నేతలకు ఏమాత్రం మంచిదికాదు. కీలకపదవుల్లో ఉన్న నేతలు అన్ని కోణాల్లో ఆలోచించి పెదవి విప్పాలి. వచ్చినవాడు సాక్షాత్తు మహావిష్ణువు అని అంతం చేయడానికే వచ్చాడని కుల గురువు శుక్రాచార్యులు ఎన్ని విధాలుగా చెప్పినా ఇచ్చిన మాట తప్పనని ప్రాణత్యాగానికే ఆనాడు బలిచక్రవర్తి సిద్ధపడ్డాడు. ఇలా పురాణ ఇతిహాసాల్లో ఎందరో మహానుభావులు ఇచ్చిన మాటకోసం సకల కష్టాలు అనుభవించి చివరకు ప్రాణత్యాగం చేయడానికి వెనుకాడలేదు. మారిన కాలమాన పరిస్థితుల్లో అలా ఉంటారని, ఉండాలని అనుకోవడం అత్యాశే అవుతుంది. ప్రజలకు ఆదర్శనీయంగా, అనుకరణీయగా ఉండాల్సిన నేతలు వ్యవహరిస్తున్నతీరు, చేస్తున్న వాగ్దానాలు, చివరకు పార్టీలు విడుదల చేస్తున్న మేనిఫెస్టోలు చూస్తుంటే ప్రజాస్వామ్యం ఎంత అపహాస్యం పాలవుతుందో అర్థమవుతుంది. ప్రస్తుతం జరుగుతున్న ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో ఓట్ల కోసం, సీట్ల కోసం అధికారం కోసం, పదవుల కోసం చేస్తున్న వాగ్దానాలు, మొక్కుతున్న ఆపద మొక్కులు చూస్తుంటే విస్మయం కలుగుతున్నది. ఈపార్టీ, ఆపార్టీ అని కాదు. అన్ని పార్టీల పరిస్థితి అలాగే ఉంది. మేనిఫెస్టోలో ప్రకటించిన వాగ్దానాలను నెరవేర్చగలరా? నెరవేర్చాలంటే ఎన్ని లక్షలకోట్లు అవుతుందో అంచనాలున్నాయా? ఉంటే ఆ డబ్బు ఎక్కడి నుండి వస్తుంది? ఎలా సేకరించగలుగుతారు? తదితర అంశాలు ఆలోచించారా? ఏమైనా ప్రణాళికలున్నాయా? అనే ప్రశ్నలకు జవాబులు దొరక్కపోవచ్చు .నిత్యం ప్రజలను ఎలా ఆకట్టుకోవాలనే లక్ష్యం తప్ప మరొకటి కన్పించడం లేదు. ఇక కొందరు నేతలు చేస్తున్న విన్యాసాల గూర్చిఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిదేమో. గతంలో ప్రచారం చేసిన నేతలు ఎంతో హుందాగా వ్యవహరించేవారు. తాము చేసిన కార్యక్రమాలు, అభివృద్ధి సంక్షేమ సేవలు, అలాగే భవిష్యత్తులో చేసే కార్యక్రమాలు ప్రజలకు వివరించి ఓట్లు అభ్యర్థించేవారు. ఆనాడు నేతలు కానీ, పార్టీలు కానీ మేనిఫెస్టోల్లో పేర్కొనే అంశాలు, వాగ్దానాలు వాస్తవానికి దగ్గరలో ఉండేవి. అంతేకాదు వారి వేషభాషల్లోనూ, వ్యవహారశైలిలోనూ ఎంతో హుందాతనం ఉండేది. విమర్శలు నిర్మాణాత్మకంగా ఉండేవి. వ్యక్తిగత దూషణలకు పాల్పడేవారు కాదు. చాలావరకు తాము చేసిన పనులు చేయబోయే పనులు గూర్చి వివరించి అధికారపార్టీ నేతలు ఓట్లు అభ్యర్థించేవారు. అధికారంలో ఉన్ననేతలు చేసిన పొరపాట్లను ఎత్తిచూపుతూ, విమర్శనాస్త్రాలు సంధిస్తూ, తాము అధికారంలోకి వస్తే తాము చేయబోయే కార్యక్రమాలను, పథకాలను వివరిస్తూ ఓట్లు వేయమని అభ్యర్థించేవారు. ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. శాసనసభ ఎన్నికలే కాదు. పార్లమెంటు ఎన్నికలయినా, పంచాయతీ ఎన్నికలయినా ఇదే తంతు జరుగుతున్నది. చిరుహోటళ్లలోకి వెళ్లి తామే తినుబండారాలు చేస్తున్నారు. కొందరు చీపురు పట్టుకొని ఊడుస్తున్నారు. ఇలాంటి విన్యాసాలు చేస్తూ ఫొటోలు దిగి ప్రచారానికి ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ విన్యాసాలతో ఆయా వర్గాలకు దగ్గరై ఓట్లు సంపాదించాలనే ఆలోచనతో ఈ కళలన్నీ ప్రదర్శిస్తున్నారని అందరికి తెలిసిందే. ఇక మేనిఫెస్టోలు ప్రహసనంగా మారిపోతున్నాయి. పోటీలుపడి వరాల జల్లులు కురిపిస్తున్నారు. ప్రజలు అడిగినవేకాదు ఎన్నో అడగనివి కూడా మేనిఫెస్టోలో పొందుపరుస్తున్నారు. పోనీ గత ఎన్నికల్లో మేనిఫెస్టోలో ప్రకటించిన అంశాలను ఐదేళ్లలో ఏ మేరకు పట్టించుకున్నారు? వాటిలో ఎంతమేరకు ఎన్ని అమలయ్యాయి? అమలు కాకపోతే ఎందుకు చేయలేకపోయారు? తదితర ప్రశ్నలకు జవాబుదొరకదు.

## ఒక్క మాట

పోటీలుపడి వరాల జల్లులు కురిపిస్తున్నారు. చిన్నాచితక పార్టీల సంగతి అలావుంచితే. ప్రధానపార్టీల నేతలు చేస్తున్న వాగ్దానాలు విస్మయాన్ని కలిగిస్తున్నాయి. ఈసారి తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికలు రసవత్తరంగా మారాయి. నిధులు వెదజల్లడంలోనే ఎవరికి ఎవరూ తీసిపోవడం లేదు. ఇంకా పార్టీలు పూర్తిగా తమ అభ్యర్థులను ప్రకటించలేదు. అభ్యర్థులపై కసరత్తు జరుగుతూనే ఉంది. మరొకపక్క అసమ్మతులను బుజ్జగించే కార్యక్రమం నిరాటంకంగా కొనసాగుతూనే ఉంది. కానీ ఎన్నికలవేడి గ్రామాలను చుట్టుముట్టింది. ఇప్పటికే ఓటర్లకు పంచాల్సిన మద్యం, డబ్బు ఆయా ప్రాంతాలకు చేర్చుకున్నట్లు సమాచారం. నిన్నటివరకు దాదాపు 340కోట్ల రూపాయల విలువైన నగదుతోసహాబంగారం, మద్యం, చీరలు లాంటివి పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డాయి. గత ఎన్నికల్లో మొత్తం అంతా కలిపి రూ.130 కోట్లు దాటకపోతే ఇప్పటికే ఈసారి రూ.340 కోట్లు దాటడంతో అది ఎంతవరకు పోతుందో అంచనా వేయలేకపోతున్నారు. మొన్న మునుగోడుకు జరిగిన ఉప ఎన్నికల్లో దాదాపు ఐదువందల కోట్ల రూపాయలు వెచ్చించారని ప్రచారం జరిగింది. ఇకబహిరంగ సభలకు జనసమీకరణ ఏర్పాట్లకు కోట్లాది రూపాయలు ఖర్చవుతున్నది. ఇక నాయకులు కాలికి బలపం కట్టుకొని వీధివీధికి తిరుగుతున్నారని చెప్పొచ్చు. ప్రచారంలో బిఆర్ఎస్ నేతలు ముందుకు దూసుకపోతున్నారు. కాంగ్రెసు పార్టీ టిక్కెట్ల కేటాయింపులో ఢిల్లీలో చర్చోపచర్చలతో మునిగితేలుతున్నారు. బహుశా శుక్రవారంరాత్రికి పూర్తికావచ్చుంటున్నారు. ఇక బిజెపి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నది. రెండు పార్టీలకు చెందిన అభ్యర్థుల జాబితా వెలువడిన తరువాత తమ తుది లిస్టు ప్రకటిస్తారంటున్నారు. అభ్యర్థులతో సంబంధం లేకుండానే వాగ్దానాల వర్షంకురిపిస్తున్నారు. మొత్తంమీద ఈ ఆరాట పోరాటంలో ఏమి హామీలిస్తున్నారో, అవి ఎంతవరకు అమలు చేయగలుగుతారో ఆలోచించడంలేదు. విజయమే లక్ష్యంగాఏహామీ ఇవ్వడానికి కూడా వెనుకాడడంలేదు. రానురాను ఎన్నికల వ్యయం అంచనాలను మించిపోతున్నది. వాగ్దానాల సంగతి అలావుంచినా పార్టీలు అధికారికంగా ప్రకటిస్తున్న మేనిఫెస్టోలకు జవాబుదారీతనం లేకపోవడంవల్లనే ఈ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ప్రజలు కూడా అలవాటుపడుతున్నారు. ఎన్నికల్లో వాగ్దానాలు ప్రజల్లో నమ్మకాలను సన్నగిల్లిస్తున్నాయి. ఇవి అయ్యేవా, పోయ్యేవా ఏదో ఓట్లకోసం చెబుతున్నారని ప్రజలుభావించే పరిస్థితులు దాపురించాయి. అందుకే మేనిఫెస్టోలను ప్రజలు అంతగా పట్టించుకోవడం లేదు. జవాబుదారీతనం లేకపోవడం వల్ల రాజకీయనేతలు ఇష్టానుసారంగా వాగ్దానాలు మేనిఫెస్టోల్లో పొందుపరుస్తున్నారు. ప్రస్తుతం ఎలాంటి చట్టబద్ధత లేకపోవడంవల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయని, ఎన్నికల ప్రణాళికలను కచ్చితంగా నెరవేర్చేలా చూడాలంటూ గతంలో దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాన్ని దేశ అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. మేనిఫెస్టోలో ప్రకటించిన మేరకు నెరవేర్చాలనేఅంశం పట్టించుకోవాల్సిన అవసరం న్యాయస్థానాల పరిధిలో లేదని సుస్పష్టంగా పేర్కొంది. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు కచ్చితంగా నెరవేర్చాలని రాజ్యాంగ నిబంధనల్లో కానీ పార్లమెంట్ చట్టంలోకానీ లేకపోవడంవల్లనే న్యాయస్థానాలు ఇందులో జోక్యం చేసుకోలేకపోతున్నాయి. అంతేకాదు ఓటర్లను వలలో వేసుకునే హామీలకు, రాజకీయపార్టీలు దూరంగా ఉండాలని 2014లో ఎన్నికల సంఘం నియమావళి సూచించినా దానికి చట్టబద్ధత కల్పించలేదు. అందుకే రాజకీయపార్టీల నేతలు ఇష్టానుసారంగా హామీల వర్షం కురిపిస్తున్నారు. మేనిఫెస్టో ప్రకటించడం అంటే తాము చేస్తున్న వాగ్దానాలు త్రికరణశుద్ధిగా నిబద్ధతతో నెరవేరుస్తామని కోట్లాదిమంది ప్రజలకు తిరుగులేని హామీ ఇవ్వడం. అలా ప్రజల ముందుపెట్టిన ప్రమాణపత్రంలోని అంశాలను పట్టించుకోకపోతే ఏమనుకోవాలి? ఎవరికి చెప్పుకోవాలి? అందుకే ఎన్నికల విధానంలో సమగ్రమార్పులు తీసుకురావాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రజాస్వామ్యానికి ఎన్నికలు ఎంతోకీలకమైనవి. ఆ ఎన్నికల్లో ఏపార్టీ అయినా తమ మేనిఫెస్టోలతోనే ఎన్నికల రణక్షేత్రంలో పోరాడుతాయి. అందుకే రాజకీయపార్టీలకు మేనిఫెస్టోలుఊపిరి. అలాంటి మేనిఫెస్టోల ద్వారా ఆచరణసాధ్యంకానీ హామీలు ప్రకటించి ఆతర్వాత విస్మరించడమోలేక మాటమార్చి ప్రజల జీవితాలతో ఆటలాడుకోవడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యంచేయడమే.

---

# కనుమరుగవుతున్న విద్యార్థి నాయకత్వం!

సభావట్ కళ్యాణ్

నేటి విద్యావ్యవస్థలో విద్యార్థి నాయకులు, విద్యార్థి సంఘాల అవశ్యకత చాలా ఉంది. ఎన్ని ప్రభుత్వాలు మారినా, వ్యవస్థల్లో సమూల మార్పులు వచ్చినా పాత సమస్యలు ఏదోలా వెంటాడుతుంటాయి. కొత్త సమస్యలు పుడుతున్నాయి. ఈ సమస్యలను విద్యార్థులు అధికారుల దృష్టికి తీసుకువెళ్తే మా చేతుల్లో ఏమీ లేదని చేతులెత్తే పరిస్థితిని నేడు చూస్తున్నాం. పుస్తకాలు పట్టుకొని చదువు కోసం కాలేజీలకు వెళ్లాల్సిన విద్యార్థులు ఉద్యమబాట పడితే, సమస్యలపై పోరాటబాట పడితే, చదువులు చెప్పాల్సిన గురువులే విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేసి అణిచివేయడం అనేది సర్వసాధారణం అయిపోయింది. దిక్కుతోచని స్థితిలో ఉన్న విద్యార్థుల బాధలు వినడానికి, వారి ముందు ఉండి తెగించి కేసులు, జీవితాన్ని లెక్కచేయకుండా మన సమస్యల ఉద్యమంద్వారా సమాజానికి, ప్రభుత్వానికి తెలిసేలా చేద్దాం కలిసి రండి అని నడిపే వ్యక్తిత్వం ఒక విద్యార్థి నాయకులకు మాత్రమే ఉంటుంది. ఒకప్పుడు విద్యార్థి నాయకుల నుండి రాజకీయ నాయకులుగా మారేవారు. కానీ నేటి సమాజంలో విద్యార్థి నాయకులంటే అణిచివేసే దుస్థితి. ఎంతోమంది మేధావులు దీనిని ఖండిస్తున్నారు. ఎందుకంటే నేటి విద్యావ్యవస్థలో ఉన్న సమస్యలను పోరాడి పరిష్కరించగలిగేది ఒక విద్యార్థి నాయకులు మాత్రమే. దీనినే మాజీ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సైతం కొన్ని దశాబ్దాలుగా విద్యార్థి లోకం నుంచి ఒక చెప్పుకోదగ్గ పెద్ద నాయకుడు ఎవరు ఉద్భవించలేదని ప్రస్తావించారు. ఒక మాజీ సిజెఐ ఇలా ప్రస్తావించారంటే లోపాలు ఉన్నట్టే కదా! ఇందులో గురువుల తప్పుఉంది. ఒక విద్యార్థి తన సమస్యను ముందు పెట్టినప్పుడు సర్దుకుపోవాలని నచ్చచెప్తున్నారు. కానీ ఆ సమస్యను ఎలా పరిష్కరించాలో చెప్పడంలేదు. పైగా ఉన్నతాధికారులకు కొమ్ము కాస్తూ విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేయడం కలకలం సృష్టించే అంశం కదా? విద్యార్థులను వ్యవస్థల్లో లోపాలకు అలవాటుపడేలా చేయడం వలన పట్టభద్రులు అయ్యాక వారు పని



చేసే వ్యవస్థల్లో కూడా సర్దుకుపోతున్నారు. దాని కారణంగా ప్రశ్నించే గుణంపోయి బానిసబతుకు అలవడుతుంది. విద్యా వ్యవస్థలో మార్పులంటే కొత్త సిలబస్ కొత్త కోర్సులు కాదు. విద్యార్థుల్లో సమూల మార్పులు రావాలి. వారిలోని చైతన్యం వారు భవిష్యత్తులో పనిచేసే వ్యవస్థలో కొత్త అధ్యాయాలు సృష్టించాలి. నేటి విద్యార్థుల్లో సామాజికస్పృహ నైతిక విలువలు, ప్రపంచ జ్ఞానం, దేశ సమస్యలు, దేశ రాజకీయాలు ఇలాంటి సహజమైన విషయాలు తెలుసుకోలేకపోతున్నారు. ఇవి కొరవడడంతో వ్యవస్థల్లోని లోపాలన్నింటిని ప్రశ్నించి, పోరాడి సాధించే పూర్తి సామర్థ్యం విద్యార్థి కోల్పోతున్నాడు. వీటి అవశ్యకత మళ్లీ వాటి అవసరం వచ్చినప్పుడు మాత్రమే మనకు అర్థం అవుతుంది. అయితే ప్రభుత్వం విద్యార్థి సంఘాలకు విద్యాలయాల్లో ప్రవేశం లేదుఅని ఉత్తర్వులు ఇచ్చింది. ఇది తప్పకుండా ప్రశ్నించే గొంతులను ఉక్కుపాదంతో అణచివేసే చర్య. దీన్ని అన్ని విద్యార్థి సంఘాలు వ్యతిరేకించాయి. ఈ ఉత్తర్వుల వల్ల ప్రైవేట్, విద్యాసంస్థల్లో, ప్రభుత్వ విద్యాలయాల్లో సమస్యలను ప్రశ్నించే గొంతులు లేక విద్యార్థులు విలవిల్లాడుతున్నారు. దీనివల్ల ప్రభుత్వ వైఫల్యాలు ఎత్తిచూపే అవకాశం లేకుండాపోయింది. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే విద్యార్థి సంఘాలను బహిష్కరిస్తే దాని ప్రతిఫలం విద్యార్థులు అనుభవిస్తున్నారు. ప్రస్తుతం ప్రైవేట్ కళాశాలల్లో రోజురోజుకు ఆత్మహత్యలు, ఫీజుదోపిడీలు, హృదయవిదారక సంఘటనలు కలవరపరుస్తున్నాయి. ప్రైవేట్ వ్యక్తుల కోసం, ప్రభుత్వస్వలాభం కోసం విద్యార్థి సంఘాలకు అనుమతి నివ్వకపోవడం సరైన చర్యకాదు. ప్రస్తుతం సమాజాన్ని, యువతను విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్న శక్తులకు వ్యతిరేకంగా నిలిచి నిత్యం విద్యార్థులతో కలిసి పోరాడగలిగే సత్తా విద్యార్థి సంఘాలకు మాత్రమే ఉంది. కాబట్టి ప్రభుత్వాలు కానీ, బోధించే గురువులు కానీ తమస్వలాభాల కోసం విద్యార్థులను చేతకాని వాళ్లలాగా మార్చకూడదు అని మేధావుల హితవు. గత చరిత్ర చూసుకుంటే విద్యార్థిఉద్యమాలవల్ల సమాజంలోవిద్యావ్యవస్థల్లో ఎన్నోసమూల మార్పులు జరిగాయి. కాబట్టి వీటిని మళ్లీ ఒకసారి స్మరణకు తెచ్చుకుని విద్యార్థులను బానిసత్వ ఆలోచన నుండి బయటకు తెచ్చి స్వతంత్రులుగా మార్చే నైతికబాధ్యత అందరం తీసుకోవాలి. విద్యార్థుల నుండి పుట్టేవారే విద్యార్థి నాయకులు. వాళ్లే రేపటి దేశాన్నినడిపే రాజకీయ నాయకులు కావాలి.

---

# ప్రైవేటీకరణంతో పెరుగుతున్న ఆర్థిక అంతరాలు

జి.సుధాకర్‌రెడ్డి

ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రైవేటీకరణ విధానాల ఫలితంగా ఆర్థిక అసమానతలు హస్తిమశకాంతరంగా పెరిగినవి. ధనవంతులైన పెట్టుబడిదారులు మరింత ధనవంతులుగా మారుతూ, పేద, మధ్యతరగతి వర్గాలు మరింత పేదరికంలో మగ్గిపోతూ ఆకలి చావులకు ఆత్మహత్యలకు పాల్పడే దురదృష్టకర పరిస్థితులు దాపురించాయి. దేశానికి అన్నంపెట్టే రైతులు తమ పంటలకుఎప్పుడూ గిట్టుబాటు ధరలు లేక అప్పుల బాధలతో ఆత్మహత్యలు, దేశ భావి భారత పౌరులైన విద్యార్థులు కార్పొరేట్ ఫీజుల భారానికి, చదువుల ఒత్తిడికిలోనవుతూ ఆత్మహత్యల పాలవ్వడం యేడాది యేడాదికి పెరిగిపోతున్న నికృష్ట పరిస్థితి కొనసాగుతూనే ఉంది. ప్రభుత్వరంగ సంస్థలన్నీ ప్రైవేట్ పెట్టుబడి దారులైన కార్పొరేట్ల కబంధ హస్తాలలోకి జారుకున్నాయి. ప్రజా సంక్షేమానికి కృషి చేయాల్సిన రాజకీయ ప్రజాప్రతినిధులు కార్పొరేట్ల సేవలో తరించిపోతూ నమ్మిఓటేసిన ప్రజల పాలిట గుదిబండలుగా మారుతున్నారు. కనీసం ప్రజల మౌలిక సమస్యలను పట్టించుకొనే రాజకీయ నాయకులు ఏ పార్టీలోనూ కనుచూపు మేరలోకనిపించడం లేదు. నిత్యావసర సరుకులు అన్నీ పాలు, పండ్లతోసహా ఆహార పదార్థాలను వదలకుండా కల్తీకి గురై ప్రజలకు రకరకాల రోగాలు పంచే వ్యవస్థ స్థిరపడింది. ఫార్మా కంపెనీలు, మెడికల్ షాప్‌లు, రకరకాల రోగనిర్ధారణ కేంద్రాలు పెంచుకుంటూపోతూ కార్పొరేట్ వైద్యశాలలు రోగుల నుండి లక్షల రూపాయలు ముక్కుపిండి వసూలు చేసే, అమానవీయ వైద్య విధానం కొనసాగుతుంది. సామాన్యునికి మంచి వైద్యం అందనంత ఖరీదు వ్యవహారంగా మారింది. కార్పొరేట్ వైద్యశాలలకు రకరకాల రాయితీల రూపంలో, వివిధ ఆరోగ్య పథకాల పేరున పెద్దపీట వేస్తూ ప్రభుత్వ వైద్యవిధానాన్ని ఉద్దేశ్యపూర్వకంగా నిర్వీర్యం చేసే ప్రక్రియ కొనసాగుతూనే ఉంది. అంతరాలు లేని వ్యవస్థలకు మూల స్తంభాలైన ప్రభుత్వ విద్య, వైద్య రంగాలు ప్రైవేటీకరణ మూలంగా సమాజంలో అనేక ఆర్థిక అసమానతలు చోటు చేసుకుంటున్నాయి. విద్య, వైద్యం పేరున ప్రతి అనారోగ్యానికి గురైన కుటుంబం, ఆర్థికంగా నిలువు దోపిడీకి గురవుతూ ఆర్థిక అసమానతలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఒకవైపు ఆకలి చావులు, ఆత్మహత్యలు, బలవన్మరణాలు చోటు చేసుకుంటుండగా మరోవైపు కార్పొరేట్ పెట్టుబడిదారులు ప్రపంచ కోటీశ్వరులుగా ఎదగడం అంతరాలు ఏ స్థాయికి చేరుకుంటున్నవో స్పష్టంగా తెలుస్తున్నది. పోషకాహారం లేని బాల భారతం ఒకవైపు, మూడు పూటలా పంచభక్ష పరమాన్నాలతో పుష్టిగా తింటూ అరగక వాకింగ్‌లు, జాగింగ్‌లు, రన్నింగ్‌ల కృత్రిమ వ్యాయామం చేసే వర్గమొకవైపు పెరుగుతుంది. నైతిక విలువలు వందకు వందశాతం నశించి ధనమేరా సర్వస్వం అంటూ అవినీతి అందనంత ఎత్తుకు ఆకాశమంత ఎత్తున అన్నిరంగాల్లో సర్వసాధారణమైపోయింది. ఏ ఒక్క మనిషి మానవీయ విలువలతో తృప్తిగా, సంతృప్తిగా బతికే పరిస్థితిలేదు. అందరూ కూలీల నుండి కోటీశ్వరుల వరకు పనికిమాలిన బిజీబిజీ అర్థరహిత జీవనం గడిపేలా ప్రగతికి దారితీయించినాయి ఎల్‌పిజి సంస్కరణలు. మానవ సంబంధాలు పచ్చి వ్యాపార సంబంధాలుగా మారినాయి. ప్రతివిషయాన్ని ఆర్థికంగా ప్రతి మనిషిని నిలువున దోచుకోవడమే ప్రపంచీకరణ సరళీకరణ, ప్రైవేటీకణ విధానాల ప్రధాన అజెండా. తినే తిండితోపాటు మనిషి చావు పుట్టుకలను వ్యాపారీకరించిన ఘనత లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్ సంస్కరణలదే అన్న సంగతి సగటుమనిషి అర్థం చేసుకోవాలి. పండుగలు పబ్బాలు అన్నీవ్యాపారసంస్కృతిలో భాగంగానే యాంత్రికంగా జరుపుతూ అసలైన పండుగలలోని ఆనందాన్ని అడుగంటించిన ఘనత ఎల్‌పిజి సంస్కరణలదే. వినాయక చవితి లాంటి పండుగల ద్వారా విపరీతమైన విగ్రహాలను నెలకొల్పించి మనుషులను విడదీస్తూ, సౌండ్ పొల్యూషన్, వాటర్ పొల్యూషన్ చేస్తూ ఉచితంగా తాగాల్సిన మంచినీళ్లను అతిపెద్ద వ్యాపారంగా మార్చి శాశ్వతీకరణలో ముందుకు తీసుకెళ్తున్న అత్యంత అమానవీయ ఘనత ఎల్‌పిజి సంస్కరణలదేనన్నది సగటు మనిషికి అర్థమయ్యేదెన్నడో. మంచినీళ్ల అమ్మకానికి ఉపయోగించే ప్లాస్టిక్ బాటిల్స్, కవర్లు, ఇతర కంటైనర్‌లు అన్నీప్రకృతి పర్యావరణ కాలుష్యానికి దారితీసేవే. ప్రపంచీకరణ చేస్తున్నచెడుకు అంతులేకుండా పోతుంది. రాసుకునే పెన్నునూ పాలిథిన్ కవర్‌లో ప్యాక్ చేయడం ఎందుకో? తినే ఆపిల్స్‌పై రసాయనపూరిత స్టిక్కర్స్ అంటించి అమ్మే వికృతపోకడలు వక్రమార్గాలు అడుగంటించే నాథులెవరో? కనీసం మంచినీళ్లను ఇంటింటికి ఉచితంగా అందించకుండా అదే మంచినీళ్ల వ్యాపారం పేరున ఇంటింటిని ఆర్థికంగా దోపిడీకి గురిచేస్తున్న ఘనమైన ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రైవేటీకరణ సంస్కరణల ప్రజాస్వామ్యదేశం మనది. ప్రజారవాణా వ్యవస్థనురకరకాల ఆంక్షల పేరున నిర్వీర్యం చేస్తూవ్యక్తుల వాహనాలు అధికమొత్తంలో కొనుగోలు జరిగేలాచేస్తూ కాలుష్యం ద్వారా పర్యావరణాన్ని వేడెక్కించే మరోఘనత. సగటు మనిషి సజావుగా జీవనం వెళ్లదీయాలంటే ఎల్‌పిజి లిబరలైజేషన్ ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్ సంస్కరణలను సమూలంగా దూరంచేయడమే కర్తవ్యంగాఎన్నికల మేనిఫెస్టోలో వచ్చేలా రాజకీయ పార్టీలపై ఒత్తిడి చేసి అమలు చేయించాలి. అన్నిరకాల అంతరాలు పెంచుతూ, మానవీయ విలువలను నిలువునపాతరేస్తూ కార్పొరేట్ పెట్టుబడిదారులకొమ్ము కాసే రహస్య అజెండాగా కొనసాగుతున్న 1990 అనంతరఎల్‌పిజి సంస్కరణలు దేశంలో సగటు మనిషిని నిర్వీర్యంగా, నిస్సత్తువగా, శిలావిగ్రహంగా, అత్యంత యాంత్రికంగా బతుకు వెళ్లదీసే చెక్కబొమ్మగా మలిచినవి. ధనం కొరకు తనకు తాను సర్వనాశనం చేసుకునే షైలాక్, మిడాస్‌ల సంస్కృతి లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్ విధానాలది. ఇకనైనా చాలించి అంతరాలను పెంచి పోషించే అమానవీయ విషసంస్కృతికి స్వస్తి చెప్పుతూ భారత రాజ్యాంగస్ఫూర్తితో సమానత్వం వైపు దారిదీపంగా మారాల్సిన రాజకీయాల అవసరం ఎప్పుడో వచ్చింది. మేధావులు, కవులు, రచయితలు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు అభిమానులు, రచయితలు, ఉపాధ్యాయుల మేల్కొని ప్రజలను చైతన్యపరుస్తూ అన్ని రకాల అంతరాలను అంతం చేసే పాలనకు పునాది వేసే రాజకీయాలను నడిపించేలా కృషి చేయాలి.

28-10Pg5exHMNWJQER:Layout 1 1/1/02 6:53 AM Page 1



# రాజస్థాన్ సిఎం కుమారుడికి ఇడి సమన్లు



**జైపూర్, అక్టోబరు 27:** రాజస్థాన్‌లో ఎన్నికల వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. పరీక్ష పేపర్ లీకేజీ కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు, పాఠశాల విద్యాశాఖ మాజీ మంత్రి గోవింద్ సింగ్ దోతాస్రా ఇళ్లపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) దాడులు జరిపింది. అదేవిధంగా విదేశీ కరెన్సీ నిబంధనల ఉల్లంఘన కేసులో సిఎం అశోక్ గోహ్లోత్ కుమారుడు వైభవ్‌కు సమన్లు జారీచేసింది. శుక్రవారం ఢిల్లీలోని తమ ప్రధాన కార్యాలయంలో జరిగే విచారణకు హాజరు కావాలని ఆయన్ను కోరింది. సిఆర్‌పిఎఫ్ బలగాల బందోబస్తు నడుమ గురువారం ఇడి అధికారుల బృందం జైపూర్, సికార్‌లలోని గోవింద్ సింగ్ ఇళ్లలో సోదాలు చేపట్టారు. వచ్చే నెలలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఈయన సికార్ జిల్లాలోని లచ్చమన్‌గఢ్ నుంచి పోటీలో ఉన్నారు. అదేవిధంగా దౌసా జిల్లాలోని మహువా సీటుకు పోటీలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి ఓం ప్రకాశ్ హుడ్లా, మరికొందరి ఇళ్లలో కూడా సోదాలు చేపట్టినట్లు ఇడి వర్గాలు తెలిపాయి. 2022 డిసెంబర్‌లో రాజస్థాన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన సీనియర్ టీచర్ గ్రేడ్-2 పరీక్షలో జనరల్ నాలెడ్జి ప్రశ్నపత్రం లీకైంది. అప్పటి విద్యాశాఖ మంత్రి గోవింద్ సింగ్ తదితరులు కలిసి ఒక్కో అభ్యర్థి నుంచి రూ.8 లక్షల నుంచి రూ.10 లక్షలు వసూలు చేసి, ఈ దందాకు పాల్పడినట్లు ఇడి ఆరోపిస్తోంది. సిఎం గెహ్లోత్ కుమారుడు వైభవ్ విదేశీ మాదక ద్రవ్య మార్పిడి చట్టం కేసును ఎదుర్కొంటున్నారు.

# ఐక్యరాజ్యసమితిలో ఇజ్రాయెల్ వర్సెస్ పాలస్తీనా!

**జెరూసలెం, అక్టోబరు 27:** ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ వేదికగా ఇజ్రాయెల్, పాలస్తీనా రాయబారులు బలంగా తమ వాదన వినిపించారు. తమ దేశ పౌరులపై జరుగుతున్న దాడులను ప్రపంచం ఎదుట ఉంచేందుకు యత్నించారు. గాజాలో తక్షణమే కాల్పుల విరమణ ప్రకటించాలని, బందీలను విడుదల చేయాలని జోర్డాన్ ప్రవేశపెట్టిన తీర్మానంపై శుక్రవారం ఓటింగ్ సందర్భంగా చర్చ జరిగింది. దీనిపై ఇజ్రాయెల్ స్పందించింది. ఇజ్రాయెల్ రాయబారి గిలద్ ఎర్డాన్ మాట్లాడుతూ, హమాస్ అక్టోబరు7వ తేదీన తమ దేశ పౌరులపై చేసిన మారణ కాండను ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఐక్యరాజ్య సమితి లోని సభ్యదేశాల ప్రతినిధులకు క్యూఆర్ కోడ్‌తో ఉన్న ఒక షీట్‌ను ఇజ్రాయెల్ ఇచ్చింది. దీనిని స్కాన్ చేయగా, హమాస్ అక్టోబర్ 7వ తేదీన చేసిన పాశవిక దాడి దృశ్యాలు ఇచ్చాయి. అదే సమయంలో ఎర్డాన్ ఐక్య రాజ్యసమితి వేదికపై మాట్లాడుతూ, తన ట్యాబ్‌లో ఒక దృశ్యాన్ని సభకు చూపించారు. దీనిలో ఓ థాయ్‌లాండ్ కార్మికుడిని హమాస్ ఉగ్రవాదులు చంపి అతడి శరీరాన్ని ఛిద్రం చేస్తున్న దృశ్యాలున్నాయి. 'నేను గత కొన్ని వారాల్లో ఇలాంటి చాలా టేపులను చూశాను. అవి నాకు ఎప్పటికీ గుర్తిండిపోతాయి. తీవ్రంగా గాయపడిన పౌరుడిపై హమాస్ ఉగ్రవాది దాడి చేయడాన్ని మీరు చూడొచ్చు. అతడు థాయిలాండ్ నుంచి వచ్చిన వ్యవసాయ కార్మికుడు. యూదుడు కాదు. ఆ వ్యక్తి మరణంతో పోరాడుతుంటే, భయంకరంగా ప్రవర్తించారు. హమాస్ ఉగ్రవాదులు కంటికి కనిపించిన ప్రతి ప్రాణిని చంపారు. ఇది పాలస్తీనా వాసులపై యుద్ధం కాదు. హమాస్ ఉగ్రవాదులపై పోరాటం' అంటూ సభకు వెల్లడించారు. అంతకుముందు పాలస్తీనా ప్రతినిధి రియాద్ మన్సూర్ మాట్లాడుతూ, గాజా ముట్టడిలో పాలస్తీనా వాసులకు ఇజ్రాయెల్ చంపుతోందని ఆరోపించారు. ఆసుపత్రులు పనిచేయడం లేదని పేర్కొన్నారు. 'కన్నీరు పెట్టుకోవడానికి సమయం లేదు. మరిన్ని మరణాలు చోటు చేసుకుంటున్నాయి. పాలస్తీనా వాసుల హత్యలకు ఇజ్రాయెల్ వాసుల హత్యలు సమాధానం కాదు, అలాగే ఇజ్రాయెల్ వాసుల హత్యలకు పాలస్తీనా వాసులను చంపడం జవాబు కాదు. కానీ కొందరు ఇజ్రాయెల్ వాసుల కోసం



ఎక్కువ బాధపడతారు. మాకోసం తక్కువ బాధపడతారు. గాజాలో పలు యుద్ధాలను తట్టుకొని జీవించిన వారిని ఇప్పుడు చంపుతున్నారు' అని మన్సూర్ తమ వారి ఆవేదనను సభకు వినిపించారు. హమాస్ దాడి ఒక్కసారిగా జరిగింది కాదని వ్యాఖ్యానించిన ఐక్యరాజ్యసమితి చీఫ్ గుటెరస్ రాజీనామా చేయాలని ఇజ్రాయెల్ రాయబారి గిలద్ ఎర్డాన్ డిమాండ్ చేసి సంచలనం సృష్టించారు.' ఆయన మాటలు న్యాయబద్ధంగా లేవు. ఇజ్రాయెల్ ప్రజల పట్ల అత్యంత క్రూరంగా వ్యవహరించిన వారిపై సానుభూతి చూసేలా ఉన్నాయి' అని అప్పట్లో ఎర్డాన్ పేర్కొన్నారు.

## ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో.. హమాస్ కీలక నేతలు హాతం!

హమాస్ నెట్‌వర్క్‌ను భూస్థాపితం చేయడమే లక్ష్యంగా గాజాలో ఇజ్రా యెల్ భీకర వైమానిక దాడులు కొనసాగుతు న్నా యి. ఈ దాడుల్లో హమాస్ కీలక కమాండర్లను మట్టు బెడుతున్నట్లు ఇజ్రా యెల్ మిలిటరీ ప్రకటిం చింది. తాజాగా జరిపిన దాడుల్లో ఓ కీలక కమాండర్, ముగ్గురు సీనియర్ ఉగ్రవాదులు హాతమైనట్లు వెల్లడించింది. నిఘా వర్గాల సమాచారం మేరకు తమ వైమానిక దాడిలో హమాస్‌లోని దరాజ్ తుఫా బెటాలియన్‌కు చెందిన ముగ్గురు కీలక ఆపరేటర్లు మృతి చెందినట్లు ఐడిఎఫ్ వెల్లడించింది. వారి ఫోటోలను కూడా ఎక్స్ వేదికగా విడుదల చేసింది. అక్టోబరు 7న ఇజ్రాయెల్‌లో హమాస్ జరిపిన మారణ హోమంలో ఈ బెటాలియనే కీలక పాత్ర పోషించినట్లు పేర్కొంది. ఇది అత్యంత కీలక బ్రిగేడ్ అని తెలిపింది. ఇక అంతకుముందు గురు వారం ఉదయం జరిపిన వైమానిక దాడుల్లో హమాస్ ఇంటెలిజెన్స్ డైరెక్టరేట్ డిప్యూటీ హెడ్ షాదీ బరూద్ మృతి చెందినట్లు ఐడిఎఫ్ వెల్లడించింది. అక్టోబరు 7 నాటి దాడి ప్లానింగ్‌లో ఇతడు కూడా భాగమైనట్లు పేర్కొంది. ఇదిలా ఉండగా, ఇజ్రాయెల్-హమాస్ పోరు వేళ అనూహ్య ఘటన చోటు చేసుకుంది. ఇజ్రాయెల్ సరిహద్దుల్లో ఉన్న ఓ ఈజిప్టు పట్టణంలో క్షిపణి కూలింది. సరిహద్దుల్లోని రెడ్ సీ రిసార్ట్ టౌన్‌లో గల ఓ వైద్యారోగ్య కేంద్రంపై ఈ క్షిపణి కూలినట్లు ఈజిప్టు కథనాలు వెల్లడించింది. ఈ ఘటనలో



ఆరుగురు గాయపడినట్లు తెలిపాయి. ఈ ఘటన గురించి తమకు తెలిసిందని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడిఎఫ్) తెలిపింది. అయితే ఈ క్షిపణి ఎక్కడి నుంచి వచ్చిందనే దానిపై మాత్రం స్పష్టమైన సమాచారం లేదు. ఇజ్రాయెల్-హమాస్ పోరులో భాగంగానే ఈ క్షిపణిని ప్రయోగించారా? లేదా పొరబాటుగా జరిగిన ఘటననా? అనే దానిపై స్పష్టత లేదు. మరోవైపు ఇజ్రాయెల్ భీకర దాడులతో గాజాలో పౌరుల మరణాల సంఖ్య అంతకంతకూ పెరుగుతంది. ఇప్పటి వరకు 7వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు గాజాలోని ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. గాయపడిన వారి సంఖ్య 10వేలకుపైనే ఉంది.

## గాజాలో అంతుచిక్కని హమాస్ సొరంగాలు రహస్య ఆయుధంగా స్పాంజ్ బాంబు

గాజాలో ఉన్న ఉగ్రవాద టన్నెల్స్‌ను ఎదుర్కొనేందుకు ఇజ్రాయెల్ ఓ కొత్త ఆయుధాన్ని తయారుచేసింది. అంతుచిక్కని ఆ సొరంగాల్లో ముందుకు వెళ్లేందుకు ఇజ్రాయెల్ దళాలు స్పాంజ్ బాంబును అభివృద్ధి చేశాయి. ఆ రసాయనిక బాంబుతో టెన్నెళ్లలో హమాస్ ఉగ్రవాదులను ఏరివేతకు ఐడిఎఫ్ సిద్ధమైంది. గాజా ప్రదేశం ఓ పద్మవ్యూహం వంటింది. ఆ ప్రాంతంలో ఉన్న సొరంగాలు.. హమాస్ ఉగ్రవాదులకు శక్తి కేంద్రాల వంటివి. భూతల దాడులు చేయాలనుకుంటున్న ఇజ్రాయెల్ దళాలకు.. టెర్రర్ టన్నెళ్లను దాటి వెళ్లడమే కష్టమైన పని. అయితే ఆ మృత్యుకుహారాల నుంచి సురక్షితంగా తమ ఆపరేషన్ చేపట్టేందుకు ఇజ్రాయెల్ ఓ రహస్య ఆయుధాన్ని తయారుచేసింది. స్పాంజ్ బాంబులతో ఆ సొరంగాల్లో ఆపరేషన్ కొనసాగించనున్నది. ఈ బాంబు ఓ రసాయనిక బాంబు. అది పేలితే ఫోమ్ వస్తోంది. ఆ ఫోమ్ టన్నెళ్లలో ఉన్న గ్యాప్‌లను మూసేస్తాయి. దీంతో ఉగ్రవాదుల కదలికలను నియంత్రించవచ్చు అని ఇజ్రాయెల్ దళాలు భావి స్తున్నాయి. ఓ ప్లాస్టిక్ కంటెయి నర్‌లో ఉన్న రెండు ద్రవాలు.. పేలిన తర్వాత స్పాంజ్ బాంబుగా మారుతాయి. గాజాలో ఉన్న సొరంగాలు అంతుచిక్కని నెట్‌వర్క్. టన్నెళ్లు వెళ్తున్న రూట్లోనే ఇళ్లు, మసీదు, చర్చిలు ఉన్నాయి. గాజా మెట్రోగా ఆ టన్నెల్స్‌ను పిలుస్తుంటారు. అయితే గ్రౌండ్ ఆపరేషన్‌లో గాజా మెట్రో టన్నెల్స్ కీలకం కానున్నాయి. ఇటీవల దాడి తర్వాత హమాస్ ఉగ్రవాదులు సుమారు 200 బందీలను ఆ సొరంగాలకు తీసుకెళ్లినట్లు ఊహాగానాలు వినిపి స్తున్నాయి. అండర్‌గ్రౌండ్ సొరంగాలు సుమారు 311 మైళ్ల ఉంటుందని అంచనా వేస్తున్నారు.

# దేశంలో అత్యున్నత విద్యాసంస్థగా బెంగళూరు ఐఐఎస్‌సి

**లండన్,అక్టోబరు 27:** ప్రపంచ వ్యాప్తంగా ఉన్నత విద్యాసంస్థలకు సంబంధించి టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ విడుదలయ్యాయి. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఉన్నత విద్యాసంస్థలకు సంబంధించి 'టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ వరల్డ్ యూనివర్సిటీ



ర్యాంకింగ్స్ విడుదలయ్యాయి. మనదేశం నుంచి అత్యున్నత విద్యాసంస్థగా బెంగళూరు లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్‌సీ) నిలిచింది. 2024 ఏడాదికి ర్యాంకింగ్స్‌లో అమెరికా, బ్రిటన్‌లకు చెందిన ప్రఖ్యాత విశ్వవిద్యాలయం మొదటి రెండు స్థానాల్లో ఉంటే..బ్రిటన్‌కు చెందిన హార్వర్డ్ విశ్వవిద్యాలయం స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం మొదటి రెండు స్థానాల్లో ఉంటే బ్రిటన్‌కు చెందిన ఆక్స్‌ఫర్డ్ , కేంబ్రిడ్జ్ వర్సిటీలు 4,5 ర్యాంకుల్లో నిలిచాయి. ఇంపీరియల్ కాలేజ్ లండన్ పదోర్యాంకులో ఉంది. భారతదేశానికి సంబంధించినంత వరకు ఫిజికల్ సైన్స్, ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్, లైఫ్ సైన్స్ సబ్జెక్టుల్లో బెంగళూరు ఐఐఎస్‌సీ అగ్రస్థానంలో నిలిచింది. ఈ సంస్థ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ 100-125 ర్యాంకుల కేటగిరిలోస్థానం దక్కించుకుంది. తెలంగాణ నుంచి హైదరాబాద్ ఐఐటీకి ఇంజనీరింగ్ విభాగంలో 201 -600 ర్యాంకుల కేటగిరిలో చోటుదక్కించుకోగా జామియా మిల్లియా ఇస్లామియా , లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీలు 401-500 ర్యాంకుల కేటగిరీలో నిలిచాయి. అలీగఢ్ ముస్లిం యూనివర్సటీ, ఐఐటీ గుహామటి, విట్ గుహవర్సిటీ వంటివి 201-600 ర్యాంకులు కేటగిరిలో ఉన్నాయి. 601-800 ర్యాంకుల కేటగిరీలో మిటీ యూనివర్సిలటీ, అమృత విశ్వవిద్యాపీఠం, బిర్లా, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్‌సన -పిలాని , ఢిల్లీ టెక్నాలజికల్ యూనివర్సిటీ ,ఐఐటీ (ఇండియా స్కూల్ ఆఫ్ మైన్స్) దన్‌బాద్, ఐఐటీ పట్నా ఉన్నాయి. ఇంజనీరింగ్ కాకుండా ఇతన విభాగాల్లో ప్రతిష్టాత్మకం ఢిల్లీ విశ్వవిద్యాలయం జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయలాలు ఆర్ట్స్, హ్యూమానిటీస్ సబ్జెక్టులకు సంబంధించి వాణిజ్యం -అర్థశాస్త్రాల్లో జామియా మిలియా ఇస్లామిక్ యూనివర్సిటీ ఇదే కేటగిరీలోకి వచ్చింది. క్లినికల్ అండ్ హెల్త్ మణిపాల్ అకాడమీ ఆప్ హయ్యర్ ఎడ్యుకేషన్ 201-250 ర్యాంకుల కేటగిరిలోనిలవగా, సామాజిక శాస్త్రాల్లో లవ్లీ ప్రొఫెషనల్ యూనిర్సిటీ 401-500 ర్యాంకుల కేటగిరిలో చోటుచేసుకున్నాయి.

# హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రికి అస్వస్థత - ఎయిమ్స్‌కు తరలింపు



**న్యూఢిల్లీ, అక్టోబరు 27:** హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్‌సింగ్ సుఖును వైద్యులు ఢిల్లీలోని ఎయిమ్స్ తరలించారు. వైద్యపరీక్షల కోసం శుక్రవారం సిఎంను ఎయిమ్స్‌కు తీసుకెళ్లినట్లు ఐజిఎంసి సూపరింటెండెంట్ డాక్టర్ రాహుల్‌రావు తెలిపారు. అయితే, సుఖ్వీందర్‌సింగ్ రెండు రోజుల క్రితం (బుధవారం) అస్వస్థతకు గురయ్యారు. దీంతో, కుటుంబసభ్యులు ఆయనను సిమ్లాలోని ఇందిరాగాంధీ మెడికల్ కాలేజీలో చేర్చారు. ఈ సందర్భంగా డాక్టర్ రాహుల్‌రావు మాట్లాడుతూ.. బుధవారం రాత్రి నుంచి అన్ని పరీక్షలు చేశాం. కడుపులో ఇన్‌ఫెక్షన్ ఉన్నట్లు వెల్లడయింది. మరిన్నీ వైద్య పరీక్షల నిమిత్తం ఢిల్లీలోని ఎయిమ్స్ కు తరలించామని తెలిపారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి ఆరోగ్యం నిలకడగా ఉందని, అన్ని నివేదికలు సాధారణంగా ఉన్నాయని చెప్పారు. ఇక, సిమ్లాలో సిఎంను పరీక్షించిన వైద్యబృందం కూడా ఆయన వెంట వెళ్లింది. అయితే, ముఖ్యమంత్రి సుఖ్వీందర్‌సింగ్ సుఖు గత కొద్ది రోజులుగా విస్తృత పర్యటనలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయన కొన్నిసార్లు బయట ఆహారం తీసుకోవాల్సి వచ్చింది. దానివల్లే ఆయన ఇన్‌ఫెక్షన్‌కు గురయ్యారని సుఖు ప్రధాన మీడియా సలహాదారు వెల్లడించారు.



# రేషన్ స్కామ్‌లో బెంగాల్ మంత్రి అరెస్టు

**కోల్‌కతా, అక్టోబరు 27:** పశ్చిమ బెంగాల్ అటవీ శాఖ మంత్రి టిఎంసి నేత జ్యోతిప్రియో మల్లిక్‌ను శుక్రవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) అదుపులోకి తీసుకుంది. రేషన్ స్కామ్‌లో 20 గంటలు ప్రశ్నించిన తర్వాత తెల్లవారుజామున ఆయన్ను అరెస్టు చేసింది. జ్యోతిప్రియో బెంగాల్ ప్రభుత్వంలో ఆహార మంత్రిగా ఉన్న సమ యంలో రేషన్ పంపిణీ కుంభకోణం జరిగిందనే ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో మల్లిక్‌కు చెందిన కోల్‌కతాలోని రెండు ఫ్లాట్లలోనూ ఇడి అధికారులు సోదాలు నిర్వహించారు. మంత్రి మాజీ వ్యక్తిగత సహాయకుడి నివాసంతో పాటు మొత్తం 8 ఫ్లాట్లలో తనిఖీలు జరిపినట్లు ఇడి వెల్లడించింది. అలాగే వారిని ప్రశ్నించింది. 20 గంటల పాటు ప్రశ్నించిన అనంతరం మంత్రిని తన ఇంట్లో అరెస్టు చేసి, ఇడి కార్యాలయానికి తరలించారు. ఆ సమయంలో సిఆర్‌పిఎఫ్ జవాన్లను మోహరించారు.' నేను కుట్రలో బాధితుడిని' అని తనను అదుపులోకి తీసుకున్న సమయంలో మంత్రి వ్యాఖ్యానించారు. ఈ దాడులను ఉద్దేశించి గురువారం బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మంత్రి ఆరోగ్యం క్షీణిస్తే, బిజెపి దర్యాప్తు సంస్థపై కేసు నమోదు చేస్తామని హెచ్చరిం చారు. 'వారు (దర్యాప్తు సంస్థను ఉద్దేశించి) మానసికంగా మాత్రమే హింసిస్తారని, శారీరకంగా హింసించరని మీరు అనుకుం టున్నారా? వారు మనల్ని లోపలికి అనుమ తించరు. ఇడి దాడుల వల్ల మంత్రికి ఏమైనా జరిగితే, బిజెపి, ఇడిపై మేం కేసులు పెడతాం' అంటూ వ్యాఖ్యలు చేశారు.

# తమ దేశంలోకి వచ్చే వారికి సాల్వడార్ కొత్త నిబంధన

## భారత్, ఆఫ్రికా దేశాల నుంచి వచ్చే ప్రయాణికులు వెయ్యి డాలర్లు కట్టాల్సిందే

**న్యూఢిల్లీ,అక్టోబరు 27:** భారతీయులు ఇకపై ఎల్ సాల్వడార్‌కు వెళ్లాలంటే1000 డాలర్ల ఫీజుచెల్లించాల్సిందే భారత్‌తోపాటు ఆఫ్రికాదేశాలకు ఎల్ సాల్వడార్ ఈ కొత్త నిబంధనలు అమల్లోకి తెచ్చింది. భారత్, ఆఫ్రికా దేశాల నుంచి వచ్చే ప్రయాణికులకు సాల్వడార్ కొత్త నిబంధనలు తీసుకొచ్చింది ఇకపై తమదేశంలోకి రావాలంటే1000 డాలర్ల ఫీజు కట్టాలని ప్రకటించింది. ఈ మేరకు ఎల్ సాల్వడార్ పోర్ట్ అథారిటీ తమ అధికారిక వెబ్‌సైట్‌లో వెల్లడించింది. ఈదేశం మీదుగా అమెరికాకు వలసలను తగ్గించే ప్రయత్నంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇటీవల అమెరికా పశ్చిమార్ధగోళ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బ్రియన్ నిలకోలస్‌తో ఎల్ సాల్వడార్ అధ్యక్షుడు నయిబ్ బెకెలీ సమావేశమయ్యారు. అక్రమ వలసలపై వీరిద్దరూ చర్చలు జరిపారు. ఆ తర్వాత కొద్దిరోజులకే భారత్, ఆఫ్రికా దేశాలకు చెందిన ప్రయాణికులపై ఎల్ సాల్వడార్ ఫీజు విధిస్త నిర 23నుంచే ఈ ఫీజు అమల్లో తీసుకోవడం గమనార్హం. అక్టోబరు 23 నుంచే ఈ ఫీజు అమల్లోకి వచ్చింది. భారత్,57 ఆఫ్రికా దేశాల ప్రయాణికులు ఇకపై ఎల్ సాల్వడార్ వెళ్లాలంటే.. వ్యాట్ ఇతర చార్జీలు కలిపి1130 డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది. ఎల్ సాల్వడార్ ప్రధాన విమానాశ్రయం వినియోగం పెరుగుతుండటంతో ఈ చార్జీలను విధించినట్లు పోర్ట్ అథారిటీ తమ ప్రకటనలో వెల్లడించింది. ఈ ఫీజు ద్వారా వచ్చిన మొత్తాన్ని ఎయిర్‌పోర్టు అభవృద్ధికి వినియోగించనన్నట్లు తెలిపింది. కొత్త నిబంధనల ప్రకారం భారత్ ఆఫ్రికా దేశాల నుంచి వచ్చే ప్రయాణికుల రోజువారీ జాబితాను విమానయాన సంస్థలు సాల్వడార్ అధికారులకు తెలియజేయాల్సి ఉంటుంది. ఇప్పటికే కొన్ని విమానయాన సంస్థలు ఈ తప్పని సరి ఫీజు గురించి తమ ప్రయాణికులకు టికెట్ బుకింగ సమయంలోనే నోటీపై చేస్తున్నాయి. ఆఫ్రికాతోపాటు పలుదేశాల నుంచి ఏటా చాలామంది అమెరికా మీదుగా యూఎస్‌కు అక్రమంగా వలస వెళ్లన్నారు. అమెరికా కస్టమ్స్ బోర్డర్ పెట్రోలింగ్ గణాంకాల ప్రకారం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో 3.2 మిలియన్ల మంది అక్రమంగా యూఎస్ వలస వచ్చినట్లు తేలింది. ఈ నేపథ్యంలో అక్రమ వలసలను అరికట్టేందుకు ఎల్ సాల్వడార్‌తో అగ్రరాజ్యం చర్చలు జరిపినట్లు సమాచారం.

# భారత్ దళాలు మా దేశం నుంచి వెళ్లాలి మాల్దీవులు కొత్త అధ్యక్షుడు

**మాలె, అక్టోబరు 27:** మాల్దీవుల్లో ఉన్న భారత బలగాలు తమ దీవుల్ని విడిచి వెళ్లిపోవాలని అడుగుతామని కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు మొహ్మద్ మయిజ్జు వ్యాఖ్యలు చేశారు. మాల్దీవులు పూర్తి స్వతంత్రంగా ఉండాలని భావిస్తున్నట్లు ఆయన అన్నారు. హిందూ మహాసముద్రంలో చిన్న దీవుల సమూహామైన మాల్దీవులపై పట్టుకోసం భారత్, చైనా రెండూ పోటీ పడుతున్న వేళ.. ఆయన నుంచి ఈ వ్యాఖ్యలు



వచ్చాయి.' మా గడ్డపై భారత సైన్యం ఉంది. ఇతర దేశాలకు చెందిన సైన్యం మా వద్ద ఉన్నా కూడా నా స్పందన ఇలాగే ఉంటుంది. ఇక్కడ ఉన్న సైన్యం గురించి ఇప్పటికే భారత్ ప్రభుత్వంతో సంప్రదింపులు ప్రారంభించాం. అవి విజయవంతంగా జరుగుతున్నాయి. రెండు వర్గాలకు ప్రయోజనం చేకూర్చే ద్వైపాక్షిక సంబంధాలను మేం కోరుకుంటాం. భారత దళాల స్థానంలో ఇతర దేశాలకు చెందిన బలగాలను అనుమతించం. వారిని వెళ్లమనడమంటే.. చైనా లేక ఇతర దేశాలకు చెందిన దళాలను అనుమతిస్తామని కాదు' అని మయిజ్జు అంతర్జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. మాల్దీవుల్లో మోహరించిన భారత బలగాలు.. భారత్ సహకారంతో ఏర్పాటు చేసిన రాడార్ స్టేషన్లు, నిఘా విమానాల నిర్వహణ బాధ్యతలను చూస్తాయి. భారత యుద్ధ నౌకలు మాల్దీవుల ప్రత్యేక ఆర్థిక జోన్‌లో గస్తీకి సహకరిస్తాయి. ప్రొగ్రెసివ్ పార్టీ ఆఫ్ మాల్దీవ్స్ నేత, పీపుల్స్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించిన అభ్యర్థి మొహ్మద్ మయిజ్జు ఇటీవల మాల్దీవులు కొత్త అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఆయన నవంబరు 17న ప్రమాణస్వీకారం చేయనున్నారు. చైనా అనుకూల వాదిగా పేరొందిన మాజీ అధ్యక్షుడు యామీన్‌కు మయిజ్జు సన్నిహితుడు. హిందూ మహాసముద్రంలో చిన్నదీవుల సమూహామైన మాల్దీవులకు భారత్‌తోనే అనుబంధం ఎక్కువ. అయితే 2013లో అధికారంలోకి వచ్చి యామీన్ గయూమ్ భారత్ వ్యతిరేక ప్రచారాన్ని ప్రారంభి చైనాకు దగ్గరయ్యాడు. ఇప్పటివరకు అధికారంలో ఉన్న ఇబ్రహీం సోలిహ్ భారత్‌లో సన్నిహిత సంబంధాలకు కృషి చేశారు. మయిజ్జు రాకతో మళ్లీ చైనా వైపు వెళ్లేందుకు మాల్దీవులు ప్రయత్నించవచ్చని భారత రక్షణ రంగ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భారత పశ్చిమ తీరానికి సమీపంలో ఉన్న లక్షదీవులకు కింద ఈ మాల్దీవులు ఉన్నాయి. మధ్య ఆసియా నుంచి తూర్పు ఆసియాకు వెళ్లే కీలకమైన సముద్రమార్గం ఇక్కడకు సమీపంలోనే ఉంది. మాల్దీవులు చిన్న దేశం కావడంతో భారత్ ఎక్కువగా సాయం చేసింది. మాల్దీవుల్లో చైనా ఎలాంటి చర్యలకు పాల్పడినా భారత భద్రతపై పెనుప్రమాదం చూపించే అవకాశం ఉంది. దీంతో ముందుగానే మాల్దీవుల యంత్రాంగాన్ని కట్టడిచేయాలని రక్షణ రంగ నిపుణులు కోరుతున్నారు.

# చైనా మాజీ ప్రధాని లీ కెకియాంగ్ మృతి

**బీజింగ్, అక్టోబరు 27:** చైనా మాజీ ప్రధాని లీ కెకియాంగ్ (68) కన్నుమూశారు. గుండెపోటుతో శుక్రవారం తెల్లవారుజామున ఆయన మరణించినట్లు అక్కడి మీడియా తెలిపింది. 2013 నుంచి మార్చి 2023 వరకు ఆయన చైనా ప్రధానిగా ఉన్నారు. ప్రస్తుత చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌కు ఆయన అత్యంత సన్నిహితుడిగా పేరుంది. ఈ యేడాది మార్చిలో ప్రధాని పదవి నుంచి వైదొలిగారు. అనంతరం ఆయన షాంఘైలో విశ్రాంతి తీసుకొంటున్నారు. జిన్‌పింగ్ పదవీకాలం మూడోసారి పొడిగించకపోతే, లీ కెకియాంగ్ ఆ స్థానానికి పోటీపడే ప్రధాన వ్యక్తుల్లో ఒకరు. ఈ యేడాది జిన్‌పింగ్ ఆయన్ను పక్కనబెట్టి లీ చియాంగ్‌ను ప్రధానిగా చేశారు. పేకింగ్ యూనివర్సిటీలో లీ కెకియాంగ్ ఆర్థికవేత్తగా పనిచేశారు. స్వేచ్ఛా మార్కెట్ ఆధారిత ఆర్థిక వ్యవస్థను కెకియాంగ్ సమర్థించేవారు. కానీ జిన్‌పింగ్ మాత్రం మార్కెట్‌పై పూరినత నియంత్రణ ఉండాలని కోరుకొనేవారు. గత మార్చిలో చివరిసారిగా పబ్లిక్ మీటింగ్‌లో లీ మాట్లాడుతూ 'అంతర్జాతీయ పరిస్థితులు ఎంతగా మారినా చైనా అభివృద్ధి ఆగదు. యాంగ్జీ, యెల్లో నదులు వెనక్కి పారడం జరగదు' అని పేర్కొన్నారు. 2020లో ఓ సందర్భంలో మాట్లాడుతూ, చైనాలో 60 కోట్ల మంది ప్రజలు నెలకు కేవలం 140 డాలర్లత బతుకుతున్నారు అని వ్యాఖ్యానించారు. ఇవి దేశంలోని ఆర్థిక అసమానతలపై చర్చకు దారితీశాయి. చైనాలో ఆర్థిక సమస్యలను గుర్తించడం అంటే పరిష్కారాలను వెతకడమనే అని ఆయన పేర్కొన్నారు. సాధారణంగా సిసిపిలో ఇంజినీర్ల ఆధిపత్యం ఎక్కువ. కానీ లీ ఆర్థిక వేత్త కావడం విశేషం. చైనాలోని అన్హుయి ప్రావిన్‌సలో గల ఓ కమ్యూనిస్టు పార్టీ అధికారి ఇంట్లో లీ కెకియాంగ్ జన్మించారు. దేశంలో సాంస్కృతిక విప్లవం సమయంలో లీ పొలం పనులు చేసేవారు. కానీ ఆ తర్వాత చైనా కమ్యూనిస్టు పార్టీలో లీ రెండో శక్తిమంతమైన నేతగా ఎదిగారు.

# ప్రతీకారం తీర్చుకున్న అమెరికా

## సిరియాలోని ఇరాన్ దళాల స్థావరాలపై దాడి!

**తెహ్రాన్, అక్టోబరు 27:** ఇరాన్, సిరియాలోని తమ స్థావరాలపై గత కొన్ని రోజుల్లో జరిగిన 12 దాడులకు అమెరికా ప్రతీకారం తీర్చుకుంది. ఇందుకోసం తూర్పు సిరియాలోని ఇరాన్ మద్దతున్న సాయుధ బలగాలపై గగనతల దాడులు నిర్వహించింది. ఈ విషయాన్ని అమెరికా రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్ శుక్రవారం ప్రకటించారు. అధ్యక్షుడు జోబైడెన్ ఆదేశాల మేరకే ఈ దాడులు చేసినట్లు వెల్లడించారు. తాము దాడి చేసిన ప్రదేశాలను ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ వాడుతోందని చెప్పారు. ప్రస్తుతం గాజాలో జరుగుతున్న సంక్షోభానికి ఈ దాడులకు సంబంధం లేదని లాయిడ్ ఆస్టిన్ వివరణ ఇచ్చారు. అమెరికా దళాలపై దాడులను ఏ మాత్రం సహించబోమని తెలియచేసేందుకే ఈ చర్యను చేపట్టినట్లు చెప్పారు. అమెరికా దళాలపై జరుగుతున్న దాడుల వెనుక ఇరాన్ హస్తం ఉందని, వాటిని చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. గతంలో కూడా బైడెన్ ఆదేశాల మేరకు పశ్చిమాసియాలోని సాయుధ మూకలపై అమెరికా దాడులు చేసింది. కానీ ఈ సారి మానరతం ఆ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొనడంతో ఇరాన్‌కు బలమైన హెచ్చరిక జారీచేసేందుకు ఈ నిర్ణయం తీసుకొంది. అక్టోబరు 17 నుంచి అమెరికా దళాలపై 12 దాడులు జరిగాయి. ఈ దాడుల్లో కొందరు సైనికులు గాయపడ్డారు. ఓ మిలిటరీ కాంట్రాక్టరు గుండెపోటుతో మరణించారు. మరో 900 మంది సైనికులను



పశ్చిమాసియాలో మోహరిస్తున్నట్లు అమెరికా ప్రకటించింది. ఇప్పటికే ఈ ప్రాంతంలో రెండు విమాన వాహక నౌకలను మోహరించింది. బుధవారం నాడు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మాట్లాడుతూ, ఇరాన్ పాలకుడికి తీవ్ర హెచ్చరికలు జారీచేశారు. 'అమెరికా దళాలకు ఎదురొస్తే, తగిన రీతిలో స్పందిస్తామని, అందుకు సిద్ధంగా ఉండాలని అయాతుల్లాను హెచ్చరిస్తున్నా' అని పేర్కొన్నారు. అమెరికాకు ఆత్మరక్షణ హక్కు ఎప్పుడూ ఉంటుందని పెంటగాన్ ప్రతినిధి బ్రిగేడియర్ జనరల్ పాటన రైడర్ పేర్కొన్నారు.




# బిజెపికి బిగ్‌షాక్ - సొంతపార్టీ ఏర్పాటు చేసిన రెబల్ నేత నారాయణ్ త్రిపాఠి

**భోపాల్ , అక్టోబరు10:** మధ్య ప్రదేశ్ అసెంబ్లీ నెన్ని కలవేల బీజేపీకి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీ మంత్రి నారయణ్ త్రిపాఠి తిరుగు బాటు బావుటా ఎగుర వేశారు. సొంత పార్టీ ఏర్పాటు చేశారు. విద్య జనతా పార్టీ పేరుతో పార్టీని ప్రకటిం చారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే 25 మంది అభ్య ర్థుల జాబితాను శుక్రవారం విడుదల చేశారు. మైహర్ అసెంబ్లీ నియోజక వరగనం నుంచి నారాయణ్ రాణే పోటీ చేస్తున్నారు.

# ప్రభుత్వ ఉద్యోగి రెండో పెళ్లి చేసుకోరాదు అసోం సిఎం హిమంత బిశ్వశర్మ

**గువాటీ, అక్టోబరు10:** ప్రభుత్వ అనుమతి లేకుండా ఏ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి రెండవ పెండ్లి చేసుకోరాదని అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ అన్నారు. తమ సర్వీస్ నిబంధనల ప్రకారం అసోం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి రెండో వివాహానికి అనర్హుడని చెప్పారు. ఏదైనా మతంలోమీరు రెండో వివాహం చేసుకునే వెసులుబాటు ఉంటే అందుకు ప్రభుత్వ అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు. ఉద్యోగి మరణాంతరం పెన్షన్ గురించి ఇద్దరు భార్యల మధ్య వివాదం తలెత్తుతోందని ఇలాంటి అంశాలను పరిష్కరించడం సంక్లిష్టంగా మారినట్లు గుర్తించామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి రెండో వివాహం చేసుకోరాని సర్వీసు నిబంధనలు ఎప్పుడి నుంచోఉన్నాయని, అయితే ప్రస్తుతం ఈ నిబంధనలను అవలు చేయాలని నిర్ణయించుకు న్నామని సీఎం చెప్పారు. అక్టోబర్ 20న అదనపు ప్రధాన కార్యదర్శి నీరజ్ వర్మ ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఉత్వర్వులు జారీ చేశారు.



బహు భార్యత్వాన్ని నిషేదిస్తూ ఓ చట్టాన్ని తీసుకువస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన క్రమంలో అసోం సీఎం చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. అసోం అడ్వకేట్ జనరల్ దేవజిత్ లోన్ సైకియా నేతృత్వంలో అసోం ప్రభుత్వం బహుభార్యత్వ రద్దుపై ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీని కూడా నియమించింది.

# రైతులను ఆదుకోవాలి - పిసిసి మాజీ అధ్యక్షుడు డాక్టర్ సాకే శైలజనాథ్

**అనంతపురం క్లాక్‌టవర్,అక్టోబర్ 27,ప్రభాత వార్త:** అనంతపురం జిల్లా నీటి ఎద్దడికి గురి అవుతుంది.ప్రస్తుత ప్రభుత్వం యొక్క చేతకానితనం వల్ల నీళ్లు ఎలా వాడుకోవాలో తెలియకపోవడం



వల్ల వాటి పట్ల శ్రద్ధ లేకపోవడం అనంతపురం జిల్లా కరువు ఏర్పడే పరిస్థితులు వస్తున్నాయి.ఇప్పటి కూడా సాగునీరు,త్రాగునీరు విషయాలపైన ప్లానింగ్ లేకపోవడం అనంతపురం జిల్లా ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ పెద్దల్ని కోరుకుంటున్నాం జిల్లాలోని అన్ని చేరువులు నీరు నింపాల్సిన అవసరం ఉంది త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా ఉండాలంటే తక్షణం మీరు అలోచించే సందర్భం వచ్చింది పీఏ బిఆర్ కింద ఉరవకొండ, కూడేరు, గార్లదిన్నె, శింగనమల, రాప్తాడు, ధర్మవరం మీదుగా కేనాల్ ఉంది,దీని ద్వారా అన్ని చెరువులకు నీరును వదిలి,త్రాగునీటి ఇబ్బంది లేకుండా ఉంటాది.అనాటి కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో హంద్రీనివా 50 టిఎంసిలు సాగునీటి సామర్థ్యంతో ఆరోజున ఈ జిల్లా యొక్క నీటి సమస్య తీర్చడానికి కృష్ణా నది ద్వారా బ్యాక్ వాటర్ తీసుకురావడం జరిగింది.దాదాపు 1000 క్యూసుక్కుల నీరు రావాలి ప్రస్తుతం 200 లేక 300 క్యూసెక్కుల నీరు రావడానికి కష్టంగా ఉంది.వర్ష ప్రభావ పరిస్థితి వలన శ్రీశైలం కూడా నీరు చాలా వేగంగా కిందికి పోతున్నాయి.నీటి మట్ట అనుకూలించక పోతే హంద్రినివా నుంచి జీడిపల్లికి నీరు తోడుకోవడానికి హంద్రినివా కెనాల్‌కి ఇబ్బంది వచ్చే ప్రమాదం ఉంది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బండ్లపల్లి ప్రతాపరెడ్డి,జిల్లా ఉపాధ్య క్షులు కాపు గాజుల వాసు.ఓబిసి జిల్లా అధ్యక్షులు రామ్ చరణ్ యాదవ్,గార్లదిన్నె మండల కన్వీనర్ ఓబిరెడ్డి,నగర మైనార్టీ అధ్యక్షులు శర్మాస్ వలి,బుక్కరాయ సముద్రం మండల కన్వీనర్ సురేస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాలుగు రైల్వే భద్రతా సర్కిళ్లకు కొత్త కమిషనర్లు

### - ద.మ రైల్వే భద్రతా కమిషనర్‌గా మాధవి

### - కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 27 ప్రభాతవార్త** భారతీయ రైల్వేలో సీనియర్అడ్మినిస్ట్రేషన్ రగేడ్ హోదాలో పనిచేస్తున్న నలుగురు ఉన్నతాధికారులను నాలుగు రైల్వే భద్రతా సర్కిళ్లకు కొత్తగా భద్రతా కమిషనర్లుగా నియమిస్తూ కేంద్ర పౌర విమానయ మంత్రిత్వశాఖ కార్యదర్శి జార్జ డి టొప్పొ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ సర్కిల్‌లో పని చేస్తున్న రంజీవ్ సక్సేనాను ఈశాన్య రైల్వే లక్నో సర్కిల్‌కు బదిలీ చేశారు. ఆయన స్థానంలో ఐఆర్ఎస్ఎస్ఇ క్యాడర్ అధికారిణి మాధవిని నియమించారు. అలాగే భారతీయ రైల్వేకు చెందిన ఐఆర్ఎస్ఇ క్యాడర్ అధికారులు, దినేష్ చంద్ దిష్వాల్‌ను నార్ధన్ రైల్వే న్యూ ఢిల్లీ సర్కిల్‌కు, సుమీత్ సింఘల్‌ను ఈశాన్య సరిహద్దు రైల్వే హౌరా సర్కిల్‌కు, బ్రిజేష్‌కుమార్ మిశ్రాను ఆగ్నేయ రైల్వే హౌరా సర్కిళ్లకు భద్రతా కమిషనర్లుగా నియమించినట్లు ఆయన తమ ఆదేశాల్లో పేర్కొన్నారు.



ఆలయ ఈవోకు విరాళం అందిస్తున్న దాతలు

## ఇంద్రకీలాద్రిలో నేడు గిరిప్రదక్షిణ

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 27, ప్రభాతువార్త' :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం వైదిక కమిటీ సూచనల మేరకు లోక కళ్యాణార్ధం భక్త జన శ్రేయస్సు కొరకు మరియు హిందూ ధర్మ ప్రచారము నిమిత్తం ప్రతినెల పౌర్ణమి రోజున ఉదయం గం॥5.55ని॥లకు ఘాట్‌రోడ్డు వద్ద శ్రీ కామధేను అమ్మవారి ఆలయం నుండి ప్రారంభమై కుమ్మరిపాలెం, నాలుగు స్తంభాల సెంటర్, సితార, కబేళా, పాల ఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట, నెహ్రూ బొమ్మసెంటర్, బ్రాహ్మణవీధి గుండా ఉదయం 9 గంటలకు కనకదుర్గానగర్ మహామండపానికి చేరుకుంటుందని, భక్తులు విరివిగా పాల్గొని స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కావలసినదిగా ఆలయ ఈవో కెఎస్ రామారావు తెలిపారు. ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిత్యము నిర్వహించే అన్నదాన పథకమునకు విజయవాడ న్యూ ఆర్టీసి కాలనీకి చెందిన పోతూరి విజయలక్ష్మి మరియు కుటుంబ సభ్యులు రూ.1,00,111/-లవిరాళమును ఆలయ ఈవో కెఎస్ రామారావుకు అందచేశారు. దాతలకు స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేసి ప్రసాదము, అమ్మవారి చిత్రపటము, శేషవస్త్రము అందచేశారు.

# అక్రమ మైనింగ్‌లతో అధికార పార్టీ నేతలు దోపిడి

## సైదాపురంలో మైనింగ్‌ను పరిశీలించిన టిడిపి బృందం



**సైదాపురం(నెల్లూరు), అక్టోబర్ 27, ప్రభాతవార్త** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని సైదాపురం మండలంలో ఎటువంటి అనుమతులు లేకుండా అధికార పార్టీ కీలక నేతలు వారి అనుచరులతో అక్రమ మైనింగ్ నిర్వహిస్తూ వేల కోట్ల రూపాయలు దోపిడి చేస్తున్నారని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. సైదాపురం మండల పరిధిలోని తుమ్మల తలుపూరు గ్రామంలో లీజు గడువు ముగిసి ఉన్న జయలక్ష్మి మైనింగ్‌ను టీడీపీ బృందం శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో మైనింగ్ చట్టం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బూట్ల కింద నలిగిపోతుందని, ఈ నాలుగు సంవత్సరాల ఏడు నెలల్లో మైనింగ్ చట్టానికి విలువ లేకుండా చేశారని అన్నారు. సైదాపురం మండలంలో అధికార పార్టీ కీలక నేతలు అయిన మైనింగ్ శాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జిల్లా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కనుసన్నల్లో వారికి సంబంధించిన అనుచరులు అక్రమ మైనింగ్ నిర్వహిస్తూ వేల కోట్ల రూపాయలు దోపిడి చేస్తున్నారని తెలిపారు. తుమ్మలతలుపూరు గ్రామంలో ఉన్న జయలక్ష్మి మైనింగ్‌కు సంబంధించిన మైనింగ్ గడువు ముగిసిన ఆ కంపెనీ లీజును రెన్యువల్ చేయకుండా చేస్తూ తమకు మైనింగ్ వదిలివేయాలని వైసీపీ నేతలు బెదిరిస్తూ ఆ ప్రాంతంలో ఉన్న క్వార్ట్జ్‌ను అక్రమంగా తరలిస్తున్నారని తెలిపారు. మైనింగ్‌ను పరిశీలించేందుకు వస్తున్న టీడీపీ బృందంపై పోలీసులు ఎక్కడికక్కడ నిర్బంధం చేశారని వారి కళ్లుకప్పి ఈ ప్రాంతానికి రావడం జరిగిందని, తెలిపారు. మొలకలకండ్ల సమీపంలో ఉన్న 2వేల సంవత్సరాల చరిత్ర కలిగిన సిద్దలయ్య కొండను విధ్వంసం చేస్తూ కోర్టు ఆర్డర్‌ను సైతం లెక్కచేయకుండా జిల్లా మంత్రి అనుచరులు ఖనిజ సంపదను దోచుకుంటున్నారని తెలిపారు. అలాగే మంత్రి పీఏ మండలంలో ఉన్న పాలూరు రాజుపాలెం గ్రామంలో ఉన్న సుమారు 200 ఎకరాల మేత పోరంబోకు భూముల్లో అక్రమ తెల్లరాయి తవ్వకాలు నిర్వహించి దోపిడికి పాల్పడ్డారని అన్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్‌లో క్వార్ట్జ్‌కు విపరీతమైన రేట్లు రావడంతో ఒక లారీ లోడ్ ఎత్తితే రూ.5లక్షల రూపాయలు మిగిలే పరిస్థితి ఉండటంతో సైదాపురం మండలంలో కనీసం రోజుకు వంద నుంచి 200 లారీలు క్వార్ట్జ్ బయట ప్రాంతాలకు తరలించడం జరిగిందని అధికారులు, వైసీపీ కీలక నేతలు కుమ్మక్కై రోజుకు రూ.10కోట్ల రూపాయల మేరకు దోపిడి జరిగిందని తెలిపారు. చివరకు 2వేల సంవత్సరాల చరిత్ర కలిగిన సిద్దలయ్య కొండను కూడా వదలకుండా ఇష్టారాజ్యంగా ధ్వంసం చేశారని అన్నారు.

# బలహీన వర్గాలకు నయవంచన చేయడానికి వైఎస్సార్సీ బస్సు యాత్ర

## - శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షుడు బికె.పార్థసారధి

**అనంతపురం, అక్టోబర్ 27 ప్రభాతవార్త బ్యూరో** బడుగు బలహీన పేద వర్గాలకు నయవంచన చేస్తూ సామాజిక బస్సు యాత్ర చేయడం సిగ్గు చేటు అని, వైసీపీపై శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు బికె.పార్థసారథి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. శుక్రవారం అనంతపురం పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నా ఎస్సీ నా ఎ స్టీ నా బిసి నా మైనార్టీ అంటూ సామాజిక న్యాయానికి గొంతు కోసి సామాజిక బస్సు యాత్ర చేయడం హాస్యాస్పదంగాఉందన్నారు. వైఎస్ఆర్‌సిపి బిసిల వెన్నెముఖ అని చెప్పి బిసి రిజర్వేషన్లు కోత కోయడం ఎంత వరకు సమంజసం అని నిలదీశారు. బిసిల ద్రోహి జగన్‌మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. నవరత్నాల పేరుతో నవమోసాలు చేసి ప్రజలను నట్టేట ముంచారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అన్నా క్యాటీన్లు పెళ్లి కానుక నిరుద్యోగ భృతి విదేశీ విద్య ఇలాంటి ఎన్నో సంక్షేమ పథకాలను రద్దు చేయడంపై మండి పడ్డారు. వైసీపీ అధికారంలోకి వస్తే ఏటా జనవరిలో జాబ్‌క్యాలెండర్ అని చెప్పి నిరుద్యోగులను నిండా నట్టేట మ ఉంచారని తీవ్ర




ఆగ్రహం వ్యక్తం చేశారు. పచ్చని పంట పొలాల్లో గంజాయి మొక్కలను పెంచడం ప్రోత్సహించి ఆంధ్రప్రదేశ్‌ని గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చారన్నారు. నాసిరకం మందు తయారు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడడంపై ఆవేదన చెందారు. చంద్రబాబును విమర్శించే నైతిక హక్కు గోరంట్ల మాధవ్‌కు లేదన్నారు. నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. అందుకనే రానున్న ఎన్నికల్లో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే తిరిగి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిని చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలియజేశారు. గోరంట్ల మండలానికి చెందిన జర్నలిస్టు ఈశ్వర్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. నిజాలు నిర్భయంగా రాసినందుకే ఈశ్వర్‌పై దాడి చేశారని దాడి చేసిన వారిని ఎంతటి వారిపై వారి వెనక ఎవరన్నా కేసు నమోదు చేసి శిక్షించాలన్నారు. దాడి జరిగిన ఈశ్వర్ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ మేము అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కురుబ సాధికార కన్వీనర్ గంగులకుంట రమణ, రాష్ట్ర టిడిపి వడ్డెర సాధికార కన్వీనర్ వడ్డే వెంకట్ మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గౌస్ అనంతపురం బిసిసి అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా జెసి దివాకర్‌రెడ్డి - ఇరిగేషన్ ఎస్సీతో భేటి

**అనంతపురం, అక్టోబర్ 27 ప్రభాతవార్త బ్యూరో** టిడిపి సీనియర్ నాయకుడు, మాజీ ఎంపి జేసి దివాకర్‌రెడ్డి రైతుల ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించారు. తాడిపత్రి నియోజకవర్గం పెద్దవడుగూరు మండల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా చిన్న నీటి పారుదల శాఖ ఎస్సీ రాజశేఖర్‌ను మాజీ ఎంపి జేసి దివాకర్‌రెడ్డి శుక్రవారం అనంతపురం ఇరిగేషన్ ఆఫీసులో కలిసి విన్నవించారు. ఆరోగ్యం సహకరించకపోయినా పెద్దవడుగూరు మండల రైతుల కోసం ఎస్సీని కలిసి వివరించారు. మేము అధికారంలో ఉన్నా, లేకపోయినా ప్రజల పక్షానే ఉంటామని చెబుతూ పెద్దవడుగూరు ప్రాంత రైతులు సాగునీటితో పడుతున్న ఇబ్బందులను ఎస్సీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. మాజీ ఎంపి జేసి దివాకర్‌రెడ్డి వెంట టిడిపి నాయకుడు బుగ్గయ్య చౌదరి, తదితర పెద్దవడుగూరు ప్రాంత రైతులు ఉన్నారు.



# ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా 2024లో చంద్రబాబు ప్రమాణస్వీకారం చేయటం తథ్యం

## -ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక్క అవకాశం అంటూ అధికారంలోకి వచ్చిన వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ కలిగించిన నష్టాలను, కూలిపోయిన వ్యవస్థలను తిరిగి గాడిలో పెట్టాలంటే, ప్రజలకు సుస్థిరమైన రాజధానిని కల్పించాలంటే అది నారా చంద్రబాబునాయుడు వల్లనే సాధ్యమవుతుందని, 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావటాన్ని, చంద్రబాబునాయుడు సిఎంగా ప్రమాణ స్వీకారం చేయటాన్ని ఎవ్వరూ అడ్డుకోలేరని తెలుగుదేశం పార్టీ నేతలు ధీమా వ్యక్తంచేశారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని శేషాచల శ్రీవేంకటేశ్వరస్వామి వారి కళ్యాణ మండపంలో శుక్రవారం సాయంత్రం ఏర్పాటుచేసిన నియోజకవర్గస్థాయి పార్టీ కార్యకర్తల సమావేశంలో ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ, జగ్గయ్యపేట ఇన్‌ఛార్జి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి ఉత్సాహ పూరితంగా ప్రసంగిస్తూ రాబోవు రోజులు మంచి రోజులు కానున్నాయని ఆశాభావం వ్యక్తపర్చారు. బాబు షూరిటి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని ఇంటింటికి ప్రచారం చెయ్యాలని, ఓటర్ వెరిఫికేషన్ కుటుంబ సాధికార సాధకులు టెలిగ్రామ్ బాటలో అప్‌లోడ్ చెయ్యాలని సూచించారు. సంస్థాగత నిర్మాణం, పెండింగ్ ఉన్న క్లష్టర్ యూనిట్ కమిటీల నియామకాలు చేయాలని, ఇంటింటి ప్రచారంలో నియోజకవర్గంలోవున్న స్థానిక సమస్యలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ అవినీతి గురించి ప్రజలకు వివరించి టిడిపి మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని కోరారు. చంద్రబాబునాయుడుపై అక్రమ కేసు బనాయించి అరెస్టు చేయటాన్ని రాష్ట్ర ప్రజలంతా చూస్తూనే ఉన్నారని, రాబోవు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పేందుకు ఓటర్లు నిరీక్షిస్తున్నారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కో-కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, టిడిపి రాష్ట్ర డ్వాక్రా అంగన్‌వాడీ అధ్యక్షురాలు ఆచంట సునీత, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి కొఠారి సత్యనారాయణప్రసాదు, జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ రాధాకృష్ణమూర్తి, నాయకులు మేకా వెంకటేశ్వర్లు, కట్టా వెంకట నరసింహారావు, వడ్లమూడి రాంబాబు, మైనేని రాధాకృష్ణ, గింజుపల్లి రమేష్, గద్దం హుస్సేన్, గద్దె రాజ్యలక్ష్మి, అమ్మనబోయిన రాణి, ఆవుల రామారావు, షేక్ సత్తార్, కసుకుర్తి శ్రీనివాసరావు, షేక్ మదార్, కారుపాటి దేవిడ్, తాటి రామారావు తదితర పార్టీ కన్వీనర్లు, కార్యదర్శులు, క్లష్టర్ ఇన్‌ఛార్జీలు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

**చంద్రబాబు క్షేమంగా రావాలని కనకదుర్గమ్మకు సారె సమర్పణ**

అక్రమ కేసులతో చంద్రబాబును అరెస్ట్‌చేయటం అన్యాయమని, ఆయన క్షేమంగా బయటకు రావాలని, భువనేశ్వరికి మనోనిబ్బరం, ఆత్మస్థైర్యం కలిగించాలని కోరుతూ జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు, కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి శుక్రవారం విజయవాడ శ్రీకనకదుర్గమ్మ వారిని దర్శించుకుని, పూజలు చేసి సారెను సమర్పించారు.

# అభివృద్ధి కోసం పరితపించిన వ్యక్తి చంద్రబాబు

## - ఎమ్మెల్సీ, సమన్వయకమిటీ చైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్

## - కుప్పంలో లక్ష మెజార్టీ సాధిద్దాం..

## - భువనేశ్వరమ్మ సభలకు జనం బ్రహ్మారథం !!

**కుప్పం, అక్టోబర్ 27 ప్రభాతవార్త :** పద్నాలుగు ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసి అభివృద్ధి కోసం పరితపించిన వ్యక్తి చంద్రబాబునాయుడు అని ఎమ్మెల్సీ, కుప్పం టిడిపి సమన్వయ కమిటీ చైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. శుక్రవారం కమతమూరు శ్రీ దండుమారెమ్మ ఆలయ ప్రాంగణం వద్ద కుప్పం నియోజకవర్గ తెదేపా సమావేశం జరిగింది. ఈసందర్భంగా డా॥ కంచర్ల మాట్లాడుతూ అవినీతి, అక్రమాలు అనేవి చంద్రబాబు రాజకీయ జీవితంలో లేవన్నారు. గతంలో దేశ రాజకీయాల్ని శాసించడంతో పాటు రాష్ట్రపతులు, స్పీకర్ల ఎంపికలో కీలకంగా వ్యవహరించారన్నారు. అలాంటి గొప్ప నేతను స్కిల్ స్కాం పేరిట అక్రమంగా జైలుకు తరలించారన్నారు. చంద్రబాబుకు మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా 48 రోజులుగా దేశం శ్రేణులు నిరసనలు, దీక్షలు చేపట్టాయన్నారు. తండ్రి, భర్త సిఎంలుగా పనిచేసినా ఏనాడు రాజకీయాల్లో జోక్యం చేసుకోని నారా భువనేశ్వరమ్మ నేడు చంద్రబాబుకు జరిగిన అన్యాయా న్ని ప్రజలకు వివరించాలనే ఉద్దేశంతోనే నిజం గెలవాలి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ముఖ్యంగా మహిళలు చంద్రబాబుకు జరిగిన అన్యాయంపై కన్నీటి పర్యంతమవుతున్నారన్నారు. చంద్రగిరి, తిరుపతిలో జరిగిన భువనేశ్వరమ్మ సభలకు జనం బ్రహ్మారథం పట్టారన్నారు. కుప్పం నియోజకవర్గంలో సైతం ఈసారి చంద్రబాబుకు లక్ష మెజార్టీ సాధించేందుకు నేతలు, కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు. మరలా చంద్రబాబును ముఖ్యమంత్రి చేయడమే అందరి లక్ష్యంగా ఉండాలన్నారు. బాబుతోనేను కార్యక్రమాన్ని గ్రామాల్లో విస్తృతంగా నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ, మహాశక్తి పథకాల ప్రచారం విస్తృతం చేయాలన్నారు. అధికార పార్టీ నేతలు పెట్టే కేసులకు భయపడే ప్రసకే లేదన్నారు. సమావేశంలో ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, పరిశీలకుడు గాజుల ఖాదర్ బాషా, కన్వీనర్ ఆర్. చంద్రశేఖర్, రాష్ట్ర అధికార ప్రతినిధి గౌనివారి శ్రీనివాసులు, రాష్ట్ర నేతలు గోపీనాథ్, డా॥ బిఆర్ సురేష్‌బాబు, పార్టీ అధ్యక్షులు రాజ్‌కుమార్, ప్రేమ్‌కుమార్, విశ్వనాథనాయుడు, బాబునాయుడు, ఆనందరెడ్డి, నేతలు సాంబశివ ం, డా॥ వెంకటేష్,సత్యేంద్రశేఖర్, శాంతారాం, కాణిపాకం వెంకటేష్, మునిరాజు, ఆరు ్మగం, మణి, పార్థసారథి, వెంకటేష్, రామచంద్ర, మహేంద్ర, ఎవి రవి, అనసూయతో పాటు మండలాల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మునిరత్నమ్మ కుటుంబాన్ని పరామర్శించిన భువనేశ్వరి

**రేణిగుంట, అక్టోబరు 27 ప్రభాతవార్త: రేణిగుంట** మండలం తూకివాకం పంచాయతీ ఎర్రమరెడ్డిపాళెం గ్రామానికిచెందిన సురా మునిరత్నమ్మ కుటుంబాన్ని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి నిజం గెలవాలి పర్యటనలోభాగంగా శుక్రవారం పరామర్శించారు. చంద్రబాబు అరెస్టును జీర్ణించుకోలేక మునిరత్నమ్మ హఠాత్తుగా మరణించారు. ఈ నేపథ్యంలో నారా భువనేశ్వరి మునిరత్నమ్మ కుటుంబాన్ని పరామర్శించడానికి వచ్చారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి తామున్నామని భరోసా ఇచ్చారు. కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు. తక్షణ ఆర్థిక సాయం కింద 3 లక్షల రూపాయలు అందజేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు డీఎస్పీ భవ్య కిషోర్ సూచనలతోరూరల్ సీఐ సుబ్బరాయుడు, ఎస్ఐ ధర్మారెడ్డి తమ సిబ్బందితోకట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టారు. పర్యటనలో మాజీ కేంద్రమంత్రి పనబాక లక్ష్మి, మాజీ మంత్రి అమర్‌నాథరెడ్డి, మాజీ స్పీకర్ ప్రతిభ భారతి, శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి సుధీర్‌రెడ్డి, టీడీపీ ప్రముఖ నేతలు నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి, పులివర్తి నాని, చల్లాబాబు, టీడీపీ జిల్లా నాయకులు శ్రీధర్‌వర్మ, చెర్లోపల్లి సుబ్రహ్మణ్యంరెడ్డి, రిషితారెడ్డి, మునస్వామినాయుడు, రేణిగుంట మండల టీడీపీ అధ్యక్షుడు మునిచంద్రారెడ్డి, మాజీ టీడీపీ అధ్యక్షుడు చిన్నారెడ్డి, రేణిగుంట పట్టణ టీడీపీ అధ్యక్షుడు మహబూబ్ బాషా, డి.పుష్పనాథం, గజేంద్రరెడ్డి, కొరియర్ రవి, అడ్వకేట్ ఉదయకుమార్‌రెడ్డి, నెల్లూరు సుబ్రహ్మణ్యం, పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సామాజిక సాధికారిక యాత్ర కాదది బూటకపు యాత్ర

## - మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షుడు నెట్టెం రఘురామ్

**జగ్గయ్యపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టింది సామాజిక సాధికారిక యాత్ర కాదని బూటకపు యాత్ర అని మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్ అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో శుక్రవారం తన నివాసం వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రఘురామ్ మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాలుగున్నరేండ్ల పాలనలో సమాజంలోవున్న అన్ని వర్గాలను మోసంచేశారని, రాష్ట్రంలోని ప్రతి కులం, ప్రతి వర్గం కూడా ఎంతో నష్టపోయిందన్నారు. ఎస్‌సిలకు చంద్రబాబు హయాంలో ప్రవేశపెట్టిన 27 పథకాలను రద్దుచేశారని, ప్రధానమైన అంబేద్కర్ విదేశీ విద్యావిధానాన్ని జగన్ వచ్చిన తర్వాత పూర్తి రద్దుచేశారని విచారం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో దళితుల్ని అనేక రకాలుగా హింసిస్తున్నారని, దాదాపు 25 మంది దళిత యువకుల్ని ఇప్పటికే వైఎస్ఆర్‌సిపి వారు పొట్టనపెట్టుకున్నారని ఆరోపించారు. కోడికత్తి కేసులో నిందితుడు శ్రీను ఇప్పటికి జైల్లోనే మగ్గుతున్నాడని, కనీసం అతడిపట్ల కనికరం కూడా లేకుండా సాక్ష్యం చెప్పేందుకు కూడా జగన్ కోర్టుకు రాకుండా దళితులపట్ల ఏమాత్రం ప్రేమ, అభిమానం ఉన్నాయో సుస్పష్టంగా అర్థమవుతుందన్నారు. గతంలో ఆయోషా మీరా హత్యకేసులో వైఎస్ఆర్ కూడా సత్యంబాబుపట్ల




ఏవిధంగా చేశారో ఇప్పుడు ఆయన కొడుకు జగన్ కూడా తండ్రికి మించిన కొడుకులా రుజువు చేసుకుంటున్నాడని ఎద్దేవా చేశారు.

ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు మాయమాటలు చెప్తున్న జగన్మోహనరెడ్డి వారిపట్ల తనకు ప్రేమ ఉంటే వారికి రావాల్సి వేలాది బ్యాక్‌లాగ్ పోస్టులను ఇవ్వటంలేదని ప్రశ్నించారు.

ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ నిధులన్నీ దారిమళ్ళించి కాజేశారనేది కన్పిస్తున్న వాస్తవమన్నారు. ఎస్‌టి ఏజెన్సీ ప్రాంతాన్ని పూర్తిగా గంజాయి వనంగా చేశారు.

## ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించిన కేంద్ర బృందం



**ఐరాల, అక్టోబర్ 27 ప్రభాతవార్త:** కేంద్ర జలశక్తి అభియాన్ కమిటీ బృందం మండలంలో శుక్రవారం పర్యటించి మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈమేరకు బృందం నోడల్ ఆఫీసర్ సచీంద్రకుమార్ పట్నాయక్, సైంటిస్ట్ డాక్టర్ సోమరేంద్రో సింగ్‌లు మండలంలోని వడ్రాంపల్లె, చినకాంపల్లె, కామినాయనిపల్లె, పాతపాళ్యం పంచాయతీలలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన అమృత్ సరోవర్ చెరువులు, కుంటలు, ఫారంపాండ్స్, మామిడి, పూలతోటలు, జలజీవన్ మిషన్ వాటర్ ట్యాంక్‌లు, గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ ఆరోగ్య కేంద్రాలను పరిశీలించారు. ఈసందర్భంగా జంగిల్ క్లియరన్స్‌తోపాటు వర్క్ ఆర్డర్, ఎం.బుక్‌లను పరిశీలించారు. అలాగే వడ్రాంపల్లె పంచాయతీ మిట్టపల్లె వద్ద ఏర్పాటు చేసిన అమృత్ సరోవర్ కుంటను, రైతు వనజ భూమిలో ఏర్పాటు చేసిన పారంపాండ్‌ను, చినకాంపల్లె గ్రామం వద్ద రైతు శ్రీరాములురెడ్డి మామిడి తోటలో ఏర్పాటు చేసిన డాగ్ అవుట్ పారంపాండ్‌ను కాణిపాకం వద్ద డ్వామా నర్సరీని, కామినాయినిపల్లె గ్రామ పంచాయతీల్లో రైతులు సాగు చేస్తున్న మామిడి మొక్కలను, రెడ్డివారిపల్లె గ్రామం వద్ద రైతు రాజారెడ్డి సాగుచేస్తున్న డ్రాగన్ ఫ్రూట్స్ తోటలను పరిశీలించారు. ఈకార్యక్రమంలో డ్వామా పీడీ గంగాభవాని, ఏపీడీలు సునీల్ కుమార్, సుబ్రమణ్యం, ఏపీఓలు సంధ్యారాణి, ఎంపీడీఓ నాగరాజు, పలువురు అధికారులు పాల్గొన్నార

## నడకమార్గంలో మళ్లీ అలర్ట్ ! - చిరుత,ఎలుగుబంటి కదలికలతో భక్తులు గుంపులుగా వెళ్లాలని విజ్ఞప్తి

**తిరుమల,అక్టోబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలకు కాలినడక మార్గమైన అలిపిరి నడకదారిలో మళ్ళీ రెండురోజులుగా చిరుత, ఎలుగుబంటి కదలికలు మొదలయ్యాయి. ఈ రెండు నడకమార్గానికి ఆనుకుని ఉన్న అడవిలో సంచరిస్తున్నట్లు సిసి టివి ట్రాప్ కెమెరాల్లో రికార్డయ్యింది. గతంలో భక్తులపై దాడిచేసిన నడకమార్గంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి సమీపంలోనే ఈ రెండు సంచరిస్తున్నట్లు గుర్తించారు. వెంటనే భక్తులను అప్రమత్తంచేస్తూ, భద్రత సిబ్బందిని భక్తులతో బాటు నడచివెళ్ళేలా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఆదేశాలిచ్చారు. గతంలో కర్నూలుకు చెందిన చిన్నారి రోషితపై దాడిచేసి చంపిన ఘటన తెలిసిందే. నెల్లూరుకు చెందిన మరో నాలుగేళ్ళ కౌశిక్‌పై దాడిచేసి గాయపరిచింది. ఈ ఘటనలను గుర్తుచేసుకుని టిటిడి భద్రత సిబ్బంది నడకమార్గాల్లో భక్తులు అప్రమత్తంగా ఉండాలని, భద్రత సిబ్బంది కూడా గాలిగోపురం నుండి లక్ష్మీనరసింహస్వామి ఆలయం 7వ మైలు ప్రాంతాల్లో వీటి కదలికలున్నట్లు, ఇక్కడి వరకు భద్రత కల్పిస్తారని తెలిపారు. కాగా భక్తులకు రక్షణగా చేతికర్రలు ఇస్తున్న సంగతి తెలిసిందే.ఈ కర్రలు రక్షణగా ఉంటాయని భావిస్తున్నారు. కాగా గత నెలన్నరరోజులుగా తిరుమల నడకమార్గాల్లో చిరుత పులులు, ఎలుగుబంట్లు సంచారం లేకపోవడం, శ్రీవారి సాలకట్ల, నవరాత్రి బ్రహ్మోత్సవాలు జరిగిన సమయంలో కనిపించక పోవడంతో అటు టిటిడి ఇటు భక్తులు కాస్త ఊపిరిపీల్చుకున్నారు. ఇప్పుడు మళ్ళీ రెండురోజులుగా కాలినడక మార్గంలో వేకువజామున, రాత్రి సమయాల్లో ఈ రెండు జంతువులు కదలికలున్నట్లు గుర్తించడంతో భక్తులు ఆందోళన చెందుతున్నారు.



శ్రీ పోలమాంబ మహోత్సవం సందర్భంగా విచ్చేసిన ముఖ్య అతిథి గోగుల రామారావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. దిగువ రెల్లివీధి పంచాయితీ రెల్లికుల సంక్షేమ సంఘం అధ్యక్షులు చెన్న రవిశంకర్, సెక్రటరీ చెన్న శ్రీను క్యాషియర్, టి.తిరుమల రావ్, వి.శివ, సింహాద్రి ప్రసాద్, టిడీపీ నాయకులు బి.రవిశంకర్, సిహెచ్ అశోక్, బి.కుమార్ పాల్గొన్నారు. - విశాఖపట్నం, ప్రభాతవార్త

11లో



విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
26
శనివారం, 28 అక్టోబర్, 2023



# నేడు ఉపరాష్ట్రపతి రాక



విశాఖపట్నం, అక్టోబర్ 27, ప్రభాతవార్త ప్రతినిధి

ఉపరాష్ట్రపతి జగదీస్ ధన్కర్ నగరానికి శనివారం ఉదయం 11గం.కు రానున్నారు. ఆంధ్రవైద్య కళాశాల ఏర్పడి వందేళ్లు పూర్తయిన నేపథ్యంలో విచ్చేస్తున్నారు. ఈ కార్యక్రమంతో పాటు పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొంటారు. పర్యటన ముగిసి, ఆయన తిరుగు పయనమ్యే వరకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున ఆదేశించారు. ఇండియన్ నేవీ, ఎయిర్‌పోర్టు ఆథారిటీ, రెవెన్యూ తదితర శాఖల అధికార్లును అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.

# ఆరోగ్యాంధ్రప్రదేశ్ సీఎం లక్ష్యం

## ఆంధ్రా మెడికల్ కాలేజీలో క్రిటికల్ కేర్ యూనిట్‌కు శంకుస్థాపన : మంత్రి విడదల రజని







11లో

# గవర్నర్‌కి ఘన స్వాగతం



విశాఖపట్నం అక్టోబర్ 27, ప్రభాతవార్త

రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్‌కు విశాఖపట్నం విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది శనివారం ఏఎంసిలో జరగనున్న శతాబ్ది వేడుకల్లో పాల్గొనేందుకు రాష్ట్ర గవర్నర్ శుక్రవారం సాయంత్రం విశాఖపట్నంకు చేరుకున్నారు. జిల్లాకు విచ్చేసిన ఆయనకు విమానాశ్రయంలో జిల్లా ఇన్ చార్జి మంత్రి విడుదల రజని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జి సుభద్ర, జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున, పోలీసు కమిషనర్ ఎ.రవిశంకర్ రెవిన్యూ డివిజనల్ అధికారి హుస్సేన్ సాహెబ్ తదితరులు గవర్నర్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.



# మరో 25 ఏళ్లు జగనే సీఎం



11లో

బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు వైకాపాతోనే
-సీఎం జగన్‌తో సామాజిక విప్లవం
-చంద్రబాబు 14ఏళ్ల పరిపాలనలో చేసింది శూన్యం : ఎంపీ విజయసాయి రెడ్డి

### స్థాయి సంఘం సమావేశంలో

# అన్ని అంశాలు ఆమోదం

## నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి



విశాఖపట్నం, అక్టోబర్ 27, ప్రభాతవార్త

విశాఖపట్నం నగరపాలక సంస్థ స్థాయి సంఘ సమావేశం శుక్రవారం స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ గొలగాని హరివెంకటకుమారి అధ్యక్షతన జివిఎంసీ స్థాయి సంఘం సమావేశ మందిరంలో నిర్వహించడమైనది. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ స్థాయి సంఘం అజెండాలో 52అంశాలను స్థాయి సంఘ సభ్యులు చర్చించి ఆమోదించడమైనదని చైర్‌పర్సన్ తెలిపారు. ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి సుమారు రూ.11.16కోట్ల అభివృద్ధి పనులకు ప్రజారోగ్య విభాగానికి మిగతా 11లో

# రెడ్డి ఆత్మీయ సమ్మేళనం

## కాయల వెంకటరెడ్డి, కెవిఆర్ ఎస్టేట్స్ మేనేజింగ్ పార్టనర్ సురారెడ్డి



విశాఖపట్నం, అక్టోబర్ 27, ప్రభాతవార్త

విశాఖపట్నం గ్రాండ్ బై హోటల్‌లో యస్ఆర్ షాపింగ్ మాల్ గోపీనాధ్‌రెడ్డి ఆధ్వర్యంలో రెడ్డి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరి గింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఉత్తరాంధ్ర వైఎస్ఆర్ సీపీ కోఆర్డినేటర్ వైవి సుబ్బా రెడ్డి పాల్గొన్నారు. రెడ్డి ఆత్మీయ సమ్మేళన కార్య క్రమంలో ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి, కెవిఆర్ ఎస్టేట్స్ మేనేజింగ్ పార్టనర్ కాయల సురారెడ్డి పాల్గొనడం జరిగింది. అనంతరం రెడ్డి కమ్యూనిటీ హాల్ కట్టుకునేందుకు స్థలం నిమిత్తం సుబ్బారెడ్డికి రెడ్డి కుటుంబ సభ్యులు వినతిపత్రం అందజేశారు.

### ఖతార్‌లో నిరాధార ఆరోపణలతో

# మాజీ నావికాదళ అధికారులకు మరణశిక్ష

## రద్దుకు విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌తో మాట్లాడిన ఎంపీ జీవీఎల్
## -న్యాయపరమైన దౌత్యపరమైన అంశాలపై విదేశాలపై విదేశాంగ మంత్రితో చర్చ



విశాఖపట్నం, అక్టోబర్ 27, ప్రభాతవార్త

ఖతార్‌లోని దోహాలో నెలలముందు అరెస్టయిన ఎనిమిదిమంది భారత మాజీ నేవీ అధికారులకు గూడచర్యం ఆరోపణలపై నిన్న ఆ దేశంలోని ప్రాథమిక కోర్టు మరణ శిక్ష విధించడం జరిగింది. మరణ శిక్ష విధించబడిన 8మంది మాజీ నేవీ అధికారులలో ఒకరయిన కమోడోర్ సుగుణకర్ పాకాల కుటుంబ సభ్యులు స్నేహితులు విశాఖపట్నంలో బిజెపీ రాజ్యసభ సభ్యులు ఎంపీ జీవీఎల్ నరసింహారావును కలిసి సహాయం అర్థించారు. గూఢచర్యం యొక్క నిరాధారమైన ఆరోపణలపై మాజీ భారతీయ నావికాదళ అధికారులను మిగతా 11లో

# వీఎంఆర్‌డిఏ సెక్రటరీగా కీర్తి



విశాఖపట్నం, అక్టోబర్27, ప్రభాతవార్త ప్రతినిధి

ఎంఆర్‌డిఏ సెక్రటరీగా దాట్ల కీర్తి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆమె జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున్, జాయింట్ కలెక్టర్ కెఎస్.విశ్వనాధన్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు.

### కోడికత్తి కేసు విచారణ

# డిసెంబర్ 15కి వాయిదా



విశాఖ క్రైం-ప్రభాతవార్త

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన కోడి కత్తి కేసు విచారణను విశాఖ నగర ఎన్ఐఎ ప్రత్యేక కోర్టు డిసెంబర్ 15కి వాయిదా వేసింది. నిందితుడు శ్రీనివాస్ బెయిల్ కోసం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసినట్లు అతడి తరపు న్యాయవాది కోర్టుకు వివరించారు. బెయిల్ పిటిషన్ పై వారం రోజుల్లో తీర్పు వస్తుందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో తదుపరి విచారణను న్యాయస్థానం వాయిదా వేసింది. ఇలాంటి కేసుల్లో ఐదేళ్ల శిక్ష పడటం తన జీవితంలో చూడలేదని ఈ సందర్భంగా శ్రీనివాస్ తరపు న్యాయవాది సలీం మీడియాకు వెల్లడించారు. వాంగ్మూలం ఇచ్చేందుకు సీఎం జగన్ ముందుకు రావడం లేదని, రాజకీయ కోణం వల్లే ఈ కేసు ఇన్నేళ్లు సాగుతోందని ఆయన అన్నారు. హైకోర్టు ఇచ్చిన 8 వారాల స్టే రద్దు కోసం పిటిషన్ వేస్తామని మీడియాకు చెప్పారు.

### బాలికపై లైంగిక దాడికేసులో

# నిందితుడికి 20ఏళ్ళ జైలు శిక్ష





11లో

# నెత్తురోడిన రహదారి

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన లారీ
## -యువకుడు మృతి... మరొకరికి గాయాలు





11లో

# కన్నకూతురుపై తండ్రి అత్యాచారం

గాజువాక, అక్టోబర్ 27, ప్రభాతవార్త

కన్న వాళ్లు ఎంత కష్టపడినా వాళ్ల పిల్లల భవిష్యత్ ఉన్నతంగా ఉండాలని ఆరాటపడుతుంటారు. పిల్లల బాగోగుల కోసం సర్వం త్యాగం చేస్తారు. అందులో ఆడపిల్లల విషయానికి వస్తే ముఖ్యంగా తండ్రి రక్షణగా నిలుస్తూ అన్నీతానై అపురూపంగా చూసుకుంటాడు. తండ్రి ఎంతటి కసాయి వాడైనా కన్న కూతురిని మాత్రం మహారాణిలా భావిస్తారు. కింద పెడితే చీమలు కుడతాయి... పైన పెడితే గ్రద్ధలు ముడతాయి అన్నట్లు అల్లారుముద్దుగా పెంచుకుంటాడు. అయితే కంచె చేనును మేసిన చందం గా కంటికి రెప్పగా కాపాడాల్సిన తండ్రే కాలయముడైయ్యాడు. వావి వరసలు మర్చిపోయి మానవ మృగంలా ప్రవర్తించాడు. కన్న కూతురిపైనే అఘాయిత్యానికి పాల్పడ్డాడు. సభ్య సమాజం తలదించుకునే ఈ దారుణం విశాఖ పశ్చిమ నియోజకవర్గం మల్కాపురం ఎక్స్‌సర్వీస్‌మెన్ కాలనీలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు... మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధి శ్రీహరిపు రం ఎక్స్‌సర్వీస్ మెన్ కాలనీలో హనుమంతు శివకుమార్ అనే వ్యక్తి భార్య, కొడుకు, కుమార్తెతో నివాసం ఉంటున్నాడు. డిగ్రీ చదువు తున్న కుమార్తెపై కన్నేసిన తండ్రి ఎవరికి తెలియకుండా గత మూడేళ్లుగా అత్యాచారానికి పాల్పడుతున్నారు. గురువారం కూతురుని కోచింగ్ సెంటర్‌కి అని తీసుకువెళ్లి లాడ్జిలో బంధించి మళ్లీ అత్యాచారానికి ఒడిగట్టాడు. కూతురు అని జాలి కూడా లేకుండా సభ్య సమాజం తలదించుకునేలా ప్రవర్తించాడు. రక్తం పంచుకు పుట్టిన కూతురు అనే విషయాన్ని కూడా మర్చిపోయారు. కూతురుకి ఎలాంటి కష్టం కలగకుండా కాపాడాల్సిన తండ్రి అయ్యి మిగతా 11లో

### అబ్బురపరచిన విశాఖ సిటీ

# పోలీస్ ఓపెన్ హౌస్

## ఆయుధాల ప్రదర్శనను ప్రారంభించిన పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్



10లో

# ప్రమాదాల నివారణకు చర్యలు

## గంజాయి నివారణకు జిల్లాలో 4 చెక్ పోస్టులు ఏర్పాటు

### జిల్లా ఎస్పీ కెవి మురళీకృష్ణ



కశింకోట,అక్టోబర్ 27 ప్రభాతవార్త

జిల్లాలోని ప్రమాదాల నివారణకు తగు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ కెవి మురళీకృష్ణ అన్నారు.శుక్రవారం కశింకోట పోలీసు స్టేషన్‌ను తనిఖీ నిర్వహించారు.ఈ సంధర్బంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రమాదాలను నివారించేందుకు రోడ్డు భద్రతా అధికారులతో మాట్లాడి నివారణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గంజయి నివారించేందుకు జిల్లాలోని 4 చెక్ పోస్టులు ఏర్పాటు చేసామని తెలిపారు.రౌడీ షీటర్ల మీద ప్రత్యేక నిఘా పెట్టామని తెలిపారు.కశింకోట మండలంలో ట్రాఫిక్ నియంత్రణకు రోడ్డు భద్రతా అధికారులతో సంప్రదించి సమస్యను పరిస్కారానికి కృషి చేస్తామని తెలిపారు.జాతీయ రహదారి గూండా సీసీ కెమారాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పరిశీలించి ప్రమాదాలు నివారించుందుకు మెరుగైన అధునాతనమైన కెమెరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.గత ఏడాది కంటే ఈ ఏడాది ప్రమా దాల సంఖ్య తగ్గిందని తెలిపారు.ప్రమాదాలను నివారించెందుకు ప్రణాళికలు తయారు చేయమని అనకా పల్లి డిఎస్పీని ఆదేశించారు.అనంతరం పోలీసు స్టేషన్‌లో రికార్డులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అనకా పల్లి డిఎస్పీ సుబ్బరాజు,రూరల్ సిఐ ఎ.రవికుమార్,కశింకోట ఎస్సై ఎ.ఆదినారాయణరెడ్డి పాల్గొన్నారు.

# తీడలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

కశింకోట,అక్టోబరు 27, ప్రభాతవార్త



మండలంలోని తీడ గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష పథక కార్యక్రమం శుక్రవారం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ఏర్పాటు చేసిన కౌంటర్లలో రోగులు తమ ఆరోగ్య సమస్యలు తణిఖీ చేయంచుకున్నారు.అక్కడ ఏర్పాటు చేసిన శిబిరంలో వైద్యులు రోగులను పరిశీలించి తగు మందులు పిపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయుకులు ఎంపీపీ కలగా లక్ష్మీగున్నయ్యనాయుడు,జడ్పీటీసి దంతులూరి శ్రీధర్‌రాజు,స్థానిక సర్పంచ్ చిరికి సత్యనారాయణ, మలసాల కిషోర్,వైస్ ఎంపీపీ పెంటకోట జ్యోతి ఎంపిడిఓ వివి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వరిలో తెగుళ్ళ యాజమాన్యం చేపట్టాలి

## వ్యవసాయశాఖాధికారి ఉమాప్రసాద్





నక్కపల్లి, అక్టోబర్ 27 ప్రభాతవార్త

నక్కపల్లి మండలం జిజేపురం, గుల్లిపాడు, దొంకాడ గ్రామాలలో వరిపొలాలను క్షేత్రపర్యటనచేసారు. మండలంలో వర్షాభావపరిస్థితుల వలన వర్షపాతం 40శాతం తక్కువ నమోదు కావడంతో 5125 సాధారణసాగుకిగాను 1364 ఎకరాలు మాత్రమే వరి సాగుపడిందని తెలిపారు. వరిలో ఆకుమడుగు పురుగు చాలా ఉద్రితంగా ఉన్నట్లు తెలిపారు. అయితే పిచికారి చేయడానికి ముందు పొలానికి అడ్డంగా తాడుని లాగడం ద్వారా ఆకు మడతలో ఉన్న పురుగు రాలుతున్నట్లు తెలిపారు. పొలంలో నీటిని పూర్తిగా తీసివేసి సాయంత్రం సమయాలలో మొక్క పూర్తిగా తడిచేలాగ పిచికారి చేసుకోవడం ద్వారా అధికశాతం పురుగును నియంత్రించవచ్చునని తెలిపారు. ఇంతవరకూ మందుకొట్టని వారు క్లోరోపైరిపాస్ మందు ఎకరానికి 400గ్రాములు పిచికారీ చేయడం ద్వారా నియంత్రించుకోవచ్చునని తెలిపారు. ఇప్ప టికే ఒకసారి ఆకుమడత పురుగుకు మందుకొట్టి మరలా కొట్టేవారు లేదా పురుగు ఉద్రితి అధికంగా ఉన్న పరిస్థితులలో ఎమామెట్టిన్ బెంజోయేట్ పొడిమందు ఎకరాకు 80-100గ్రాముల చొప్పున ఫ్లూబెం డమై డ్ ఎకరాకు 40-50 మిల్లీలీటర్లు లేదా క్లోరాంట్రినిలిప్రోల్ (కోరాజిన్) ఎకరాకు 60-80 మిల్లీలీటర్లు పిచికారీ చేయాలన్నారు. బెట్టుపరిస్థితులు ఉన్న పొలాల్లో 13-0-45 మల్టీకె అలాగే 19:19:19 ఎకరా నికి ఒక కేజీ200లీటర్లు నీటిలో కలిపి పిచికారీ చేయడం ద్వారా ఒక రెండువారాలు వరిపంట నీటి ఎద్దడిని తట్టుకుంటుందన్నారు. ఈక్షేత్రపర్యటనలో వ్యవసాయసహాయకులు సురేంద్ర, రజిత రైతులు పాల్గొన్నారు.

# రూ॥7.2కోట్లతో మూడు పోలీసు స్టేషన్ భవనాలు

## జిల్లా యస్.పి.చేతుల మీదుగా భూమి పూజ

చింతూరు అక్టోబర్ 27 ప్రభాతవార్త



చింతూరు పోలీసు సబ్‌డివిజన్‌లోని మూడు పోలీసు స్టేషన్ల నూతన భవనా ల నిర్మాణం కోసం రూ॥7.2కోట్లు మంజూరు అయ్యాయి. దాంతో శుక్రవా రం జిల్లా యస్.పి.శ్రీతుహిన్ సిన్హా చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమా న్ని నిర్వహించారు.ఎటపాక సర్కిల్ పరిధిలో ఎటపాక పోలీసు స్టేషన్ భవనానికి రూ॥2.4కోట్లు,కూనవరం మండలంలోని కోతుల గుట్టలో పోలీసే స్టేషన్ నిర్మాణానికి రూ॥కోట్లు,వి.ఆర్.పురం మండలంలోని రేఖపల్లిలో పోలీసు స్టేషన్ భవన నిర్మాణానికి రూ॥కోట్లు మంజూరు అయ్యాయి.దాంతో జిల్లా యస్.పి.చేతుల మీదుగా శుక్రవారం ఎటపాకలో భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమములో యస్.పి.తో పాటు రంపచోడవరం ఒయస్‌డి ,చింతూరు ఎయస్‌పి మహేశ్వర్‌రెడ్డి ,ఎటపాక సిఐ గజేంద్రకుమార్,యస్.ఐ.పార్ధసారధి ఎటపాక,యస్.ఐ.వెంకటేష్ వి.ఆర్.పురం మరియు కూనవరం పాల్గొన్నారు.

# గుడి ఆవరణలో శునకం ప్రవేశం పై చర్యలు

## -ఈవో శ్రీనివాసమూర్తి



సింహచలం అక్టోబర్ 27 ప్రభాతవార్త

శ్రీవరహాల క్ష్మీనృ సింహస్వామి వారి దేవస్ధానం అప్పన్న ఆల యంలో గురువారం ఉదయం శునకం ప్రవేశం చడంతో విషయం తెలుసుకున్న ఆలయ ఈవో శ్రీనివాసమూర్తి తక్షణమే చర్యలు చేపట్టారు. ఆలయ అధికారులు వైదిక స్వాములు చర్చించారు. శానిటరి సిబ్బంది సెక్యూరిటి గార్డులు పిలిపించి దేవాలయంలోకి శునకం ఎలా ప్రవేశించింది మీరు విధుల్లో ఉన్నరా ఉంటే ఎలా వచ్చింది అని ప్రశ్నించారు. సింహగిరి పై ఉన్న గిరిజన గ్రామంనకు చెందిన స్థానికులతో ఈవో చర్చించారు. గ్రామస్తులు కుక్కలు పెంచితే ఎలా అని ప్రశ్నంచారు. భక్తులపై కుక్కలు దాడి చేస్తే భాద్యత ఎవరిది అని నిలదీశారు. సింహగిరి కొండపై కుక్కల నివారణకు జివిఎంసి అధికారులు సహయంతో చర్యలు తీసుకోబెతున్నట్లు ఆలయ కార్యనిర్వహణధికారి తెలిపారు. శుక్రవారం ఆయన దేవాలయం పరిసర ప్రాంగాణాలు భక్తులు అధికంగా ఉండే క్యూలెన్లు కేశఖండనశాల గంగధార అన్నదా న భవనం బస్టాండ్ తదితర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అప్పుడప్పుడు క్యూలైన్‌లోకి రాత్రిపూ ట ఈ కుక్కలు ప్రవేశించి ఉండిపోతున్నట్లు తెలుసుకున్నారు. ఆకతాయలు చర్య అయినప్పటికి శాస్త్రోక్తంగా ఆలయ శుద్ధి సంప్రోక్షణ చేశారు. ఇకపై క్యూలెన్లలో కుక్కలు ప్రవేశంచకుండా ఉత్తర రాజ గోపురం మరియు దక్షణ రాజగోపురం వద్ద క్యూలెన్ల వద్ద మెస్‌లు ఏర్పాటు చేశారు.సంబంధిత పర్యవేక్షకులు ఆలయ అధికారులు సెక్యూరిటి గార్డుల వరకు అప్రమత్తంగా ఉండాలని నిఘా పెంచాలని మేనేజింగ్ డైరెక్టర్ కి నోటిస్ జారి చేశారు. సెక్యూరిటి సిబ్బంది విధుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సెక్యూరిటి ఏజెన్సి నే రద్దు చేస్తామని హెచ్చరించారు.దేవాలయంలో సంబంధిత సిబ్బందికి మోమోలు జారి చేశారు.

ప్రభాత వార్త

# రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పాత్రికేయులు కావలెను.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు

అల్లూరి జిల్లా పరిధిలో ఖాళీగా ఉన్న మండల కేంద్రాల వివరాలు జి.మాడుగుల, డుంబ్రిగుడ, దేవీపట్నం, గంగవరం,వై.రామవరం,మారేడుమిల్లి,, అనంతగిరి

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 31-10-2023 మంగళవారం ఉదయం 10 గంటలకు వార్త కార్యాలయంలో ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము

సంప్రదించాల్సిన ఫోన్ నెం. 9440084974

# రూ.7కోట్లు సంక్షేమ ద్వారా ఇంటింటా లబ్ధి

## అర్హతగల వాల్మీకుల కులధ్రువపత్రాలు ఇవ్వండి

## ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత సత్యఉదయ్‌బాస్కర్

రాజవొమ్మంగి, అక్టోబరు 27, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం అమీనాబాద్ పంచాయితీలో సర్పంచ్ కించు వెంకటలక్ష్మి అద్యక్షతన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈకార్యక్ర మానికి విచ్చేసిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత సత్యఉదయ్‌బాస్కర్‌కు అమీనాబాద్ గ్రామ ప్రారంబంలో ప్రజలు పూలమాలలు వేసి హారతులు ఇచ్చి ఆహ్వానించారు. గడపగడపకూ తిరిగి సంక్షేమ పథకాల లబ్ధిని అనంతబాబు వివరించారు. వీధిరోడ్లు కావాలని, ప్రభుత్వ పథకంలో ఇళ్ళు, వాల్మీకి కులధ్రువపత్రాలు లేక సంక్షేమ పథకాలను కోల్పోతున్నామని ఎమ్మెల్సీకి ప్రజలు మొరపెట్టుకున్నారు. అమీనాబాద్ సచివాలయ, రైతుబరోసా నూతన భవనాలను ఎమ్మెల్సీ అనంత ఉదయ్‌బాస్కర్ ప్రారంబించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో అనంతబాబు మాట్లాడుతూ అమీనాబాద్ పంచాయతీలో మూడు గ్రామాల్లో ప్రతీ ఇంటా సంక్షేమ పథకాలు ద్వారా రూ.7కోట్లు లబ్ధిని ప్రభుత్వం అందించడం జరిగిందన్నారు. నాడు నేడు పథకంలో పాఠశాలల్లో అభివృద్ధి పనులను చేయడం జరిగిందన్నారు. వీధి రోడ్లు సమస్య పరిష్కరించడం జరుగుతుందని, రోడ్లు కోసం వెచ్చిస్తున్న నిధులు వివరాలను వివరించారు. అర్హత గల వాల్మీకులకు పత్రాలు పరిశీలించి కులధ్రుపత్రాలు ఇవ్వాలని తహాశీల్థారు వై.వి.సుబ్రమణ్యాచారికి సూచించారు.. వాల్మీకి కులధ్రువపత్రాలు సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్ళడం జరిగిందన్నారు. జిల్లాల కలెక్టర్లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి రికార్డులను పరిశీలించి వాల్మీకులకు కులధ్రువపత్రాలను ఇవ్వాలని ఆదేశించారన్నారు. ఇప్పటికే అడ్డతీగల మండలంలో వాల్మీకి కులధ్రువపత్రాలను ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్సీ అన్నారు. కులధ్రువపత్రాలు వలన సంక్షేమ పథకాలు ఆగిపోకుండా సెల్ఫ్‌అపిడవిట్ ద్వారా పథకాలను ఇవ్వనున్నట్లు అనంతబాబు వెల్లడించారు. రాజవొమ్మంగిలో గల వట్టిగడ్డ రిజర్వాయిన్ నుండి రావాల్సిన సాగునీటి కాలువలు పూడికిపోవడంతో రాజవొమ్మంగి, దూసరపాము, తంటికొండ పంచాయతీల పంటలకు నీరు లేక ఇబ్బందులను పడుతున్నామని రైతులు, సర్పంచులు చీడి శివ, ఆగూరి శుభలక్ష్మి, యంపిటిసి నిర్మలాదేవిలు ఎమ్మెల్సీ దృష్టికి తెచ్చారు. కాలువల పూడికతీతకు ఎమ్మెల్సీ అక్కడికక్కడే ఏర్పాటు చేయడం పట్ల ప్రజాప్రతినిధులు, రైతులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ ఆద్వర్యంలో వివిధ పార్టీల నుండి వైసిపి పార్టీలో చేరిన 14 కుటుంబాల వారికి అనంతబాబు వైసిపి పార్టీ కండువాలను వేసారు. రాజవొమ్మంగి ఐసిడియస్ ప్రాజెక్టు కార్యాలయ పరిధిలో ఎంపికైన రాజవొమ్మంగి బిసి కాలనీ అంగన్‌వాడీ కేంద్రం హెల్పరుగా ఎన్.వి.వి.ఎల్ భారతి, బోయిపాడు అంగన్వడీ కేంద్ర హెల్పరుగా కర్రా లోవకుమారిలకు ఆర్డరు కాఫీలను అనంతబాబు అందించారు. అమీనాబాద్ ఆశ్రమ పాఠశాల ప్రధానోపాద్యాయురాలు కొప్పు విక్టోరియా ప్రమీలారాణి, వార్డెన్ కుమారి, విద్యార్థినులు ఎమ్మెల్సీకి శాలువాని కప్పి పూలమాలలను వేసారు. అమీనాబాద్ కాలనీ ప్రారంభంలో అనంతబాబుకు పూలమాలలను వేసి గ్రామస్థులు ఘనంగా ఆహ్వానించారు. ఎబికాలనీ ప్రారంబంలో త్రాగునీటి సమస్యను ఎమ్మెల్సీ దృష్టికి తెచ్చారు. తక్షణం సమస్యను పరిష్కరించాలని ఆర్‌డబ్ల్యుయస్ ఏఇ సీతారాంనాయక్‌కు ఎమ్మెల్సీ సూచించారు. ఈ కార్యక్రమంలో యంపిపి గోము వెంకటలక్ష్మి, మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, దాట్ల వెంకటేష్‌రాజు, వైస్‌యంపిపిలు జుర్రా రాజేశ్వరి, చప్పా సత్యచంద్రరాణి, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, సర్పంచులు కించు వెంకటలక్ష్మి, కొంగర మురళీకృష్ణ, దాసరి నాగేశ్వరరావు, తొంటా ఆదిరాజు, ఆగూరి శుభలక్ష్మి, చీడి శివ, సవిరాల చంద్రుడు, మిరియాల సత్యవతి, మిరియాల గణిలక్ష్మి, బూసరి సత్యనారాయణ, భీమిరెడ్డి సుబ్బలక్ష్మి, యంపిటిసిలు కనిగిరి గంగదుర్గ, కానెం అచ్చియ్యమ్మ, ఆవుగడ్డ నిర్మలాదేవి, సుంద్రు లోవలక్ష్మి, యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, తహాశీల్థారు వై.వి.సుబ్రమణ్యాచారి, ఏపిఓ సురేష్‌కుమార్, ఏపియం ఆదినారాయణ, ట్రైబుల్ వెల్ఫేర్ డిఇ గౌతమి, ఏఇ వీరభద్రరావు, హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి పావని, మండల వ్యవసాయాధికారి రమేష్‌నాయుడు, యంఇఓ కె.తాతబ్బాయిదొర, సిడిపిఓ యల్.దేవమణి, సూపర్‌వైజర్ అమ్మిరాజు, వైసిపి నేతలు చీడిపల్లి అప్పారావు, చీడిపల్లి శాంతకుమారి, నాగులపల్లి కుశరాజు, చింతలపూడి వెంకటరమణ, శింగిరెడ్డి రవి, అంకం రవి, ముంగారి నాని, కొప్పు రామకృష్ణ, గిడ్డల ఆనందరావు, చేదులూరి నాగు, అర్జుబాబు, పోసిన అప్పారావు, , వెల్లెం రాంబాబు, పప్పుల పైడమ్మ, వెల్లెం మంగ, రాజవొమ్మంగి సిఐ షేక్ బాజీలాల్, ఎస్‌హెచ్‌ఓ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్, ఎస్ఐ టి.రఘునాథరావు, ఎస్‌బి హెడ్‌కానిస్టేబుల్ దుర్గారావు, పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

# వరుణుడి కరుణకై శివునికి రైతులు నీళ్లాభిషేకం

కొయ్యూరు, అక్టోబర్27, ప్రభాతవార్త



గతకొద్దిరోజులులో వర్షాలులేక సాగు నీటికై అల్లాడిపోతున్న రైతులు శుక్రవారం కొయ్యూరు శివాలయంలో శివునికి బిందెలతో నీళ్లాభిషేకంచేసారు. గతకొద్దిరోజులుగా మండలంలో వర్షాలు కురియకపోవడంతో వరిరైతులు సాగునీటికై ఇబ్బందులు పడుతున్నారు. సాగునీటిబోదెల వద్ద రైతులు రాత్రనక,పగలనక కాపులుకాస్తున్నారు. ఈ క్రమంలో సాగునీటికై రైతులమద్య విబేదాలు కూడా తలెత్తున్నాయి. అయితే వరుణుడు కరుణించాలంటూ శుక్రవారం శివాలయధర్మకర్త ఎంవివిప్రసాద్, రైతులు అనిశెట్టిచిరంజీవి, అంబటినూకాలమ్మ ,వాసంరాము, మాకాడబాలరాజు, మేడిబోయినచిన్నా, ముచ్చలరాజు, దిబ్బారత్నం తదితర రైతులు వెయ్యి బిందెలతో శివునికి నీళ్లాభిషేకం చేసారు.

# 'నిజం తేలాలి'..ప్రజలకు వాస్తవం తెలియాలి!

## బంగారంపేటలో కాగడాలప్రదర్శన నిర్వహించిన టిడిపినేతలు



కొయ్యూరు, అక్టోబర్27, ప్రభాతవార్త

టిడిపి అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుపై నిజం తేలాలి, ప్రజలకు వాస్తవం తెలియాలని టిడిపినేత, జిసిసిమాజీచైర్మన్ ఎంవివిప్రసాద్ అన్నారు. శుక్రవారం రాత్రి మండలంలోని బంగారం పేటలో టిడిపినేతలు అనిశెట్టిచిరంజీవి, పాంగిరాజుబాబు, జగిలెబాలరాజు తదితర ఆధ్వర్యంలో చంద్రబాబు అక్రమఅరెస్టును నిరశిస్తూ కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న జిసిసిమాజీచైర్మన్ ఎంవివిప్రసాద్ మాట్లాడుతూ-చంద్రబాబుకు రోజురోజుకూ ప్రజల్లో పెరుగుతున్న ప్రజాదరణను చూసి ఓర్వలేని అధికారపార్టీ కుయుక్తులు పన్ని చంద్రబాబుపై అక్రమకేసులు బనాయించిందని ప్రజలదంరికీ తెలుసునన్నారు. నిజాన్ని ఎన్నిరోజులో బంధించలేమని, వాస్తవాన్ని ఎక్కువరోజులు దాయలేమని ప్రసాద్ అభిప్రాయపడ్డారు. చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటపడతారని ఆయన ఆశాభావం వ్యక్తంచేసారు. ఈ సంధర్భంగా ఇంటింటికివెళ్లి టిడిపినేతలు కరపత్రాలను పంపిణీచేసారు. కార్యక్రమంలో మేడిబోయినచిన్నా, కాకురుచంద్రరావు, గోమంగరామకృష్ణంరాజు, బాచి, ముచ్చలరాజు, క్యయంరాజు, జనసేనకార్యకర్త నాని, టిడిపికార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఉపాధిహామి పనులను పరిశీలించిన ఐటిడిఏ పివో

చింతూరు అక్టోబర్ 27 ప్రభాతవార్త



చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కె.చైతన్య శుక్రవారం మండం లోని వీరాపురం గ్రామములో నిర్వహిస్తున్న ఉపాధిహా పనులను పరిశీలించారు. అక్కడ పనిచేస్తున్న ఉపాధి కూలీలతో మాట్లాడిన పివో కూలీలకు వేతనాలు అందు తున్న తీరు,100 రోజుల పనిదినాలు కల్పిస్తున్నారా లేదా,ప్రభుత్వ కార్యాలయాల్లో ఏదేని పనిమీద వెళ్ళినప్పుడు అక్కడ అధికారులు స్పందిస్తున్న తీరు వంటి అంశాలను అడిగితెల్సుకున్నారు.ఆర్‌ఒయఫ్‌ఆర్ పట్టాలు ఉన్న వారికి 150 పనిదినాలు కల్పించేలాగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమములో పివో వెంట ఎపిడి యన్‌ఆర్ఇజియస్ నరేగా,యంపిడివో రవి,ఎపివొ శ్యామ్‌రాజు తదితరులు ఉన్నారు.

# రాజవొమ్మంగి ఆర్‌డబ్ల్యుయస్ ఏఇగా సీతారాంనాయక్



రాజవొమ్మంగి, అక్టోబరు 27, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల ఆర్‌డబ్ల్యుయస్ ఏఇగా సీతారాంనాయక్ విధుల్లో చేరినట్లు యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు తెలిపారు. ఇప్పటివరకూ పనిచేసిన నారాయణరావు మారేడుమిల్లి మండలానికి బదిలీ అయ్యారు.మారేడుమిల్లి నుండి సీతారాంనాయక్ బదిలీపై వచ్చారు. త్రాగునీటి సమస్యను తనదృష్టికి తేవాలని ప్రజాప్రతినిధులు, అధికారులను జెఇ కోరుతున్నారు.

# వాతంగిలో ఉపాధిహామీ పనుల గుర్తింపు గ్రామసభ

రాజవొమ్మంగి, అక్టోబరు 27, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం వాతంగి సచివాలయం వద్ద శుక్రవారం సర్పంచ్ బీమిరెడ్డి సుబ్బలక్ష్మి అద్యక్షతన ఉపాధిహామీ పనుల గుర్తింపునకు మొదటి గ్రామసభ జరిగింది. 2023.24 సం.లో భాగంగా 144 పనులను గుర్తించి, వాటిలో 89 పనులు పూర్తి చేసినట్లు జెఇ శ్రీనివాసరావు వివరించారు. 2024.25 పనుల గుర్తింపుకు మొదటి గ్రామసభ జరిగింది. ఈనెల 31 తేదీన 2024..25 సం.లో కొత్తగా గుర్తించిన పనులు గ్రామసభలో వెల్లడించడం జరుగుతుందని సర్పంచ్ సుబ్బలక్ష్మి అన్నారు. కొత్తగా పొలాల అభివృద్ధి, చెరువులు, పంటకాలువలుతో బాటు పలు అభివృద్ధి పనులు కావాల్సినవారు ఫీల్డ్‌అసిస్టెంట్‌కు వివరాలను అందించాలని జెఇ అన్నారు, ఈకార్యక్రమంలో సర్పంచ్ బీమిరెడ్డి సుబ్బలక్ష్మి, వైస్‌యంపిపి జుర్రా రాజేశ్వరి, ఉపసర్పంచ్ రాళ్ళగడ్డ అర్జున్, జెఇ ఎన్.వి.వి.ఎస్.శ్రీనివాసరావు, టిఏ పెంటన్నదొర, పీల్డ్‌అసిస్టెంట్ ఎన్.పోతురాజు, సెక్రటరీ పి.సూరిబాబు, సచివాలయ సెక్రటరీ యం.శ్రీనివాసు, సచివాలయ కన్వీనర్లు జె.జాన్‌బాబు, కె.రాజబాబు, మేట్లు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, వేతనదారులు పాల్గొన్నారు.

# జెడ్డంగి పోలీస్‌స్టేషన్‌లో ఓపెన్‌హౌస్ విజయవంతం

రాజవొమ్మంగి, అక్టోబరు 27, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పోలీస్‌స్టేషన్‌లో శుక్ర వారం పోలీసు అమరవీరుల స్మారకోత్స వాల్లో భాగంగా మూడు పాఠశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులకు ఎస్ఐ టి.రఘునాధరావు ఆద్వర్యంలో ఓపెన్‌హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సిఐ షేక్ బాజీలాల్ మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదులు చేసే పద్ధతి, ఎస్ఐ, రైటర్, సిబ్బంది విధులను వివరించారు. మహిళల రక్షణకు చట్టాలు, దిశ, పోక్సో చట్టాలుపై అవగాహన కల్పించారు. నేరాల నియంత్రణకు పోలీసులు చేసే విధులను వెల్లడించారు. ఎల్.యం.జి., ఎ.కె.47, ఎస్‌ఎల్‌ఆర్ తుపాకులను ఏసందర్భంలో ఎలా పోలీసులు వినియోగిస్తారో సిఐ వివరించారు. పోలీస్‌స్టేషన్‌లో అన్ని విభాగాలను విద్యార్థులకు చూపించి, వైర్‌లెస్ సెట్‌ను వినియోగించే పద్ధతిని జెడ్డంగి ఎస్ఐ రఘునాధరావు విద్యార్దులకు మాట్లాడి చూపించారు. ఈకార్యక్రమంలో సిఐ షేక్ బాజీలాల్, ఎస్ఐ టి.రఘునాధరావు, కానిస్టేబుల్‌లు ప్రసాద్‌రెడ్డి, రామిరెడ్డి, లీలాకృష్ణ, ఎపియస్‌పి సిబ్బంది, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# రెండు గ్రామాల్లో పూర్తయిన గడపగడపకూ మన ప్రభుత్వం



రాజవొమ్మంగి, అక్టోబరు 27, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం అమీనాబాద్ పంచాయతీలో శుక్రవారం సర్పంచ్ కించు వెంకటలక్ష్మి అధ్యక్షతన జరిగిన గడపగడపకూ మన ప్రభుత్వ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత సత్యఉదయ్ బాస్కర్ అమీనాబాద్, అమీనాబాద్ కాలనీలో గ్రామాల్లో రాత్రి 8గంటలు వరకూ 462 గృహాలను ఇంటింటా తిరిగి ప్రభుత్వ పథక లబ్ధిని వివరించి మస్యలను తెలుసుకున్నారు. వీధిరోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ స్థంబాలు, త్రాగునీరు, ప్రభుత్వ పథకంలో ఇళ్ళు, వాల్మీకి కులధ్రువపత్రాలు సమస్యలు రావడం జరిగింది. సమస్యలపై ఎమ్మెల్సీ సంబందిత అధికారులుతో అక్కడికక్కడే మాట్లాడి పరిష్కారంను వెంటనే ప్రజలకు తెలుపడం జరిగింది. అర్హతగల వాల్మీకులకు రికార్డులను పరిశీలించి ఇవ్వాలని మండల తహాశీల్థారు వై.వి.సుబ్రమణ్యాచారికి సూచించారు. నూతన సచివాలయ, రైతుబరోసా కేంద్రం భవనాలను ఎమ్మెల్సీ ప్రారంబించారు. ఈపంచాయతీలో వణకరాయి గ్రామంలో 151 గృహాల పరిధిలో గడపగడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం జరగాల్సి ఉంది. ఈకార్యక్రమంలో యంపిపి గోము వెంకటలక్ష్మి, మండల వైసిపి కన్వీనరు శింగిరెడ్డి రామకృష్ణ, దాట్ల వెంకటేష్‌రాజు, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, వైస్‌యంపిపిలు జుర్రా రాజేశ్వరి, చప్పా సత్యచంద్రరాణి, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, పంచాయతీ సర్పంచులు కొంగర మురళీకృష్ణ, దాసరి నాగేశ్వరరావు, ఆగూరి శుభలక్ష్మి, తొంటా ఆదిరాజు, సవిరాల చంద్రుడు, మిరియాల సత్యవతి, మిరియాల గణిలక్ష్మి, బూసరి సత్యనారాయణ, చీడి శివ యంపిటిసిలు ఆవుగడ్డ నిర్మలాదేవి, సుంద్రు లోవలక్ష్మి, యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, తహాశీల్థారు వై.వి.సుబ్రమణ్యాచారి, ఏపిఓ సురేష్‌కుమార్, ఏపియం ఆదినారాయణ, యంఇఓ కె.తాతబ్బాయిదొర, మండల వ్యవసాయాధికారి రమేష్‌నాయుడు, సచివాలయ ఉద్యోగులు పావని, కొచ్చా రాంబాబు, శివకుమార్, చెక్కా రమేష్, చప్పా వీరబాబు, సత్తిబాబుదొర, దొర, వలంటీర్లు పాల్గొన్నారు.

# వైసిపి సామాజిక బస్సుయాత్రను విజయవంతం చేయండి

## రాష్ట ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ అప్పిరెడ్డి



పాడేరు,అక్టోబర్27,ప్రభాతవార్త:

ఈనెల 30వ తేదీన అల్లూరి జిల్లా పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం కేంద్రంలో జరగనున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సామాజిక బస్సు యాత్రను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్.ఎమ్మెల్సీ అప్పిరెడ్డి పిలుపు నిచ్చారు.శుక్రవారం పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అధ్యక్షతన తలారిసింగి ఎమ్మెల్యే నివాసంలో పాడేరు నియోజకవర్గ వైసిపి విస్తృత సస్థాయి సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా మాజరైన ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్సీ అప్పిరెడ్డి మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన జరగనున్న వైసిపి సామాజిక బస్సు యాత్రలో నియోజకవర్గంలో ఉన్న వైసిపి నాయకులు, కార్యకర్తలు, ఎంపిటిసిలు,ఎంపిపి,జెడ్పీటిసిలు, సర్పంచులు,వివిద నామినేటెడ్ చైర్మర్లు,డైరెక్టర్లు,పార్టీ అబిమానులు వేలాదిగా యాత్రలో పాల్గొని బస్సు యాత్రను బ్రహ్మాండంగా విజయవంతం అయ్యేలా కృషి చేయాలన్నారు.పార్టీ నాయకుల్లో విబేధాలు ఉన్నా వాటిని ప్రక్కన పెట్టి వైసిపి బస్సు యాత్ర విజయవంతం అయ్యేలా అద్దరూ సమన్వయంతో కృషి చేయాలని అప్పిరెడ్డి సూచించారు.వైసిపి అధినేత,రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తలపెట్టిన సామాజిక బస్సు యాత్ర కనివిని ఎరుగని రీతిలో విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులుఅంతా సమిష్టిగా కృషి చేయాలని ఆయన అన్నారు.ఈ బస్సు యాత్రలో రాష్ట్ర ప్రభుత్వం ఈ నాలుగన్నర ఏళ్లలో చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరిస్తూ మరింతగా ప్రజలతో మమేకం అయ్యేందుకు ఎంతో దోహద పడనుందని కావునా నియోజకవర్గంలో ఉన్న వైసిపి నాయకులు, కార్యకర్తలు,పార్టీ అభిమానులు, జెడ్పీటిసిలు,ఎంపిపిలు,ఎంపిటిసిలు,సర్పంచులు,వివిద కార్పోరేషన్‌ల చైర్మన్లు,డైరెక్టర్లు, మార్కెట్ రమిటీ చైర్మన్లు పార్టీ శ్రేణులు విధిగా హాజ.రై బస్సు యాత్ర విజయవం తానికి సహకరించాలని ఎమ్మెల్సీ,రాష్ట్ర ప్రభుత్వ విప్ అప్పిరెడ్డి పిలుపు నిచ్చారు.ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన పాడేరు ఎమ్మెల్యే,అల్లూరి జిల్లా అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన పాడేరులో జరగనున్న వైసిపి సామాజిక బస్సు యాత్రను విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులంతా కృషి చేయాలన్నారు.బస్సు యాత్ర విజయవంతానికై నియోజక వర్గంలో అన్ని మండలాలు, పంచాయితీలు,గ్రామాల్లో ఇప్పటికే విస్తృతంగా ఆయామండలాల అధ్యక్షులు,మండల కమిటీలు, సర్పంచులు,ఎంపిటిసిలు,ఎంపిపిలు,జెడ్పీటిసిలు,చైర్మన్లు,డైరెక్టర్లుతో విస్తృతంగా బస్సు యాత్రకు హాజరై విజయవంతం చేయాలని ప్రచా రం చేయ డం జరగిందన్నారు.ఈ బస్సు యా త్ర పాడేరులో బ్రహ్మాండవంతంగా విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణు లంతా ఐఖ్యం గా కృషిచేయాలన్నారు. బస్సు యా త్రతో పాడే రు నియోజక వ ర్గంలో వైసిపి కి ఉన్న బలా న్ని నిరూపిం చాలని ఆది శగా అం ద రూ శ్రమిం చాలన్నారు.పార్టీ కోసం పనిచేస్తే వ్యక్తులకు నాయ కులకు,కార్యకర్తలకు అధిష్టాణం గుర్తుంచుకుంటుందన్నారు.ఈ యాత్ర లో వేలాది మంది ప్రజలు, పార్టీ శ్రేణులు పా ల్గొని విజ య వం తం చే యా లని ఎమ్మె ల్యే భాగ్యలక్ష్మి పిలు పు నిచ్చా రు.ఈ సమా వేశంలో ఎపి మెడికల్‌కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నరసింగరావు, ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు,రాష్ట్ర ఎస్టీ సెల్‌అధ్యక్షురాలు మత్స్యరాస వెంకటలక్ష్మి, రాష్ట్రఎస్టీ కమీషన్ మెంబర్ మత్స్యరాస విశ్వేశ్వరరావు, చింతపల్లి జెడ్పీటిసి పోతురాజు బాలయ్య, ఎంపిపి రత్నకుమారి. పాడేరు నియోజకవర్గంలో ఉన్న ఎంపిపిలు, జెడ్పీటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, పార్టీ నాయకులు, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, JITENDRA KUMAR NAYAK S/o Danida Nayak R/o Flat No.G-01, AS Heights, Jawahar Nagar, Near A V K School, Srihari puram, Visakhapatnam, Malka puram,530011, have Changed my minor Daughter's Name about 13 years, from Sai Parijat to **SAI PARIJAT NAYAK.**

(Ro.No.32972)

★ I, JITENDRA KUMAR NAYAK S/o Danida Nayak R/o Flat No.G-01, As Heights, Jawahar Nagar, Near A V K School, Srihari puram,Visakhapatnam,Malkapuram, 530011,have Changed my minor Daughter's Name about 7 years, from Rudra Priya to **RUDRA PRIYA NAYAK.**

(Ro.No.32976)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## హెచ్‌పిసిఎల్, చెవ్రాన్‌తో

# దేశంలో కాల్టెక్స్ లూబ్రికెంట్ల ఉత్పత్తులు



విశాఖపట్నం, అక్టోబర్ 27, ప్రభాతవార్త:
చెవ్రాన్ హవోలిన్, డెలో బ్రాండెడ్ ప్రీమియం లూబ్రికెంట్ ఉత్పత్తులు ఇక భారత మార్కెట్‌లో అందు బాటులో వుంటాయి. చమురు, గ్యాస్ పరిశ్రమల రంగంలో అగ్రగామి హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ చెవ్రాన్ కార్పొరేషన్ బంధ సంస్థ చెవ్రాన్ (బ్రాండ్స్) ఇంటర్నేషనల్ ఎల్‌ఎల్‌సితో భారతదేశంలోని హవోలిన్ డెలో బ్రాండెడ్ లూబ్రికెంట్ ఉత్పత్తులతో పాటు కాల్టెక్స్ బ్రాండ్ కింద చెవ్రాన్ లూబ్రికెంట్ ఉత్పత్తుల లైసెన్సింగ్ ఉత్పత్తి పంపిణీ ఇంకా మార్కెటింగ్‌తో కూడిన దీర్ఘకాలిక ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. చెవ్రాన్ 150 కంటే ఎక్కువ దేశాల్లో వీటి ఉత్పత్తులు అమ్ముడవుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా 10 కార్యాలయాలు ఇంకా 25బ్లెండింగ్ ప్లాంట్‌లతో ఫినిష్డ్ లూబ్రికెంట్స్ గ్లోబల్ మార్కెటర్ ఈప్యాకర ప్రదర్శన భారతదేశ పురోగతి పట్ల బ్రాండ్ నిబద్ధతను తెలిపింది. ఇంటర్ నేషనల్ (ప్రొడక్ట్స్) వైస్ ప్రెసిడెంట్ డేనియల్ లింకన్ మాట్లాడుతూ నాణ్యమైన ప్రీమియం కాల్టెక్స్ ఉత్పత్తులను భారత దేశానికి తీసుకురావడానికి ఆనందంగా వున్నామన్నారు. హెచ్‌పిసిఎల్ గురించి హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ అనేది జూలై 1974లో ఏర్పడి మహారత్న సెంట్రల్ పబ్లిక్ సెక్టార్ ఎంటర్‌ప్రైజ్ ఆఫ్ ఇండియా, హెచ్‌పిసిఎల్ దేశంలో గణనీయమైన మార్కెట్ వాటాను కలిగి ఉందన్నారు. విశాఖలోని రిఫైనరీలతో హెచ్‌సిపిఎల్ దేశంలోనే అతిపెద్ద ల్యూబ్ రిఫైనరీని కూడా కలగివుంది. పైప్‌లైన్ మౌలిక సదుపాయాలను కూడా కలిగి ఉంది. హెచ్‌పిసిఎల్ గురించి మరింత సమాచారం హెచ్‌టిటిపి://డబ్ల్యు డబ్ల్యుడబ్ల్యు. హిందుస్థాన్ యాన్‌పెట్రోలియం.కమ్‌లో అందుబాటులో ఉంది. బెంగళూరులోని హెచ్‌పి గ్రీన్ ఆర్ అండ్ డి సెంటర్ కార్యాచరణ మెరుగుదల ఇంకా ఆవిష్కరణలకు మద్దతు ఇస్తుందన్నారు.

## అన్నసమారాధనలో మేయర్ దంపతులు



ఆరిలోవ, అక్టోబర్ 27, ప్రభాతవార్త:
దుర్గమ్మ అన్నప్రసాదం ప్రతి ఒక్కరూ స్వీకరించి ఆ తల్లి ఆశీస్సులు పొందాలని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. ఈ మేరకు స్థానిక 12వ వార్డు పెదగదిలి ప్రాంతంలో దుర్గాదేవి నవరాత్రులు మహోత్సవంలో భాగంగా వైఎస్సార్ పార్టీ రాష్ట్ర సాంస్కృతిక విభాగం డైరెక్టర్ ధూళి రఘు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాన్నప్రసాద వితరణలో మేయర్ దంపతులు పాల్గొన్నారు. అనంతరం వాళ్ళు చేతులు మీదుగా ప్రసాద వితరణ ప్రారంభించారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ అమ్మ ప్రసాదం అందరూ స్వీకరించి దుర్గమ్మ ఆశీస్సులు పొందాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కృష్ణ యువజన సేవా సంఘం సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## వజ్రాభరణాల ప్రదర్శన

ఆరిలోవ, అక్టోబర్ 27, ప్రభాతవార్త:
మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ విశాఖ షోరూంలో ప్రత్యేక వజ్రాభరణాల ప్రదర్శన మైన్ డైమండ్స్ షోని ప్రారంభించింది. ఈ డైమండ్ షోని ముఖ్య అతిధులుగా వినియోగదారులు, శ్రేయోభిలాసులు, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు. ఈ డైమండ్ షోలో రోజు ధరించే నగలు, వివాహ ఆభరణాలు, లైట్ వెయిట్ ఆభరణాలు, పురుషుల ఆభరణాలు, ప్లాటినం ఆభరణాల సముదాయాన్ని అందిస్తున్నామని 27 అక్టోబర్ 2023 నుండి 04 నవంబర్ 2023 వరకు ఈ డైమండ్ షో కొనసాగుతుందని షోరూం యాజమాని తహసీల్ అహమ్మెద్ తెలిపారు.



## రామన్నపాలెం నుంచి ఎంవీఆర్ ఆధ్వర్యంలో బయలుదేరిన ఉచిత తీర్థయాత్ర బస్సులు

### -హాజరైన ముత్యాల సతీష్



అనకాపల్లి, అక్టోబర్ 27, ప్రభాతవార్త
ప్రముఖ వ్యాపారవేత్త సేవాపరుడు ముత్యాల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఉచిత నిత్య తీర్ధ యాత్రలు జోరుగా కొనసాగుతున్నాయి. దీనిలో భాగంగా అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజకవర్గం పరిధి అచ్చుతాపురం మండ లానికి చెందిన రామన్నపాలెం గ్రామం నుంచి భక్తులతో ప్రముఖ పుణ్యక్షేత్రాలు సింహాచలం, అన్నవరం, కనకమహాలక్ష్మీ అమ్మవార్ల ఆలయ దర్శనములకు బస్‌లు బయలుదేరాయి ఈ కార్యక్రమానికి ముత్యాల వెంకటేశ్వరావు తనయుడు ముత్యాల సతీష్ హాజరై గ్రామ ప్రజలతో మమేకకమై అందర్నీ పలకరిస్తూ ఒక్కొక్కరిని పరిచయం చేస్తున్నారు. ఈసందర్భంగా గ్రామంలో ఉన్న శివాలయాన్ని దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు గ్రామ ప్రజల సమక్షంలో నిర్వహించారు. దీనిలో భాగంగా ఈయాత్రలో పాల్గొన్న భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉదయం పూట అల్పాహారం, మధ్యాహ్నం భోజనం రాత్రి వేళకి కూడా అల్పాహారంను సమకూర్చినారు. దానికి తోడు ఎక్కడికక్కడ త్రాగు నీటి సదుపాయాలు కూడా ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సంజు టీ సభ్యులు ఎం వి ఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న రాగమాలిక 159వ మాసపు గీత మాలిక

జగదాంబ, అక్టోబర్ 27, ప్రభాతవార్త
రాగమాలిక సాంస్కృతిక సంస్థ 159వ మాసపు గీత మాలిక, 15వ వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం సాయంత్రం పౌరగ్రంధాలయంలో నిర్వహించారు. కార్యక్రమాన్ని కళారంగ ప్రముఖులు భయ్యాశ్రీనివాస్, విజయరమణి, వెంకటేష్‌పల్లా, కెవి సత్యనారాయణ, సన్‌మూర్తి, దిరాసాహిని తదితరులు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలనాటి మేటి గీతాలను రాగమాలిక బృందం సభ్యులు హామ్మద్ ఖాన్, మీనాకుమారి ఆదిలక్ష్మ, ఇందిరా సాహిని, శైలజ, శ్వేత, సుబ్బారావు, పార్థ సారథి, భరద్వాజ్, రాజు, చింతపల్లి సత్యనారాయణ, ఆనందరావు, శ్రీకాంత్, బొమ్మిడి సత్యనారాయణ తదితరులు పాల్గొని అనేక సినీ గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో బాగంగా అయ్యప్ప, దుర్గాదేవి భక్తి గీతాలను ఆలపించి ఆహుతులను అలరించారు. సోషల్ మీడియా స్టేట్ చైర్మన్ సన్‌మూర్తి, గాయకుడు శివసాయి గోపాలరావు, జర్నలిస్టు చింతాప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.




## రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు అనకాపల్లి జిల్లాలో అనకాపల్లి, అనకాపల్లి టౌన్, అచ్చుతాపురం, రోలుగుంట, దేవరాపల్లి, చీడికాడ, రావికమతం, రాంబిల్లి, బుచ్చియ్యపేట, కె.కోటపాడు, సబ్బవరం, పెందుర్తి, నాతవరం, పాయకరావుపేట టౌన్, రూరల్ విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 31-10-2023 మంగళవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము
ఎన్‌ఆర్‌ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం
ఫోన్ నెంబర్ 9052142215, 94906 60993


## ఆడపిల్లల తల్లిదండ్రులు

# కనెక్ట్ అయ్యే సినిమా భగవంత్ కేసరి

### -దర్శకుడు అనిల్ రావిపూడి



విశాఖపట్నం, అక్టోబర్ 27, ప్రభాతవార్త
భగవంత్ కేసరి సినిమా యూనిట్ శుక్రవారం విశాఖలో సందడి చేసింది షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై నందమూరి బాలకృష్ణ హీరోగా కాజల్ శ్రీలీల హీరోయిన్లుగా నటించిన భగవంత్ కేసరి మూవీ సేర్ కా టూర్ లో భాగంగా సూర్యాబాగ్‌లో గల మెలోడి థియేటర్లో ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలిపేందుకు వచ్చారు. దర్శకుడు అనిల్‌రావిపూడి మాట్లాడుతూ పెద్ద హిట్ చేసినందుకు ధన్యవాదాలు చెప్పారు. ఇది తనకు ఏడో సినిమా అని తెలిపారు. తన రెగ్యులర్ జోనర్ దాటి బాలయ్యతో తీసిన సినిమాకి పెద్ద పేరు రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇందులో యాక్షన్ సన్నివేశాలు బాగా వచ్చాయి పోలీసులు ఉపాధ్యాయులు తదితరులు బాగా రిసీవ్ చేసుకున్నారు. ఆడపిల్లలకు బాగా కనెక్ట్ అయ్యిందని అన్నారు. హీరోయిన్ శ్రీలీల మంచి సూపర్ హిట్ పడిందన్నారు. ఈనేపథ్యంలో శ్రీలీల మాట్లాడుతూ తనకు పెళ్లి సందడి తరువాత విజయయాత్రలు టూర్‌లో భాగంగా విశాఖ వచ్చామన్నారు. వరుసగా మూడు సినిమాలు హిట్ కావడం చాలా ఆనందంగా ఉందని ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు. నిర్మాత సాహు గరపాటి మాట్లాడుతూ ఈ సినిమా ప్రేక్షకుల నమ్మకం నలిబెట్టుకుందన్నారు. నటుడు సత్యసాయి శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలు కూడా పురుషులతో సమానం అన్నారు. నటుడు మురళీ మాట్లాడుతూ ఈ సినిమా ప్రేక్షకులు అఖండ విజయం చేకూర్చారన్నారు. ఇది ఏడో సినిమా అని తెలిపారు. నటుడు జీవన్ మాట్లాడుతూ ఈ చిత్రం పోలీసు అధికారి పాత్ర ద్వారా మంచి గుర్తింపు వచ్చింది అని సంతోషం వ్యక్తం చేశారు. సమావేశంలో వెంకటేశ్వర ఫిలిమ్స్ ప్రతినిధి శ్రీనివాస్, మెలోడి థియేటర్ ప్రతినిధులు, రమణ, గౌరి శంకర్, బాలకృష్ణ అభిమానులు సంఘం అధ్యక్షుడు కాళ్ల శంకర్ ఇతర యూనిట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షలో పాల్గొన్న కెకె రాజు



విశాఖపట్నం, అక్టోబర్ 27, ప్రభాతవార్త
రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉత్తర నియోజకవర్గంలోని 43వ వార్డు సచివాలయం దాడి రామ్మూర్తి కళ్యాణ మండపం యుపిహెచ్‌సి, 24వ వార్డు సచివాలయం రేసపువానిపాలెం యుపిహెచ్‌సిలో మెడికల్ క్యాంపులు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నియోజకవర్గ సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అనేక విధాలుగా కృషి చేస్తున్నారని అన్నారు వైఎస్‌ఆర్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా అనేక వ్యాధులను ఈ పథకం ద్వారా అనేక వ్యాధులను ఈ పథకంలోకి చేర్చడం జరిగిందని ఒక్క రూపాయి నుంచి ఎంత ఖర్చైనా కూడా అమలయ్యే విధంగా సమూల మార్పులు తీసుకురావడం జరిగింది ఆయన అన్నారు. జోనల్ కమిషనర్ ఆర్ జి వి కృష్ణ కార్పొరేటర్లు పెద్దిశెట్టి ఉషశ్రీ, సాది పద్మారెడ్డి మండల కన్వీనర్లు జి వి రమణి, మురళీకృష్ణ రెడ్డి, సీనియర్ నాయకులు గుడ్ల ఆశోక్‌రెడ్డి, మహాదన్య గోపి, బైర వెంకట్, బొప్పు కృష్ణారెడ్డి దల్లి రామాచాలక్ష్మి రెడ్డి రేసపు కృష్ణారెడ్డి కామేశ్వర రెడ్డి శివరంజని కుసుమ రమ సీతాకు మారి జీవీఎంసీ అధికారులు, సచివాలయం సిబ్బంది, మెడికల్, వాలంటరీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి షాపోత్సవ్ ప్రకటించిన ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్

అల్లిపురం, అక్టోబర్ 27, ప్రభాతవార్త
దేశంలో స్వదేశీయంగా అభివృద్ధి చెందిన ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ డిజిటల్ బీ 2 బీ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్ ఫ్లిప్‌కార్టు హోల్‌సేల్ తమ బీబీబీ సభ్యులు కోసం దీపావళి షాపోత్సవ్ 25 నుంచి నవంబర్ 12 వరకు నిర్వహించనున్నట్లు ప్రకటించింది. బోలో షైదే కి బోలి అనే ట్యాగ్‌లైన్‌తో జరిగే ఈ వార్షిక విక్రయం మొత్తం 26స్టోర్‌లలో ఫ్లిప్‌కార్టు హోల్‌సేల్ యాప్‌లో అందుబాటులో ఉంటుంది. తమ ట్యాగ్లైన్‌కు అనుగుణంగా దీపావళి షాపోత్సవ్ విభిన్న విభాగాలలో ఈసీజన్‌లో అతిపెద్ద డీల్‌లను వేడుక చేసుకుంటుంది. గృహుపకరణాలు, బహుమతి, పండుగ అలంకరణ వస్తువులు వంటి కొత్తగా ప్రారంభించబడిన కేటగిరీలపై ప్రత్యేక దృష్టిసారించింది. అనేక ఇతర వస్తువులను అందిస్తాయి. అదనంగా కిరాణా సభ్యులు లక్కీడ్రా ఆఫర్‌లో భాగంగా సరికొత్త మహీంద్రా థార్ మొబైల్ ఫోన్‌లు బంగారం వెండి నాణేలతో సహా అద్భుతమైన బహుమతులను గెలుచుకునే అవకాశంఉందని ఫ్లిప్కార్ట్ ప్రతినిధి చెప్పారు.

## ఏపీ మునిసిపల్ ఎంప్లాయిస్ సర్వీస్

# అసోసియేషన్ క్షేత్రస్థాయి పర్యటన

### -విశాఖ సంఘం అధ్యక్షుడిగా పీతల వెంకటేశ్వరరావు



విశాఖపట్నం, అక్టోబర్ 27, ప్రభాతవార్త
మున్సిపల్ ఉద్యోగుల సమస్యల పరిష్కార కోసం ఏపీ మున్సిపల్ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ క్షేత్రస్థాయిలో రంగం లోకి దిగింది. ఇప్పటికే ఉత్తరాంధ్ర జిల్లాల మున్సిపల్ కార్యాలయాల్ని సందర్శించిన ఆ సంఘం సభ్యులు త్వరలో ఏపీలోని అన్ని కార్యాలయాల్ని సందర్శిస్తామని ప్రకటించింది సమస్యల్ని తక్షణమే ప్రభుత్వంతో పాటు సీడీఎంఏ దృష్టికి కూడా తీసుకువెళ్తామని ప్రకటించింది. జీవీఎంసీ కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో భాగంగా విశాఖ జిల్లా కార్యవర్గాన్ని కూడా ప్రకటించింది. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా నూతన సంఘాలు పనిచేస్తాయని పేర్కొన్నారు. సంఘం విశాఖ జిల్లా అధ్యక్షుడిగా పీతల వెంకటేశ్వరరావును ఎన్నుకున్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దొప్పులపూడి ఈశ్వర్, ఎ. అప్పలరాజు, ఎం. రవి, కోశాధికారి టి.నాగేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష ఉపాధ్యక్షులు శ్యాం సురేంద్రర్ కార్యదర్శి కళ్యాణ్ చక్రవర్తి తదితరులు పాల్గొని ప్రసంగించారు జీవీఎంసీ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా రమణ ప్రధాన కార్యదర్శిగా బిర్లంగి శంకర్రావు (సీనియర్ అసిస్టెంట్) ఆపాధ్యక్షులుగా గణపతి (ఆఫీస్ సబార్డినేట్) ఎల్లంనాయుడు, కృపానందం (సీడీవో) కార్యదర్శులుగా సయ్యద్ సుభాన్ (వెవెన్యూ ఇన్‌స్పెక్టర్) ఆర్గనైజింగ్ సెక్రటరీగా కిలాని అప్పారావు, (జీవీఎంసీ) కోశాధికారిగా వై అప్పారావు, (సీనియర్ అసిస్టెంట్) ఎన్నికైనట్ల ప్రకటించారు. కార్యక్రమంలో జీవీఎంసీ జేమ్స్ అధ్యక్షుడు ఎ. అప్పలనాయుడు ఉపాధ్యక్షుడు రాజేష్, కోశాధికారి సన్నీ ఆర్గనైజింగ్ సెక్రటరీ వి శ్రీనివాసరావు వీఎంసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గుమ్మడి నర్సింగరావు శానిటరీ ఇన్స్‌క్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు అడ్డూరి మంగరాజు, ఆఫీస్ సబార్డినేట్ ట్యాక్స్ కలెక్టర్స్ యూసీడీ విభాగాల సంఘం ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆరిలోవలో ఫిష్ మార్కెట్ ఏర్పాటు చేయాలని ఎంపికి వినతి



ఆరిలోవ, అక్టోబర్ 27, ప్రభాతవార్త
స్థానిక 10వ వార్డు తోటగరువు ప్రాంతంలో త్వరలో ప్రారంభంకానున్న రైతుబజార్ పక్కన 30 సెంట్లు ఖాళీ స్థలంలో ఫిష్ మార్కెట్ ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం లాసన్స్ బేకాలనీ ఎంపీ కార్యలయంలో విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణకు మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ పేర్ల విజయ్ చందర్, సిటీ మత్స్యకారుల సంఘం అధ్యక్షులు కొక్కిలిగడ్డ రాజావర్మతో పాటు సంఘం సభ్యులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఎంతో కాలంగా ఓల్డ్ డైరీ ఫారం నుండి బాలాజీనగర్, పెదగదిలి వరకు రోడ్డు పక్కన చేపల వ్యాపారం చేస్తూ జీవిస్తున్నామని, సరైన సదుపాయం లేక పోవడమేకాక మున్సిపాలిటీ కాలువ పక్కనే టిఫిన్లు, భోజనం చేస్తూ మురిగికాలువ వాసనతో ఎన్నో బాధలు అనుభవిస్తూ చేపలు వ్యాపారం చేస్తూ రోగాల బారినపడుతూ జీవనం సాగిస్తున్నామని కనుక మా బాధలు అర్థం చేసుకొని చేపలు మార్కెట్‌కు స్థలం కేటాయించాలని వినతిపత్రంలో కోరారు. ఈ విషయంపై ఎంవీవీ సత్యనారాయణ సానుకూలంగా స్పందించి ఆరిలోవ ప్రాంతంలో ఫిష్ మార్కెట్ ఏర్పాటు చేసుకొనుటకు సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రతిపాదనలు తీసుకొస్తామని మత్స్యకారుల సంఘం సభ్యులకు భరోసా ఇచ్చారు.

## 2న ఓహో మేఘమాల..

# సినీ సంగీత విభావరి

జగదాంబ, అక్టోబర్ 27, ప్రభాతవార్త
శ్రీశివసాయి సాంస్కృతిక సినీ సంగీత సంస్థ ఆధ్వర్యంలో నవంబర్ 2వ తేదీ సాయంత్రం ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో సాయంత్రం 5.30 గంటలకు 'ఓహో మేఘమాల నీలాల మేఘమాల' శీర్షికన 18వ సినీ సంగీత విభావరి నిర్వహించనున్నట్లు సంస్థ వ్యవస్థాపకుడు, గాయకుడు శివసాయి గోపాలరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## డిజిటల్ అవుట్లెట్లలో

# ఉష వంటగది ఉపకరణాలు

ఆరిలోవ, అక్టోబర్ 27, ప్రభాతవార్త :
భారతదేశ వినియోగదారులకు గృహోపకరణాలను అందిస్తోన్న ఉషా ఇంటర్నేషనల్, ముంబైలోని జహులోని స్కీమ్ లోని డిజిటల్ ప్రీమియం ఐ చెఫ్ శ్రేణి క్రింద ఐదు కొత్త వినూత్న వంటగది ఉపకరణాలను ప్రారంభించిందని మీడియా ప్రతినిధి తెలిపారు. కొత్తగా ప్రారంభించిన ఐ చెఫ్ శ్రేణి గృహ ఉపకరణాలు విశాఖలోని సీఎస్ఆర్ మాల్లోని రిలయన్స్ డిజిటల్ రిటైల్ స్టోర్లో అందుబాటులో ఉంటాయన్నారు. ఇవి వినియోగదారులను ఆహ్లాదకరమైన, రుచికరమైన, పోషకమైన వంటకాల్ని సిద్ధం చేసేందుకు ఉపయోగపడతాయన్నారు.
ఐ చెఫ్ రేంజ్ ఉత్పత్తుల ప్రారంభం సందర్భంగా ఉష రిటైల్ అండ్ కంపెనీ షాప్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సచిస్ ఆనంద్ మాట్లాడుతూ ఈ కొత్త ఉత్పత్తుల ప్రారంభంతో ప్రీమియమైన జేషన్ పట్ల ఉష నిబద్ధతను దాటి చెప్పుందని అంతేకాకుండా వినియోగదారులకు సమాచారం ఆరోగ్యకరమైన ఉత్పత్తులను అందించి వారికి మరింత శక్తినిస్తుందన్నారు.


ఇండియన్ బ్యాంక్
విశాఖపట్నం శాఖ
30-9-3, శారదా వీధి, దాబా గార్డెన్స్, విశాఖపట్నం, ఫోన్.0891-2568910

**బంగారు నగల వేలము నోటీసు**

ఈ దిగువ ఉదహరించిన వ్యక్తులు బంగారు నగల హామీపై మా బ్యాంకు తాలూక దిగువ దాఖలా నందు అప్పు తీసుకుని బ్యాంకు నిబంధనల ప్రకారం అప్పు తీర్చనందున, వారి బకాయి చెల్లించి వారి యొక్క నగలు విడిపించుకోవలసిందిగా కోరుచూ నోటీసు ద్వారా తెలియజేసినప్పటికినీ వారు ప్రతిస్పందించనందున, సదరు బంగారు నగలు **దీ.16-11-2023, మంగళవారం సాయంత్రం గం॥ 4-00 లకు** మా బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలము వేసి వారి పేరునయున్న బకాయిలకు జమకట్టుకొనబడును. వేలములో పాల్గొనదలచినవారు **దీ.16-11-2023 మధ్యాహ్నం 3 గం॥లలోపు రూ.10,000/-లు** ధరావత్తుగా చెల్లించవలయును. ఎట్టికారణము చూపకనే వేలమును రద్దుచేయుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. వేలము వేసినా కూడా బకాయిలు రద్దుకాని యెడల మిగిలిన బకాయి మరియు ఇతర ఖర్చుల కొరకు వారిపై చట్టరీత్యా తగుచర్య తీసుకొని మిగిలిన బకాయిలను వసూలు చేయబడును. ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారులలో ఎవరైనా మరణించినయెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

| క్రమ సంఖ్య | ఖాతా నెంబరు | ఖాతాదారుని పేరు మరియు చిరునామా | నిలువ తూకం మొత్తం గ్రాములలో |
|---|---|---|---|
| 1. | 6642395596 | పసుపులేటి శ్రీనివాసరావు, డి.నెం.50-58-8, అరుణ నివాస్, సీతమ్మధార, విశాఖపట్నం. | 128.000 |

ప్రదేశం : దాబా గార్డెన్స్
తేది : 27-10-2023
సం/- అధీకృత అధికారి,
ఇండియన్ బ్యాంక్, దాబా గార్డెన్స్ శాఖ

ఇండియన్ బ్యాంక్
మాధవధార బ్రాంచ్
హెచ్ఐజి-45, డోర్ నెం.39-33-104/1/13, ఈస్ట్ పార్క్ దగ్గర, బిఎస్ఎన్ఎల్ ఎక్ఛేంజ్ ఎదురుగా, మాధవధార వుడా కాలనీ, మాధవధార, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 18. ఫోన్. 0891-2794044

(Appendix IV) **స్వాధీనత ప్రకటన**
రూలు 8(1) ప్రకారం (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **ఇండియన్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్స్ 8 మరియు 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: మెస్సర్స్ మేదాన్ష్ ఎంటర్‌ప్రైజెస్, ప్రొప్రయిటర్ : శ్రీ చేకూరి నిర్మల్ కుమార్,** డి.నెం.1-405, పెద్దిపాలెం గ్రామం, ఆనందపురం మండలం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530045. **ప్రొప్రయిటర్ : శ్రీ చేకూరి నిర్మల్ కుమార్,** తండ్రి : చేకూరి కృష్ణమూర్తి, ఎల్ఐజి-ఎ/5, సాగర్ నగర్, గీతం ఇంజినీరింగ్ కాలేజ్ దగ్గర, విశాఖపట్నం (రూరల్), ఆంధ్రప్రదేశ్ - 530045. **హామీదారు : శ్రీ చేకూరి గోపీకృష్ణ,** తండ్రి : చేకూరి కృష్ణమూర్తి, ఎల్ఐజి-ఎ/5, సాగర్ నగర్, గీతం ఇంజినీరింగ్ కాలేజ్ దగ్గర, విశాఖపట్నం (రూరల్), ఆంధ్రప్రదేశ్ - 530045. వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.22,25,259/-** (అక్షరాల ఇరవై రెండు లక్షల ఇరవై ఐదు వేల రెండు వందల యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే) నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.13-04-2023న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.
ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూల్స్ 8 మరియు 9 ప్రకారము **తేది.25-10-2023న** దిగువ పేర్కొన్న ఆస్తిని **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.
ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా చెల్లించవలసిన బకాయి మొత్తం **తేది.25.10.2023** నాటికి **రూ.19,91,781/-** (అక్షరాల పంతొమ్మిది లక్షల తొంభై ఒక్క వేల ఏడు వందల ఎనభై ఒక్క రూపాయలు మాత్రమే) + **తేది.26-10-2023** నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు **ఇండియన్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

**స్థిరాస్తి వివరములు**
విశాఖపట్నం జిల్లా, మధురవాడ ఎస్ఆర్ఓ, జివిఎంసి పరిధిలో, సాగర్ నగర్, ఎండాడ గ్రామం, సర్వే నెం.136/పిలోని 68.89 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటాతో గల 620 చ॥అ॥ల విస్తీర్ణంతో రెండవ అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.ఎమ్ఐజి-ఎ-84తో గల నివాస ఫ్లాట్ ఆస్తి. **ఆస్తి హద్దులు: తూర్పు:** కామన్ ఓపెన్ రోడ్డు, **పడమర :** కామన్ మెట్లు/ఎమ్ఐజి-ఎ-81, **ఉత్తరం :** కామన్ ఓపెన్, **దక్షిణం :** రోడ్డు.
**హైపోథికేషన్ ఆస్తులు** : విశాఖపట్నం - 531163, ఆనందపురం మండలం, పెద్దిపాలెం గ్రామం, డి.నెం.1-40 వద్ద నిల్వ ఉన్న స్టాక్ (అపోలో టైర్స్, ఆయిల్స్, డిస్టిల్ వాటర్, బ్యాటరీస్, స్పేర్స్, యాక్సెసరీస్ మొ॥) యొక్క హైపోథికేషన్.

తేది : 25-10-2023
ప్రదేశం : మాధవధార
సం/- అధీకృత అధికారి
ఇండియన్ బ్యాంక్

పంజాబ్ నేషనల్ బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ) ... విశ్వాసానికి మరో పేరు !
CIRCLE SASTRA CENTRE : VIZAG
డి.నెం.9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎంవిఆర్ వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003.
ఫోన్ : 81144 35036, E-Mail: cs8333@pnb.co.in

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై"** దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు / సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

బ్రాంచ్ ఆఫీస్: పంజాబ్ నేషనల్ బ్యాంక్, అసిల్‌మెట్ట, విశాఖపట్నం : ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: మెస్సర్స్ దుర్గా శ్రీ రాఘవేంద్ర ఇంజినీరింగ్ సర్వీసెస్ (ఖాతా నెం. **10567121000038, 10564021000144 & 10566015006828**) (ప్రొప్రయిటర్ : **శ్రీ వేప వెంకట సత్య సుందరం, తండ్రి : రాజారావు**), డి.నెం.14-33-26, "ఆశిష్ విల్లాస్", కెఎల్ రావు నగర్, బిసి రోడ్డు, గాజువాక, విశాఖపట్నం. **శ్రీ వేప వెంకట సత్య సుందరం & శ్రీమతి వి.వి. పద్మజ,** డి.నెం.55-7-42, ఫ్లాట్ నెం.22, వార్డు నెం.9, సంజయ్ గాంధీ కాలనీ, హెచ్ బి కాలనీ, పాత వెంకోజీపాలెం, విశాఖపట్నం - 530022. **డిమాండ్ నోటీసు తేది.28-04-2023, బకాయి మొత్తం: తేది.31-03-2023 నాటికి రూ.1,27,45,286.87 పై.** మరియు **తేది.01.04.2023** నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి. (డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును).
**లాంఛనాత్మక స్వాధీనతా తేది : 01-08-2023**

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 30-11-2023, సాయంత్రం 4 గం॥ల లోపు | బిడ్ పెంపుదల మొత్తం : 25,000/-

**ఇ -వేలం తేది మరియు సమయం : 01-12-2023 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు**

| సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు | రిజర్వు ధర | బయానా (ఇఎమ్‌డి) |
|---|---|---|
| **తేది.16.02.2008 నాటి రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.565/2008 ప్రకారం శ్రీ వేప సత్య సుందరం, తండ్రి : లేటు వి. రాజారావు గారి పేరున గల స్థిరాస్తి:** సమాన తనఖాలో గల విశాఖపట్నం మరియు జివిఎంసి పరిధి, రామ్ నగర్, వాల్తేరు వార్డు, టి.ఎస్.నెం.1194, బ్లాక్ నెం.55 లోని 1440 చ॥గ॥లు లేదా 1204.027 చ॥మీ॥ల మొత్తం విస్తీర్ణంలో 201 చ॥గ॥లు లేదా 168.062 చ॥మీ॥ల స్థలం విస్తీర్ణంలో 30 చ॥గ॥లు లేదా 25.05 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు వాటా విస్తీర్ణంతో జ్యోతి ఎన్‌క్లేవ్ 3వ అంతస్తు నందు 860 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, డోర్ నెం.10-40-17/11తో గల ఫ్లాట్ నెం.309 (డి-9) ఆస్తి. **ఫ్లాట్ హద్దులు : తూర్పు** : మెట్లు & లిఫ్ట్, **పడమర** : ఫ్లాట్ నెం.డి-8, **ఉత్తరం:** సైడ్ ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్, **దక్షిణం** : కామన్ కారిడార్. | రూ. 50.51 లక్షలు | రూ. 5.05 లక్షలు |
| **తేది.13.06.2006 నాటి రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.3000/2006 ప్రకారం శ్రీ వేప సత్య సుందరం, తండ్రి : లేటు వి. రాజారావు గారి పేరున గల స్థిరాస్తి:** సమాన తనఖాలో గల గాజువాక సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, గాజువాక మున్సిపాలిటీ పరిధి, పెద గంట్యాడ గ్రామం, వుడా లే అవుట్ సర్వే నెం.64/పి, ఫ్లాట్ నెం.హెచ్ఐజి-15 లోని 580.42 చ॥గ॥లు లేదా 485.92 చ॥మీ॥ల మొత్తం విస్తీర్ణంలో 25.70 చ॥గ॥లు లేదా 21.488 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు వాటా విస్తీర్ణంతో గల స్థలం యావత్తు ఆస్తి దీనితో కలిపి విశాఖపట్నం, జివిఎంసి పరిధిలోని, గాజువాక నందు ఆశిష్ విల్లాస్, 3వ అంతస్తు నందు అనుపాత కామన్ ఏరియాలు మరియు 900 చ॥అ॥ల సూపర్ బిల్టప్ ఏరియాతో గల బాల్కనీలు, యూనిట్ నెం.ఎటి/2తో గల ఆస్తి. **ఫ్లాట్ హద్దులు : తూర్పు:** ఫ్లాట్ నెం.హెచ్ఐజి-16, **పడమర** : మెట్లు & ఫ్లాట్ నెం.ఎటి/3 యొక్క ఉమ్మడి గోడ, **ఉత్తరం:** కామన్ కారిడార్, **దక్షిణం** : ఫ్లాట్ నెం.హెచ్ఐజి-18. | రూ. 24.30 లక్షలు | రూ. 2.43 లక్షలు |

సెక్యూర్డ్ క్రెడిటర్ వారికి తెలిసినంత వరకు ఉన్న ఎన్‌కంబరెన్స్ వివరములు : బ్యాంక్ రికార్డ్స్ ప్రకారం ఏవిధమైన ఎన్‌కంబరెన్స్ లేవు

**నియమ నిబంధనలు:**
1. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2. ఆస్తులను **'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై"** విక్రయించబడతాయి.
3. అధీకృత అధికారి గారి వద్దగల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధికృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4. అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://www.mstcecommerce.com ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు **తేది.01.12.2023న ఉదయం 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు** నిర్వహించబడును.
5. అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయజేసి www.ibapi.in, www.mstcecommerce.com, https://eprocure.gov.in/epublish/app & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

తేది : 26-10-2023
ప్రదేశం : విశాఖపట్నం
SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన
సం/- అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్

## బిఎస్పీ ఆధ్వర్యంలో కొమరం భీమ్ వర్ధంతి



నర్సీపట్నం, అక్టోబర్ 27, ప్రభాతవార్త

ప్రత్యేక ఆదివాసులు రాజ్యం కోసం, ఆదివాసులు సుపరిపాలన కోసం, ఆదివాసీల ప్రత్యేక హక్కుల కోసం నిరంతరం అలుపెరుగని పోరాటం చేసిన ఆదివాసీ నాయకుడు కొమరం భీమ్ వర్ధంతిని సందర్భంగా నర్సీపట్నం నియోజకవర్గ బిఎస్పీ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా బిఎస్పీ నర్సీపట్నం నియోజవర్గ ఇన్చార్జ్ బొట్టా నాగరాజు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం రాకముందే ఆదివాసి హక్కుల కొరకు పోరాడిన ఆదివాసి నాయకుడు కొమరం భీమ్ అని కొనియాడారు. ఆదివాసులకు ప్రత్యేక రాజ్యంతోనే వారికి మనుగడ ఉంటుందని, అసఫ్ జహీరాజవంశమునకు వ్యతిరేకంగా పోరాడిన ఆదివాసి నాయకుడు కొమరం భీమ్ అన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలో ఉన్న ఆదివాసులను 5వ షెడ్యూల్లో చేర్చి ఆదివాసులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్లుగా హక్కులకు దూరంగా ఉంటూ అభివృద్ధికి నోచుకోలేని నర్సీపట్నం నియోజవర్గ ఆదివాసులను తక్షణమే ప్రభుత్వం న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నియోజకవర్గం నాయకులు కన్వీనర్ కొల్లి గంగాధర్, నియోజవర్గం ప్రధాన కార్యదర్శి సంజీవ్ వాడపల్లి, నియోజవర్గం నాయకులు కిల్లాడ సూరిబాబు, లక్ష్మణ్, సీదరి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం ఆర్టీసి ఉద్యోగులు నిరసన



నర్సీపట్నం, అక్టోబర్ 27, ప్రభాతవార్త

ఏపిఎస్ ఆర్టీసి నేషనల్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం కోసం నర్సీపట్నం ఆర్టీసి డిపో ఇవి గేటు వద్ద శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా జోనల్ కార్యదర్శి ఎంవిఆర్. మూర్తి, కార్యదర్శి పి.సుధాకర్ మాట్లాడుతూ కేంద్ర కార్యాలయ ఉత్తర్వుల మేరకు సస్పెండ్, రిమూవ్ అయిన ఉద్యోగులు అపిల్స్ చూడాలన్నారు. అపీల్సును పరిష్కరించి ఆ ఉద్యోగులకు అదే డిపోలో ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. సర్కులర్ పిడి 01/2019ను ఖచ్చితంగా జోనులో అన్ని డిపో అధికార్లు పాటించాలని, ఒటి, ఎన్/ఒ, డి/బలను అదే నెలలో ఉద్యోగులకు ఇవ్వాలన్నారు. కేడర్ ఫ్రేంతు పేరిట వివిధ డిపోలలో పని చేయు ఉద్యోగులకు పని చేసే చోట హెచ్ఆర్ఎ ఇవ్వాలన్నారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చే విధంగా మా ప్రతినిధులతో వివక్షతలు చూపడం తగదన్నారు. అన్ని కేటగిరి ఉద్యోగులకు అర్హత గల ఎఎఎస్ ఇంక్రిమెంట్లు, పదోన్నతులు కల్పించాలన్నారు. అనారోగ్యంతో ఉన్న ఉద్యోగులకు సిక్ సెలవులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపో కార్యదర్శి జిఎస్. నారాయణ, ఉద్యోగులు పాల్గొన్నారు.

## సమస్యల పట్ల తగురీతిన స్పందించని అధికారులపై కలెక్టర్ సీరియస్



పాడేరు/అరకు, అక్టోబర్ 27,ప్రభాతవార్త

శుక్రవారం అరకులో జరిగిన స్పందన అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ సుమిత్‌కుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగనన్నకు చెబుదాం స్పందన పోర్టల్‌లో వచ్చిన ఫిర్యాదులను చూడకపోవటం, చూసినా తగు చర్యలు తీసుకోకపోవడం పట్ల కలెక్టర్ సీరియస్ అయ్యారు. ఇంకోసారి ఇలా జరిగితే సహించేది లేదని హెచ్చరించారు. వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి ఆర్థిక, ఆర్థికేతర ఫిర్యాదులను గుర్తించి ఆర్థిక పరమైన ఫిర్యాదులపై ఉన్నతాధికారులకు నివేదించాలని, ఆర్థికేతర ఫిర్యాదులపై వెంటనే తగుచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలను రెండు, మూడు సార్లు తిప్పించటం బాధాకరమన్నారు. ప్రజల ఫిర్యాదుల పట్ల తగు రీతిలో స్పందించి, వారి సమస్యలను వినాలని, వారి సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకం కలిగించాలని, ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా సమస్య పరిష్కారానికి చొరవ తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ జె శివ శ్రీనివాసు, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి అభిషేక్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పాడేరు నియోజకవర్గంలో కొత్తగా ఏడు పోలింగ్ కేంద్రాలు : జెసి అండ్ ఆర్ఒ శివ శ్రీనివాసు



పాడేరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త

29 పాడేరు- (ఎస్టీ) నియోజకవర్గం పరిధిలో అదనంగా ఏడు కొత్త పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు సంయుక్త కలెక్టర్, ఆ నియోజకవర్గం ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి జె. శివశ్రీనివాసు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు, ఓటర్లకు అందుబాటులో, ప్రస్తుతం ఉన్న దూరం తగ్గే విధంగా ఏర్పాటు చేసిన ఈ ఏడు పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సంఘం ఆమోదించిందని జెసి వివరించారు. పాడేరు మండలంలో వంట్లమామిడి పంచాయతీ కొత్తపాలెం, దేవపురం పంచాయితీ తుమ్మలపాలెం, సలుగు పంచాయితీ రెల్లమామిడి, చిలకలగొంది గ్రామాల్లో నాలుగు కొత్త పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసామన్నారు. అదే విధంగా జి మాడుగుల మండలంలో లువ్వాసింగి పంచాయితీ అలగం, వంతాల పంచాయితీ దుమ్ములమామిడి గ్రామాల్లో రెండు, చింతపల్లి మండలంలో బలపం పంచాయతీ చెరువూరు గ్రామములో ఒకటి కలపి మొత్తం ఏడు కొత్త పోలింగ్ కేంద్రములు ఏర్పాటు చేసినట్లు జెసి వివరించారు.

## డిఎంహెచ్ఓ జమాల్ మానవత్వం



పాడేరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త

శుక్రవారం అరకులో జరిగిన స్పందన కార్యక్రమంలో పాల్గొని అరకు నుంచి ప్రధాన కేంద్రం పాడేరుకు తిరుగు ప్రయాణమైన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.సి.జమాల్ బాషాకు రోడ్డు ప్రమాదానికి గురై సహాయ సహకారాలు అందక పొదలలో మూలుగుతున్న క్షతగాత్రులను చూశారు. ఆ రహదారిలో ఎంతో మంది వెళ్తున్నప్పటికీ ఎవరూ పట్టించుకోలేదు. సహజంగానే వైద్య వృత్తిలో ఉన్నప్పటికీ డా.జమాల్ బాషా మానవత్వం ప్రదర్శించి, తన వాహనాన్ని ఆపి వారికి ప్రాథమిక చికిత్స అందించి 108కు కాల్ చేసి 108లో ఆ ప్రమాద బాధితులను అరకు ఏరియా ఆసుపత్రికి తరలించారు. వారితో పాటు డిఎంహెచ్ఓ కూడా తిరిగి వెనుకకు వచ్చి ఏరియా ఆసుపత్రి డ్యూటీ డాక్టర్, ఎముకల వ్యాధి నిపుణులుతో మాటాడి తగు వైద్య సౌఖర్యం కల్పించారు. దుంబ్రిగూడ దగ్గరలో గల కురిడి గ్రామ పరిసరాల్లో గుర్తు తెలియని వాహనం మోటారు సైకిల్‌పై వెళ్తున్న ఒక కుటుంబాన్ని గుద్ది ఆగకుండా వెళ్లిపోయింది. దాంతో మోటారు సైకిల్‌పై ప్రయాణిస్తున్న వారు పక్కన ఉన్న పొదలలోకి తుళ్ళిపోయారు. వారు హుకుంపేట మండలంలోని పెదగరువు పంచాయతీ మత్స్యపురంకు చెందిన కొర్రా కృష్ణారావు (30), కొర్రా పల్లవి (20)గా గుర్తించారు. అందులో కృష్ణారావుకు పాదం విరిగి పోగా, పల్లవికి తుంటి ఎముక చిట్లింది. కాగా ఇద్దరు చిన్న పిల్లలు చిన్న గాయాలతో బయట పడ్డారు. అత్యంత దయతో మానవత్వం ప్రదర్శించి ఆపదలో ఆదుకున్న డిఎంహెచ్ఓ డా. జమాల్ బాషాను, ఆయన కారు డ్రైవర్ను, అదే కారులో ఉన్న సిబ్బంది ఉదయ్‌ను ప్రమాద బాధితులు, వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## గీతంలో ఉచిత మెగా మెడికల్ క్యాంప్



గాజువాక, అక్టోబర్ 27, ప్రభాతవార్త

విశాఖ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గీతం మెడికల్ అండ్ ఇంజనీరింగ్ విశ్వవిద్యాలయం అధినేత చైర్మన్ ముతుకుమల్లి భరత్ సౌజన్యంతో పాత గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉచిత మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈ మెగా మెడికల్ క్యాంపులో 30 రకాల మెడికల్ స్పెషలిస్టు డాక్టర్లు రోగులకు వైద్య సేవలు అందించారు. మెరుగైన వైద్యం కోసం శనివారం ఉదయం పాత గాజువాక నుంచి గీతం సంస్థవారి బస్సు బయలు దేరుతుందని, అందులో గీతం మెడికల్ హాస్పిటల్స్‌కి రావాలని సూచించారు. అక్కడ వారికి ఎక్సరే, స్కానింగ్, ఈసీజీ, ఎంఆర్ఐ అన్నీ కూడా ఉచితంగా చేస్తామని తెలిపారు. ఎంత ఖరీదైన ఆపరేషన్ అయినా ఉచితంగా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ గాజువాక నియోజకవర్గం ఉన్న ప్రజలందరూ ఈ ఉచిత మెగా మెడికల్ క్యాంపును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, 67వ వార్డు కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు, 76వ వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు, కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్, 88వ వార్డు కార్పొరేటర్ మొల్లి ముత్యాలనాయుడు, మాజీ కార్పొరేటర్ ఆళ్ళ శ్రీనివాస్, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు పులి వెంకటరమణారెడ్డి, మహిళా నాయకులు అడుసుమల్లి దీప్తి, జి సరోజిని, పోలవరపు జ్యోతి, కణితి సన్యాసమ్మ, అమ్మాజీ, తదితర తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జలాశయాలు... చెరువులలో అనుమతిలేని విహారం నిషేధం: ఎస్సై నారాయణరావు



గొలుగొండ, అక్టోబర్ 27, ప్రభాతవార్త

మండలంలో ఉన్న ప్రధాన జలాశయాలు.. చెరువులలో పర్యాటకంగా విహరించేందుకు ఎటువంటి అనుమతులు లేవని ఎస్సై నారాయణరావు తెలిపారు. ప్రధాన జలాశయంగా ఉన్న తాండవలో బోట్లు, మరపడవలు ఇంజన్ బోర్డులు నడుపుకునేవారు తప్పనిసరిగా తగిన అనుమతి, లైసెన్స్ పొంది ఉండాలన్నారు. అలాగే తాండవతోపాటు, రావణాపల్లి జలాశయాల్లో బోట్లు విహారయాత్రకు తిప్పవద్దన్నారు. మిగిలిన ప్రధాన చెరువుల్లో బోట్ షికార్ నిషేధమని ఆయా గ్రామాల ప్రజలు, బోట్లు కలిగిన జాలర్లు కానీ, మరే ఇతర వ్యక్తులు గాని గమనించి ఈ హెచ్చరికలను పాటించాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా జలాశయాల్లో ప్రయాణం, విహారం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. బోట్ల యజమానులు ఈ విషయాన్ని గమనించాలని తప్పనిసరిగా లైసెన్సులు పొందాలని కోరారు.

## బాబు షూరిటీ...భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని పజలలోకి తీసుకెళ్ళాలి : పల్లా



గాజువాక, అక్టోబర్ 27,ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ ఆదేశాలు పురస్కరించుకొని నవంబర్, 1వ తేదీ నుంచి భవిష్యత్ గ్యారంటీ... బాబు షూరిటీ కార్యక్రమాన్ని వార్డు స్థాయిలో ఇంటింటికి తెలియజేయాలని గాజువాక మాజీ ఎమ్మెల్యే, విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తెదేపా శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం గాజువాక నియోజవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి ఓటమి తప్పదనే భయాందోళనతోనే వ్యవస్థను అడ్డుపెట్టుకొని చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నాడు అన్నారు. వైసిపి నాయకులకు తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో చూసి గుండెల్లో రైలు పరిగెడుతున్నాయి అన్నారు. యువగళం భవిష్యత్ గ్యారంటీ, మహాలక్ష్మి, పథకాలకు వస్తున్న అపూర్వ స్పందన చూసి వైసీపీ నాయకుల భవిష్యత్తు ఆందోళనకరంగా మారింది అన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక నియోజవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ తెదేపా కార్పొరేటర్లు గంధం శ్రీనివాసరావు పల్లా శ్రీనివాసరావు, రౌతు శ్రీనివాసరావు, మొల్లి ముత్యాల నాయుడు తెదేపా నాయకులు పులి వెంకటరమణారెడ్డి, జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు సర్వశుద్ధి అనంతలక్ష్మి, పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనంపై పట్టుబడిన గంజాయి...



గొలుగొండ, అక్టోబర్ 27, ప్రభాతవార్త

మండలంలో రావణా పల్లి ప్రధాన రహదారిపై ద్విచక్ర వాహనంతో అక్రమంగా తరలిస్తున్న 21 కేజీల గంజాయి పట్టుబడినట్లు ఎస్సై నారాయణరావు తెలిపారు. రెండు చేతి చంచల్‌లో 101/2 కిలోల చొప్పున మొత్తం 21 కేజీలు బైక్‌పై తరలిస్తుండగా అదుపులోకి తీసుకున్నామని అన్నారు. ద్విచక్ర వాహనం ఏపీ 31 బియు 9851 నెంబర్ గల బండిపై గంజాయి తరలిస్తూ ఇద్దరు వ్యక్తులు పట్టుబడ్డారన్నారు. వీరిలో ఒకరు తమిళనాడుకు చెందిన జ్ఞాన్ కుమార్ కాగా, రెండో వ్యక్తి ఎస్ శంకర్ ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కి తరలించామన్నారు. మీరు వద్ద నుండి 21 కేజీలు గంజాయితో పాటు, ద్విచక్ర వాహనం, ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నామని ఎస్సై నారాయణరావు తెలిపారు.

## కొబ్బరితోటలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం



పీఎం పాలెం, అక్టోబర్ 27, ప్రభాతవార్త

యుపిహెచ్‌సి కొబ్బరితోటలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమీషనర్ జె.నివాస్, ఐఏఎస్ వారు పర్యవేక్షించి పేషెంట్‌లతో సంభాషించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారికి మెడికల్ ఆఫీసర్స్‌కి పలు సూచనలు చేశారు. తదుపరి స్థానిక ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ ఈ వైద్య శిబిరంను సందర్శించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ జగనన్న ఆరోగ్య సురక్ష స్పెషలిస్ట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇవి పట్టణ ఆరోగ్య కేంద్రములలో గల 24 సచివాలయాలలో నిర్వహించారు. పట్టణ ప్రాంతంలో 10808 మందికి వైద్య సేవలు అందించడమే కాకుండా ఉచితంగా మందులు కూడా ఇవ్వడం జరిగింది. పైన చూసిన ఓపీలో స్పెషలిస్ట్ సేవలు ఉచితంగా అందించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు తెలియచేశారు. ఈ వైద్య శిబిరాల్లో డా.పి.జగదీశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, డా.బి.ఉమావతి, జిల్లా నోడల్ అధికారి, గౌరవ వార్డు సభ్యులు, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు, జివిఎంసి అధికారులు, బి.నాగభూషణం, ఎంపిహెచ్ఈఓ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

### ఎటపాక సర్కిల్ పరిధిలోని ఎటపాక, కూనవరం, విఆర్ పురం

## పోలీస్ స్టేషన్ల నిర్మాణ పనులకు ఎస్పీ శంకుస్థాపనలు

### ఒక్కొక్క పోలీస్ స్టేషన్ నిర్మాణానికి 2.4 కోట్లు



కూనవరం, అక్టోబర్ 27, ప్రభాతవార్త

ఎటపాక సర్కిల్ పరిధిలోని ఎటపాక, కూనవరం, రేకపల్లి పోలీస్ స్టేషన్ల నిర్మాణపు పనులను శుక్రవారం రోజున అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా రంపచోడవరం ఓఎస్‌డి, చింతూరు అదనపు ఎస్పీ కె.వి మహేశ్వర రెడ్డిలు శంకుస్థాపనలు చేశారు. ఎటపాక సర్కిల్ పరిధిలోని ఎటపాక గ్రామంలో పోలీస్ స్టేషన్ నిర్మాణానికి, కూనవరం పోలీస్ స్టేషన్ నిర్మాణానికి మండలంలోని కోతుల గుట్ట గ్రామంలో స్థల సేకరణ చేసి స్టేషన్ నిర్మాణానికి, విఆర్ పురం మండలంలో పోలీస్ స్టేషన్ నిర్మాణానికి రేఖపల్లి గ్రామంలో భూసేకరణ చేసి పోలీస్ స్టేషన్ నిర్మాణానికి భూమి పూజలు నిర్వహించి, శిలాఫలకాలు ఏర్పాటు చేసి శంకుస్థాపనలు చేయడం జరిగింది. ఒక్కొక్క పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి 2.4 కోట్లు వెచ్చించి నిర్మాణాలు చేపడుతున్నట్లు ఎస్పీ తెలిపారు. ఎటపాక సర్కిల్ పరిధిలోని మూడు పోలీస్ స్టేషన్ల నిర్మాణాలకు 7.2 కోట్లు వెచ్చించి భవన నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఎటపాక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న ప్రాంగణాన్ని పోలీస్ క్రికెట్ గ్రౌండ్‌గా ప్రారంభించారు. ఈ పోలీస్ స్టేషన్ల నిర్మాణ పనులకు పోలీస్ హౌసింగ్ బోర్డు ద్వారా నిధులు కేటాయించి భవన నిర్మాణాలు చేపడుతున్నట్లు ఎస్పీ తెలిపారు. భూమి పూజ చేసిన ఈ పనులకు త్వరితగతిన పూర్తిచేసేలా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఎటపాక సిఐ గజేంద్ర కుమార్, ఎస్సై పార్థసారథి, కూనవరం, విఆర్ పురం ఎస్సై వెంకటేష్, పోలీస్ హౌసింగ్ బోర్డ్ అధికారులు, ఈఈ, డిఈ, ఏఈ, కాంట్రాక్టర్ శ్రీనివాసరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 86వ వార్డులో జగనన్న ఆరోగ్య సురక్ష



గాజువాక, అక్టోబర్ 27,ప్రభాతవార్త

నియోజకవర్గంలోని జీవీఎంసీ 86వ వార్డ్ కుర్మన్న పాలెం సచివాలయంలో శుక్రవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ...జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వైద్య సిబ్బంది ప్రతి ఇంటినీ జల్లెడ పడుతూ అందరికీ ఉచితంగా వైద్య పరీక్షలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి వ్యక్తికి, నాణ్యమైన వైద్యం అందించడం ద్వారా ఆరోగ్యాంధ్రప్రదేశ్ దిశగా రాష్ట్రం పయనించేలా సీఎం జగన్మోహన్ రెడ్డి ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ సింహాచలం,వార్డు అధ్యక్షులు వెలుగుల పరుశురాముడు,జేసీఎస్ మండల ఇన్చార్జి వాడపల్లి రామచంద్ర రాజు,జేసీఎస్ మండల అధ్యక్షులు బొడ్డ గోవింద్, శ్రీనివాస్ పట్నాయక్, బాలకృష్ణ, సత్యనారాయణ, జీవన్, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ హెల్త్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గృహసారధులకు వాలంటీర్లకు దసరా కానుక



ములగాడ, అక్టోబర్ 27, ప్రభాతవార్త

విశాఖ పశ్చిమ నియోజకవర్గం వైకాపా సమన్వయ కర్త ఆడారి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం జీవీఎంసీ 63వ వార్డ్ 1086333 సచివాలయం పరిధిలో ఉన్న గృహసారధులకు వాలంటీర్లుకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వార్డ్ ఇంచార్జ్ పిలక రాము మాట్లాడుతూ 333సచివాలయం తరుపున ఆడారి ఆనందకుమార్‌కు ప్రత్యేక ధన్యవాదములు తెలుపు కొంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కలిదిండి బద్రీనాథ్, పూండి మల్లేశ్వరావు, పుల్లేటికుర్తి సూర్యారావు. కార్యకర్తలు సచివాలయం కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అన్నదాన కార్యక్రమం



మాడుగుల అక్టోబర్ 27, ప్రభాతవార్త

దసరా నవరాత్రి ఉత్సవాలు ముగింపు సందర్భంగా శుక్రవారం మాడుగుల దేవి ఆడిటోరియంలో దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రతి ఏడాది దసరా ఉత్సవాలు ముగిసిన తర్వాత అన్నదానం చేపట్టడం ఆనవాయితీగా వస్తుంది దానిలో భాగంగానే శుక్రవారం కూడా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కమిటీ గౌరవ అధ్యక్షులు ఎస్ శ్రీనివాసరావు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మాడుగుల గల వేలాది మంది భక్తులు అమ్మవారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. మాడుగుల ప్రభుత్వ ప్రైవేటు ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కమిటీ అధ్యక్షులు ఎస్వీ కొండలరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మాడుగులలో కొమరం భీమ్ వర్ధంతి



మాడుగుల, అక్టోబర్ 27, ప్రభాతవార్త

మాడుగులలో శుక్రవారం ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో కొమరం భీమ్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జోహార్ కొమరం భీమ్ జోహార్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసి గిరిజన సంఘం నాన్ షెడ్యూల్ ఏరియా జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరట నరసింహమూర్తి మాట్లాడుతూ బ్రిటిష్ వారి గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన కొమరం భీమ్ జల్- జంగిల్- జమీన్ అనే నినాదంతో దండు కట్టి పోరుబాట సాగించిన ఆదివాసి విప్లవ వీరుడు కొమరం భీమ్ ఎక్కడ పీడన ఉంటుందో అక్కడే స్వేచ్ఛ ఆదివాసీల హక్కుల కోసం గళం విప్పిన వీరుడు భీమ్ ఎక్కడ అణచివేత ఉంటుందో అక్కడే తిరుగుబాటు మొదలవుతుంది. ఎక్కడా నియంతృత్వం అక్కడే నిజమైన నాయకత్వం పురుడుపోసుకుంటుందన్నారు. కోమరం భీమ్ వీరుడు వర్ధంతి ఆయన ఆశయాలతో ఆదివాసీల హక్కుల కోసం సమస్యల పరిష్కారం కోసం గిరిజనులంతా కలిసికట్టుగా పోరాటాలు చేయాలని గిరిజనుల చట్టాలు హక్కులు రిజర్వేషన్లు కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కర్రీ బోయిన దేముడు. దాయరి సిద్ధార్థ, సాగాని పోతురాజు. గిరిజనులు పాల్గొన్నారు.

## తిరువాడలో పశు వైద్య శిబిరం



మడుగుల, అక్టోబర్ 27, ప్రభాతవార్త

మాడుగుల మండలం తిరువాడ గ్రామంలో శుక్రవారం కింతలి వల్లాపురం పశు వైద్యాధికారి డా.నరేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పశు వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ సందర్భంగా జరిగిన పశు విజ్ఞాన బడి కార్యక్రమానికి మాడుగుల ఏరియా పశు వైద్య సహాయ సంచాలకులు డా.వి.చిట్టి నాయుడు పాడి రైతులకు పలు సూచనలు చేస్తూ.. శీతాకాలంలో పశువుల సంరక్షణ, దూడపెయ్యలలో మరణాలు నివారణ, 75 శాతం సబ్సిడీపై కాకి జొన్న, అలసంద గడ్డి విత్తనాల లభ్యత, రూ.500కి లింగ నిర్ధారిత వీర్యం, వైఎస్ఆర్ సంచార పశు ఆరోగ్య సేవలు, అజోల్లా గడ్డి పెంపకం గురించి పాడి రైతులందరికీ అవగాహన కల్పించారు. పాడి పశువులు తీవ్ర అనారోగ్యానికి గురైనపుడు టోల్ ఫ్రీ నెంబర్ 1962కి ఫోన్ చేసిన వెంటనే పశువుల అంబులెన్స్ పశువు ఉన్న ప్రాంతానికి వెళ్ళి వైద్య సేవలు అందించే సౌకర్యాన్ని పాడి రైతులందరు వినియోగించుకోవాలని సూచించారు. ఈ శిబిరంలో 15 గర్భ కోశ వ్యాధులకు చికిత్సలు, 12 దూడ పెయ్యలకు డీ వార్మింగ్ మందులు పంపిణీ చెయ్యడమైనది. 20 పశువులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడమైనది. 75 శాతం సబ్సిడీ పై 40 కేజీల కాకి జొన్న గడ్డి విత్తనాలను పంపిణీ చేశారు. అంబులెన్సు వైద్యాధికారి డా.శైలంద్ర, పారా వెట్ కిషోర్, ల్యాబ్ టెక్నిషియన్ కుమారి, అటెండెంట్ కిషోర్, పశు వైద్య సహాయకులు మట్టా శివ, గజాల శ్రీను పాల్గొన్నారు.

## శనివారం సాయంత్రం వెంకన్న ఆలయం మూసివేత



నక్కపల్లి, అక్టోబర్ 27, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఆలయం శనివారం సాయంత్రం ఐదు గంటల నుండి ఆదివారం ఉదయం వరకు పాక్షిక చంద్రగ్రహణం సందర్భంగా మూసివేయడం జరుగుతుందని ఆలయ ప్రధాన అర్చకుడు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు చెప్పారు. శనివారం రాత్రి ఒంటి గంట మూడు నిమిషాల నుండి తెల్లవారితే ఆదివారం రెండు గంటల 22 నిమిషముల వరకు ఆశ్వయుజ శుద్ధ పౌర్ణమి అశ్వినీ నక్షత్రం నందు ఏర్పడుచున్న రాహు గ్రస్త పాక్షిక చంద్రగ్రహణం సందర్భంగా శనివారం సాయంత్రం ఐదు గంటలకు ఆలయం మూసి వేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. తిరిగి ఆదివారం ఉదయం ఐదున్నర గంటలకు ఆలయం తెరిచి శుద్ధి పుణ్యాహవాచనాలు సంప్రోక్షణాధి కార్యక్రమంలో నిర్వహించిన తర్వాత భక్తులందరకూ దర్శన సౌకర్యం ఉంటుందని ఆయన చెప్పారు. ఈ గ్రహణం అశ్విని నక్షత్రములో మేష రాశి యందు పట్టుటచే అశ్విని భరణి కృత్తిక ఒకటో పాదం నక్షత్ర జాతకులు ముఖ్యంగా మేషరాశి వారు ఈ గ్రహణ శాంతులు చేయించుకోవాల్సి ఉంటుందని చెప్పారు. ఈ గ్రహణం వలన మేష రాశి వారితో పాటు వృషభం కన్య మకర రాశి వారు కూడా గ్రహణ శాంతులు చేయించుకోవడం ఉత్తమమని ఆయన చెప్పారు. గ్రహణ శాంతిలో భాగంగా యధాశక్తిగా బియ్యము వస్త్రములు వెండి బంగారపు వస్తువులు దానం చేయడం మంచిదని ఆయన చెప్పారు.

## ఎస్సై విభూషణరావుకి అభినందనలు...



నక్కపల్లి, అక్టోబర్ 27,ప్రభాతవార్త

నక్కపల్లి స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై ఏ.విభూషణరావును మండలంలోని వేంపాడుకు చెందిన వైకాపా నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. వారు కలిసిన సమయంలో గ్రామంలో శాంతిభద్రతలను నెలకొల్పే విషయంలో పోలీసులకు సహకరించాలని అసాంఘిక కార్యకలాపాలకు తావివ్వకుండా చూడాలని వారిని కోరారు. ఆయనను కలిసిన వారిలో వైకాపా జిల్లా యూత్ నాయకులు అయినంపూడి సురేష్ రాజు, తనతో పాటు పార్టీ నాయకులు ముల్లి శ్రీను, పాము నాగేశ్వరరావు, ఏడిద సూర్యనారాయణ, మాతాల గురయ్యా, కోసెట్టి లోవ రాజు, దువ్వాడ నానాజీ తదితరులు ఉన్నారు.

## అబ్బురపరిచిన విశాఖ సిటీ పోలీస్ ఓపెన్ హౌస్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ ఆవరణలో గల ఏఆర్ పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన పోలీసు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ ప్రారంభించారు. విధి నిర్వహణలో పోలీసులు ఉపయోగించే వివిధ పరికరాలు, నేరస్తులను పట్టుకోవడంలో జాగిలాల పనితనం, క్రైమ్ కేసుల చేధనలో సాంకేతిక పరిజ్ఞానం, కమ్యూనికేషన్ వినియోగం, మత్తు పదార్థాలు, పేలుడు పదార్థాలను కనిపెట్టడం, బాంబు డిస్పోజల్ పరికరాలు, నేరదర్యాప్తు విధానం తదితర విషయాలపై పలు కళాశాలల, పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఏడిసిపి(ఏ.ఆర్) పర్యవేక్షణలో అల్లర్ల సమయంలో గుంపుని ఏ విధముగా చెదరగొట్టేది విద్యార్థులకు వివరించి, బాష్ప వాయువు ఏ విధముగా ప్రయోగిస్తారో ప్రత్యక్షముగా వజ్రా వాహనం ద్వారా ప్రయోగించి చూపించారు. ఓపెన్ హౌస్ ప్రదర్శనకు విచ్చేసిన విద్యార్థులు పోలీసుల ఆయుధాలు, సాంకేతికత, విధులు తెలుసుకొని తమ విజ్ఞానాన్ని పెంచుకున్నారనీ వారి ఉపాధ్యాయులు పేర్కొంటూ కార్యక్రమం నిర్వహించిన సీపీకి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. పోలీసు అమర వీరుల వారోత్సవాలలో భాగంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో గల పలు పాఠశాలల నందు, సీటీసీ నందు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో విద్యార్థినీ విద్యార్థులు, పోలీస్ కుటుంబాల యొక్క పిల్లలు, పోలీస్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభ కనబరిచారు. దీనిలో విజయం సాధించిన విజేతలకు ప్రథమ బహుమతి పొందిన వారికి రూ.5వేలు, ద్వితీయ బహుమతి పొందిన వారికి రూ.3వేలు తృతీయ బహుమతి పొందిన వారికి రూ. 2వేలు బహుమతి ప్రధానం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి-1(ఎల్ అండ్ ఓ) కే.శ్రీనివాసరావు, అర్మడ్ రిజర్వ్ ఏడిసిపి, ఎసిపి లు, అర్.ఐలు, పి.ఆర్.ఓ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## నక్కపల్లి ఎస్సైను అభినందించిన టిడిపి నాయకులు



నక్కపల్లి, అక్టోబర్ 27, ప్రభాతవార్త

నక్కపల్లి పోలీస్ స్టేషన్ నూతన హౌస్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టిన విభూషన్ రావును మండలంలోని వేంపాడుకు చెందిన టిడిపి నాయకులు శుక్రవారం మర్యాద పూర్వకం గా కలిసి దుశ్శాలువతో సత్కరించారు. ఆయనను కలిసిన వారిలో వేంపాడు ఎంపీటీసీ కుంచె మధు, ఉప సర్పంచ్ అయినంపూడి అప్పల రాజు,గ్రామ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు పల్లా రాంబాబు, అధ్యక్షులు కమ్మిళ్ళ శివరామకృష్ణ, దారబాల బుజ్జి, ఇసరపు పాపారావు తదితరులు ఉన్నారు.

## నక్కపల్లి ఎస్సైను అభినందించిన టిడిపి నాయకులు



నక్కపల్లి, అక్టోబర్ 27, ప్రభాతవార్త

నక్కపల్లి పోలీస్ స్టేషన్ నూతన హౌస్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టిన విభూషన్ రావును మండలంలోని వేంపాడుకు చెందిన టిడిపి నాయకులు మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ సారధ్యంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువతో సత్కరించారు. ఆయనను కలిసిన వారిలో కొంద్ర కాసులు, మీగడ సత్యనారాయణ మూర్తి, మీసాల ఉమామహేశ్వరరావు (బాబులు), గింజల లక్ష్మణరావు, కర్రి వెంకట సత్యనారాయణ గింజల శ్రీను, పిక్కి కోదండరావు, గంగరాజు గరికన సింహాద్రి, ఎరిపల్లి అప్పలరాజు, అల్లాడ తాతారావు, సన్యాసిరావు, సీనియర్ పార్టీ నాయకులు అల్లాడ రాము, నియోజకవర్గపు వాణిజ్య విభాగపు కన్వీనర్ కక్కిరాల సురేష్, నున్న కాశీ విశ్వనాథ్, కొప్పిశెట్టి వీరబాబు తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లాలో 740573మంది ఓటర్లు : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు, అక్టోబర్27, ప్రభాతవార్త

ఎస్ఎస్ఆర్ -2024 డ్రాఫ్ట్ పబ్లికేషన్‌ను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విడుదల చేసారు. ఈనెల 27వ తేదీ నాటికి జిల్లాలో 7 లక్షల 40 వేల 573 మంది ఓటర్లు ఉన్నారని వెల్లడించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేసామని చెప్పారు. ఈమేరకు డ్రాఫ్ట్ ప్రతులు ఉన్న సిడీలను రాజకీయ పార్టీల నేతలకు అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 28 అరకువ్యాలీ నియోజక వర్గంలో పురుషులు ఓటర్లు 113087, మహిళా ఓటర్లు 119243 మంది, థర్డ్ జెండర్లు 7గురు మొత్తం 2 లక్షల 32 వేల 337 మంది ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు. 29 పాడేరు అసెంబ్లీ నియోజక వర్గంలో పురుష ఓటర్లు 114 146 మంది, మహిళా ఓటర్లు 122071 మంది, థర్డ్ జెండర్లు 15 మంది ఓటర్లు మొత్తం 236232 మంది ఓటర్లు ఉన్నారని స్పష్టం చేసారు. 53 రంపచోడవరం అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలో పురుష ఓటర్లు 129696 మంది, మహిళా ఓటర్లు 142297 మంది, థర్డ్ జెండర్లు 11 మంది ఓటర్లు ఉన్నారని చెప్పారు. ఓటరు నమోదు, తొలగింపుపై నవంబరు 4, 5 తేదీలలోను, డిసెంబరు 2,3 తేదీలలో నాలుగు రోజులు ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తామన్నారు. డిసెంబరు 9వతేదీలోపు అభ్యంతరాలు స్వీకరిస్తామన్నారు. వచ్చే ఏడాది జనవరి 5వ తేదీన ఫైనల్ ఓటరు జాబితా ప్రకటిస్తామని చెప్పారు. మాజీ ఎంఎల్ఏ గిడ్డి ఈశ్వరి, కలెక్టరేట్ పరిపాలనాధికారి చిన్ని క్రిష్ణ, వివిధ రాజకీయ పార్టీల నేతలు తదితరులు పాల్గొన్నారు.



నక్కపల్లి పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం విభూషణరావు పాయకరావుపేట శాసనసభ్యులు, ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబూరావును మర్యాదపూర్వకంగా తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కలిశారు. (నక్కపల్లి, ప్రభాతవార్త)

# మరో 25 ఏళ్లు జగనే సీఎం

విశాఖపట్నం, అక్టోబర్ 27, ప్రభాతవార్త ప్రతినిధి

రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు అభివృద్ధికోసం గడిచిన నాలుగున్నర ఏళ్లలో సీఎం జగన్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, తీసుకువచ్చిన పాలన సంస్కరణలు, అభివృద్ధి కార్యక్రమాలు దేశంలో మరే ఇతర రాష్ట్రంలో జరగలేదని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన సోషల్ మీడియా ద్వారా పలు అంశాలను ప్రస్తావించారు. రాష్ట్రంలో సీఎం జగన్ సామాజిక విప్లవం తీసుకువచ్చారని, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికోసం తెచ్చిన పాలనాపరమైన సంస్కరణలు చరిత్ర సృష్టించాయన్నారు. బలహీన వర్గాలన్నీ వైకాపాతోనే ఉన్నాయన్నారు. రానున్న ఎన్నికల్లో సీఎం జగన్ రెండోసారి సిఎం అవుతారని ఆయన ధీమా వ్యక్తంచేశారు. 14 ఏళ్ల సీఎంగా ఉండి చంద్రబాబు ప్రజలకు చేసిందేమీ లేదని, కేవలం నాలుగున్నరేళ్లలో సీఎం ప్రజారంజక పాలనతో చరిత్ర సృష్టించారన్నారు.

# ఆరోగ్యాంధ్రప్రదేశ్ సిఎం లక్ష్యం



విశాఖ సిటీ, ప్రభాతవార్త:

రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ మార్చాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉద్దేశమని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని వెల్లడించారు. శుక్రవారం ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ కన్వెన్షన్ లోనిర్వహించిన ఆంధ్రామెడికల్ కళాశాల శత దినోత్సవవేడుకలకు ఆమె ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూలో కళాశాల ప్రారంభమైనదని మొట్టమొదటి సారిగా ఆంధ్రామెడికల్ కళాశాల చదువుకున్న విద్యార్థులు ప్రపంచంలో వివిధ ప్రాంతాల్లో వారి సేవలు వివిధ రంగాల్లో అందిస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ మార్చాలనే ఉద్దేశ్యంతో రాష్ట్రంలో నూతనంగా వైద్య కళాశాలలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లో వైద్యసేవలు విస్తరిస్తున్నట్లు పేర్కొన్నారు. వీటికోసం వేల కోట్లు వెచ్చిస్తున్నట్లు చెప్పారు. వైద్యశాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేస్తున్నట్లు తెలియజేశారు. 600 కోట్ల రూపాయలతో కెజీహెచ్ అభివృద్ధికి కేటాయిస్తామన్నారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవలు కోసం 246 కోట్లు వెచ్చిస్తామన్నారు.

**కేజీహెచ్‌లో 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్ శంకుస్థాపన**

కింగ్‌జార్జ్ ఆసుపత్రిలో 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్ ను రూ.23.75 కోట్లతో కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి మన్సుక్ మాండవియ వర్చ్యువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రవైద్య కళాశాల శతాబ్ది ఉత్సవాల ప్రారంభోత్సవంలో వర్చువల్‌గా పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. పోర్ట్ సిటీగా విశాఖకి ఎంతో పేరుందన్నారు. దేశంలోనే పురాతన వైద్యకళాశాల నుంచి వచ్చే వైద్యులకు దేశవ్యాంగా ఎంతో గుర్తింపు వుందన్నారు. సూపర్ స్పెషాలిటీ సేవలన్నీ ఒకే చోట లభించడం మంచి పరిణామమని రోగులు వైద్యుల నిష్పత్తిలో అంతరం లేకుండా వుండాలని తెలిపారు. మెడికల్ ఎకోసిస్టమ్ తీసుకురావడం ఎంతైనా అవసరం ఉందన్నారు. వైద్య ఆరోగ్య కమిషనర్ జె.నివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీసుకుంటున్న చర్యల్లో పూర్వ విద్యార్థులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. శాసన మండలి సభ్యులు డాక్టర్ రవీంద్రబాబు మాట్లాడుతూ ఆంధ్రామెడికల్ కళాశాల విద్యార్థులకు మంచి హాస్టళ్ల నిర్మించాలని కోరగా 75 కోట్లు రూపాయలతో నిర్మించనున్నట్లు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని చెప్పారు. డాక్టర్ వైయస్ఆర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ బాబ్జీ , మధ్య ప్రదేశ్ ఆయుస్మాన్ భారత్ ముఖ్య కార్యదర్శి రమేశకుమార్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.మల్లిఖార్జున, డిఎంఈ డిప్యూటీఎల్ నరసింహం, డాక్టర్ వైయస్ఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ బాబ్జీ, మధ్యప్రదేశ్ ఆయుస్మాన్ భారత్ ముఖ్యకార్యదర్శి డాక్టర్ ఇ.రమేష్‌కుమార్, వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ సెకండరీ ఎడ్యుకేషన్ సంచాలకులు ఎస్.వైకుంటేశ్వర్, ఎంఎల్సి డాక్టర్ రవీంద్రబాబు అనకాపల్లి పార్లమెంటు సభ్యులు డాక్టర్ బివి సత్యవతి, నార్త్ అమెరికా ప్రెసిడెంట్ మైనేని నాగేంద్ర , ఆంకొసా ప్రెసిడెంట్ కె.శశిప్రభ, ఎఎంసి వైస్ ప్రిన్సిపాల్ బుచ్చిరాజు, ఆంధ్రా మెడికల్ కళాశాల పూర్వ, ప్రస్తుత విద్యార్థులు పాల్గొన్నారు.

# స్థాయి సంఘం సమావేశంలో అన్ని అంశాలు ఆమోదం

7వ పేజీ తరువాయి..

సంబంధించి పలు సందర్భాల్లో ప్రత్యేకంగా పారిశుధ్య కార్మికులు ఏర్పాటుకు సుమారు రూ.44.06 లక్షలు క్రీడ విభాగానికి సంబంధించి సుమారు రూ. 44.60లక్షలు రెవెన్యూ విభాగానికి చెందిన లీజులు పొగింపులు ఉద్యోగుల ప్రొబేషన్ సర్వీస్ స్పెషల్ ఇంక్రిమెంట్లు సంబంధించిన అంశాలతో పాటు ఇతర అంశాలను సభ్యులు ఆమెదించడమైదన్నారు.ఈసమావేశంలో స్థాయి సంఘ సభ్యులతో పాటు అదనపు కమీషనర్ డా వై శ్రీనివాసరావు ప్రధాన వైద్యాధికారి డాక్టర నరేష్‌కుమార్ కార్యదర్శి పి. నల్లనయ్య 7వ జోనల్ కమిషనర్ వెంకటరమణ, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవరావు కార్యనిర్వాహక ఇంజనీర్లు ఎఎంఒహెచ్ సిహెచ్ సత్యనారాయణ డాక్టర్‌సునీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఖతార్‌లో నిరాధార ఆరోపణలతో మాజీ నావికాదళ అధికారులకు మరణశిక్ష

7వ పేజీ తరువాయి

అరెస్టు చేసిన 14నెలల తర్వాత దిగ్భ్రాంతికరంగా ఖతార్‌లోని ప్రైమరీ ఇన్‌స్టాన్స్ కోర్టు వారికి మరణశిక్షను విధించింది. తనను సంప్రదించిన కొన్ని గంటలలోపే ఎంపీ జీవీఎల్ నరసింహారావు విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర ఎస్.జైశంకర్‌తో ఖతార్‌లోని భారత రాయబారి విపుల్ తోనూ మాట్లాడడం జరిగింది. ఈనేపథ్యంలో వారి బంధువులు జీవీఎల్ సహాయ కోసం అర్థించగా విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న జీవీఎల్ వివరాలను తెలుసుకొని విదేశాంగ మంత్రితో ఖతర్ లో భారత రాయబారితో మాట్లాడడం జరిగింది. ఖతార్లోని కోర్టు ఇచ్చిన తీర్పు వివరాలను తదుపరి చట్టపరమైన ప్రక్రియను ఎంపీ జీవీఎల్ నరసింహారావు వెల్లడిస్తూ ఈరోజు రెండు లైన్ల ఉత్తర్వును మాత్రమే కోర్టులో చదివిందని పూర్తి తీర్పు ఆదివారం నాటికి అందుబాటులోకు వస్తుందని తెలిపారు. నేరం ఆరోపించబడినవారికి తీర్పుపై 15రోజులలోపు కోర్టు ఆఫ్ అప్పీల్ లో అప్పీల్ చేసే అవకాశం ఉంటుంది. కోర్టు ఆఫ్ అప్పీల్ తీర్పు తర్వాత ఖతార్‌లో అత్యున్నతమైన కోర్టు ఆఫ్ కాసేషన్ ప్రక్రియ కూడా ఉంటుందని జీవీఎల్ తెలిపారు.భారతీయ మాజీ సైనికాధికారులకు న్యాయం జరిగేలా భారత ప్రభుత్వం ప్రత్యేకించి విదేశాంగ మంత్రిత్వ శాఖ అవసరమైన అన్నిరకాల సహాయాన్ని అందిస్తుందని విదేశాంగ వ్యవహారాల కన్సల్టేటివ్ కమిటీ సభ్యుడు కూడా అయిన ఎంపీ జీవీఎల్ నరసింహారావు తన చర్యల ఆధారంగా పేర్కొన్నారు.

# బాలికపై లైంగిక దాడి కేసులో.. నిందితుడికి 20 ఏళ్ల జైలు

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

తొమ్మిదేళ్ళ బాలికపై లైంగికదాడికి పాల్పడిన నిందితుడికి విశాఖ స్పెషల్ పోక్సో కోర్టు 20 ఏళ్ళ జైలుశిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది. సీతంపేటకు చెందిన తొమ్మిదేళ్ల బాలిక కూల్‌డ్రింక్ కోసం తన ఇంటికి సమీపంలో ఉన్న కిరాణా దుకాణం వద్దకు వెళ్ళి, ఏడుస్తూ ఇంటికి తిరిగి వచ్చింది. బాలిక తండ్రి ఏమి జరిందని ప్రశ్నించడంతో కిరణా దుకాణం నడుపుతున్న షేక్ ఫరీద్ అనే వ్యక్తి తన కళ్ళకు గంతలు కట్టి తనతో అసభ్యంగా ప్రవర్తించారని ఆమె తెలిపింది. వెంటనే బాలిక తండ్రి నిందితుడి వద్దకు వెళ్ళి అతడిని ప్రశ్నించగా, సరదా కోసమే చేశానని బదులిచ్చి, బాలిక తండ్రిపై దాడిచేయడంతో డయల్ 100కు ఫోన్‌చేసి పోలీసులకు ఫిర్యాదు చేసాడు. వెంటనే స్పందించిన ద్వారక పోలీసులు నిందితుడు షేక్ ఫరీద్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా, అనంతరం నేరం రుజువు కావడంతో శుక్రవారం స్పెషల్ పోక్సో కోర్టు జడ్జి ఆనంది నిందితుడికి 20 ఏళ్ళ జైలు శిక్ష, రూ.5000 జరిమానాతో పాటు బాధితురాలికి రూ.లక్ష నష్టపరిహారం చెల్లించాలని తీర్పు ఇచ్చారు.

# 8న విద్యాసంస్థలు బంద్

విశాఖపట్నం, అక్టోబర్ 27,ప్రభాతవార్త ప్రతినిధి

విశాఖ ఉకు z కర్మాగారం పరిరక్షణ కోసం వామపక్ష విద్యార్థి సంఘాలు నవంబర్ 8న రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చాయి. ఈ సందర్భంగా నగరంలో శుక్రవారం సీపీఐ కారా్యలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆల్ ఇండియా సూ్టడెంట్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు వివరాలను వెల్లడించారు. విశాఖ ఉక్కు కర్మాగారం పరిరక్షణ కోసం చేస్తున్న ఉద్యమం 1000 రోజులకు చేరుకున్న సందర్భంగా విద్యార్థి సంఘాలు బంద్ చేయాలని నిర్ణయం తీసుకున్నాయన్నారు. అదేవిధంగా కడప ఉక్కు కర్మాగారం ప్రారంభించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేసు్తన్నాయ న్నారు. విశాఖ ఉక్కు కర్మాగారం మూడు లక్షల కోట్ల విలువైన ఆస్తిని కేవలం 30 వేల కోట్లకు ఆదానీకి విక్రయించేందుకు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సిద్ధమవుతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నేటి నుంచి ఓటరు జాబితాలో అభ్యంతరాల స్వీకరణ

## -కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున్

జగదాంబ, అక్టోబర్ 27, ప్రభాతవార్త

ప్రత్యేక సంక్షిప్త సవరణలో భాగంగా నిర్వహించిన ఓటరు జాబితా ముసాయిదా ప్రచురణ ఈనెల 27న జరిగిందని, వాటిలో అభ్యంతరాలు ఉంటే తమకు తెలియచేయాలని కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ శుక్రవారం ఉదయం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 19 లక్షల 15 వేల 682 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఇందులో 9 లక్షల 51 వేల 11 మంది పురుషులు, 9 లక్షల 64వేల 538 మంది మహిళలు, 133 మంది థర్డ్ జెండర్ ఉన్నట్టు వివరించారు. ప్రచురణ అయిన ఓటర్లజాబితా ముసాయిదా ప్రతులను గుర్తింపు పొందిన జాతీయ, ప్రాంతీయ పార్టీలకు అందచేయడం జరుగుతుందని, అలాగే సంబంధిత లింగు కేంద్రంవద్ద, బూత్‌లెవల్ అధికారి, మండల తహశీల్దారు, కలెక్టర్ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంచుతామని కలెక్టర్ తెలిపారు. ఓటరు లిస్టులను ప్రతి ఒక్కరు పరిశీలించుకోవాలని, వాటిలో తొలగింపులు, చేర్పులు వంటి అభ్యంతరాలు ఉంటే తమకు తెలియచేయాలన్నారు. ఆరం6, 7,8 ద్వారా వాటిని సరిచేసుకునే వకాశం ఉందని, ముసాయిదాలోని క్లైమ్‌లు, అభ్యంతరాలను అక్టోబర్ 27 నుండి డిసెంబర్ 9 వరకు స్వీకరించడం జరుగుతుందన్నారు. అభ్యంతరాలను డిసెంబర్ 26 నాటికి పరిష్కరించడం జరుగుతుందని 2024 జనవరి 5న తుది జాబితా ప్రచురణ సిద్దం అవుతుందని కలెక్టర్ స్పష్టంచేసారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నవంబర్ 4,5 తేదీల్లో, డిసెంబర్ 2,3 తేదీల్లో (శని,ఆదివారాలు) ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం జరుగుతుందని, అందులో కూడా తమ అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందన్నారు.ఓటర్ల జాబితాలో అభ్యంతరాలుంటే తెలియచేస్తే వాటిని సరిదిద్దుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, తుది జాబితా తదుపరి అభ్యంతరాలు లేకుండా సహకరించాలని రాజకీయ పార్టీలు, ప్రజలు సహకరించాలని కోరారు. సంయుక్త కలెక్టర్ కెఎస్.విశ్వనాధన్, జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్‌కుమార్, భారతీయ జనతాపార్టీ ప్రతినిధి ఎన్.విజయానందరెడ్డి, కాంగ్రెస్‌పార్టీ ప్రతినిధి ఎస్.సుధాకర్, టిడిపి ప్రతినిధి పాసర్లప్రసాద్, వైఎస్సార్‌సిపి ప్రతినిధి జి.రవికుమార్, బహుజన సమాజ్‌పార్టీ ప్రతినిధి బి.కృష్ణ, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి కెఎం.రాజు, సిపిఐ (ఎం) పార్టీ ప్రతినిధి వి.కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరిలోవలో 4వ రోజూ గడపగడపకు మన ప్రభుత్వం

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు : ఎంపి

ఆరిలోవ, అక్టోబర్ 27, ప్రభాతవార్త



అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలన ఉందని విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక 13వ వార్డు ఆరిలోవ, దుర్గాబజార్ నుండి కార్పొరేటర్ సునీతతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతి గడపకు వెళ్ళి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకొని గ్రామ సచివాల యం, అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. గడప గడపకు వెళ్ళి నాలుగేళ్ళలో వైసీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అమలుపై వివరించి ప్రజలు అభిప్రాయాలు, స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంవీవీ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మరల మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకునే దిశగా ప్రతి ఒక్కరు సంక్షేమ పాలనకు అద్దం పట్టేలా ప్రతి ఒక్కరూ జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా ఆశ్వీరదించి.. తూర్పులో భారీ మెజార్టీతో వైసీపీ పార్టీ నుండి ఎమ్మెల్యేగా తనను గెలిపించి ఆశ్వీరదించాలని కోరారు. మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ పేర్ల విజయ్‌చందర్, పార్లమెంట్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి బోండా శ్రీను, నగర కార్యదర్శి చోక్కర శేఖర్, పార్టీ సీనియర్ నాయకులు సత్తిమందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం చేయాలంటూ వృద్ధుడు నిరాహార దీక్ష




ఆరిలోవ, అక్టోబర్ 27, ప్రభాతవార్త :

తన సొంత బంధువులైన అల్లుడు, కూతురు తనను నమ్మించి మోసం చేసి ఇంటి నుండి బయటకు పంపించారని, ఎన్నిసార్లు ఆరిలోవ పోలీసులకు పిర్యాధి చేసిన పట్టించుకోలేదని, తనకు న్యాయం జరిగే వరకు నిరహారదీక్ష చేస్తానని ఆరిలోవలో ఓ వృద్ధుడు తన ఇంటి ఎదుట శుక్రవారం నిరహారదీక్ష చేపట్టాడు. వివరాల్లోకి వెళ్తే పోలవరపు నాగరాజు అనే వృద్ధుడు సింగరేణి కోల్డ్ మైన్స్‌లో విశ్రాంతి ఉద్యోగి. ఆరిలోవలో తన అల్లుడైన రంగాల పైడిరాజుతో కలిసి 133 గజాల స్థలంలో మూడు ఫోర్లు బిల్డింగ్ నిర్మించామని, కొంతకాలం గడిచిన తరువాత గ్రౌండ్ ఫోర్లు తన పేరుతో రిజిస్ట్రేషన్ చేస్తానని అల్లుడు, కూతురు నమ్మించి తన బ్యాంక్ ఖాతలో ఉన్న 4 లక్షలుతో పాటు చనిపోయిన భార్య బంగారం 30 తులాలు కాజేశారని నాగరాజు తెలిపారు. ఈ విషయంపై ఆరిలోవ పోలీసులకు 12 సార్లు పిర్యాధి చేసిన పట్టించుకోలేదని అవేదన వ్యక్తం చేశారు. తనకు న్యాయం జరిగే వరకు నిరహాం˘దీక్ష కొనసాగిస్తానని తెలియజేశారు.

# పెదమడక మోటూరు వెంకటరమణ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ సత్యసాయి భజన



అగనంపూడి, అక్టోబర్ 27, ప్రభాతవార్త:

శ్రీ భగవాన్ సత్యసాయి జన్మదినం ఉత్సవాలు పురస్కరించుకొని అగనంపూడి శ్రీ సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో ఉదయం నగర సంకీర్తన సాయంకాలం పారాయణం భజన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఏ డి సి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ లోక కళ్యాణ నిమిత్తం శ్రీసత్యసాయి సమాజంలో పేదవారికి అందుబాటులో విద్య వైద్య మంచినీరు కురు గ్రామాలు అభివృద్ధికి లేని కృషి చేశారు. ఈతరం యూత్ అందరూ ఆయన ఆశయాలు ఆచరించాలని కోరారు. అనంతరం మోటూరు వెంకటరమణ దంపతులు సాయి ప్రతినిధులకు కండువాలు మహిళా సేవాదలకు జాకెట్లు ఇచ్చి సత్కరించారు. అగనంపూడి శ్రీసత్యసాయి భజన మండలి కన్వీనర్ పై వుందుల పైడి నాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గ్రామ పెద్దలు మదుగుల నర్సింగరావు నెల్లి శ్రీనివాసరావు విందుల నారాయణరావు డివి అప్పారావు, మజ్జి శ్రీనివాసరావు దానబాల చిన్నప్పలనాయుడు సోమేశ్వరరావు వంకర రాము మదుగుల అప్పలరాజు, మదుగుల చిన్నారావు జగ్గారావు, గ్రామ పెద్దలు మహిళలు సాయి సేవాదళ్ పాల్గొన్నారు.

# మిడ్ రేంజ్ సెగ్మెంట్‌లో సొగసైన డిజైన్, వప్పో ఏ 79 5జి మిళితం

విశాఖపట్నం, అక్టోబర్ 27, ప్రభాతవార్త:

వప్పో ఏ 79 5జి గ్లోయింగ్ గ్రీన్ , మిస్టరీ బ్లాక్ అనే రెండు కలర్ ఆప్షన్‌లలో ఐఎన్ఆర్ అందుబాటులో ఉంటుంది ఇండియా తన సరికొత్త ఏ 79 5జ5 ని విడుదల చేసింది ప్రీమియం పరికరాన్ని కోరుకునే వినియోగదారులను దృష్టిలో ఉంచుకుని దీన్ని తయారు చేయడగా సొగసైన డిజైన్ ఫాస్ట్ ఛార్జింగ్ బ్యాటరీ,ధర 19,999కాగా అక్టోబర్ 28వరకు వప్పో స్టార్ ఆమోజాన్ ఫిప్లకార్డు , ఇతర రిటైల్ అవుట్‌లెట్‌లలో అందుబాటులో ఉంటుంది. సొగసైన మన్నికైన మిస్టరీ కలర్ ఆప్షన్‌లలో లభిస్తుంది. ముందు వైపు పరికరం పంచ్ హోల్ కెమెరాతో ఎఫ్‌హెచ్‌డి ప్లస్ సన్‌లైట్ డిస్‌ప్లేను కలిగి, నిరంతర కంటిరక్షణ సురక్షితమైన వీక్షణ అనుభవానికి ఆల్ డే ఏ ఐఐ కంఫర్ట్‌ను కలిగిఉంది.ఆప్టమైజ్ చేయబడిన నాయిస్ రిడక్షన్ ఎకో సప్రెషన్ అల్గారిథమ్‌లు దీనికి సహకరిస్తాయన్నారు. ఈస్మార్ట్‌ఫోన్ వైర్డు సౌండ్ కోసం 3.5మి మీ హెడ్‌ఫోన్ పోర్ట్‌తో కూడా వస్తుంది.

## 5వ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో

# అవేర్నెస్ ప్రోగ్రాం



విశాఖపట్నం, అక్టోబర్ 27, ప్రభాతవార్త

విశాఖపట్నం కమిషనర్ ఆఫ్ పోలీస్ వారి ఆదేశాల మేరకు శుక్రవారం 5వ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సాయి ఆధ్వర్యంలో అవేర్నెస్ ప్రోగ్రాము అల్లూరి సీతారామారాజు నగర్ , శ్రీనివాస్ నగర గ్రామంలో గ్రామాలలో నిర్వహించారు. కార్యక్రమంలో రోడ్లపై జరుగుతున్నటువంటి దారుణలు దొంగతనాలు గంజాయి మొదలగు వాటినిఅరికట్టడం పై సీఐ మాట్లాడడం జరిగింది. కార్యక్రమంలో కోలా సాయి దినేష్ రామారావు, చలపతి, ప్రవీణ్, కుమార్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# నెత్తురోడిన రహదారి...

## -ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన లారీ -యువకుడు మృతి..మరొకరికి తీవ్ర గాయాలు

(విశాఖక్రైమ్-ప్రభాతవార్త)

విశాఖనగరంలో రోజురోజుకు రోడు ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. తాజాగా గురువారం పిఎం పాలెం పిఎస్‌పరిధిలో ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. మితిమీరిన వేగంతో ప్రయాణిస్తున్న ఓ లారీ యువకుడ్ని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందగా, మరో యువకుడికి తీవ్ర గాయాలపాలై ప్రస్తుతం కెజిహెచ్‌లో చికిత్స పొందుతున్నాడు. బాధితులు, పిఎంపాలెం పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పిఎంపాలెం లాస్ట్ బస్టాప్ వద్ద నివసిస్తున్న కళ్యాణ్ చక్రవర్తి (19) స్వస్థలం బొబ్బిలి దరి అలజంగి ఎండాడలోని పౌరోహిత్యం చేసుకుంటున్నాడు. గురువారం రాత్రి 8 గంటల సమయంలో సేవీహితుడు కిలారి నవీన్ (21) కళ్యాణ్‌కు ఫోన్ చేసి డ్యూటీ అయిపోయింది. టిఫిన్ చేద్దామంటూ రమ్మన్నాడు. దీంతో వీరిద్దరూ ద్విచక్రవాహనంపై సెకెండ్ బస్టాప్ వద్దకువెళ్ళారు. అనంతరం ఎండాడ పెట్రోల్ బంక్ వద్ద ఇంధనం పోయించుకునితన రూంనకు కళ్యాణ్ తిరిగి వెళ్ళిపోదామనుకున్నాడు. ఈక్రమంలో దిశ పోలీస్‌స్టేషన్ సమీపంలో ప్రయాణిస్తున్న లారీ ఒక్కసారిగా బ్రేక్‌డౌన్ ఆగిపోయింది. దీంతో లారీకి బైక్ హ్యాండిల్ తగిలి అదుపుతప్పి వీరిద్దరూ పడిపోయారు. అదే సమయంలో కిందపడి పోయిన నవన్‌ను వెనుక నుంచి వస్తున్న ఎపి39 టిఎ 3635 నంబర్ల లారీ మితిమీరిన వేగంతో ఢీకొట్టింది. కనీసం హారన్ కూడా కొట్టలేదు. నవీన్ అక్కడికక్కడే మృతిచెందడంతో మృతదేహాన్ని కనీసం 100 మీటర్ల వరకూ లాక్కుపోయింది. అదే సమయంలో కళ్యాణ్ కూడా గాయాలపాలవ్వడంతో సమా చారం అందుకున్న పోలీసులు ఆయనను కెజిహెచ్‌కు తరలించారు. పిఎంపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విదేశీ విద్యార్థులు భారతీయ సంస్కృతిని అర్థం చేసుకోవాలి

## -గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ గుణశేఖరన్



విశాఖపట్నం, అక్టోబర్ 27, ప్రభాతవార్త

వివిధ దేశాల నుంచి వచ్చి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యను అభ్యసిసు్తన్న అంతర్జాతీయ విద్యార్థులు భారత దేశ సంస్కృతి సంప్రదాయాలను అర్థం చేసుకుని మంచిన గ్రహించి విద్యార్థులతో సాంస్కృతిక సంబంధాలను పెంచుకోవడం ద్వారా ఉన్నత వ్యక్తిత్వంతో పట్టభద్రులుగా తమ దేశాలకు వెళ్ళాలని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి గుణశేఖరన్ పేర్కొన్నారు. నూతనంగా ప్రవేశం పొందిన విదేశి విద్యార్థులకు శుక్రవారం అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల విభాగం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. అంకిత భావం కష్టపడే గుణం ఉంటే ఉన్నత విద్యాలో ఉత్తమ ఫలితాలను సాధించవచ్చునని ఆయన సూచించారు గీతంలో అంతర్జాతీయ స్థాయి మౌలిక సుదుపాయాలు అధ్యాపకుల మార్గదర్శకం విదేశీ విద్యార్థులు సకాలంలో కోరు్సలు పూర్తి చేసి తిరిగి దేశాలకు వెళ్ళేలా వీలు కల్పిస్తున్నాయన్నారు. గీతం అకడమిక్ ఎఫైర్స్ డీన్ ప్రొఫెసర్ వై రాధిక మాట్లాడుతూ గీతంలో నిర్వహిస్తున్న కోరు్సలు సిలబస్ బోధన, హజరు ఈ-లెర్నింగ్ సదుపాయాలు విద్యార్థులు అవగాహన చేసుకోవాలని సూచించారు. అంతర్జాతీయంగా వస్తున్న మార్పులను గీతంలో అమలు చేస్తున్నామని తెలిపారు. గీతం అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాలు విభాగం డైరెక్టర్ డాక్టర్ కె పి సి కిషాన్ మాట్లాడుతూ గీతంలో ప్రస్తుతం 25దేశాలకు చెందిన 400మందికి పైగా విదేశీ విద్యార్థులు వివిధ కోర్సులు అభ్యసిస్తున్నారని కొత్త విద్యాసంవత్సరంలో 120మంది విద్యార్థులు ప్రవేశం పొందారని వెల్లడించారు. విదేశి విద్యార్థుల ద్వారా గీతం అంతర్జాతీయంగా గుర్తింపు పొందుతోందని తెలిపారు. భారత ప్రభుత్వ విదేశి వ్యవహారాల మంత్రిత్వ శాఖ అంతర్జాతీయ విద్యార్థులకు స్కాలర్‌షిప్ రూపంలో ప్రొత్సహిస్తోందని తెలిపారు. గీతంలో ప్రవేశం పొందుతున్న విద్యార్థుల సంఖ్య ఏటా విద్యార్థులకు స్కాలర్ షిప్ రూపంలో ప్రొత్సహిస్తోందని తెలిపారు. గీతం ప్రవేశం పొందుతున్న విద్యార్థుల సంఖ్య ఏటా పెరుగుతుందన్నారు. ఈసందర్భంగా గీతం నుంచి పిహెచ్‌డి డిగ్రీ పూర్తి చేసిన విదేశి పరిశోధక విద్యార్థి దన్‌లాడి సగిర్‌ను సన్మానించారు. గీతంలో విదేశీ విద్యార్థులు సాంస్కృతిక విభాగం ఆధ్వ ర్యంలో నూతన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ వివిధ సంగీత, నృత్య కార్యక్రమాలు ప్రదర్శించారు.

# గీతంలో 5జి యూజ్ కేస్ ల్యాబ్

## -వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ

విశాఖపట్నం, అక్టోబర్ 27, ప్రభాతవార్త



5జి టెక్నాలజీ పై ఉన్నత విద్యాసంస్థలలో అధ్యాపకులు విద్యార్థులు పరిశోధకులు లోతైన అధ్యయనాలు జరపడానికి వీలుగా భారత ప్రభుత్వం టెలీ కమ్యూనికేషన్ విభాగం దేశ వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 100 5జి యూజ్‌కేస్ ల్యాబ్‌లలో ఒకటైన గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం 5జి ప్రయోగశాలను దేశ ప్రధాని నరేంద్రమోడి శుక్రవారం వర్చ్యువల్‌గా ప్రారంభించారు. దాదాపు 80శాతం ప్రభుత్వ నిధులతో ఏర్పాటైన ఈ 5జి ప్రయోగశాలలో అప్లికేషన్ సర్వర్, రూటర్ ఐఒటి గేట్‌వే, మిడ్‌బ్యాండ్ 5జి సిమ్స్ డొంగిల్స్ తదితరాలను మేనేజ్‌మెంట్ డ్యాష్ బోర్డుతో సహ ఏర్పాటు చేశారు. ప్రధాని ప్రారంభించిన ఈ 5జి యూకేజ్‌కేస్ ల్యాబ్ ద్వారా విద్యా, ఆరోగ్యం, క్రీడలు, భద్రత, పర్యాటకం



వనరుల నిర్వహణ వ్యవసాయం విద్యుత్ పట్టన నిర్వహణ తదితర రంగాలలో అధ్య యనాలు చేయడానికి వీలైన సమాచారాన్ని పొందవచ్చు, ఈసం దర్భంగా గీతంలో జరిగిన కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ అధిపతి డాక్టర్ ఆర్ శిరీష పాల్గొని మాట్లాడుతూ 5జి ప్రయోగశాలకు గీతం ఎంపిక చేయడం పట్ల భారత ప్రభుత్వానికి టెలీ కమ్యూనికేషన్ విభాగానికి ధన్యవాదాలు తెలపారు. ప్రయోగశాలను పూర్తి స్థాయిలో ఉపయోగించుకుని విద్యార్థులలో స్టార్టప్‌లను సహితం ప్రొత్సహించడానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో టెలికమ్యూనికేషన్ విభాగం విజయవాడ డైరెక్టర్ జి వి మనోజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కన్నకూతురుపై తండ్రి అత్యాచారం

7వ పేజీ తరువాయి..

ఉండి కామంతో కళ్లు మూసుకునిపోయి కన్న కూతరిపైనే అత్యాచారానికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న తల్లి స్థానికుల సహాయంతో మల్కాపురం పోలీసులను ఆశ్రయించింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు నిండితుడికి అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మల్కాపురం సిఐ జిడి బాబు పర్యవేక్షణలో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## దసరా శరన్నవరాత్రి ఉత్సవములు ముగింపు సందర్భంగా మహా అన్నసంతర్పణ కార్యక్రమం

### అన్నసంతర్పణలో పాల్గొన్న నాలుగు వేల మంది భక్తులు



పీఎం పాలెం, అక్టోబర్ 27, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవములు ఈనెల 15వ తేది నుండి 24వ తేది ఘనంగా జరిగాయి. ఉత్సవం ముగింపు సందర్భంగా అమ్మవారి ఆలయంలో అమ్మవారికి పంచామృత అభిషేకం పూజా కార్యక్రమాలు కుంకు మార్చనలు ఆలయ అర్చకులు పట్నాల మూర్తి శర్మ, హరి చరణ్ శర్మలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో మిధిలాపురి ఉడా కోలని వాస్తవ్యులు (జై భవాని కనస్ట్రక్షన్) జె.వి.వి శ్రీనివాసరావు, జమున దంపతుల ఆర్థిక సహాయంతో మహా అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. లక్ష్మీవాని పాలెం వాస్తవ్యులు కాటుపిల్లి ఎల్లయ్య, సోములమ్మ దంపతులు కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయంతో ఆలయంలో ప్రసాదాలు ఏర్పాటు చేసి భక్తులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ దసరా ఉత్సవాలలో అన్నసంతర్పణలు, ప్రసాదాలు ఏర్పాటు చేసిన వారికి ఆలయ కమిటీ ప్రతినిధులు శాలువాతో సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పిల్లా చంద్రశేఖర్, కమిటీ ప్రతినిధులు పిల్లా సూరిబాబు, ఎస్.ఎన్.మూర్తి, పి.వి.జి.అప్పారావు, నాగోతి తాతారావు, పిల్లా శ్రీనివాసరావు, దుక్క వరం, పిల్లా మోహన్ శివకృష్ణ, పిల్లా వెంకటరమణ, పోతిన పైడిరాజు, గూడేల రాజు, పిల్లా సన్యాసిరావు, దుర్గాశి సోంబాబు, ఎస్.ఆర్.బాబు, కేశనకుర్తి అప్పారావు, పిల్లా రమణ, పిల్లా రాజు, మరుపిల్లి ఆనంద్, బంక వాసు, పిల్లా శ్రీను, బోగవిల్లి రాము చంద్రంపాలెం గ్రామ పెద్దలు పిల్లా శ్రీనివాసరావు, పీస రామారావు, జగుపిల్లి నాని, బోగవిల్లి నాని, పిల్లా సత్యన్నారాయణ సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు పిల్లా కృష్ణమూర్తి పాత్రుడు, ఆలయ ముఖ్య సభ్యులు పిల్లా పోతరాజు, పిల్లా రాము, జగుపిల్లి అప్పారావు, పిల్లా వెంకటరమణ, పిల్లా అప్పన్న, పోతిన వెంకట రమణ, గూడేల కామేశ్వరరావు, ఎం.వెంకటరావు, గరె రామారావు, పిల్లా సూరిపాత్రుడు, ఎం.బుల్లిబాబు, ఎస్.రమేష్, సతీష్, ఎస్.శ్రీను, పిల్లా శ్రీను, కనకరావు, పిల్లా రామారావు, పోతిన అచ్చియ్యపాత్రుడు పి.రాంబాబు, అమ్మవారి సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా మెరుగైన వైద్య సేవలు

రంపచోడవరం, అక్టోబర్ 27, ప్రభాతవార్త



జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు వరం లాంటిదని సర్పంచ్ మంగా బొజ్జయ్య అన్నారు. రంపచోడవరం స్థానిక ఎంపీపీ పాఠశాల ఆవరణలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల ముంగిటకే వైద్య సేవలు అందిస్తూ వారికి తగిన మందులు ఇచ్చి మెరుగైన వైద్య సదుపాయం అందిస్తూ ఆరోగ్య రక్షణ కోసం తగిన సూచనలు కూడా తెలియపరచడం జరుగుతుందని తెలిపారు. సుమారు 600 మంది హాజరై వైద్య సేవలు పొందారని తెలిపారు. వైద్య శిబిరానికి హాజరైన రోగులకు నాయకులకు భోజనాలు ఏర్పాటు చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి ఎన్ జాన్ మిల్టన్, వైస్ ఎంపీపీ కొమ్మిశెట్టి బాలకృష్ణ ఎంపీటీసీలు వార్డు సభ్యులు కన్వీనర్లు గృహ సారధులు పంచాయతీ కార్యదర్శి ఎం.రమేష్ సచివాలయ కార్యదర్శి నారాయణ రెడ్డి వైద్యాధికారులు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష గిరిజనులకు వరం: జెడ్పిటిసి రేగం



హుకుంపేట,అక్టోబర్ 27, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష పథకం మారుమూల ప్రాంత గిరిజనులకు ఓ వరం లా మారిందని స్థానిక జెడ్పిటిసి రేగం మత్స్యలింగం తెలిపారు. మండలంలోని గత్తుం పంచాయితీలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష పథకంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తుందన్నారు.. ఈ పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసు కోవాలని ఆయన కోరారు. మారుమూల సుదూర ప్రాంతాలకు చెందిన ఆదివాసి గిరిజనులకు ఆరోగ్య సురక్ష పథకం ఎంతో మేలు చేస్తుంది రోజుల తరబడి నడుచుకుంటూ వెళ్తే గాని ఆసుపత్రి అందుబాటులో ఉండదని అయితే తమ చెంతకే వైద్యాధికారులు వచ్చి పరీక్షలు నిర్వహించి వ్యాధులు నయం చేయడానికి తగినన్ని మందులు ఇస్తున్నారని అదే కాక ఇక్కడ నయం కాకపోయిన వ్యాధులకు కార్పొరేట్ ఆసుపత్రికి కూడా పంపించే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పౌష్టికాహార స్టాల్స్‌ను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పాడి పోతురాజు, జిల్లా సంస్కృతిక విభాగ అధ్యక్షులు దిలీప్ కుమార్, జెఎస్‌సి మండల ఇన్‌చార్జి కిలో రామకృష్ణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండబాబు, మండల అధ్యక్షుడు కొండబాబు, ఐసిడిఎస్ సిడిపిఓ బాలచంద్రమణి దేవి, ఈఓపిఆర్డి వెంకటేశ్వర్లు, సచివాలయం డిడిఓ అశోక్ కుమార్, వైద్య అధికారులు డా.ప్రశాంత్‌బాబు, అనూష, సర్పంచులు కృష్ణ లక్ష్మయ్య సుబ్బారావు సచివాలయ సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో వ్యక్తికి గాయాలు

మాధవధార, అక్టోబర్ 27, ప్రభాతవార్త



జాతీయ రహదారి దరి ఎన్ఎస్‌టిఎల్ మెయిన్ గేట్ వద్ద గుర్తు తెలియని వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి 108 ద్వారా కెజిహెచ్‌కి తరలించగా ఈనెల 22న కెజిహెచ్ నందు చనిపోవడం జరిగింది. నాటి నుండి మృతిని సంబంధించి ఎవరు రాకపోవడంతో ఎయిర్ పోర్ట్ జోన్ పోలీస్ వారు 90వ వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడి రమణని సంప్రదించగా మృతునికి అంతిమ సంస్కారాలు 90వ వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడి రమణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎయిర్పోర్ట్ జోన్ బ్లూ కాట్ కానిస్టేబుల్ ఎస్.కోటేశ్వరరావు, కానిస్టేబుల్ లోవరాజు, పోతల సతీష్, దాలిబోయిన గోపీ, కోప్పులి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఏపిటిఎఫ్ ధర్నాను జయప్రదం చేయండి :ఎఎస్ నాయుడు

మాధవధార, అక్టోబర్ 27, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల హక్కులను సంక్షేమాన్ని మరిచిందని ఆ వైపుగా అనేక దఫాలుగా రాయబారాలు జరిపినప్పటికీ ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోని కారణం గా 29న రాష్ట్రస్థాయిలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ధర్నా ఉదయం 10 నుండి జరగనున్నదని ఏపీటీఎఫ్ విశాఖపట్నం జిల్లా గౌరవ అధ్యక్షులు ఏఎస్ నాయుడు శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం సి.పి.ఎస్.ను, జి.పి.ఎస్.ను తక్షణం రద్దుచేసి, పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రతి నెల మొదటి పనిదినాన ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు జీతాలు, పెన్షనర్లకు పెన్షన్లు చెల్లించాలని 2003 డిఎస్సీ వారికి పాత పెన్షన్ విధానమును అమలు చేయాలని పాఠశాల విద్యలో విధ్వంసాన్ని సృష్టించిన జి.ఓ.నెం. 117, అనుబంధ ఉత్తర్వులను రద్దు చేయాలని ఉపాధ్యాయుల అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర బదిలీలు జరపాలని దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సంపాదిత సెలవులకు నగదు చెల్లింపులు, పిఎఫ్, ఏపిజిఎల్ఐ లోన్స్, క్లెయిమ్స్ తక్షణమే చెల్లించాలని జిల్లాల పునర్విభజన నేపథ్యంలో పంచాయతీ రాజ్ తదితర లోకల్ బాడీస్ లోని టీచర్ల కేడర్లను లోకల్ కేడర్‌గా ఆర్గనైజ్ చేస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు పొంది ప్రభుత్వ, పంచాయితీ రాజ్ టీచర్లకు ఉమ్మడి సీనియారిటీ ఆధారంగా ఎం.ఎంఈఓ, జెఎల్, డైట్, ఐఎఎస్ఈ, డిప్యూటీ కో తదితర పదోన్నతులు కల్పించాలని పరస్పర బదిలీలు చేపట్టాలని 2018 జూలై నుండి ఉన్న అన్ని డి.ఎ.ల బకాయిలను చెల్లించాలి. సిపిఎస్ ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న డిఎ అరియర్స్ 90% నగదును తక్షణమే చెల్లించాలని 3 సం.గా లోకల్ బాడీస్‌లో మూడు వేలకు పైగా పెండింగ్లో ఉన్న కారుణ్య నియామకాలను తక్షణమే చేపట్టాలని మెగా డిఎస్సీని నిర్వహించి ఖాళీగా ఉన్న వేలాది ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలని పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్ల 11వ పిఆర్సి అరియర్స్, డి.ఎ.బకాయిలను వెంటనే చెల్లించాలని ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్లు, అధిక సంఖ్యలో ఈ ధర్నాలో పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని ఫెడరేషన్ సభ్యులు కోరారు.

## గుండెపోటుతో ప్రముఖ ఉపాధ్యాయులు చలపతిరావు మృతి



వి.ఆర్.పురం, అక్టోబర్ 27, ప్రభాతవార్త

ప్రముఖ ఉపాధ్యాయులు, యూ.టి.ఎఫ్ సీనియర్ నాయకులు వి.ఆర్.పురం మండలం, రామవరం నివాసి, కూర చలపతిరావు (55) గుండెపోటుతో కన్నుమూశారు. చలపతిరావు మండలంలోని జి.పి.ఎస్ నూతిగూడెంలో ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్నారు. శుక్రవారం బాధితుడికి గుండెపోటు రావడంతో, కుటుంబ సభ్యులు చికిత్స కోసం హుటాహుటిన కూనవరం మండలం, కోటుల గుట్ట ఏరియా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో, చికిత్స పొందుతూ చలపతిరావు తుదిశ్వాస విడిచారు. మృతునికి భార్య శాంతకుమారి, ముగ్గురు పిల్లలు న్నారు. చలపతిరావు భార్య శాంతకుమారి తెల్లవారిగూడెం పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తు న్నారు. చలపతిరావు అకాల మరణ వార్త తెలుసుకున్న సహచర ఉపాధ్యాయులు, బంధు, మిత్రులు దిగ్భ్రాంతికి లోనయ్యారు. యూ.టి.ఎఫ్ జిల్లా నాయకులు పాండా కృష్ణయ్య, సోడి నాగేశ్వరరావు, మండల నాయకులు నూనె జగదీష్, నూనె రామకృష్ణ, యూ.టి.ఎఫ్ సీనియర్ నాయకులు సున్నం రాజులు చలపతిరావు పార్థివ దేహంపై యూ.టి.ఎఫ్ జండా కప్పి నివాళి అర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పారు.

## పవర్ లిఫ్టింగ్ పోటీల్లో సత్తా చాటిన విశాఖవాసి

### క్రీడాకారునికి ముస్లింల ఆత్మీయ సత్కారం

మాధవధార, అక్టోబర్ 27, ప్రభాతవార్త



ఇటీవలే నేపాల్‌లో జరిగిన అంతర్జాతీయ వెయిట్ లిఫ్టింగ్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో బంగారు పతకం సాధించి విశాఖ కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పాడు జీవీఎంసీ 53వ వార్డు పరిధి మర్రిపాలెం జాకీర్ హుస్సేన్ నగర్ ప్రాంతానికి చెందిన రాయి గణేష్(27) రాయి గణేష్ ఈనెల 5,6,7,8,9 తేదీల్లో నేపాల్‌లోని పోఖరాలో జరిగిన ఎస్‌బికెఎఫ్ 8వ అంతర్జాతీయ పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీల్లో వివిధ దేశాలకి చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ నెల 7న జరిగిన వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో గణేష్ పాల్గొని తన ప్రతిభ పాటవాలు చాటారు. ఈ నేపథ్యంలో ఈనెల 8న బంగారు పతకాన్ని గణేష్‌కు అక్కడ నిర్వాహకులు అందజేశారు. ఈమేరకు రాయి గణేష్ కు జాకీర్ హుస్సేన్ నగర్ మస్జిద్ -ఈ - అల్ ఖదీర్ కమిటీ సభ్యులతో పాటుగా గ్రామస్థుల శుక్రవారం మస్జిద్ ప్రాంగణంలో అత్మీయ సత్కారం నిర్వహించి శాలువాతో సత్కరించారు. ఇంట్లోని ఆర్థిక పరిస్థితుల వలన కేవలం పదో తరగతి వరకు చదువుకున్న గణేష్ వెయిట్ లిఫ్టింగ్, వ్యాయామ పట్ల మొదటి నుంచి ఆసక్తి ప్రదర్శించేవాడని అటువంటి యువతకు ప్రభుత్వాలు ప్రోత్సహించాలని కోలని వాసులు కోరుతున్నారు. క్రీడాకారుడు గణేష్ మాట్లాడుతూ ఎప్పటికైనా ఏసియన్ ఛాంపియన్షిప్, కామన్వెల్త్ ఆటల పోటీల్లో బంగారు పతకాలు సాధించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నానని నెంబర్ వన్ వెయిట్ లిఫ్టర్‌గా మెడల్స్ సాధించి ప్రపంచవ్యాప్తంగా విశాఖకు క్రీడల్లో కీర్తిని తీసుకురావడమే అంతిమ లక్ష్యమని అంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి సరైన ప్రోత్సహం అందిస్తే మరింత ముందుకు వెళ్తానని గణేష్ అంటున్నారు. కార్యక్రమంలో మస్జీద్ కమిటీ అధ్యక్షులు మున్న, కార్యదర్శి వలి, నూరి, బాషా, మదార్ పెద్ద సంఖ్యలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఎండిపోతున్న వరి పేర్లు దిక్కుతోచని స్థితిలో రైతన్నలు

### వరి పేర్లను పరిశీలించిన ఎంపిపి కారం లక్ష్మి, సిపిఎం నేతలు



వి.ఆర్.పురం,అక్టోబర్27,ప్రభాతవార్త

మండలంలో ప్రధాన సాగైన వరి, ఈ ఏడాది రైతన్నలకు కంటతడి పెట్టిస్తుంది. చేతికి అందవచ్చిన వరి పేర్లు నీళ్ళు లేక ఎక్కడికక్కడ నిలువునా ఎండిపోతున్నాయి. నీటి సౌకర్యం లేక కళ్ళ ఎదుట ఎండిపోతున్న పేర్లను చూసుకొని కంటతడి పెట్టటం రైతుల వంతైతుంది. పోలవరం ప్రాజెక్ట్ ముంపు ప్రాంతమైన వి.ఆర్.పురం మండలంలో మైదాన ప్రాంతాలతో పోల్చితే, ఇక్కడ వరదల కాలం గడిసిన తరువాత, అంటే సాగు ఆలిస్యంగానే చేపడతారు. పైగా ఇక్కడి భూములు చాలా వరకు ఆకాశంపై ఆధారపడి పండేవే. మండలానికి ఆనుకొని సభరి, గోదావరి రెండు జీవనదులు నిత్యం ప్రవహిస్తున్నప్పటికి, ఇక్కడ ఎత్తిపోతుల పథకాలు ఒకటి, అర మినహా లేవు. వ్యవసాయ చెరువులు సైతం మండల వ్యాప్తంగా చూసినా ఏళ్ళ పై లెక్కెయ్యవచ్చు. ఇక్కడి రైతులు వారి సాగుచేసి పంట పండించటం అంటే, ఆకాశంపై ఆధారపడాల్సిందే. లేదంటే అందిన చోటల్లా అప్పులు తెచ్చి, దూరా, భారం నుండి నీళ్ళు తరలించి వరి పేర్లను కాపాడుకోవాల్సిన పరిస్థితి ఇక్కడ నెలకొంది.

### వరి పంట దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలి : ఎంపిపి లక్ష్మి

నీళ్ళు లేక పంట దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని, ఎంపిపి కారం లక్ష్మి, సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ, ఆ పార్టీ మండల కార్యదర్శి సోయం చిన్నబాబులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఎంపిపి లక్ష్మి, సిపిఎం నాయకులతో కలిసి, ములకనపల్లి పంచాయతీలోని జల్లివారిగూడెం, ములకనపల్లి గ్రామాల్లో ఎండిపోయిన వరి పొలాలను పరిశీలించారు. అక్కడి గిరిజన రైతులతో మాట్లాడి పంట నష్టాన్ని తెలుసుకున్నారు. రైతులు సిపిఎం బృందానికి తమ గోడు చెప్పుకున్నారు. ఎకరాకు రూ.15, వేల నుండి రూ.20.వేల వరకు ఖర్చు అయిందని చెప్పుకొని వాపోయారు. ఎంపిపి లక్ష్మి, సిపిఎం నాయకులు పూనెం సత్యనారాయణ, సోయం చిన్నబాబులు మాట్లాడారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, వ్యవసాయ శాఖతో సర్వే నిర్వహించి, ఎకరాకు రూ.20 వేల చొప్పున పరిహారం చెల్లించాలన్నారు. మండలాన్ని కరువు కరువు మండలంగా ప్రకటించి, పేద రైతులకు పూర్తి సబ్సిడీతో కూడిన వ్యవసాయ పరికరాలు, బోర్లు, విద్యుత్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.సర్పంచ్ సవలం మారయ్య, సిపిఎం మండల నాయకులు సుబ్బారావు రైతులు పాల్గొన్నారు.

## మెగా డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి :సీపీఎం

ముంచంగిపుట్టు, అక్టోబర్ 27, ప్రభాతవార్త



తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం మెగా డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని సీపీఎం పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సీపీఎం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటుచేసిన అనంతరం పి.అప్పలనర్స మాట్లాడుతూ 2019 ఎన్నికల ముందు జగన్ మోహన్ రెడ్డి ప్రకటించిన జాబ్ క్యాలండర్ ఏమైందని నిరుద్యోగులకు మోసం చేసి, మరోపక్క బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని, బీఎడ్, డెడ్ చదుకున్న డిఎస్సీ అభ్యరులకు నాలుగున్నర సంవత్సరాలు గడిచిన రాష్ట్ర వ్యాప్తంగా జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఒక్క అంటే ఒక్క టీచర్ పోస్టు భర్తీ చెయ్యలేదని గడిచిన 6నెలల క్రితం శాసన మండలిలో సమావేశంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు అడిగిన ప్రశ్నలకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స నారాయణ సమాధానం ఇస్తూ త్వరలో డిఎస్సీ నోటిఫికేషన్ ద్వారా 46 వేలు టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని హామీ ఇచ్చే నేటికి 4 నాలుగున్నర సంవత్సరాలు గడిచిన నోటిఫికేషన్ ఇవ్వకుండా రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులకు మోసం చేసిన జగన్ వైసీపీ ప్రభుత్వంపైన నిరుద్యోగులు వ్యతిరేకించాలని డిఎస్సీ టీచర్ పోస్టులు భర్తీకి పోరాటం చేయటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## పోతురాజు పుట్ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

### ఇంగ్లీష్ ప్రైమరీ పుస్తకాలు, రిబ్బన్స్, పలకలు పంపిణీ చేసిన జర్రెల సర్పంచ్ బోర్గం భాగ్యవతి

ముంచంగిపుట్టు, అక్టోబర్ 27, ప్రభాతవార్త



ముంచింగిపుట్టు మండలంలో గల పనసపుట్టు గ్రామపంచాయితీ పోతురాజుపుట్ పాఠశాలలో 20మంది విద్యార్థులకు జర్రెల సర్పంచ్ బొర్గం భాగ్యవతి చేతులు మీదుగా పలకలు నోట్స్, రిబ్బన్స్, ఇంగ్లీష్ ప్రైమరీ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జర్రెల సర్పంచ్ భాగ్యవతి పిల్లలకు ఉద్దేశించి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు చక్కగా చదువుకొని మంచి స్థాయికి ఎదిగి దేశాన్ని రాష్ట్రాన్ని పరిపాలించే పౌరులుగా ఎదగాలన్నారు. మన ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ప్రతి ఒక్కరు విద్యను మధ్యలో ఆపకుండా విద్య మీద దృష్టి సారించి మంచిగా చదువుకోవాలని ఆమె అన్నారు. పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని నాకు తోచినంత చిన్న సహాయం చేయాలనుకున్నాననీ అందుకే మండలంలో గల వివిధ పాఠశాలల్లో పలకలు, రిబ్బన్లు, నోటు పుస్తకాలు అట్టలు తదితరవి సొంత నిధులతో పంపిణీ చేస్తున్ననని ఆమె అన్నారు. దీంట్లో భాగంగానే పోతురాజు పుట్టు పాఠశాలలో సుమారు 20 మంది విద్యార్థులకు పలక నోట్‌బుక్ ఇంగ్లీష్ ప్రైమరీ లాంటివి విద్యార్థులకు అందించామని ఆమె అన్నారు. పాఠశాల ఉపాధ్యాయుడు లకే దాసుబాబు మాట్లాడుతూ మన మండల పరిధిలో ఎన్నడూ ఎక్కడ లేని విధంగా పిల్లల భవిష్యత్తు బాగుండాలని ప్రత్యేకంగా గుర్తించి ఇలా పిల్లలకు సాయం చేయడం సర్పంచ్ భాగ్యవతికి పిల్లల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో వైసీపీ నేత నాయకం సురేష్, బోర్గం సింహాద్రి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ పాదయాత్ర

యలమంచిలి, అక్టోబర్ 27, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ పప్పల చలపతిరావు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరావు ఆదేశాల మేరకు మాజీ ఎంపీపీ కొలుకులూరు విజయరామరాజు 16వ రోజు నారాయణపురం నుండి అచ్యుతాపురం వరకువరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ మీటింగ్‌లో విజయబాబును పప్పల చలపతిరావు ప్రగాడ నాగేశ్వరావు లాలం భవాని భాస్కర్ సన్మానించారు. ఈ పాదయాత్రలో మాజీ జెడ్పిటిసి రాజాన నారాయణమ్మ మాజీ వైస్ఎంపీపీ గోన్నబత్తుల శేషు ఏటికొప్పాక మాజీ ఎంపీటీసీ ఊడిరామకృష్ణ ఐటీడీపి రాజాన వెంకు నాయుడు తేరువుపల్లి పైడియ్య రుక్మిణిపురం కాళ్ల సీతారాం పిఎన్ఆర్ పేట ఎడ్ల చిన్నబాబు తప్పెట్ల శ్రీను పులి దేవుడు పురుషోత్తపురం బంగారు దేవుడు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. టౌన్ ఆడారి ఆదిమూర్తి ఆదిమూర్తి పందూరి శ్రీనివాసరావు కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజల ఆరోగ్య భద్రత సీఎం జగన్ లక్ష్యం : నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



నర్సీపట్నం, అక్టోబర్ 27, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజల ఆరోగ్య భద్రత సీఎం జగన్ లక్ష్యమని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. శుక్రవారం నర్సీపట్నం మున్సిపాలిటీ 17వ సచివాలయం 28వ వార్డ్ డిగ్రీ కళాశాల వద్ద జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంకు ఆయన హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రజలంతా ఆరోగ్యవంతుగా ఉండాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, దీన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవిబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, జగనన్న సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీను, వైసిపి నాయకులు, వైద్యులు పాల్గొన్నారు.

## అరకులో స్పందనకు విశేష స్పందన

### రికార్డ్ స్థాయిలో 172 విజ్ఞప్తులు -ప్రజా సమస్యల పరిష్కార వేదికగా మండల స్థాయి స్పందన : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

అరకులోయ, అక్టోబర్ 27, ప్రభాతవార్త



అరకు మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ప్రజలు తమ సమస్యలను విన్నపాల రూపంలో తగు పరిష్కారం కోసం కలెక్టర్‌కు సమర్పించారు. రికార్డు స్థాయిలో 172 విన్నపాలు సమర్పించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సంయుక్త కలెక్టర్‌తో సహా జిల్లా అధికారులందరూ మండల స్థాయి స్పందనకు హాజరు కావటంతో ప్రజలు పెద్ద ఎత్తున సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. అందులో అధిక శాతం డిఆర్డిఎ, పంచాయతి రాజ్, గృహ నిర్మాణ, ఆర్.డబ్ల్యుఎస్ శాఖలకు చెందిన దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువగా మెరుగైన సేవలు అందించటానికి, వారి సమస్యలు అత్యంత దగ్గరగా పరిశీలించటానికి మండల స్థాయి జగనన్నకు చెబుదాం స్పందన వేదికగా ఉందని చెప్పారు. సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం వచ్చినందున సమస్యకు పరిష్కారం దొరుకుతుందనే నమ్మకంతో ప్రజలు విజ్ఞాపనలు సమర్పించారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా జిల్లా యంత్రాంగం కృషి చేయాలని, ప్రతి సమస్యపై ఒక విచారణ అధికారిని నియమించి సకాలంలో పరిష్కారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు. జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో జేసి జే శివ శ్రీనివాసు, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి అభిషేక్, తహశీల్దార్ వేణుగోపాల్, ఎంపిడిఓ సిహెచ్ వెంకటేష్, జెడ్పీటీసీ శెట్టి రోషిణి, సర్పంచ్ రంజపల్లి ఉషారాణి, జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు. కాగా అరకు స్పందనలో బిజెపి ఎస్టీ మోర్చ ప్రతినిధి కె.ఆనంద్ పద్మాపురం ప్రాథమిక పాఠశాలలో 78 మంది విద్యార్థులకు ఒక్క ఉపాధ్యాయుడు మాత్రమే ఉన్నందున అదనపు ఉపాధ్యాయులను నియమించాలని ధరఖాస్తు సమర్పించారు. అలాగే గదబలుగు గ్రామానికి చెందిన జి రత్నమ్మ గదబలుగు పాఠశాల నిర్మాణానికి, బాత్ రూమ్ నిర్మాణానికి తన సొంత స్థలం ఎటువంటి పరిహారం తీసుకోకుండా ఉచితంగా ఇచ్చానని, ఆ పాఠశాలలో స్వీపర్ పోస్టులో తనను నియమించాలని అర్జీ సమర్పించారు. అదే విధంగా బొండాం పంచాయతీ జయంతివలస గ్రామ నివాసి కిల్లో మొత్తి తనకు వచ్చే ఫించను ఆధార్ తప్పుగా మ్యాచింగ్ అయినందున ఫించను ఆగిపోయిందనీ, దానిని సవరించి ఫించను పునరుద్ధరించాలని దరఖాస్తు చేసుకున్నారు. అనంతగిరి మండలం గుమ్మకోటకు చెందిన పి.సింహాచలం, వి.ప్రకాష్ గుమ్మకోట శ్రీ మల్లేశ్వర స్వామి దేవాలయంకు చెందిన జిరాయితీ భూములకు సంబంధించి ఎన్ఓసి జారీ చేయాలని కోరుతూ ధరఖాస్తు సమర్పించారు.ముంచంగిపుట్టు మండలంలోని పాత సుజనకోట గ్రామం నుండి స్మశాన వాటిక వరకూ శాశ్వత రహదారి నిర్మించాలని, త్రాగు నీటి సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. డుంబ్రిగూడ మండలంలోని మాతంగి పంచాయతీ బాకూరుకు చెందిన వలస రమాదేవి తనకు ఫించను అర్హత ఉన్నప్పటికీ ఆధార్ అప్ డేట్ కానందున ఇవ్వడం లేదని, సచివాలయంలో సంప్రదిస్తే కలెక్టర్ ఆదేశాలు తీసుకురావాలని చెప్తున్నారని ఫిర్యాదు చేశారు. పెదలబుడు గ్రామానికి చెందిన అడకట్ల రాజారావు తన సొంత స్థలం వేరొకరు ఆక్రమించి ఎటువంటి అనుమతులు లేకుండా 20 గదులతో లాడ్జి నిర్మాణం చేస్తున్నారని, తగుచర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

## సమస్యల పట్ల తగురీతిన స్పందించని అధికారులపై కలెక్టర్ సీరియస్

అరకులోయ, అక్టోబర్ 27, ప్రభాతవార్త



అరకులోయలో శుక్రవారం జరిగిన స్పందన కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ సుమిత్‌కుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగనన్నకు చెబుదాం స్పందన పోర్టల్‌లో వచ్చిన ఫిర్యాదులను చూడకపోవటం, చూసినా తగు చర్యలు తీసుకోకపోవడం పట్ల కలెక్టర్ సీరియస్ అయ్యారు. ఇంకోసారి ఇలా జరిగితే సహించేది లేదని హెచ్చరించారు. వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి ఆర్థిక, ఆర్థికేతర ఫిర్యాదులను గుర్తించి ఆర్థిక పరమైన ఫిర్యాదులపై ఉన్నతాధికారులకు నివేదించాలని, ఆర్థికేతర ఫిర్యాదులపై వెంటనే తగుచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలను రెండు, మూడు సార్లు తిప్పించటం బాధాకరమన్నారు. ప్రజల ఫిర్యాదుల పట్ల తగు రీతిలో స్పందించి, వారి సమస్యలను వినాలని, వారి సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకం కలిగించాలని, ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా సమస్య పరిష్కారానికి చొరవ తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సంయుక్తకలెక్టర్ జె.శివశ్రీనివాసు, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా రక్షణభేరి బస్సు యాత్ర జయప్రదం చేయాలని సిపిఎం గోడపత్రిక ఆవిష్కరణ



అరకులోయ, అక్టోబర్ 27, ప్రభాతవార్త

సిపిఎం పార్టీ ప్రజా రక్షణ భేరి బస్సుయాత్రను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం అరకలోయలో సిపిఎం పార్టీ నాయకులు గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు సామాన్య ప్రజలపై భారమవుతున్నాయన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలు నశించాలని, రాష్ట్ర భవిష్యత్తు తాకట్టు పెడుతున్న వైసిపి, టిడిపి, జనసేన పార్టీలను ఓడించాలని జాతీయ సంపదను కాపాడాలని, ప్రభుత్వ రంగ సంస్థలు కాపాడాలని, విభజన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ప్రజారక్షణ భేరి పేరుతో బస్సు యాత్రను చేపట్టినట్లు తెలిపారు. పేదలకు అండగా నిలవాలని సిపిఎం పార్టీ అనేక పోరాటాలు చేస్తున్నట్లు చెప్పారు. నిరుద్యోగం రోజు రోజుకి పెరుగుతుందని, ఏజెన్సీలో ప్రధాన పంట అయిన కాపీని గిట్టుబాటు ధరతో జిసిసి కొనుగోలు చేయకపోవడంతో దళారుల చేతిలో కాపీ రైతులు తీవ్రంగా ప్రతియేటా మోసపోతున్నారని చెప్పారు. విద్య వ్యాపారం కావడంతో ఏజెన్సీలో పేదలకు పూర్తిస్థాయిలో విద్య అందడం లేదన్నారు. అటవీ హక్కుల చట్టం ప్రకారం ఏ ఒక్క గిరిజన రైతుకి పట్టాలు మంజూరు చేయలేదని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పటిష్టంగా అమలు కావడం లేదని, జీవో నెం.3 చట్టబద్ధత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. ఐటిడిఎ పరిధిలో బ్యాక్ లాగ్ పోస్టులు మంజూరు చేయడం లేదని, జనవరి క్యాలెండర్ అని చెప్పి యువతకు రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా మోసం చేసిందని చెప్పారు. ఏజెన్సీలో విద్య అందని ద్రాక్షగా మారి పేద విద్యార్థులు చదువుకి దూరం అవుతున్నారన్నారు. పౌష్టిక ఆహారం లేక రోజు రోజుకి విద్యార్థుల మరణాలు పెరుగుతున్నాయని తెలిపారు. గిరిజన హక్కులు చట్టాలు తుంగలో తొక్కి అటవీ సంపదలు ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం రోజురోజు కుట్ర చేసినట్లు తెలిపారు. భారత రాజ్యాంగం ను అమలు చేయకుండా నిర్వీర్యం చేస్తుందని, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు భరోసా లేకుండా ఇచ్చిన హామీలు అమలు చేయడంలేదని అన్నారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపి ప్రభుత్వంతో వైసిపి, టిడిపి, జనసేన తొత్తులుగా వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమైనదని ఆరోపించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, ఆదివాసి గిరిజనుల హక్కులు, చట్టాలు కాపాడటం కోసం జరుగుతున్న ప్రజా రక్షణభేరిని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు, జన్ని భగత్ రామ్, కే.బుజ్జి బాబు, పి.నానిబాబు కె.రమేష్ ఎస్.సిబో తదితరులు పాల్గొన్నారు.

## యలమంచిలి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విస్తృత సమావేశం

యలమంచిలి, అక్టోబర్ 27, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో యలమంచిలి నియోజకవర్గం విస్తృతస్థాయి సమావేశం శుక్రవారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు చిత్రపటానికి నివాళులు అర్పించారు. పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ వార్త విని చనిపోయిన వారికి సంతాపం తెలిపి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, అనకాపల్లి పార్లమెంట్ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీష్, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లాలం భవాని భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ యలమంచిలి నియోజకవర్గంలో వర్షాలు పడక రైతులు వేసిన పంటలు ఎండిపోయి తెగుళ్లు వచ్చి రైతుకు తీరని నష్టం వచ్చింది కనుక కరువు జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీని గెలిపించేంతవరకు ఉత్సాహంతో ముందుకు వెళ్లాలని పార్టీ గెలుపుకే ప్రతినిత్యం కార్యకర్తలు నాయకులు శ్రమించాలని తెలుగుదేశం పార్టీ గెలుపు ఇంకా ఎన్నో రోజులు లేదు అతి త్వరలోనే మనం గెలుస్తున్నా మని ప్రతి ఒక్కరికి సంపూర్ణ న్యాయం జరుగుతుందని మీ అందరినీ ఎలా అభివృద్ధి చేసే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పలు చలపతిరావు మాట్లాడుతూ ఓటర్ లిస్టుపై ప్రతి ఒక్కరు దృష్టి సారించి కొత్త ఓట్లు నమోదు ప్రక్రియను వేగవంతం చేసి, ప్రతి ఓటర్ దగ్గరికి వెళ్లి ఈ ప్రభుత్వ తీరును ఎండగట్టి, మన ప్రభుత్వం వచ్చే విధంగా కృషి చేయాలని తెలిపారు. బుద్ధ నాగ జగదీశ్వర్ రావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అందరూ ఈ మూడు నెలల పాటు మరింత సమయం వెచ్చించి పనిచేయాలని, చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తారని, వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వాన్ని తెలియజేశారు. లాలం భవాని భాస్కర్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మద్దతు తెలుపుతున్న ప్రజలను నాయకులను ఈ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేస్తుందని, భువనేశ్వరిపై ఈ ప్రభుత్వం అవాకులు చవాకులు చెబుతూ భువనేశ్వరిపై దుష్ప్రచారం చేస్తున్నారని, ఈ ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ మహిళలు త్వరలోనే గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ సమావేశంలో పలు తీర్మానాలను ప్రవేశపెట్టి ఆమోదించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులు రాజాన రమేష్ కుమార్, ధూళి రంగనాయకులు, నియోజక వర్గ పరిశీలకులు బోండా జగన్, జిల్లా ఉపాధ్యక్షులు కులుకులూరి విజయబాబు, మండల పార్టీ ప్రెసిడెంట్లు జనపరెడ్డి నర్సింగరావు, దిన్‌బాబు, దొడ్డి శ్రీనివసరావు, పూడిమడక మాజీ సర్పంచ్ మేరుగు బాపు నాయుడు, జిల్లా అధికార ప్రతినిధి కాంద్రకోట చిరంజీవి, రాష్ట్ర తెలుగు రైతు కార్య నిర్వాహక కార్యదర్శి దాడి ముసలి నాయుడు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కసిరెడ్డి ప్రసాద్, రాష్ట్ర అంగన్వాడి సంఘం ఉపాధ్యక్షురాలు రాజన నారాయణమ్మ, జిల్లా నాయకుల, అనుబంధ నాయకులు, మండల నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, యూనిట్ ఇన్‌చార్జిలు, బూత్ ఇన్‌ఛార్జిలు, ఐటిడిపి సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలం, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years



## అమ్మవారు లడ్డు వేలం

గుర్ల, అక్టోబర్ 27, ప్రభాతవార్త

చుక్కపేట గ్రామంలో ఉన్న శ్రీ విజయదుర్గ అమ్మవారు శరన్నవరాత్రులు పురస్కరించుకుని బుధవారం రాత్రి అమ్మవారి మహా ప్రసాదం వేలం పాట ఆయల దర్మకర్త కమిటీ సభ్యులు నిర్వహించారు. ఈ వేలం ప్రదర్శనలో శ్రీకాకుళం, గుజ్జంగివలస, చుక్కపేట, మెంటాడ, చోడ వరం, శేరిపేట, చింతపల్లిపేట, తదితర గ్రామాలు నుంచి భక్తులు పాల్గొన్నారు. శ్రీకాకుళం వస్తువ్యులు వి. వెంకట రమణ దంపతులు 30,316 వేల రూపాయలు పాటుకుని దుర్గమ్మ అమ్మవారు ప్రసాదాన్ని దక్కిం చుకున్నారు. ఈ వేలం ప్రదర్శనలో ఆలయ అర్చకులు మామిడి సత్యనారాయణశర్మ, ఆలయ నిర్వాహకులు ఉప్పాడ నర్సింగరావు దంపతులు, ఆలయ కమిటీ సభ్యుడు అమ్మవారు మాలధారణ భక్తులు పాల్గొన్నారు.

## జగన్ పాలనలోనే పేదలకు మేలు : ఎమ్మెల్సీ రఘురాజు

శృంగవరపుకోట, అక్టోబర్ 27, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పాలనలోనే పేదలకు మేలు జరుగుతుందని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. శుక్రవారం మండలంలోని ముషిడిపిల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రఘురాజు పాల్గొని ముందుగా ఆరోగ్య సురక్ష శిబిరాన్ని సందర్శించారు. అనంతరం ఎమ్మెల్సీ రఘురాజు మాట్లాడుతూ ఒక ఇంటి పెద్దగా బాద్యత వహిస్తూ కుటుంబంలో ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే మంచి ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు. ఈ ఆరోగ్య సురక్ష కార్యక్రమం అమలు చేయడం ఎంతో ఖర్చుతో కూడుకున్న విషయమని అయినప్పటికీ ప్రజలు శ్రేయస్సు, సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ నిరంతర కష్టపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంపూర్ణ పౌష్టికాహార స్టాల్స్‌ను ఎమ్మెల్సీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోమేశ్వరరావు, జడ్పీటీసీ వెంకటలక్ష్మి, వైస్ ఎంపిపి సుధారాజు, తహశీల్దార్ శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ ఎస్.దారప్ప, ఎస్.కోట సర్పంచ్ జి.సంతోష్‌కుమార్, ఎంపిడిఓ శేషుబాబు, ఎంపిటిసిలు బి.ఆదిలక్ష్మి, ఎం.దేవి, పంచాయతీ విస్తరణాధికారి లక్ష్మి, మాజీ సర్పంచ్‌లు ఎస్.కనకం, సత్యారావు, వెంకటరావు, పలువురు వైసిపి నాయకులు, వైద్య సిబ్బంది సచివాలయం సిబ్బంది వాలంటీర్లు ప్రజలు పాల్గొన్నారు.

## 510 మందికి ఆరోగ్య తనిఖీలు



కొత్తవలస, అక్టోబర్ 27, ప్రభాతవార్త

వియ్యంపేట పిహెచ్‌సి పరిధిలో తుమ్మికాపల్లి సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత మెగా వైద్య శిబిరంలో 510 మందికి తనిఖీలు చేసినట్లు వైద్యాధికారి ఇ.గోపాలకృష్ణ, డాక్టర్ సీతల్‌వర్మ తెలిపారు. సర్పంచ్ విరోతి కొండలరావు ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష మెగా వైద్య శిబిరం ఏరాప్టుఉ చేసినట్లు పంచాయతీ సెక్రటరీ ఇ.జోగారావు తెలిపారు. ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సచివాలయం కొత్త భవనం ప్రారంభోత్సవం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి వైద్యానికి పెద్దపీట వేశారన్నారు. జగనన్న సురక్ష వల్ల ప్రతీ ఒక్కరికీ బీపి, సుగర్, హెచ్.బి. మలేరియా డెంగ్యూ, టీబీ టెస్ట్, యూరిన్, తదితర ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్మంలో కంటి డాక్టర్ పి.రామలక్ష్మి, ఈశ్వరరావు, పిహెచ్‌సి సిబ్బంది ఎంఎల్‌హెచ్‌పిలు ఎ.ఎస్.ఎం.ఎస్ ఆశ వర్కర్స్ సచివాలయ సిబ్బంది, గృహ సారథులు, వాలంటీర్స్ పాల్గొన్నారు.

## పోలీసులకు వ్యాసరచన, వక్తృత్వపు పోటీలు



పార్వతీపురం, అక్టోబర్ 27, ప్రభాతవార్త

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాల్లో భాగంగా పోలీసు ఉద్యోగులకు వ్యాసరచన, వకృత్వపు పోటీలు నిర్వహించారు. శుక్రవారం స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు డిసిఆర్‌బి సిఐ ప్రభాకరరావు, ఎస్.ఐ పాపారావు పర్యవేక్షణలో పోలీసు ఉద్యోగులకు వ్యాసరచన, వకృత్వపు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్బీ సిఐ సి.హెచ్ లక్ష్మణరావు మాట్లాడుతూ పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు అక్టోబర్ 31 వరకు నిర్వహించడం జరుగుతుందని దీనిలో భాగంగా పోలీసుశాఖ పలు కార్యక్మాలను నిర్వహిస్తుందని అందులో భాగంగా పోలీస్ ఉద్యోగులకు లైఇంగ్ వేదింపుల నుంచి మహిళలు, పిల్లల రక్షణ సామాజిక పాత్ర అనే అంశంపై వ్యాసరచన, సోషల్ మీడియా దుర్వినియోగం సైబర్ మోసాన్ని ఎదుర్కోడంలో సాంకేతికత ప్రభావంపై వకృత్వపు పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పోటీలలో పాల్గొన్న పోలీసు ఉద్యోగులకు ఉత్తమ ప్రతిభ కనబరించిన వారిని ఎంపిక చేసి బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు.

## వచ్చే నెల 1న మండల సర్వసభ్య సమావేశం

రామభద్రాపురం, అక్టోబర్ 27, ప్రభాతవార్త

వచ్చేనెల 1వ తేదీన మండల సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపిడిఓ రమామణి విలేకర్లకు తెలిపారు. 2023-24 సంత్సరర బడ్జెట్ సమావేశం ఎంపిపి అద్యక్షతన ఎంపిడిఓ కార్యాలయంలో జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని ఆమె పేర్కొన్నారు.

## ఆరోగ్య సురక్షతో ఇంటిలాపల్లిలో ఉచిత వైద్య సేవలు

దత్తిరాజేరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త



మండలంలోని ఇంగిలాపల్లి సచివాలయం పరిధిలో వైస్ ఎంపిపి బమ్మిడి అప్పలనాయుడు సర్పంచ్ గర్బాపు విజయలక్ష్మి ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం పరిధిలో ఉన్న మూడు గ్రామాల ప్రజలు డాక్టర్లు వద్దకు వచ్చి తనిఖీలు, రక్త పరీక్షలు చేయించుకున్నారు. క్యాన్సర్ రోగులకు ఉచితంగా మందులు అందజేశారు. 20 మందిని మెరుగైన వైద్యం కోసం కార్పొరేట్ వైద్యం పంపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి సింహాద్రప్పలనాయుడు, జడ్పీటీసీ రౌతు రాజేశ్వరి పాల్గొని ప్రతి టేబుల్ వద్దకు వెళ్ళి పరిశీలన చేసి జగనన్న సురక్ష క్యాంపులో మెరుగైన వైద్యం ప్రజలందరికీ ఉచితంగా అందుబాటులో ఉంటుందని రోగులకు తెలిపారు. కంటి సమస్యలు ఉన్నవారికి కంటి వైద్యం చేసి ఉచితంగా మందులు ఇచ్చి పది మందికి కళ్లద్దాలను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి ఎంపిపి మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రజలకు ముఖ్యంగా ఆరోగ్యం భాగుండాలని ఉద్దేశ్యంతో ఈ సురక్ష కార్యక్రమాన్ని గ్రామాల్లో ప్రజలకు సేవలను అందించిన గొప్ప వ్యక్తిని ఆయనంటే సీఎంను ప్రజలు మరిచిపోకూడదని వచ్చే ఎన్నికల్లో మళ్ళీ జగన్ గెలిపించుకుంటే ఇంకా ఎన్నో ప్రజలకు సేవ చేస్తారని ప్రజలు ఓటు ద్వారా ఆయనకు రుణం తీర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి మిత్తిరెడ్డి రమేష్‌నాయుడు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు, జెసిఎస్ కన్వీనర్ మహదేవ్ వినేంద్ర, సచివాలయం కన్వీనర్ గర్బాపు శ్రీనివాసరావు, సర్పంచ్ భారతి, చుక్కపేట మాజీ సర్పంచ్ మక్కా మురళి, ఎంపిడిఓ డాక్టర్లు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రంలో సామాజిక విప్లవం : మంత్రులు బొత్స ముత్యాలనాయుడు, నాగార్జున

విజయనగరం కార్పొరేషన్, అక్టోబర్ 27, ప్రభాతవార్త



రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో సామాజిక న్యాయం సాధ్యమైందని ఇది ప్రజలకు తెలియజేప్పేందుకే బస్సు యాత్ర చేపడుతున్నామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. 2014 ఎన్నికల్లో 600కు పైగా హామీలు ఇచ్చిన చంద్రబాబు ఏ ఒక్కటీ కూడా నెరవేర్చలేదని మోసం చేశారని, ఆయన నయవంచకుడని విమర్శించారు. వైఎస్సార్‌సిపి తలపెట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర శుక్రవారం ఉదయం విజయనగరానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఏపీ కాన్ఫరెన్స్ ఉప సభాపతి, స్థానిక ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి నివాసం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి బూడి ముత్యాలనాయుడు, మంత్రి మేరుగు నాగార్జున, మాజీ మంత్రి పుష్పశ్రీవాణి, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, పార్టీ నాయకులతో కలిసి బొత్స మాట్లాడుతూ ఈ నెల 26వతేదీన ఇచ్ఛాపురం నుంచి ప్రాంతం నుంచి సామాజిక సాధికార యాత్రను ప్రారంభించామన్నారు. సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత పరిపాలనలో ఏ విధంగా సామాజిక న్యాయం చేకూర్చారని ప్రజలు తెలియజేప్పేందుకు బస్సుయాత్రను ప్రారంభించామన్నారు. నాలుగున్నరేళ్లుగా ఆయా నియోజకవర్గాలలో జరిగిన అభివృద్ధి ఉపకులు వివరిస్తున్నామన్నారు. మొదటి రోజు బస్సుయాత్రను ప్రజలు విజయవంతం చేశారని తెలిపారు. చంద్రబాబు మాదిరిగా మోసం చేయడం, వంచించడం ఈ ప్రభుత్వానికి అలవాటు లేదన్నారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ వైఎస్సార్‌సిపి ప్రభుత్వం సీఎం జగన్మోహన్ అందించిన సంక్షేమ పథకాలను సామాజిక సాధికార బస్సు యాత్ర ద్వారా ప్రజలకు వివరిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని, ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చారన్నారు. అవినీతి లేకుండా సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ వై.వి సుబ్బారెడ్డి, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, పార్లమెంటు సభ్యుడు బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు శంబంగి వెంకట చిన అప్పలనాయుడు, అలజంగి జోగారావు, బడ్డుకొండ అప్పలనాయుడు, కడుబండి శ్రీనివాసరావు, కంబాల జోగులు, ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్‌బాబు, మన్యం జిల్లా పార్టీ అధ్యక్షులు పరీక్షిత్‌రాజు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, నాయకులు పాల్గొన్నారు.

**భారీ ద్విచక్ర ర్యాలీ**

విజయనగరం చేరుకున్న సామాజిక సాధికార బస్సు యాత్రకు నియోజకవర్గంలో అపూర్వ ఆదరణ లభించింది. బస్సు యాత్రకు మద్దతుగా స్థానిక ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి ఆధ్వర్యంలో భారీ ద్విచక్ర వాహన ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీని తన నివాసం వద్ద నుంచి కోలగట్ల జెండా ఊపి ప్రారంభించారు. వందలాది ద్విచక్ర వాహనాలతో బస్సు యాత్రతోపాటు అంబేద్కర్ కూడలి, ఆర్టీసీ కాంప్లెక్స్, ఆర్‌అండ్‌బి, కలెక్టరేట్ మీదుగా గొట్లాం వరకు ర్యాలీ సాగింది. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, వైఎస్సార్‌సిపి యువజన విభాగం నాయకులు, కార్పొరేటర్లు స్వయంగా బండి నడుపుతూ ర్యాలీలో ముందుకు సాగారు. అనంతరం గొట్లాం నుంచి బస్సు యాత్ర గజపతినగరం బయల్దేరింది.

## విద్యార్థులకు ప్రకృతి వ్యవసాయంపై పాఠాలు



పాచిపెంట, అక్టోబర్ 27, ప్రభాతవార్త

పి.కొనవలస ప్రైమరీ స్కూల్ విద్యార్థులు ప్రకృతి వ్యవసాయ మోడల్స్ తయారీలో భాగంగా సైన్స్ అసిస్టెంట్ జానకితో సహా పి.కొనవలస క్లస్టర్ పరిధిలో అమలవుతున్న ప్రకృతి వ్యవసాయ విధానాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు మాట్లాడుతూ అజోల్ల తయారీ, ఉపయోగాలను, విద్యార్థులకు వివరించారు. కలుపు మందులు ఎక్కువగా వాడటం వల్ల భూమిలో జీవ వైవిధ్యం దెబ్బతిని భూమి నిస్సారంగా మారే అవకాశం ఉందని వరి పంటలో అజల్లతో అద్చాదనతో కలుపున నివారించుకోవచ్చని అలాగే ఆ ఒల్ల గాలిలో ఉన్న నత్రజని భూమిలో స్థిరీకరించి పంటకు అందిస్తుందని అఓల్లాను పశువుల మేతగా వాడితే పాలలో వెన్న శాతం పెరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం వరి పంటలో ఉన్న ఆకు చుట్టు పురుగు, కాండం తోలుచు పురుగులను గుర్తించిన అనంతరం సిఆర్‌పిలు సురరేష్, విజయల ఆకు చుట్టు పురుగు, కాండం తొలుచు పురుగుల నివారణకు ఉపయోగపడే పంచ పత్ర కషాయం తయారీని విద్యార్థినిలకు వివరించారు.

## ముఖ్యమంత్రి వాగ్ధానాలపై జిల్లా వ్యాప్తంగా నిరసన

సాలూరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త



రాష్ట్రంలో పురపాలక సంఘాల పరిధిలో కార్మికులకు, ఉద్యోగులకు, సీఎం జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలనే డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు నిర్వహించాలని యూనియన్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు జిల్లాలో ఉన్న అన్ని పట్టణాల్లో నిరసన ప్రదర్శనలు చేపడుతున్నామని యూనియన్ జిల్లా సహోద్యక్షులు తుపాకుల శంకరరావు శుక్రవారం కరపత్రాఉల విడుదల చేశారు. అనంతరం విలేకర్లతో మాట్లాడతూ నేడు జరుగుతున్నటువంటి రాష్ట్ర ఆందోళనలో జిల్లాలో మూడు పట్టణాలు కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. 11వ పిఆర్సీ ప్రకారం కనీసం వేతనం 20 వేల ఇవ్వాల్సి ఉన్న 15 వేలు ఇస్తున్నారని ఐదు వేలు కోత పెట్టారని ఇంజనీరింగ్ కార్మికులకు నేటికీ హెల్త్ అలవెన్స్ ఇవ్వలేదన్నారు. దేశంలో తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, డిల్లీ, ఒడిసా రాష్ట్రాలో పురపాలక సంఘాల్లో ఔట్‌సోర్సింగ్ కార్మికులు పోరాడితే ఆయా ప్రభుత్వాలు పర్మినెంట్ చేశాయని, ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వం పోరాటాలను పట్టించుకునే పరిస్థితి లేదని, కార్మిక వర్గం మరింత ఐక్యంగా పోరాడాలన్నారు. రాష్ట్రవ్యాప్త ఆందోళన తరువాత ఏ క్షణమైనా నిరవధిక ఆందోళనకు వెళ్ళే:దుకు కార్మిక వర్గం సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ యూనియన్ కమిటీ సభ్యులు టి.పోరాజు, సీత, టి. ఈశ్వరరావు, శ్యామలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దళితులకు అన్యాయం చేశారు... ఏం సాధించారని సామాజిక బస్సు యాత్ర

విజయనగరం అర్బన్, అక్టోబర్ 27, ప్రభాతవార్త



విజయనగరం వైకాపా సామాజిక బస్సుయాత్ర ఘోరంగా విఫలమైందని తుస్సుయాత్రగా మారిందని విజయనగరం జిల్లా టీడీపీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున విమర్శించారు. అసలు ఈ బస్సుయాత్రను ఎందుకు చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ప్రభుత్వానికి కేవలం డీజిల్, పెట్రోల్‌నష్టం తప్ప దీనివల్ల ఎవరికీ ప్రయోజనం లేదని ఎద్దేవా చేశారు. శుక్రవారం పార్టీ జిల్లా కార్యాలయంలో అశోక్‌బంగ్లాలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో నాగార్జున మాట్లాడారు. ఈ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలు నష్టపోయారని గుర్తు చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి అనేది లేదన్నారు. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక 20 ఏళ్ళు వెనుక్కి వెళ్ళి పోయారన్నారు. ఏం సాధించారని బస్సుయాత్ర, బీసీ, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్ళించినందుకా? బీసీ సోదరులకు ఉన్న 29 పథకాలను, ఎస్సీలకు ఉన్న 27 పథకాలను రద్దు చేసినందుకుకా? రాష్ట్రంలో పేదవాడికి ఒక్క ఇళ్లు కట్టించి ఇవ్వనందుకు బస్సుయాత్ర అని ప్రశ్నించారు. సామాజిక న్యాయం చేశామని అంటున్నారు. ఏమిటి వీరి సాధించిన సామాజిక న్యాయం ప్రగతి అని నిలదీశారు. ఈ ప్రభుత్వం వల్ల వెనుకబడిన వర్గాలకు మంచి చేకూరిందా? నిరుద్యోగుల సమస్యలు తీర్చారా? ఉపాధి అవకాశాలు కల్పించాయా? అని ప్రశ్నించారు.

**మంత్రి బొత్సకు ఇవేనా సూటి ప్రశ్నలు**

బస్సుయాత్రలో ముందు సీట్లో కూర్చొంటున్న మంత్రి బొత్స సత్యనారాయణకు తాను ఒకటే సూటి ప్రశ్న వేస్తానన్నారు. విజయనగరం జిల్లాపరిషత్ చైర్మన్ రిజర్వేషన్‌ను ఎందుకు మార్చారని ప్రశ్నించారు. రాజ్యాంగం ప్రకారం ఎస్.సి మహిళ కోసం ఇచ్చిన రిజర్వేషన్‌ను మేనల్లుడికి పట్టం కట్టేందకు ఎందుకు మార్చారో చెప్పగలరా? అని నిలధీశారు. అలాంటి వ్యక్తికి బసుస యాత్ర చేసి నైతికత ఉందా? అని అన్నారు. వెనుకబడిన జిల్లాలో ఆసుపత్రులు, పాఠశాలలు మెరుగుపడ్డాయా? ఏం చేశారని సాధికారత? కనీసం బొత్స ప్రాతినిధ్యం వహిస్తున్న చీపురుపల్లి నియోజకవర్గానికి కొత్తగా ఒక విద్యాసంస్థ అలయినా తీసుకొచ్చారా? ఇక్కడ విద్యార్థుల జీవితాలను మెరుగుపరిచారా? విద్యార్థులకు గాని, వారి తల్లిదండ్రులకు ఆని ఈ నాలుగున్నఏళ్ళలో ఏం అభివద్ధి తటపెట్టాని ప్రశ్నించారు. ఈ విలేకర్ల సమావేవంలో టీడీపీ పార్టీ ప్రదాన కార్యదర్శి ఐవిపి రాజు, మండల అధ్యక్షుడు కార్యదర్శులు పట్టణ పార్టీ అద య్క్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## సకాలంలో వైద్యం అందించి పశు సంపదను కాపాడుకోవాలి

గరివిడి, అక్టోబర్ 27, ప్రభాతవార్త



పశువైద్య శిబిరాలు, పశు సంపద కాపాడుకునేందుకు ఉపయుక్తంగా నిలుస్తాయని గరివిడి పశువైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బసవరెడ్డి అన్నారు. పశువైద్య శిబిరాలను సద్వినియోగం ద్వారా పశు సంపదను కాపాడుకోవాలని ఆయన పశు పోషకులను కోరారు. స్థానిక పశు సంవర్ధక పాలిటెక్నిక్ కళాశాల జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో మండలంలోని వెదుళ్ళవలసలో శుక్రవారం ఉచిత పశువైద్య శిబిరం జరిగింది. శిబిరంలో పశువులకు వైద్యాన్ని అందించారు. రైతులకు మందులను పంపిణీ చేశారు. పశువుల పెంపకం, వైద్యంకి సంబంధించిన పలు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ కె.ప్రభాకర్‌రావు, పశువైద్య అధికారి శ్రీనివాసరావు, డాక్టర్ సురేష్, వెదుళ్ళవలస సర్పంచ్ ఇతర ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షని సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీపీ శెట్టి పద్మావతి

కురుపాం, అక్టోబర్ 27, ప్రభాతవార్త



వైసిపి ప్రభుత్వం జగనన్న పాలనలో వైద్య ఆరోగ్యం వాటికి పెద్దపీట వేసిందని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి శెట్టి పద్మావతి అన్నారు. శుక్రవారం కురుపాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభమైన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తహశీల్దార్ రమేష్ కుమార్ ఎంపిడిఓ పర్యవేక్షణలో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలు అత్యధికంగా పాల్గొన్నారు. ముఖ్యంగా ప్రముఖ వైద్యనిపుణులు రాకపోవడంతో వచ్చిన ప్రజలు నిరాశతో వెనుదిరిగారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గార సుజాత, సర్పంచ్ గొర్లె సుజాత, ఎంపిటిసి సంతోషి, టి.వి బంగారునాయుడు, మాజీ జడ్పీటీసీ అంధవరపు కోటేశ్వరరావు, జిల్లా మండల కోఅప్షన్ సభ్యుడు నిషార్, జిలాని, ఉప సర్పంచ్ షేక్ అదిల్, వైసిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు. ఈ శిబిరం వద్ద శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కూరగాయలు స్టాల్ ప్రజలకు ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రమణమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.

## జగనన్నకు చెబుదాం కార్యక్రమం ... మంచి సత్ఫలితాలు ఇస్తున్నాయి...



గుమ్మలక్ష్మీపురం, అక్టోబర్ 27, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో చేపడుతున్న జగనన్నకు చెబుదాం కార్యక్రమం నుంచి సత్ఫలితాలు ఇస్తున్నాయని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయ సమావేశ మందిరంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని కలెక్టర్ నిర్వహిస్తూ ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించారు. అనంతరం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం జిల్లా అలదికార యంత్రాంగం అంతా ప్రజలకు అందుబాటులో ఉండి క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలు పరిష్కారానికి జగనన్నకు చెబుదాం అను బృహత్తర కార్య క్రమాన్ని ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను వెనువెంటనే సంబంధిత శాఖాధికారలకు అప్పగించి సమస్యల పరిష్కారానికి తగు ఆదేశాలను సూచనలను కలెక్టర్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజల నుంచి 85 వినతులు స్వీకరించినట్లు ఆయన తెలిపారు. ఇందులో అధికంగా రోడ్డు, తాగునీరు, చెక్‌డ్యాంలు, రెవెన్యూ రిజర్వ్‌ఫారెస్టు సమస్యలపై వినతులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్ గోవింరావు, ఐటిడిఎ పివో విష్ణుచరణ , ఆర్డీవో ఎం.లావణ్యలతో పాటు అన్ని శాఖాధికారులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ప్రధానోపాధ్యాయుడి మృతి

మక్కువ, అక్టోబర్ 27, ప్రభాతవార్త



మండలంలోని శంబర జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పని చేస్తున్న మరడ నారాయణరావు గుండెపోటుతో మృతి చెందారు. శెలవులపై అరుణాచలం తీర్థయాత్రకు వెళుతుండగా సామర్లకోట వద్ద గుండెపోటు స్వల్పంగా రావడంతో కాకినాడ ఆసుపత్రిలో శుక్రవారం ఉదయం 10.30కి చేరగా మద్యాహ్నం 1.15 గంటలకు వైద్యం పొందుతూ మరణించారు. ఉపాధ్యాయుడు నారాయణరావుకు భార్య ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు.

## జాతీయ కుస్తీపోటీల రిఫరీగా లక్ష్మణరావు



నెల్లిమర్ల, అక్టోబర్ 27, ప్రభాతవార్త

గోవాలో ఈ నెల 31 నుంచి జరుగునున్న జాతీయ స్థాయి కుస్తీ పోటీలకు నెల్లిమర్ల మండలం కొండగుంపాం గ్రామానికి చెందిన సీనియర్ క్రీడాకారుడు పతివాడ లక్ష్మణరావు రిఫరీగా ఎంపికయ్యారు. ఈ మేరకు జాతీయ పోటీల నిర్వాహకుల నుంచి ఆయనకు లిఖిత పూర్వ్వక సమాచారం అందింది. ఈ పోటీలు ఈ నెల 31 నుంచి నవంబరు 3వ తేదీ వరకు జరుగుతాయని ఆయన తెలిపారు.జాతీయ స్థాయి కుస్తీ పోటీల రిఫరీగా నియమితులైన లక్ష్మణరావును పలువురు అభినందించారు. జిల్లా కుస్తీ అసోసియేషన్ కు లక్ష్మణరావు ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు.

## రైలు ఢీకొని వ్యక్తి మృతి

నెల్లిమర్ల, అక్టోబర్ 27, ప్రభాతవార్త

హౌరా - చెన్నై మార్గంలో నెల్లిమర్ల జూట్ మిల్లు సమీపంలో రైలు ఢీకొని నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేటకు చెందిన ధర్మవరపు రమణ (52) గురువారం రాత్రి మృతి చెందాడు. రైల్వే ట్రాక్ దాటుతుండగా ప్రమాదవశాత్తు రైలు ఢీకొన్నట్లు భావిస్తున్నారు. విజయనగరం రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.మృతుడు రజక వృత్తితో జీవనం సాగిస్తున్నాడు.

## ప్రతి ఒక్కరి సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్సీ డా.సురేష్‌బాబు

నెల్లిమర్ల, అక్టోబర్ 27, ప్రభాతవార్త



ప్రతి ఒక్కరి సంపూర్ణ ఆరోగ్యమే తమ వైసిపి ప్రభుత్వ ధ్యేయమని ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు) అన్నారు. మండలంలోని వల్లూరు గ్రామంలో శుక్రవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన సందర్శించారు. శిబిరంలో వైద్యులు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు.వైద్యులతోనూ, రోగులతోనూ మాట్లాడారు. శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అవసరమైన వారికిఉచితంగా ఆపరేషన్‌లతో పాటు ఉచితంగా మందులు అందజేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పంచాది శ్రీరాములునాయుడు, కంది శ్రీనివాసరావు, వైద్యులు డాక్టర్ సాయిరామ్, డాక్టర్ సాయినందిని , వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



వేపాడ, అక్టోబర్ 27, ప్రభాతవార్త

మండలంలోని బొద్దాం గ్రామానికి చెందిన పిల్ల ఈశ్వరరావు (35) మద్యానికి బానిసై తీవ్ర అనారోగ్యంతో పురుగులు మందు తాగి మృతి చెందినట్లు వల్లంపూడి ఎస్.ఐ కె.రాజేష్ శుక్రవారం విలేకర్లకు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఈశ్వరరావు మద్యానికి బానిస కావడంతో తీవ్ర ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. ఈ పరిస్థితుల్లో సమస్యలను తట్టుకోలేక గురువారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్టు తెలిపారు. అయితే కుటుంబీకులు ఈశ్వరరావును చికిత్స నిమిత్తం విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు ఆ4 మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ తెలిపారు.



## బాధ్యతలు స్వీకరణ

గరుగుబిల్లి, అక్టోబర్ 27, ప్రభాతవార్త

ఉత్తరాంధ్రలో చిన తిరుపతిగా ప్రసిద్ది చెందిన తోటపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి, కోదండరామస్వామి ఆలయాల క్యా నిర్వాహణాధికారిగా విని సూర్యనారాయణ శు క్రవారం బాధ్య తలు స్వీకరించారు. ఇంత వరకు పని చేసిన దేవస్థానం కార్య నిర్వాహణాధికారి బుద్ద మహలక్ష్మి నగేష్‌కు విశాఖ పట్టణంలోని పలు దేవాలయాలకు కార్య నిర్వా హణాధికారిగా బదిలీ అయ్యింది. ఈ మేరకు తోటపల్లి దేవస్థానంకు నూతన కార్యనిర్వాహణ అధికారిగా శ్రీకాకుళం జిల్లా టెక్కలి రావివలసలో గ్రామంలో పని చేస్తున్న వి.వి సూర్యనారాయణను నియమిస్తూ దేవదాయ శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. నూతన ఈవోగా బాధ్యతలు స్వీకరించిన సూర్యనారాయణకు ఆలయ ప్రదాన అర్చకులు వి.వి అప్పలాచార్యులు వేదమంత్రోలతో ఆశీర్వచనం చేశారు.

## తామరాపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్షను సందర్శించిన ఎంపీపీ

లక్కవరపుకోట, అక్టోబర్ 27, ప్రభాతవార్త



మండలంలోని తామరాపల్లిలో జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమంలో ఎల్.కోట ఎంపిపి గెదేల శ్రీనివాసరావు శు క్రవారం పాల్గొని రోగులకు అక్కడ డాక్టర్స్ అందిస్తున్న ఆరోగ్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిపి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడం ద్వారా ప్రజల ఆయు ప్రమాణాలు పెంచటం ద్వారా రాష్ట్రంలో సుమారు కోటికి పైగా వెనుకబడిన కుటుంబాలకు ఆరోగ్యపరమైన భరోసా వైసిపి ప్రభుత్వం కల్పించిందని మన దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని సంక్షేమ పథకాలు ఒక్క ఆంధ్రప్రదేశ్ మాత్రమే అమలువుతున్నాయని ఈ ఘనత ఒక్క జగన్మోహన్‌రెడ్డికి మాత్రమే చెందుతుందని అన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్రంలో ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయని అభివృద్ధి వైపు వడివడిగా అడుగులు వేస్తూ రాష్ట్ర ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పని చేస్తున్నామని ఈ సందర్భంగా ఎంపిపి వాఖ్యానించారు. ఈ జగనన్న సురక్షని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్మంలో జెసిసిఎస్ కన్వీనర్ యడ్ల కిశోర్, ఏడవక రాజు కిశోర్, స్థానిక నాయకులు గురు రమణ, లడుగు ఎర్నాయుడు, ప్రసాద్, కోనమసివానిపాలెం సర్పంచ్ గంగుబూడి సర్పంచ్ గొలగాఇ హరిప్రసాద్, స్వామి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే డా.అప్పలనాయుడును అడ్డుకున్న పోలీసులు

గజపతినగరం, అక్టోబర్ 27, ప్రభాతవార్త



గజపతినగరం మాజీ ఎంఎల్‌ఎ డాక్టర్ కొండపల్లి అప్పలనాయుడును పోలీసులు శుక్రవారం మద్యాహ్నం అదుపులోనికి తీసుకున్నారు. గజపతినగరంలో మంత్రుల సామాజిక సాధికారిత బస్సు యాత్ర జరుగుతున్న రోజే ఆయన విజయనగరం నుంచి గజపతినగరం వస్తున్న సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆయనను అదుపులోనికి తీసుకుని బొండపల్లి పోలీస్ స్టేషన్‌లో ఉంచారు. విషయం తెలుసుకున్న బొండపల్లి మండల టిడిపి కార్యకర్తలు అక్కడకి చేరుకుని రోడ్డుపై భైఠాయించారు.ఈ నేపధ్యంలో పోలీసులు డాక ్టర్ అప్పలనాయుడును బొండపల్లి నుంచి నెల్లిమర్ల పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు సమాచారం.

## పోలీసులు అడ్డుకోవడం అన్యాయం : మాజీ ఎమ్మెల్యే డా.కొండపల్లి అప్పలనాయుడు

నెల్లిమర్ల, అక్టోబర్ 27, ప్రభాతవార్త



విజయనగరం నుంచి గజపతినగరం వెళ్తున్న తనను పోలీసులు అడ్డుకుని అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయమని గజపతినగరం మాజీ ఎంఎల్‌ఎ డాక్టర్ కొండపల్లి అప్పలనాయుడు అన్నారు. బొండపల్లి సమీపంలో పోలీసులు ఆయనను అదుపులోనికి తీసుకుని నెల్లిమర్ల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విషయం తెలుసు కున్న పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, నెల్లిమర్ల నగర పంచాయితీ క్లస్టర్ ఇన్‌చార్జ్ అట్టాడ శ్రీధర్ (బుజ్జి), ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప ్న తదితరులు నెల్లిమర్ల పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఆయనను కలుసుకుని సంఘీభావంతెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ అప్పలనాయుడు మాట్లాడుతూ పోలీసులు అతిగా వ్యవహరిస్తున్నారని, ఎలాంటి నోటీసులు అందజేయకుండా తనను అదుపులోనికి తీసుకోవడం దారుణమని అన్నారు. వైసిపి పాలనలో అప్రజాస్వామిక విధానాలను అమలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు వేమలి చైతన్యబాబు తదితరులు ఉన్నారు.

## నాటుసారాతో వ్యక్తి అరెస్టు

సీతంపేట, అక్టోబర్ 12, ప్రభాతవార్త

మండలంలోని కోపర్డంగ్ గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో పోలీసులు నిర్వహించిన దాడుల్లో అక్రమంగా నాటుసారా తరలిస్తున్న సవర బాపడు అనే గిరిజనుడిని అదుపులోకి తీసుకున్నట్లు సీతంపేట ఎస్సై నీలకంఠరావు తెలిపారు.దాడుల్లో 40లీటర్ల నాటుసారాతో పాటు ముద్దాయిని అదుపులోకి తీసుకున్నామన్నారు.దీని పై కేసు నమోదు చేసి ముద్దాయిని రిమాండ్‌కు తరలించామన్నారు.

# వయసు చిన్నది.. ఆలోచనల్లో గ్రేట్



పర్యావరణ పరిరక్షణ గురించి మాటలు కాదు, చేతల్లో చూపించండి అని గ్రేటాథన్ బర్గ్ గళం విప్పింది. ఈ మాటను తూ.చ. తప్పకుండా ఆచరిస్తూ...

పర్యావరణాన్ని పరిరక్షిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది మాన్యా. అందుకే మాన్యను 'అంతర్జాతీయ యూత్ ఇకో హీరో అవార్డు వరించింది. పర్యావరణ సమస్యలను పరిష్కరించే ఎనిమిది నుంచి పదహారేళ్లలోపు వయసు వారికి ఈ అవార్డును ప్రధానం చేస్తారు. ప్రపంచవ్యాప్తంగా పదిహేడు మంది యువతీ యువకులను ఈ అవార్డుకు ఎంపిక చేయగా మన దేశం నుంచి మాన్యహర్షను ఏరికోరి ఈ అవార్డు వరించింది. మాన్య చేపట్టిన 'సన్‌షైన్ ప్రాజెక్టుకుగానూ ఇంతటి గుర్తింపు లభించింది. 27 దేశాలు, 32 అమెరికా రాష్ట్రాల్లో.. ఇరవై ఏళ్లగా పర్యావరణం గురించి కృషిచేస్తోన్న.. 339 మందిని గుర్తించి వారిలో పదిహేడు మందికి ఇకో హీరో అవార్డులు ఇచ్చారు.

బెంగలూరుకు చెందిన పదిహేడేళ్ల మాన్య గోల్డెన్ బీ ఆఫ్ విబ్జిఆర్ హైస్కూల్లో చదువుతోంది. చిన్నప్పటి నుంచి మొక్కలంటే ఇష్టం. మాన్యకు నాలుగేళ్ల ఉన్నప్పుడు నానమ్మ రుద్రమ్మ మాన్యతో మొక్కను నాటిస్తూ.. ' ప్రకృతినీ, పర్యావరణాన్నీ ప్రేమగా చూసుకోవాలి. మనతో పాటు మొక్కలు, జంతువులను బతకనిస్తే మనం బావుంటాము అని ఆమె మాన్యకు చెప్పింది. అప్పటి నుంచి మాన్యకు పర్యావరణంపై మక్కువ ఏర్పడింది. చిన్నప్పటి నుంచి పర్యావరణ కార్యక్రమాల్లో పాల్గొనేది.

**లాక్‌డౌన్ సమయంలో...** కరోనా వైరస్ చెడు చేసినప్పటికీ సరికొత్త పనులు చేయడానికి కొంతమందికి వెసులుబాటు కల్పించింది. ఈ వెసులు బాటును వాడుకున్న మాన్య.. పిల్లలకోసం సన్‌షైన్ అనే మ్యాగజైన్‌ను ప్రారంభించింది. ప్రింట్, డిజిటల్ కాపీల ద్వారా పర్యావరణ పరిరక్షణ గురించి పిల్లలకు అవగాహన కల్పిస్తోంది. ఈ మ్యాగజైన్‌ను బెంగళూరులోని మాంటిస్సోరి, ఇతర స్కూళ్లల్లోని పిల్లలకు ఉచితంగా అందిస్తోంది. వివిధ కార్యక్రమాలను పరిచయం చేస్తూ పర్యావరణ ప్రాధాన్యత గురించి వివరిస్తోంది. ఈచ్‌వన్ ప్లాంట్ వన్ క్యాంపెయిన్, పేపర్ మేకింగ్ వర్క్‌షాప్, పిల్లలు నీటిని ఎలా కాపాడగలరు? న్యూఇండియా సస్టెయినబుల్ క్యాంపెయిన్, ప్లాస్టిక్ ఫ్రీ జూలై రైటింగ్ కాంపిటీషన్, ఎర్త్‌డే రోజు పెయింటింగ్ పోటీల వంటివాటిని మ్యాగజైన్ ద్వారా నిర్వహిస్తూ పర్యావరణంపై చక్కని అవగాహన కల్పిస్తోంది. తన యూట్యూబ్ ఛానెల్లో కూడా పర్యావరణ కార్యక్రమ వీడియోలు షేర్ చేస్తూ ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తోంది.

**పీల్స్‌తో పేపర్స్...** అనేక కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించడంతో పాటు వంటింట్లో మిగిలిపోయే కూరగాయతడి వ్యర్థాలను ప్యాకింగ్ పేపర్స్‌గా మారుస్తోంది. కూరగాయ తొక్కలను ఉపయోగించి, పెన్సిల్స్, పేపర్‌లు రూపొందిస్తోంది. ఇప్పటిదాకా రెండు వందలకు పైగా వెజిటేబుల్ పీల్ పేపర్లను తయారు చేసింది. ఇందుకోసం వంటింట్లో మిగిలిపోయిన వ్యర్థాలు, పండుగల్లో ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను సేకరించి, వాటిని గ్రైండ్ చేసి పేపర్‌గా మార్చడం విశేషం. పాత జీన్స్ ప్యాంట్లను పేపర్‌లుగా తీర్చిదిద్దుతోంది. మాన్యా స్వయంగా తయారు చేయడమే గాక, వర్క్‌షాపుల ద్వారా పేపర్‌ల తయారీ గురించి పిల్లలకు నేర్పిస్తోంది.

**అనేక అవార్డులు...** నాలుగున్నరవేలకు పైగా మొక్కలను నాటి, ఏడువేల మొక్కలు పంపిణీ చేసింది. ఐదువేల విత్తనాలను నాటింది. ఎనిమిదివేలకు పైగా ఆర్గానిక్, కాటన్ సంచులను పంచింది. సిటీ, హైవే రోడ్డు, నీటి కుంటలను శుద్ధిచేసే కార్యక్రమాలను చేపట్టింది. వీన్నింటికి గుర్తింపుగా మాన్యకు అనేక అవార్డులు వచ్చాయి. వెజిటేబుల్ పేపర్‌కు గ్రీన్ ఇన్నోవేటర్, జల వనరుల మంత్రిత్వ శాఖ 2020 సంవత్సరానికిగాను 'వాటర్ హీరో, ఎర్త్‌డాట్ ఓ ఆర్జీ ఇండియా నెట్‌వర్క్ నుంచి రైజింగ్ స్టార్, హ్యూమానిటేరియన్ ఎక్సలెన్స్ అవార్డులు వచ్చాయి. పృథ్వి మేళా, అక్షయ్‌కల్ప్ రీస్టైక్లింగ్ మేళా, లయన్స్ క్లబ్, బ్యాక్ టు స్కూల్ ప్రోగ్రామ్, బైజూస్ పేపర్ బ్యాగ్ డే వంటి కార్యక్రమాల్లో పర్యావరణంపై ప్రసంగించింది. ఇవన్నీగాక మాన్య ప్రకృతిమీద ఏడు పుస్తకాలు రాసింది. 2019 ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ యుంగెస్ట్ పోయెట్, ఏసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో గ్రాండ్ మాస్టర్ టైటిల్ గెలుచుకుంఉది. ఈ అవార్డు నా కృషిని గుర్తించి మరింత స్ఫూర్తిని ఇచ్చింది. భవిష్యత్‌లో నా కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకువెళ్తాను అని చెబుతూ ఎంతోమందిని ఆలోచించేలా చేస్తోంది మాన్య. ❑

# మందారంతో'జుట్టు' కట్టు !



**జుట్టు ఆరోగ్యం కోసం కొబ్బరినూనె వాడుతుంటాం.** అయితే మందార పూలతో చేసే ప్యాక్‌లు కురుల్ని బలంగా చేస్తాయి. వారానికోసారి అయినా, జుట్టుకోసం మనకు అందుబాటులో ఉండే మందారాలతో హెయిర్ ఫ్యాక్స్ తయారుచేసు కోవచ్చు. మందారం ప్యాక్స్‌తో జుట్టు మరింత ఆరోగ్యకరంగా ఉంటుంది.

- సూర్యకాంతిలో ఎండబెట్టిన పది మందారం పూలను తీసుకోవాలి. కొంచెం కొబ్బరి నూనెను గోరు వెచ్చగా వేడి చేసి అందులో పూలను వేయాలి. వీటికి మెంతులు జతచేసి మిక్స్ చేయాలి. రాత్రంతా అలాగే ఉంచాలి. మరుసటి రోజు ఉదయాన్నే ఇందులోకి రెండు టేబుల్ స్పూన్ల ఆయుదం నూనె కలపాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు కదుళ్లకు తగిలేట్లు పట్టించాలి దీనివల్ల జుట్టు పెరుగుతుంది.
- రెండు మందారాలు, ఏడు మందారం ఆకులను గ్రైండ్ చేసుకోవాలి. ఆ పేస్ట్‌లోకి గోరు వెచ్చగా కాచిన మూడు టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనె వేయాలి. దీనికి మూడు టేబుల్‌స్పూన్ల ఉసిరిపొడిని జతచేయాలి. ఈ మిశ్రమాన్ని పట్టిస్తే జుట్టు మృదువుగా తయారవుతుంది. జుట్టులో ఇన్‌ఫెక్షన్స్, చుండ్రు ఉన్నా తొలగిపోతాయి
- టేబుల్ స్పూన్ మెంతుల్ని మంచి నీళ్లలో నానబెట్టాలి. ఉదయాన్నే లేచాక పది మందారం పూలతో కలిపి మెంతులనూ పేస్ట్‌చేయాలి అందులోకి అరకప్పు మజ్జిగ వేసి ఆ పేస్ట్‌ను జుట్టుకు పట్టించుకుంటే. జుట్టురాలే సమస్య తగ్గిపోతుంది.
- పదిహేను మందార పూలను పేస్ట్ చేసి అందులోకి అరకప్పు గోరింటాకు పొడి, కాసింత పెరుగు కలపాలి. ఆ మిశ్రమాన్ని జుట్టుకు పట్టించాలి. ఇలా చేయడం వల్ల తెల్ల వెంట్రుకలు రాకుండా నివారించొచ్చు. ❑

## చెలి చిట్కా



వేపుడు పులుసు.. కూర ఏదైనా ఉప్పు ఎక్కువైతే దానిలో పచ్చి ఉల్లిపాయ ముక్కలు వేయండి. పావు గంట తర్వాత వాటిని తీసేస్తే సరి పోతుంది. ❑

# అందమైన రెండంచుల పరికిణీ ఓణీ !

తరాలెన్ని మారినా.. పడుచు పిల్లల పండగ ఫ్యాషన్ అంటే పరికిణీ ఓణీనే! అలాగని ఎప్పుడూ ఒకే స్టైల్‌ని అనుసరించాలనుకోరు. అందుకే, వారిని మెప్పించడానికి పట్టు ఏటికేడు కొత్త మార్పులు చేసుకుని మురిపిస్తుంది. అలా ఈ ఏడాది రెండంచుల హాఫ్‌శారీ, లాంగ్ గౌన్‌లతో సందడి చేస్తోంది. అలాంటివే ఈ డిజైన్లన్నీ. బాగున్నాయి కదూ !









## ఆరోగ్య భాగ్యం

# పిల్లల్లో దంత సమస్యలు



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

అందమైన నవ్వుకి మాటకి ఆరోగ్య వంతమైన దంతాలు అవసరం. ఎందుకంటే పిల్లల ఎదుగుదల, ఆరోగ్యంలో దంతాల పాత్ర చిన్నప్పటి నుంచి ముసలివారు అయ్యేవరకు శాశ్వత పునాదిగా ఉంటుంది. చిగుళ్ళ అమరికపై సకాలంలో దంతాలు ఎటువంటి ఇబ్బందులు రాకుండా రావడాన్ని ఒడిటియస్ అంటారు.

పిల్లల్లో పాల దంతాలు 6 నెలల నుంచి 3 సంవత్సరాల లోపు 20 వస్తాయి. పాల దంతాలు 6-12 సంవత్సరాల మధ్య ఊడిపోతాయి. పాల పండ్లు కరెక్ట్‌గా ఉంటే శాశ్వత దంతాలు కరెక్ట్‌గా 7-11 సంవత్సరాల మధ్య 32 దానంతట అవే సరిగ్గా వస్తాయి. కొందరికి లేట్‌గా శాశ్వత దంతాలు వస్తాయి. పాల దంతాల్ని అశ్రద్ధ చేయడం వల్ల అనేక చిగుళ్ల దంత సమస్యలు వస్తాయి. వాటిలో ముఖ్యమైనవి దంతాలు పుచ్చిపోవడం (దంత క్షయం, టూత్ డికె, కేవటిస్) సెన్సిటివ్ టీత్, చిగుళ్ళ వ్యాధి, పళ్ళ సందులు, నోరు దుర్వాసన, దంతాలు విరిగిపోవడం, దంతాలు వదులుకావడం, ఎగుడుదిగుడుగా రావడం, దౌడ సమస్యలు. ముఖ్యమైనవి. 5-11 సంవత్సరాలు మధ్య గల పిల్లల్లో 20% 12-19 సంవత్స రా లు మధ్యగల పిల్లల్లో 13% దంత సమస్యలుంటాయి.

**కారణాలు :** పిల్లలు ఎదిగే వయస్సులో అంటే చంటి పిల్లల నుండే దంత సమస్యలకి పునాది ఏర్పడుతుంది. తల్లిపాలు త్రాగే పిల్లల కన్నా పోత పాలు త్రాగే వారిలో దంత సమస్యలెక్కువగా వస్తాయి. చంటిపిల్లల నుండే పిల్లలనోరు, చిగుళ్ళని సరిగా శుభ్రపర్చకపోవడం, స్టెరిలైజ్ చేసిన బాటిల్స్‌ని వాడకపోవడం, పాల బాటిల్‌తో రాత్రిళ్ళు త్రాగించి అలాగే ఉండే అలవాటు చేయడం, పిల్లలకి పాల పీకలు ఏడ్వకుండా, అల్లరి చేయకుండా నోట్లో ఉంచి చప్పరించే అలవాటు చేయడం, నోట్లో వ్రేలు వేసుకోవడం, పళ్ళు నూరడం వల్ల, గట్టి వస్తువుల్ని కొరకడం వల్ల, జెనిటిక్ కారణాల వల్ల, తల్లిదండ్రుల్లో చిన్నప్పుడే దంత సమస్యలుంటే వారి పిల్లల్లో కూడా వచ్చే అవకాశముంది. ఆటలాడేప్పుడు (కిందపడినా, దంతాలకి దెబ్బ తగిలి రంగు మారడం, దంతాలు విరిగిపోవడం ఉంటుంది. ఆక్సిడెంట్స్, తలకి ఫ్రాక్చర్స్ కావడం వల్ల కూడా దంత సమస్యలొస్తాయి. అలాగే కూల్‌డ్రింక్స్, ఐస్‌క్రీమ్స్ తినడం, నిమ్మ, చింత, పులుపు వస్తువులు తినడం వల్ల పంటి ఎనామిల్ పొర దెబ్బతిని సెన్సిటివ్ టీత్ వస్తుంది. ఆహారంలో కాల్షియం, ఫాస్ఫరస్, ఐరన్ లోపం, విటమిన్ల లోపం ఉన్నప్పుడు, ఫ్లోరోసిస్ వల్ల, చాక్‌లెట్స్, స్వీట్స్, కాండీలు, తియ్యని పళ్ళ రసాలు ఎక్కువగా తీసుకోవడంవల్ల దంత క్షయం వస్తుంది. సరిగా బ్రష్ వేయకపోయినా, గట్టిగా, ఎక్కువసేపు రుద్దడం వల్ల, చిగుళ్ళ మర్ధన లేకపోవడం, నోరు, దంత సంరక్షణ సరిగా లేకపోవడం, పళ్ళ సంధుల్లో



ఆహార పదార్థాలు ఇరుక్కోవడం వల్ల, అపరిశు శుభ్రత వల్ల పిల్లల్లో అనేక దంత సమస్యలొస్తాయి.

**రకాలు :** 1. పాలపండ్ల సమస్యలు,
2. శాశ్వత పండ్ల సమస్యలు

అని పిల్లల్లో వయస్సు, కారణాల్ని బట్టి దంత సమస్యలొస్తాయి. ❑

# రామాయణం ఆదర్శం



రామాయణం అందరికీ ఆదర్శం. శ్రీరామచంద్రుడు పితృవ్యాక్యపరిపాలకుడు కనుకనే శ్రీ రామరాజ్యం అందరికీ ఆదర్శం అయింది. ధన్యులే హిందువుల చిరకాల స్వప్నం మన భారతదేశంలోని అయోధ్యలో శ్రీ రామాలయం నిర్మాణనకు శ్రీకారం చుట్టడం జరిగింది. రామాయణం గాథ శతాబ్దాల క్రితమే ప్రపంచదేశాలలో అపురూంగా కీర్తించబడింది. ఎందుకంటే రామాయణం మహాకావ్యంలో ఒక మహత్తరమైన శక్తి దాగివున్నది. శ్రీ రాముని పరిపాలన ఆదర్శవంతంగా ఉండేది. అందుకే అందరూ రామారాజ్యం రావాలని కోరుకుంటారు. ధర్మం, సత్యం, ప్రేమ, శాంతం, అనే సుగుణములు మనం శ్రీ రామచంద్రుడు నుండి నేర్చుకోవాలి. శ్రీ రాముడు తల్లిదండ్రుల మాట గౌరవించాడు. తన రాజ్యంలో ప్రజలు ప్రతి నిత్యం సుఖ సంతోషాలతో ఉండేవారు. అందువల్లనే అందరూ శ్రీ రామరాజ్యం కోరుకుంటారు. రామాయణం గాథ వినే కొద్దీ వినాలనిపిస్తుంది. అందుకే



అయోధ్యరాముడు శ్రీరాముడు అందరికీ ఆదర్శ పురుషుడు. వాల్మీకి లోకానికి అందించిన రామాయణం ఆదర్శ కావ్యంగా నిలిచింది. ఎందుకంటే ఒక కమనీయము కలిగిన చరిత్ర కావ్యం. లోకానికి అందించిన వాల్మీకి మహర్షి అందరికీ ధన్యులు ఈ రామాయణం చదివిన వారు

రామాయణం అందరికీ ఆదర్శం అయింది. భారత, భాగవతాది, పురాణాల్లో ఒక విశిష్టతను సంతరించుకుంది రామాయణమేనని అందరూ గ్రహించాలి. ఒకటే మాట, ఒకటే బాణం, ఒకటే నామం శ్రీరామనామం. జై శ్రీరామ్ నినాదం ఒకటే శ్రీ రామరక్ష సర్వజ్గద్రక్ష.. అంటారు పెద్దలు.

ఆధ్యాత్మికం

- ఎల్. ప్రఫుల్ల చంద్ర

# ప్యాక్.. వేస్తారా ?

నెయ్యి



పండగల సమయం.. ప్రసాదాలు, పిండి వంటల్లో నెయ్యి కమ్మదనం తగలాల్సిందే! దాన్నే కాస్త ముఖానికీ రాసేయండి. అందమూ సొంతమవుతుంది.

1. టేబుల్ స్పూను శనగపిండికి రెండు చెంచాల నెయ్యి, తగినన్ని నీళ్లు కలిపి చిక్కని పేస్ట్‌లా చేసుకోవాలి. దీన్ని ముఖానికి పట్టించి, అయిదు నిమిషాలు వదిలేయాలి. ఆపై చేతిని తడి చేసుకుంటూ ముఖమంతా మృదువుగా రుద్దితే సరి. మృతకణాలు తొలగి ముఖం మెరుస్తుంది.
2. స్పూను చొప్పున నెయ్యి, తేనె కలిపి ముఖానికి రాసి, పావుగంటయ్యాక కడగేయాలి. తేనెలోని యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఇన్‌ఫ్లమేషన్‌ని, యాక్నేనీ తగ్గిస్తాయి. నెయ్యి తేమను అందించి, చర్మం ఆరోగ్యంగా కనిపించేలా చేస్తుంది.
3. స్పూను నెయ్యికి చిటికెడు పసుపు కలిపి ముఖానికి పట్టించండి. అయిదు నిమిషాలు మర్దనా చేసి, గాఢత తక్కువున్న ఫేస్‌వాష్‌తో శుభ్రం చేసుకుంటే సరి. నెయ్యి కావాల్సిన పోషకాలను అందించి చర్మాన్ని తాజాగా మారిస్తే పసుపులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు మెరుపును అందిస్తాయి.
4. ఎండలో అలా బయటికి వెళ్లామంటే చర్మం కమలడం, ట్యాన్ వంటివి ఇబ్బంది పెట్టేస్తాయి కదూ! అలాంటప్పుడు స్పూను చొప్పున కలబంద గుజ్జు, నెయ్యి తీసుకొని బాగా కలిపి, ముఖానికి పట్టించండి. పది నిమిషాల య్యాక కడిగేస్తే సరి. స్పూను నెయ్యికి అర చెంచా గంధం పొడి కలిపి రాసుకున్నా మంచి ఫలితం ఉంటుంది.

# నిద్రించేటప్పుడు ఫోన్ పక్కనొద్దు..

చాలామంది అమ్మాయిలు రాత్రంతా మొబైల్ చూస్తూ దాన్ని ఏ దిండుకిందో పెట్టుకుని నిద్రపోతారు. ఇలా చేయటం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయాని హెచ్చరిస్తున్నారు నిపుణులు.

- స్మార్ట్ ఫోన్లు ప్రమాదకరమైన రేడియేషన్‌ను విడుదల చేస్తాయని అధ్యయనాలు చెబుతున్నాయి. ఫోన్ దగ్గర పెట్టుకొని నిద్రించటం వల్ల ఆ శబ్దాలకు తరచూ మెలకువ రావడంతో నిద్రలేమి మొదలవుతుంది. ఇది మెదడు పనితీరుని దెబ్బతీస్తుంది. ఎలక్ట్రానిక్ పరికరాల అధిక వినియోగం వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి.
- కీప్యాడ్ ఫోన్ల కంటే స్మార్ట్‌ఫోన్లు ఎక్కువ శాతంలో రేడియేషన్‌ను విడుదల చేస్తాయి. దీనివల్ల తల, కండరాల నొప్పులతోపాటు ఎన్నో అనారోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది.
- ఫోన్లు, టివిలు, ల్యాప్‌టాప్‌లు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల స్క్రీన్ల నుంచే వచ్చే నీలి కాంతి నిద్రను కలిగించే మెలటోనిన్ హార్మోన్ ఉత్పత్తిని అడ్డుకొని నిద్రకు అంతరాయం కలిగిస్తుంది.
- తరచూ మొబైల్‌ను దగ్గర పెట్టుకోవటం వల్ల శరీరంలో అవయవాల పనితీరుకు హాని కలుగుతుంది. రోజులో అవసరమైన హార్మోన్ల ఉత్పత్తిని పరిమితం చేస్తుంది.



## పోలీసు అమరవీరులకు జోహార్లు



ఇచ్ఛాపురం, అక్టోబర్ 27, ప్రభాతవార్త

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జ్ఞానభారతి విద్యార్థులు నివాళులు అర్పించారు. స్కూల్ నుంచి టౌన్ స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లారు. కాశీబుగ్గ డిఎస్పీ నాగేశ్వరరావురెడ్డి, సిఐ ఆర్.ఈశ్వర్‌ప్రసాద్, టౌన్ ఎస్సై గోవిందరావుల ఆధ్వర్యంలో 8 నుంచి 10 తరగతుల విద్యార్థులు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. లైంగిక వేధింపుల నుంచి స్త్రీలకు రక్షణలో సామాజికపాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ జోహార్‌ఖాన్, ప్రిన్సిపాల్ ఐబి పండా, మేనేజర్ ప్రమోద్, ఏఓ ప్రేమ్‌సత్తాజ్‌ఖాన్, పిఇటి కైలాస్‌పండా తదితరులు పాల్గొన్నారు.

## సాధికార బస్సు యాత్ర విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు

ఇచ్ఛాపురం, అక్టోబర్ 27, ప్రభాతవార్త



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సామాజిక సాధికార బస్సు యాత్ర విజయవంతం చేయడం పట్ల ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ ధన్యవాదాలు తెలియజేశారు. ఇదేస్ఫూర్తితో రానున్న ఎన్నికల్లో పార్టీ జెండా ఎగురవేసేందుకు అందరం సమిష్టి కృషితో పని చేస్తామని చెప్పారు. యాత్రకు సహకరించిన, హాజరైన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, వైస్‌చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి, కంచిలి, సోంపేట ఎంపీపీలు పైల దేవదాసురెడ్డి, నిమ్మన దాసు, కారంగి మోహనరావు, కడియాల ప్రకాష్, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, పిఎసిఎస్ అధ్యక్షులు నర్తు నరేంద్రయాదవ్, చాట్ల తులసీదాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ వినియోగదారులకు గమనిక

ఇచ్ఛాపురం, అక్టోబర్ 27, ప్రభాతవార్త

ఎల్‌పిజి గ్యాస్ వినియోగదారులకు ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధి వజ్రపు వెంకటేష్ సూచనలు చేశారు. ప్రతి ఏడాది గ్యాస్ తనిఖీ తప్పనిసరి అని చెప్పారు. ఐదేళ్లకు 200 రూపాయలు చెల్లిస్తే ఇన్సురెన్స్ వర్తిస్తుందని చెప్పారు. జిఎస్‌టితో కలిపి సంవత్సరానికి 40 రూపాయలు చెల్లించినవారికి సురక్ష ఎల్‌పిజి ఓస్ పైప్, ఐఎస్ఐ ముద్ర కలిగినవి పగుళ్లు గాని, తొడుగులు గాని, టేపులు కాని లేకుండా మార్చుకోవాలని గడువు దాటిన పైపులను కూడా మార్చుకోవాలని చెప్పారు. శిక్షణ పొందిన గ్యాస్ ఏజెన్సీ బృందం ఐటెండెటీ కార్డులు ధరించి ఇంటికి వస్తే సరూ వ్యాలర్ చూసి తనిఖీ చేయించుకోవాలని సూచించారు.

## నియోజకవర్గం ఓటర్ల ముసాయిదా జాబితా విడుదల

ఇచ్ఛాపురం, అక్టోబర్ 27, ప్రభాతవార్త

నియోజకవర్గ ఓటర్ల ముసాయిదా జాబితాను ఎన్నికల అధికారి సుమబాల విడుదల చేశారు. 299 పోలింగ్ కేంద్రాలకు గాను 2లక్షల 60వేల 764 ఓటర్లు ఉన్నట్లు చెప్పారు. వీరిలో పురుషులు 1,27,235 కాగా స్త్రీలు 1,33,513, ఇతరులు 16 మందిగా చెప్పారు. డిసెంబర్ 9 వరకు అభ్యంతరాలు స్వీకరిస్తామని, తహశీల్దార్‌కు గాని, ఎన్నికల అధికారికి గాని ఆన్‌లైన్‌లో గాని, బిఎల్ఓవద్ద గాని అభ్యంతరాలు తెల్పవచ్చని చెప్పారు. ఇచ్ఛాపురం మున్సిపాలిటీలో 29,601 ఓటర్లు ఉన్నట్లు చెప్పారు.

## విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ ఆపాలి

### కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలి -రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు పిలుపు

ఆముదాలవలస, అక్టోబర్ 27, ప్రభాతవార్త



విద్యార్థుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని, కడప స్టీల్ ప్లాంట్ తక్షణమే నిర్మాణం చేపట్టాలని కోరుతూ నవంబర్ 8న విద్యా సంస్థల రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయాలని శుక్రవారం ఆమదాలవలస నియోజకవర్గంలో రౌండ్ టేబుల్ సమావేశం ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిటిజన్ ఫోరం నాయకులు బి.మోహనరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు బి.గోవిందరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.అన్నాజీరావు, జనసేన పార్టీ నాయకులు పి.మురళీమోహన్‌లు మాట్లాడుతూ త్యాగాల పునాదులపైన నిర్మించిన విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటుపరం చేయడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం చారిత్రాత్మక తప్పిదమని వారు అన్నారు. శుక్రవారం ఆమదాలవలస నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 32 మంది విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో జరిగిన ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయారని అన్నారు. భూములను స్టీల్‌ప్లాంట్‌కు స్వచ్ఛందంగా అప్పగించారని, బలిదానాలకు, త్యాగాలకు విలువ ఇవ్వకుండా మోడీ ప్రభుత్వం కొమ్ము కాసే కార్పోరేట్ కంపెనీల కోసం స్టీల్ ప్లాంట్‌ను అమ్మకానికి ప్రయత్నించడం భారతదేశ జాతి ప్రయోజనాలను నిర్వీర్యం చేసే దిశగా కొనసాగుతుందని, వెంటనే స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని, కడపలో ఉక్కు పరిశ్రమ నెలకొల్పాలని లేని యెడల ఆనాడు విద్యార్థులు, యువత పోరాటం చేసి ఏ విధంగా స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకున్నారో ఆ పోరాటాల ఆధారంగానే ముందుకు కొనసాగుతామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ నాయకులు కుర్మయ్య, సింహాచలం, విజయ్, జనసేన నాయకులు నాగేంద్రకుమార్, బాలమురళి, ప్రసాద్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్లు : ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం

ఆముదాలవలస, అక్టోబర్ 27, ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పన ద్వారా అభివృద్ధికి నిజమైన సారధిగా నిలుస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. శుక్రవారం గోర్లపల్లి పంచాయతీ పరిధిలో పనులు పూర్తి చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. గోర్లపల్లి గ్రామంలో సుమారు 40లక్షల నిధులతో గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. గడపగడపకు మన ప్రభుత్వం నిధులతో గోర్లపల్లి గ్రామంలో సిసి రోడ్లు రంగనాయకపేట గ్రామంలో కలువలతో కూడిన సిసి రోడ్డు మరియు సచివాలయ భవనానికి రక్షణ గోడ పనులు పూర్తి చేశారు. ఆ కార్యక్రమాలను శుక్రవారం స్పీకర్ చేతుల మీదుగా ప్రారంభించారు. సుమారు 65 లక్షల నిధులతో రంగనాయకపేట గ్రామంలో వాటర్ ట్యాంకు మరియు ఇంటింటికి మంచినీటి కొళాయి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదే విధంగా సుమారు రెండు కోట్ల 65లక్షల ఎబిబి నిధులతో కావలి ఆర్అండ్‌బి రోడ్డు నుంచి వయా మున్సిపేట, లచ్చయ్యపేట మీదుగా తాడివలస వెళ్లేందుకు నూతనంగా నిర్మించిన బీటీరోడ్డును స్పీకర్ తమ్మినేని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లోనూ రహదారుల నిర్మాణానికి చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఎన్నికల మేనిఫెస్టోను సర్వమత గ్రంథాలుగా భావించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలన పట్ల ప్రజల్లో విశ్వసనీయత చెక్కు చెదరలేదని పేర్కొన్నారు. గత మూడున్నర ఏళ్లలో దేశానికే రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు. అభివృద్ధి, సంక్షేమం కళ్లుగా సిఎం జగన్ అత్యుత్తమ నాయకుడిగా ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కిల్లి ఉషారాణి, జెడ్పీటీసీ లోలుగు కాంతారావు, మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్, పిఎసిఎస్ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి, మార్కెట్ కమిటీ అధ్యక్షులు బాబాన సునీల్, పట్టణ పార్టీ అధ్యక్షులు గొండు నాగరాజు, స్థానిక సర్పంచ్ చింతాడ మాధవరావు, మండల పార్టీ అధ్యక్షులు చింతాడ ప్రసాదరావు, రాజశేఖర్, జీవరత్నం, సీపాన రాజులునాయుడు తదితర వైఎస్సార్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సెలెవిడా వెల్‌నెస్‌ను ప్రారంభించిన డా.రెడ్డీస్

రణస్థలం, అక్టోబర్ 27, ప్రభాతవార్త

గ్లోబల్ ఫార్మా స్యూటికల్ కంపెనీ డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ లిమిటెడ్ నేడు తన పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ స్వాన్ వెల్‌నెస్ లిమిటెడ్ ద్వారా మధుమేహ రోగుల కోసం తన మొదటి డైరెక్ట్-టు-కన్స్యూమర్ ఇ-కామర్స్ వెబ్‌సైట్ సెలెవిడా వెల్‌నెస్‌ని ప్రారంభించామని ప్రకటించింది. టైప్ 2 డయాబెటిక్, ప్రీ డయాబెటిక్ వ్యక్తుల కోసం వ్యక్తిగతీకరించిన డయాబెటిక్ నిర్వహణ పరిష్కారం అందించేందుకు సెలెవిడా వెల్‌నెస్ ఓమ్నిఛానల్ పరిష్కారంగా మారాలని లక్ష్యంగా పెట్టుకుందని ఎం.వి. (బ్రాండెడ్ మార్కెట్స్) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రమణ చెప్పారు. డయాబెటిక్ రోగి రోజువారీ పోషకాహార అవసరాన్ని చూసుకునే మరియు అదే సమయంలో రోజుకో మొత్తం పూర్తి సందర్భానికి గతిన ఉత్పత్తి పోర్ట్ ఫోలియోను అందించేందుకు వెబ్‌సైట్ సెలెవిడా శ్రేణి ఉత్పత్తులను, అలాగే ఇతర థర్డ్ పార్టీ బ్రాండ్‌లు అంటే అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం, స్నాక్స్, పానీయాలు, భోజనం రీప్లేస్‌మెంట్ మొదలైన వాటిని హోస్ట్ చేస్తున్నారు. ఉత్పత్తులు వాటి పోషక కూర్పు కోసం కఠినమైన శ్రద్ధతో కూడిన ప్రక్రియ ద్వారా ఎంపిక చేయబడతాయన్నారు. కఠినమైన ఉత్పత్తి ఎంపిక ప్రక్రియ తర్వాత ప్లాట్‌ఫామ్‌లో అందుబాటులో ఉంచుతారని, వెబ్‌సైట్‌లో పేర్కొన్న ఉత్పత్తులను ప్రస్తుతం భారతదేశం వ్యాప్తంగా 18వేలు కన్నా ఎక్కువ పిన్‌కోడ్‌లకు సేవలు అందించనున్నామని చెప్పారు.

## పారాపురం ప్రాథమిక ఆదర్శ పాఠశాలలో వార్షిక తనిఖీ చేపట్టిన ఎంఈఓలు

కొత్తూరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త



మండల పరిధిలోని పారాపురం మండల పరిషత్ ప్రాథమిక ఆదర్శ పాఠశాలలో శుక్రవారం కొత్తూరు మండల విద్యాశాఖాధికారులు గోవింద్, శ్రీనివాసరావులు సంయుక్తంగా వార్షిక తనిఖీ చేపట్టారు. వార్షిక తనిఖీలో భాగంగా పాఠశాలలోని అన్ని రకాలైన రికార్డులను పరిశీలించారు. అలాగే అన్ని తరగతుల్లో ఉపాధ్యాయుల యొక్క బోధన సామర్థ్యాన్ని ప్యానెల్ టీం ప్రసాద్ సిఆర్ఎంటిలు సంతోషి, రామారావులు ప్రత్యేకంగా పరిశీలించారు. పాఠశాల నందు ఉపాధ్యాయులందరూ టిఎల్ఎంను ఉపయోగించి పిల్లలకు ఉత్తమ రీతిలో బోధిస్తున్న తీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేసినట్లు తెలిపారు. అదే మాదిరిగా పాఠశాల నిర్వహణ, ఉపాధ్యాయుల బోధన పట్ల ఎంఈఓలు ఆనందాన్ని వ్యక్తం చేయడం విశేషం. పాఠశాలలో టిఎల్ఎం అనేది ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని ఎంఈఓలు కితాబిచ్చారు. పాఠశాల వార్షిక తనిఖీలో మండల విద్యాశాఖ అధికారులు సిహెచ్ గోవింద్, ఎస్.శ్రీనివాసరావు, ప్యానెల్ టీం వలంటీర్లు ప్రసాదరావు సిఆర్ఎంటి సంతోషి, రామారావు, కార్యాలయ సిబ్బంది రాజశేఖర్‌తో సహా పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

## మురికి నీరు సమస్య పరిష్కారం అయ్యేంత వరకు ఐక్య పోరాటాలు ఆపే ప్రసక్తి లేదు




కొత్తూరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త

ఆర్అండ్‌బి ఖానాను తెరిపించి మురికి నీరు నిల్వ సమస్య పరిష్కారం అయ్యేంత వరకు ఐక్య పోరాటాలు ఆపే ప్రసక్తి లేదని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ పునరుద్ఘాటించారు. మండల కేంద్రం కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధాన రహదారి మార్గంలోని మురికినీరు నిల్వ సమస్య గురించి పలుమార్లు చేపడుతున్న పోరాటాలు గురించి పాఠకులకు విధితమే. ఈ మేరకు సిర్ల ప్రసాద్ శుక్రవారం స్థానిక నివాస ప్రజలతో ఏబి ప్రధాన రహదారి మార్గంలో రిలే దీక్షలు ప్రారంభించారు. గత సంవత్సర కాలం నుంచి నిలిచిపోయిన మురికినీరు సమస్యపై అనేక పోరాటాలు చేసినా పట్టించుకునే నాధుడే లేకపోవడం దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు. తక్షణమే అధికార యంత్రాంగం శాశ్వత పరిష్కారం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం వల్ల గత సంవత్సరం నుంచి ప్రధాన రహదారిపై మురికినీరు పారుదల వల్ల స్థానిక ప్రజానీకం రోడ్డు మార్గం గుండా వెళ్లే వివిధ గ్రామాల ప్రజానీకం తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. అలాగే స్థానిక నివాస ప్రజానీకం వివిధ రకాల అనారోగ్యాలకు గురవ్వడం పట్ల ఆయన తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. కొంత మంది పెద్దలు, పెత్తందారుల అండదండలతో ప్రధాన రహదారిపై ఉన్న ప్రభుత్వ మురికి ఖానాను మూసి వేయడం వలన వర్షపునీరు, మురుగునీరు ప్రధాన రహదారి ఇరువైపులా పారుతుందన్నారు. ఇటీవల టెక్కలి రెవెన్యూ డివిజన్ సబ్ కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లినా సబ్ కలెక్టర్ ఆదేశాలను కూడా స్థానిక అధికారులు నిర్లక్ష్యం చేయడం అన్యాయమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే సమస్యపై అఖిల భారత న్యాయవాదుల సంఘం నాయకులు ఎం.అప్పారావు రిలే దీక్షలకు సంఘీభావాన్ని తెలియజేయడం పట్ల స్థానిక ప్రజానీకం హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్థానిక నివాస ప్రజలు వైశ్యరాజు పైడిరాజు, బిళ్లసొంటి మహేష్, సీతంనాయుడు, ఇసై సత్యన్నారాయణ, వాసు, బోగి రమేష్, బోగి సాయి, కోట్ని శ్రీనివాసరావు, బోయిన చంద్రబూషణరావు, నారాయణరాజు, వి.ప్రమీలకుమారి, జయకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోండి

వీరఘట్టం, అక్టోబర్ 27, ప్రభాతవార్త



ఉపాధిహామీ పథకం ద్వారా మంజూరైన పనులను సద్వినియోగం చేసుకుని తద్వారా ఆర్థికంగా నిలదొక్కుకోవాలని రేగులపాడు సర్పంచ్ మెరుగుల భవానీ చంద్రమౌళీశ్వరరావు అన్నారు. శుక్రవారం మండలంలోని రేగులపాడు గ్రామంలో ఎపిఓ జి.సత్యం నాయుడు అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో పనులు లేక ఖాళీగా ఉండకూడదని ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ ఉపాధిహామీ పథకాన్ని ప్రవేశపెట్టిందని ఆమె అన్నారు. ఉపాధిహామీ పథకంతో ప్రజలకు పనులు దొరకడమే కాకుండా గ్రామాలు కూడా ఎంతో అభివృద్ధి చెందుతున్నాయని ఆమె గుర్తు చేశారు. ఎపిఓ జి.సత్యంనాయుడు మాట్లాడుతూ రేగులపాడు గ్రామంలో 2024-25 సంవత్సరానికి గాను 39 పనులను గుర్తించడం జరిగిందని ఇందు కోసం కోటి 33లక్షల రూపాయలు వెచ్చించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పనుల్లో వేతనదారులు పాల్గొని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు రక్షా ఆరోగ్య సురక్ష



వీరఘట్టం, అక్టోబర్ 27, ప్రభాతవార్త

జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజల ఆరోగ్యానికి రక్ష అని వీరఘట్టం ఎంపీపీ దమలపాటి వెంకటరమణనాయుడు అన్నారు. శుక్రవారం మండల కేంద్రం వీరఘట్టంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను సందర్శించారు. ప్రజలకు అందుతున్న సేవలను పరిశీలించారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలకు మంచి స్పందన వస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ విధమైన శిబిరాల నిర్వహణ మంచి విషయమని ప్రజలకు అందుబాటులో స్పెషలిస్ట్ వైద్యుల చికిత్స లభిస్తుందని ఆయన అన్నారు. ఆరోగ్య సమస్యలు ప్రజలు తెలుసుకోగలరని ఆయన చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్ష వలన బిపి, మధుమేహం వంటి వ్యాధులు ఉన్నట్లు తెలుసుకుంటున్నారని చెప్పారు. జీవనశైలిలో మార్పులు కారణంగా బిపి, మధుమేహం వంటి సైలెంట్ క్లిర్‌లు వస్తున్నాయని, ముందుగా గుర్తించడం ద్వారా అవసరమగు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవచ్చని చెప్పారు. ప్రభుత్వం వైద్యం, విద్యపై దృష్టి సారించడం సంతోషదాయకమన్నారు. ఈ సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఏర్పాటు చేసిన సీమంతం కార్యక్రమంలో పాల్గొని గర్భిణీలకు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చందక సత్యన్నారాయణ, గృహనిర్మాణసంస్థ డైరెక్టర్ ప్రతినిధి భోగి మణి, సర్పంచ్ పులిటి గౌరమ్మ, పంచాయతీ ఈఓ వి.రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## చెరకు మద్దతు ధర రూ.3,080లు



రేగిడి, అక్టోబర్ 27, ప్రభాతవార్త

మండలం సంకిలి ప్యారీ చక్కెర కర్మాగారంలో ఈ నెల 30వ తేదీ నుంచి చెరకు క్రషింగ్ ప్రారంభించనున్నట్లు అసోసియేట్ సీనియర్ ఉపాధ్యక్షుడు పట్టాభిరామ్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన చక్కెర కర్మాగారంలో నిర్వహించిన స్థానిక విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 30 నుంచి చెరకు క్రషింగ్ ప్రారంభించినట్లు అలాగే చెరకు టన్ను మద్దతు ధర 3080 రూపాయలని తెలిపారు. యాజమాన్యం సూచించిన రకాలు సాళ్ల మధ్య దూరం నాటిన రైతులకు భారీ రాయితీలు ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో ఎజిఎం కేన్ రాజేంద్రప్రసాద్, హెచ్ఆర్ మేనేజర్ మురళీకృష్ణ, ఫైనాన్షియల్ మేనేజర్ శ్యాంకుమార్ తదితరులు ఉన్నారు.

## కడుపునొప్పి తాళలేక యువకుడు మృతి



బూర్జ, అక్టోబర్ 27, ప్రభాతవార్త

మండలంలోని చీడివలస గ్రామానికి చెందిన పోలాకి వెంకటేష్ (19) అనే యువకుడు కడుపునొప్పి తాళలేక గడ్డి మందు తాగి శుక్రవారం మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం మృతుడు వెంకటేష్ తీవ్రంగా వస్తున్న కడుపునొప్పిని తట్టుకోలేక గురువారం గడ్డి మందు తాగి అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే కుటుంబ సభ్యులు పాలకొండ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు వైద్యసేవలు అందించి పరిస్థితి విషమించిందని శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి రిఫర్ చేశారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మూడు గంటలకు మరణించాడు. మృతుడు వెంకటేష్‌కు తల్లిదండ్రులు లేకపోవడంతో అమ్మమ్మ ధర్మవరపు సన్యాసమ్మ పెంచి పోషిస్తుంది. ఎఎస్సై సూర్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమానికి కృష్ణారావు ఎంపిక

సంతబొమ్మాళి, అక్టోబర్ 27, ప్రభాతవార్త



ఢిల్లీలో జరగనున్న మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమానికి సంతబొమ్మాళి మండలం ఉమిలాడ పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ పైల కృష్ణారావు ఎంపికయ్యారు. ఈ మేరకు బియ్యం, మట్టి కలశాన్ని ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు చేతుల మీదుగా అందుకుని జిల్లా కేంద్రంకు శుక్రవారం వెళ్లారు. అక్కడ నుంచి ప్రత్యేక బస్సులో జిల్లాలో ఎంపిక కాబడిన వారంతా రాష్ట్ర ప్రభుత్వం తరపున ఢిల్లీ పయనమయ్యారు. శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి లాఠ్కర్ ఆధ్వర్యంలో అధికారులు ఢిల్లీ వెళ్లే బస్సును లాంచనంగా ప్రారంభించారు. సంతబొమ్మాళి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ ప్రేమలీల, ఎపిఓ వాసునాయుడు, కార్యదర్శి అనిల్ ప్రభాస్ కలశం అందించే కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న వైకాపా నేతలు

కొత్తూరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త



నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు మండలం మదనాపురం గ్రామంలో శుక్రవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో కొత్తూరు వైకాపా నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైకాపా నేతలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపర్చుకోవాలని కోరారు. అలాగే శిబిరానికి హాజరైన ప్రతి ఒక్కరికీ ఆరోగ్య తనిఖీలు జాగ్రత్తగా చేయాలని వైద్యాధికారులకు సూచించారు. దేశంలోనే పేదల ఆరోగ్యం కోసం ఇంటింటికి డాక్టర్లను పంపించే ఏకైక ముఖ్యమంత్రి జగనన్న మాత్రమేనని అటువంటి జగనన్నకి తోడుగా మనం ఎప్పుడూ ఉండాలని కార్యక్రమానికి హాజరైన వారందరికీ విజ్ఞప్తి చేశారు. అలాగే పేదల కోసం ఆరోగ్యశ్రీ, గ్రామస్థాయిలో విలేజ్ క్లీనిక్‌లు, పిహెచ్‌సిలు, మెడికల్ కాలేజీలు ఇలా ఎన్నో రకాలుగా పేదల ఆరోగ్యం కోసం నిత్యం ఆలోచించే ముఖ్యమంత్రి మన జగనన్నే అని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో మదనాపురం సర్పంచ్‌తో పాటు ఈఓపిఆర్‌డి కొరికాన కృష్ణారావు, వైకాపా జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు, వైకాపా నేత కొత్తూరు ఎంపీటీసీ ప్రతినిధి గండివలస ఆనందరావు, పారాపురం ఎంపీటీసీ వనుము లక్ష్మీనారాయణ, బమ్మిడి సర్పంచ్ బొడ్డేపల్లి రామకృష్ణ, పంకజ్‌దాస్, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



## పరామర్శ

పాతపట్నం, అక్టోబర్ 27, ప్రభాతవార్త

మండలం స్థానిక బ్రాహ్మణ వీధికి చెందిన కొండాల ధర్మరాజు (20) బుధవారం రాత్రి దాబాపై నుంచి నిద్రమత్తులో కింద పడిపోయాడు. తలకు బలమైన గాయమై శ్రీకాకుళం జెమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అతన్ని, అతని కుటుంబ సభ్యులను సిరిపురం తేజేశ్వరరావు శుక్రవారం పరామర్శించారు.

# శ్రీకాకుళం వార్త

25



## ఎండిన వరిపొలాలను పరిశీలించిన వైసీపీ నాయకులు



సంతబొమ్మాళి, అక్టోబర్ 27, ప్రభాతవార్త

వర్షాలు లేక సాగునీరు అందక ఎండిపోయిన వరి పొలాలను పలువురు వైసీపీ నాయకులు శుక్రవారం పరిశీలించారు. సంతబొమ్మాళి మండలంలోని నౌపడ, సెలగపేట, చిన్న మర్రిపాడు, పెద్దమర్రిపాడు, భావనపాడు ప్రాంతాల్లో వర్షాలు పడక పాడైన పంట పొలాలను జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావులతో కలిసి మరికొంత మంది నాయకులు పరిశీలించారు. ఈ ప్రాంతంలో సుమారు వేయి ఎకరాల పంట పొలాలు పాడైపోయినట్లు గుర్తించారు. జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి నష్టపరిహారం అందే విధంగా కృషి చేస్తామని రైతులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నక్క భీమారావు, మోడీ భాస్కరరావు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## యాజమాన్య పద్ధతుల్లో అధిక దిగుబడి



బూర్జ, అక్టోబర్ 27, ప్రభాతవార్త

మేలైన యాజమాన్య పద్ధతుల ద్వారానే రైతులు అధిక దిగుబడి సాధించవచ్చని శ్రీకాకుళం వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ కె.శ్రీధర్ అన్నారు. శుక్రవారం పాలవలస రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో సర్పంచ్ జల్లు అంబుజాక్షి అధ్యక్షతన నిర్వహించిన పొలంబడి సభకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామన్నపేట, పాలవలస, జంగాలపాడు, బొడ్లపాడు, అడ్డూరిపేట గ్రామాల్లో 55 మంది రైతులు సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయం చేస్తున్నారని వారికి 14 వారాల పాటు మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణ నిర్వహించడం జరుగుతుందని అలాగే క్షేత్రస్థాయిలో సందర్శన ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. మండలంలో ఈక్రాప్, ఈకెవైసీ ప్రక్రియ పూర్తయ్యిందన్నారు. ఈ వివరాలను సామాజిక తనిఖీ కొరకు రైతు భరోసా కేంద్రాల్లో ఈ నెల 29న ప్రదర్శించి నమోదులో అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాంనాయుడు, ఎంపిపి ప్రతినిధి కర్ణ నాగేశ్వరరావు, హార్టికల్చర్ సైంటిస్ట్ భగవాన్, వ్యవసాయ శాఖ ఏడీలు వెంకటరావు, బొడ్డేపల్లి రాజగోపాలరావు, ఏఓలు సూర్యకుమారి, వి.రాజేశ్వరరావు, విఎఎలు హేమలత, పోలరాజు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది గణేశ్వరరావు, చిన్నమ్మడు, జగన్, వరలక్ష్మి పొలంబడి రైతులు పాల్గొన్నారు.

## ప్రజా సాధికార బస్సుయాత్రకు ప్రజల నుంచి అనూహ్య స్పందన : ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం, అక్టోబర్ 27, ప్రభాతవార్త



వైఎస్సార్ సీపీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సాధికార బస్సుయాత్రకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తుందని ఇచ్ఛాపురంలో జరిగిన బస్సుయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారని సిఎం జగనన్న పాలన వలనే సామాజిక న్యాయం సాధ్యమైందని పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి అన్నారు. ఆమె శుక్రవారం క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ తమ ప్రభుత్వంలో జరిగిన సామాజిక న్యాయాన్ని పాటిస్తూ పేదవాడి విజయానికి బాటలు వేస్తున్న ముఖ్యమంత్రి జగనన్న ప్రభుత్వమని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కల్పించిన ప్రాధాన్యత ఈ దేశ, రాష్ట్ర చరిత్రలోనే ఎవరూ చేయలేదని అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రతి సామాజిక వర్గానికి అండగా నిలుస్తున్నారన్నారు. పెత్తందారీ పోకడలున్న వ్యక్తులు, శక్తులు అడుగడుగునా అడ్డుపడ్డా ఎక్కడా వెనుకడుగు వేయలేదు, మహిళలకు ఆర్థికంగా ఆదుకుంటూ కుల, మతాలకు అతీతంగా రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమని గత చంద్రబాబు ప్రభుత్వంలో ఏ పథకం కావాలన్నా తెలుగుదేశం నాయకుల చుట్టు చెప్పులు అరిగేలా తిరిగినా ప్రజలకు సంక్షేమ పథకాలు అందేవి కావని అన్నారు. సామాజిక బస్సుయాత్ర ద్వారా ఏకమై మన ప్రభుత్వంలో జరిగిన సామాజిక న్యాయాన్ని ప్రతిధ్వనించాలని అన్నారు.

## బూర్జలో బుక్ కీపింగ్‌పై శిక్షణ



బూర్జ, అక్టోబర్ 27, ప్రభాతవార్త

మండల కేంద్రమైన బూర్జ వెలుగు కార్యాలయంలో శుక్రవారం రైతు ఉత్పత్తిదారుల సంఘం బుక్ కీపర్ల శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణలో ఎంపీడీఓ రవీంద్రబాబు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు బొడ్డేపల్లి రమణమ్మ, ఎపిఎం బాబూరావు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సహాయం ద్వారా వ్యవసాయ రంగంలో వృద్ధి సాధిస్తున్న విధానం, వాటికి సంబంధించిన పూర్తి వివరాల నమోదు తదితర అంశాల గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య కార్యవర్గం, వివోలు, సీసీలు వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సురక్ష ప్రజలకు శ్రీరామరక్ష



కోటబొమ్మాళి, అక్టోబర్ 27, ప్రభాతవార్త

జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు శ్రీరామరక్ష అని ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావులు అన్నారు. శుక్రవారం మండలంలోని రేగులపాడు గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. వైద్య పరీక్షలు, మందులు ఈ కార్యక్రమం ద్వారా ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని వారు కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో చిత్తశుద్ధితో ఈ కార్యక్రమం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అందుకు ప్రజలంతా ముఖ్యమంత్రిని ఆదరించాలని వారు కోరారు. అలాగే ఐసిడిఎస్ సిబ్బంది ఏర్పాటు చేసిన పౌష్టికాహారాలను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వెలమ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ దుంగ సిమ్మన్న, ఎంపీడీఓ కె.ఫణీంద్ర కుమార్, ఉపతహశీల్దార్ ఆర్.మధు, ఇఓపిఆర్‌డి బి.రామారావు, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నవారిలో ఉన్నారు.


बैंक ऑफ़ बड़ौदा
Bank of Baroda

### బ్యాంక్ ఆఫ్ బరోడా

టెక్కలి బ్రాంచ్

దోశి అనురాధ కాంప్లెక్స్, ఇందిరా గాంధీ జంక్షన్, టెక్కలి, శ్రీకాకుళం జిల్లా-532201, ఆం.ప్ర

ఫోన్ నెం.08945-244888. ఇ-మెయిల్ : tekkal@bankofbaroda.com

### ఋణగ్రహీత కొరకు నోటీసు

(SARFAESI ACT, 2002లోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (2) క్రింద)

ఋణగ్రహీత : మెస్సర్స్ శ్రీ వెంకటేశ్వర హార్డ్‌వేర్ అండ్ ఎలక్ట్రికల్స్, ప్రొప్రయిటర్ : శ్రీ సాహుకరి రామకృష్ణ, డి.నెం.2-228, మెయిన్ వీధి, నందిగాం మండలం, నందిగాం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్-532201

**విషయము : మా బ్యాంక్ ఆఫ్ బరోడా, టెక్కలి బ్రాంచ్, శ్రీకాకుళం జిల్లా నుండి మంజూరు చేయబడిన మెస్సర్స్ శ్రీ వెంకటేశ్వర హార్డ్‌వేర్ అండ్ ఎలక్ట్రికల్స్ ప్రొప్రయిటర్ : శ్రీ సాహుకరి రామకృష్ణ, తండ్రి. సాహుకరి దయానిధి గారి పేరున ఉన్న ఖాతా నెం. 59350400000276**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-3 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిష్టర్డ్ పోస్ట్ ద్వారా **తేది.11.10.2023** న మీకు తిరుగు రశీదులతో కూడిన **డిమాండ్ నోటీసు** మీచే పొందుపరచబడిన చిరునామాకు జారీచేయడమైనది. మీరు చిరునామాలో లేనందున తపాల శాఖ వారిచే బ్రాంచినకు తిరుగు వచ్చినందున ఈ పత్రికా ప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది. మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ **తేది.29.08.2023** నుండి నిరర్థక ఆస్తిగా (ఎన్.పి.ఎ) పరిగణించబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు బకాయి మొత్తము **తేది.30.09.2023 నాటికి రూ.14,16,925.31 పై ప్లస్ వర్తించని వడ్డీ రూ.34,034.52 పై ప్లస్ వసూలు కాని వడ్డీ రూ.49,920/- ప్లస్ తేది.30.09.2023** నుండి వడ్డీ ప్లస్ చట్టబద్ధమైన & ఇతర ఛార్జీలు మొదలగునవి మీరు చెల్లింపు చేయు తేది వరకు పైన పేరా 1లో పేర్కొన్న విధంగా **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13(13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకము, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) ద్వారా బదిలీ చేయుట నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) నిబంధనల ప్రకారం జారీచేయబడినది.

స్థిరాస్తి వివరములు

**ఐటమ్ నెం.1 :** శ్రీకాకుళం జిల్లా-532429, నందిగాం మండలం, నందిగాం టౌన్ & గ్రామం, పూండి రోడ్డు దక్షిణం వైపు నుండి నందిగాం, అంబేద్కర్ స్టాట్యూ దగ్గర, మెయిన్ వీధి దక్షిణం వైపున, సర్వే నెం.108/1 వద్ద గల మొత్తం విస్తీర్ణం 266.66 చ॥గ॥లు స్థలం నందు విస్తీర్ణం 1200 చ॥అ॥లుతో ఉన్న గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఆర్.సి.సి.స్లాబ్డ్ ఇల్లు. **హద్దులు : ఐటమ్ నెం.1 : తూర్పు నుండి పడమర :** 20 అ॥లు, **ఉత్తరం నుండి దక్షిణం :** 60 అ॥లు. **తూర్పు :** సాహుకరి నాగేశ్వర రావు గారి స్లాబ్డ్ ఇల్లు, **దక్షిణం :** పంచాయితీ సిసి రోడ్డు, **పడమర :** బోయిన రాణి గారి స్లాబ్డ్ ఇల్లు, **ఉత్తరం :** నందిగాం నుండి పూండి రోడ్డు.

**ఐటమ్ నెం.2 :** శ్రీకాకుళం జిల్లా-532429, నందిగాం మండలం, నందిగాం టౌన్ & గ్రామం, హెచ్ఎస్‌సి నెం.000964, అసెస్‌మెంట్ నెం.165, డోర్ నెం.1-165, సర్వే నెం. 108/1 వద్ద గల మొత్తం విస్తీర్ణం 79.44 చ॥గ॥లు స్థలం నందు విస్తీర్ణం 715 చ॥అ॥లుతో ఉన్న గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఆర్.సి.సి. స్లాబ్డ్ ఇల్లు. **హద్దులు : ఐటమ్ నెం.1 : తూర్పు నుండి పడమర :** 9 అ॥లు, **ఉత్తరం నుండి దక్షిణం :** 7 అ॥లు. **తూర్పు :** సాహుకరి మోహన్ బాబు గారి స్లాబ్డ్ ఇల్లు, **దక్షిణం :** నందిగాం నుండి పూండి రోడ్డు, **పడమర :** జగిలింకి రామారావు గారి స్లాబ్డ్ ఇల్లు, **ఉత్తరం :** అగ్రికల్చర్ గోడౌన్.

తేది : 27.10.2023
ప్రదేశం : టెక్కలి

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

28-10Pg10exHNWMJQE:Layout 1 1/1/02 6:36 AM Page 1



# పాక్‌పై సౌతాఫ్రికా విజయం

## ఉత్కంఠ పోరులో ఒక్కవికెట్ తేడాతో గెలుపొందిన సఫారీ జట్టు

## గెలిపించిన భారత సంతతి ఆటగాడు కేశవ్ మహారాజ్



**చెన్నై :** వన్డే ప్రపంచకప్‌లో పాకిస్థాన్ కథ ముగిసింది. ప్రంచకప్ సెమీస్‌రేసులో నిలవాలంటే తప్పకుండా గెలవాల్సిన మ్యాచ్‌లో బాబర్ అజమ్ సారథ్యంలోని పాకిస్థాన్‌జట్టు ..దక్షిణాఫ్రికా చేతిలో ఓడి ఎక్కడో మిణుకుమిణుకుమంటున్న సెమీస్ అశలను కోల్పోయింది. శుక్రవారం చెన్నైలోని చెపాక్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో పాకిస్తాన్ బ్యాటింగ్‌లో తబడ్డా మిడిలార్డర్ రాణించడంతో సౌతాఫ్రికా ఎదుట 271 పరుగుల లక్ష్యాన్ని నిలిపిన బాబర్ సేన..అఖరి వరకు పోరాడినా ఫలితం తమకు అనుకూలంగా దక్కలేదు. లక్ష్యాన్ని సఫారీలు 47.2 ఓవర్లలో 9వికెట్లు కోల్పోయి ఛేదించారు. ఎయిడెడ్ మార్క్‌రమ్ (93 బంతుల్లో 91) మరో కీలకఇన్నింగ్ ఆడి సౌతాఫ్రికాకు టోరిలో ఐదో గెలుపు అందించాడు. ఆఖర్లో గెలిచేందుకు అవకావం వచ్చినా పాకిస్థాన్ దాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయింది. దీంతో దక్షిణాఫ్రికా పాయింట్ల పట్టికలో భారత్‌ను వెనకకు నెట్టి అగ్రస్థానంలో నిలవగా ఆడిన ఆరుమ్యాచ్‌లలో నాలుగింటిని ఓడిన పాకిస్థాన్ సెమీస్ అశలను వదులుకుంది. పాక్ నిర్దేశించిన 271 పరుగుల ఛేదనలో సఫారీలు ఆరంభం నుంచే ధాటిగా ఆడారు. షహీన్‌షా అఫ్రిదీ వేసిన తొలి ఓవర్లలోనే వరుసగా నాలుగు బౌండరీలు బాదిన క్వింటాన్ డికాక్ (24) ఎక్కువసేపు క్రీజ్‌లో నిలవలేకపోయాడు. దక్షిణాఫ్రికా సారథి బవుమా (28) కూడా ఉన్నంత సేపు మెరుపులు మెరిపించాడు. వన్‌డౌన్‌లో వచ్చిన డసెన్ (21)తోపాటు ఈటోర్నిలో భీకర ఫామ్‌లో ఉన్న హెన్రిచ్ క్లాసెన్ (12) లు నిరాశపరిచారు.

**మార్క్‌రమ్ కీలక ఇన్నింగ్స్..**

డసెన్, క్లాసెన్‌లు విఫలమైనా ఎయిడెన్ మార్క్‌రమ్.. డేవిడ్ మిల్లర్ (33బంతుల్లో 29, 2ఫోర్లు ,2సిక్స్‌లు ), మార్కో జాన్సన్ (14బంతుల్లో 20, 2ఫోర్లు 1సిక్స్)లతో కలిసి కీలక భాగస్వామ్యాలు నిర్మించి పాకిస్థాన్‌కు ఎలాంటి అవకాశం లేకుండా చేశారు. మిడిల్ ఆర్డర్‌లో మిల్లర్ ..మార్క్‌రమ్‌కు అండడగా నిలిస్తే ఆఖర్లో జాన్సెన్ ధాటిగా ఆడాడు. స్పిన్‌కు అనుకూలించే చెపాక్‌పిచ్‌పై మహ్మద్ నవాజ్, ఉసామా మిర్, ఇఫ్తికార్ అహ్మద్ వంటి స్పిన్నర్లను ప్రయోగించినా ఫలితం లేకుండా పోయింది. హారిస్‌రౌఫ్ పెద్దగా ప్రభావం చూప లేదు. మిల్లర్‌తో కలిసి ఐదో వికెట్‌కు 69బంతుల్లో 70 పరుగులు జోడించిన మార్క్‌రమ్ ..జాన్సెన్‌తో 29 బంతుల్లో 22 పరుగులు జోడించాడు. 50బంతుల్లో అర్థ సెంచరీ పూర్తి చేసుకున్న మార్క్‌రమ్ వీలుచిక్కినప్పుడల్లా బంతిని బౌండరీ లైన్ దాటించాడు.

ఆఖర్లో దక్షిణాఫ్రికా విజయానికి 21పరుగుల దూరంలో మార్క్‌రమ్‌ను 40వ ఓవర్ 2వబంతికి ఉసామా మిర్ ఔట్ చేసి మ్యాచ్‌ను ఉత్కంఠగా మార్చాడు. ఆమరుసటి ఓవర్లలో షహీన్ అఫ్రిదీ ..గెరాల్డ్ కొయెట్జ్ (10)ఉన ఔట్ చేయడంతో మ్యాచ్ మరింత రసవత్తరం అయ్యింది. మిర్‌తోపాటు అఫ్రిదీకూడా ఆఖర్లో కట్టడి చేశారు. హారిస్ రౌఫ్ వేసిన 46 ఓవర్లో మూడోబంతికి లుంగి ఎంగిడి (14 బంతుల్లో 4) అతడికే క్యాచ్ ఇచ్చి అవుటయ్యాడు. చివరి వరుస బ్యాటర్ తబ్రేజ్ షంషీ (4నాటౌట్), కేశవ్ మహారాజ్ (21 బంతుల్లో 7 నాటౌట్,1ఫోర్)లు ఒత్తిడి తట్టుకుని సఫారీలకు విజయాన్ని అందించారు.

కాగా ఈపరాజయంతో పాకిస్థాన్ వరల్డ్ కప్ రేసునుంచి నిష్క్రమించినట్లే ..ఒకవేళ ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లతోపాటు శ్రీలంకలు తాము తర్వాత ఆడబోయే మ్యాచ్‌లలో దారుణాతి దారుణంగా ఓడితే తప్పా పాకిస్థాన్ సెమీస్‌కు చేరడం అసంభవం.



## 2024 ఐపిఎల్ వేలం సందడి

### డిసెంబర్ 19న దుబాయ్‌లో జరిగే అవకాశం

**న్యూఢిల్లీ:** క్రికెట్ అభిమానులు ఇప్పుడు వన్డే ప్రపంచకప్‌ను ఆస్వాధిస్తున్నారు..ఈక్రమంలోనే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్ 2024) వచ్చే ఏడాది ఈవెంట్‌కు సంబంధించి ఆసక్తికరమైన సమాచారం బయటకువచ్చింది. పిటిఐ కథనాల ప్రకారం ఐపిఎల్ 2024 సీజన్ మెగా వేలం డిసెంబర్ 19న దుబాయ్ వేధికగా జరిగే అవకాశం ఉందని తెలుస్తుంది. అంతేకాకుండా వచ్చే ఎడిషన్ కోసం ప్రాంఛైజీలు వెచ్చించే సొమ్ము కూడా మరికొంత పెరిగే అవకాశం ఉందని ఐపిఎల్ వర్గాలు తెలిపారు. "పదిజట్లు పాల్గొనే వేలానికి సంబంధించిన ప్రక్రియ నిర్వాహణ చాలా క్లిష్టమైంది. ఒకే చోట వందల సంఖ్యలో హోటల్ గదులు, సదుపాయాలు కల్పించడం కష్టమైన విషయం బిసిసిఐ అధికారులు, ప్రాంఛైజీలకు సంబంధించిన ప్రతినిధుల, బ్రాడ్‌కాస్ట్ సిబ్బంది ..ఇలా చాలామంది ఉంటారు. అందుకే దుబాయ్‌ను వేదికగా ఎంపిక చేయడం జరుగుతుంది. గతేడాది ఆటగాళ్లను కొనుగోలు చేసేందుకు ప్రతి ప్రాంఛైజీకి.రూ.95కోట్ల వరకు ఉండేవి. ఇప్పుడు ఆసొమ్మును మరో రూ.5కోట్లకు పెంచేందుకు అలోచన చేస్తున్నాం. అంటే 2024 సీజన్ కోసం నిర్వహించే వేలంలో ప్రాంఛైజీలు రూ.100కోట్ల వరకు తమ సొమ్మును వెచ్చించేందుకు అవకాశం దక్కనుంది "అని ఐపిఎల్ వర్గాలు వెల్లడించాయి.

## హెచ్‌సిఎ నిధుల గోల్‌మాల్ కేసులో అజారుద్దీన్ బెయిల్ పిటిషన్



**హైదరాబాద్:** హెచ్‌సిఏ నిధుల గోల్‌మాల్ కేసులో హెచ్‌సిఏ మాజీ అధ్యక్షుడు మహ్మద్ అజారుద్దీన్ మేడ్చల్ మల్కాజ్‌గిరి కోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ వేశారు. టెండర్ల పేరుతో థర్డ్‌పార్టీకి నిధులు కట్టబెట్టారని అజారుద్దీన్‌పై ఉప్పల్ పోలీసులు నాలుగు కేసులు నమోదు చేశారు. అప్పటి నుంచి అజారుద్దీన్ అజ్ఞాతంలోకి వెళ్ళారు. ఉప్పల్ స్టేడియంలో జిమ్, ఫైర్ ఫైటింగ్ ఎక్విప్‌మెంట్లు, క్రికెట్‌బాల్స్, బకెట్ చైర్స్ కొనుగోళ్లలో నిధుల గోల్‌మాల్ జరిగిందని ఆరోపిస్తూ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సీఈవో ఉప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో అజారుద్దీన్ , విజయానంద్, సురేందర్‌తోపాటు మరికొందరిపై ఐపిసి సెక్షన్ 406, 409, 420, 465, 467, 471 20బి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈనేపథ్యంలో ఉప్పల్ పోలీసులు నమోదు చేసిన కేసులో మందస్తు బెయిల్ ఇవ్వాలని మల్కాజ్‌గిరి కోర్టులో పిటిషన్ వేయగా ఈపిటిషన్‌పై నవంబర్ 1న కోర్టు విచారణ చేయనుంది.



## కోహ్లీ ఎనర్జీకి అదే కారణం

### సీక్రెట్ బయటపెట్టిన లీలాప్యాలెస్ ఛెఫ్ అన్నుమాన్ బాలీ

**న్యూఢిల్లీ:** పరుగుల రారాజు విరాట్ కోహ్లీ ఈసారి ప్రంకచకప్‌లో సూపర్ ఫాంలో ఉన్నాడు. అదేసమయంలో ఫిట్‌నెస్ కాపాడుకునేందుకు అదనపు శ్రద్ధ పెట్టాడు. దీంతో ఆయన ఫిట్‌నెస్‌పై చర్చ జరుగుతుంది. ఈనేపథ్యంలో ప్రపంచకప్‌లో విరాట్ కోహ్లీ ప్రత్యేక డైట్ ఫాలో అవుతున్న విషయాన్ని టీంఇండియా బసచేస్తున్న లీలా హోటల్ ఛెఫ్ అన్నుమాన్ బాలీ వెల్లడించారు. విరాట్ ప్రస్తుతం మాంసాహారం తినడం లేదు. ఎక్కువగా ఉడకబెట్టిన ఆహారం తినేందుకు ఇష్టపడుతున్నాడట. కాయగూరలతో చేసిన డిమ్‌సుమ్ అనే చైనీస్ డిష్‌తోపాటు ప్రొటీన్ కోసం మాక్‌మీట్, టోఫువంటివి తింటున్నాడు. ఒక వీలైనంత తక్కువగా పాలపదార్థాలను కోహ్లీ తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు. ఇక టీంఇండియా రాగి దోశను అత్యంత ఇష్టంగా తింటోదని ఆయన తెలిపారు. తమ హోటల్‌లో చిరుదాన్యాలతో చేసిన ఇడ్లీలు, క్వినోవాతో చేసిన ఇడ్లీలు అందుబాటులో ఉంచామని ఇవి మంచి ప్రొటీన్ అందించే ఆహారాలని అటగాళ్లకు తెలుసని పేర్కొన్నారు.

## రిల్ నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లుగా అంబానీ వారసులు..

**ముంబై, అక్టోబరు 27:** రిలయన్స్ ఇండస్ట్రీస్ నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లుగా ఇషా అంబానీ, ఆకాష్ అంబానీ అనంత్ అంబానీల నియామకానికి సంబంధించిన తీర్మానాలను దాని వాటాదారులు ఆమోదించారు. 'అక్టోబరు 26, 2023న అవసరమైన దానికంటే ఎక్కువ మెజారిటీతో ఈ తీర్మానాలు ఆమోదించారని' అని రిల్ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. పోలైన మొత్తం ఓట్లలో ఇషా అంబానీ, ఆకాష్ అంబానీ, అనంత్ అంబానీ వరుసగా 98.21శాతం, 98.06శాతం, 92.76శాతం వచ్చాయి. ఇషా, ఆకాష్, అనంత్‌ల నియామకాలకు ఆగస్టులో డైరెక్టర్ల బోర్డు ఆమోదం తెలిపింది. ఇది రిలయన్స్ ఇండస్ట్రీస్‌లో నాయకత్వ మార్పులో పెద్ద అడుగుగా నిలిచింది. మరో కీలక నిర్ణయంలో నీతా అంబానీ రాజీనామాను డైరెక్టర్ల బోర్డు ఆమోదించింది. ఇషా, ఆకాష్, అనంత్‌లను క్రమంగా రిలయన్స్ ఇండస్ట్రీస్‌లో వివిధ వ్యాపారాలకు అధిపతిగా ప్రోత్సహిస్తున్నారు. డిసెంబర్ 2021లో ముఖేష్ అంబానీ రిల్‌లో నాయకత్వ మార్పుపై మాట్లాడారు. 'తదుపరి తరం నాయకులుగా ఆకాష్,ఇషా, అనంత్‌లు రిలయన్స్‌ని మరింత ఉన్నత శిఖరాలకు నడిపిస్తారనడంలో నాకు ఎటువంటి సందేహం లేదు' అని ముఖేష్ చెప్పాడు.



ఇషా అంబానీ గ్రూప్ రిటైల్ వెంచర్ రిలయన్స్ రిటైల్‌కు నాయకత్వం వహిస్తున్నారు. జులైలో, ఇషా అంబానీ బోర్డులో నాన్ ఎగ్జిక్యూటివ్‌డైరెక్టర్‌గా కూడా పేరుపెట్టారు. రిలయన్స్‌జియో ఇన్ఫోకామ్ డైరెక్టర్ల బోర్డు చైర్మన్‌గా గతేడాది జులైలో ఆకాష్ నియమితులయ్యారు. అతను జియో ప్లాట్‌ఫారమ్‌ల బోర్డు సభ్యుడు కూడా. డేటా కొత్త టెక్నాలజీల వినియోగంవైపు నడిపించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. '5జి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బ్లాక్‌చెయిన్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వంటి కొత్త యుగం సాంకేతికతలను ప్రభావితం చేసే ఉత్పత్తులు, సేవల సృష్టికి నాయకత్వం వహిస్తాడు' అని రిలయన్స్ ఒక ప్రకటన పేర్కొంది. అనంత్ మార్చి 2020 నుంచి జియో ప్లాట్‌ఫారమ్‌లు, మే 2022 నుంచి రిలయన్స్ రిటైల్ వెంచర్స్, జూన్ 2021 నుంచి రిలయన్స్ న్యూ ఎనర్జీ, రిలయన్స్ న్యూ సోలార్ ఎనర్జీ బోర్డులలో డైరెక్టర్‌గా ఉన్నారు.

## అదానీ గ్రూప్‌లో వాటాలు తగ్గించుకున్న ఎఫ్‌పిఐలు

**ముంబై, అక్టోబరు 27:** విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు (ఎఫ్‌పిఐ)లు సెప్టెంబరు 2023 త్రైమాసికంలో అనేక అదానీ గ్రూప్ కంపెనీలలో తమ వాటాను తగ్గించుకున్నారు. ఇది దేశీయ ఇన్వెస్టర్లను కొంత ఆందోళనకు గురిచేస్తున్న అంశం. మొత్తం ఆదానీకి సంబంధించిన 10 లిస్టెడ్ కంపెనీల్లో ఇదే ధోరణిని మార్కెట్ నిపుణులు గమనించారు. ముఖ్యంగా అదానీ ఎంటర్‌ప్రైజెస్ త్రైమాసిక ప్రాతిపదికన విదేశీ హోల్డింగ్‌లలో అతిపెద్ద క్షీణతను చవిచూసింది. జులై-సెప్టెంబర్ 2023 త్రైమాసికంలో విదేశీ పెట్టుబడిదారులు అదానీ ఎంటర్‌ప్రైజెస్‌లో తమ వాటాను 4.8శాతం మేర తగ్గించుకున్నారు. సెప్టెంబరు 30, 2023 వరకు అందుబాటులోని సమాచారం ప్రకారం అదానీ ఎంటర్‌ప్రైజెస్‌లో విదేశీ సంస్థాగత పెట్టుబడిదారుల వాటా జూన్ త్రైమాసికంలో 19.34శాతం నుంచి 14.52శాతానికి తగ్గిపోయింది. ఇక మిగిలిన గ్రూప్ కంపెనీలను పరిశీలిస్తే, అదానీ పోర్ట్స్‌లో పెట్టుబడులు 13.8శాతానికి తగ్గాయి. ఇవి జూన్ త్రైమాసికంలో 16.99 శాతంగా ఉంది. అంటే 3.16 శాతం వాటాల విక్రయం నమోదైంది. సిమెంట్ కంపెనీ ఎసిసిలో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల వాటా కూడా దాదాపు 3శాతం తగ్గి సెప్టెంబర్ 30 చివరి నాటికి 7.1శాతానికి చేరుకుంది. జనవరిలో హిండెన్‌బర్గ్ ఆరోపణలు చేసిన తర్వాత మార్చి త్రైమాసికం నుంచి పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఈ క్రమంలో అదానీ పోర్ట్స్, ఎసిసి, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్, అదానీ విల్మార్, అదానీ టోటల్ గ్యాస్‌లలో విదేశీ పెట్టుబడిదారుల వాటా క్షీణిస్తోంది. అలాగే సెప్టెంబర్ త్రైమాసికంలో అదానీ పవర్, ఎన్‌డిటివి మినహా అన్ని గ్రూప్ కంపెనీల్లో విదేశీ పెట్టుబడిదారుల వాటాలు వరుసగా తగ్గుతూ వస్తున్నాయి.



## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 27:** ఆరు రోజుల వరుస నష్టాల నుంచి దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు శుక్రవారం పుంజుకున్నాయి. ఉదయమే సానుకూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు రోజంతా అదే జోరును కొనసాగించాయి. ఏ దశలోనూ మార్కెట్లకు అమ్మకాల సెగ తగల్లేదు. కార్పొరేట్ ఫలితాలు సానుకూలంగా ఉండడం కలిసొచ్చింది. ఉదయం సెన్సెక్స్ 63,559.32 పాయింట్ల వద్ద లాభాలతో ప్రారంభమై చివరికి 634.65 పాయింట్లు పెరిగి 63,782.80 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 190పాయింట్లు పెరిగి 19,047.25 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మార కంలో రూపాయి విలువ రూ.83.24 వద్ద నిలిచింది. ఏసియన్ పెయింట్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఐటిసి వంటి షేర్లు మాత్రమే క్షీణించాయి. యాక్సిస్ బ్యాంకు, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఎస్‌బిఐ, ఎన్‌టిపిసి, టాటా మోటార్స్, నెస్లే ఇండియా, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇన్ఫోసిస్, ఎల్‌అండ్‌టి, ఇండస్ ఇండ్ బ్యాంకు, సన్‌ఫార్మా, మారుతి సుజుకి వంటి షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి. కమర్షియల్ ఇంజిన్ల తయారీ నిమిత్తం హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్, శాఫ్రన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్స్ అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నాయి. హెచ్‌ఎల్ షేరు 1.93 శాతం పెరిగి రూ.1,854.50 వద్ద ముగిసింది. మారుతి సుజుకి ఇండియా నికర లాభం 80.3శాతం పెరిగి రూ.3,716.5 కోట్లకు చేరింది. నికర విక్రయాల విలువ వార్షిక ప్రాతిపదికన రూ.28,543.50 కోట్ల నుంచి రూ.35,535.1 కోట్లకు చేరింది. షేరు విలువ శుక్రవారం 1.06శాతం పెరిగి రూ.10,535వద్ద నిలిచింది. జులై-సెప్టెంబర్ త్రైమాసికంలో ఔషధ తయారీ సంస్థ సిప్లా ఏకీకృత ఆదాయం 14.41శాతం పెరిగి రూ.6,589.22 కోట్లకు చేరింది. ఏకీకృత పన్నుల తర్వాత లాభాలు 44.9శాతం పుంజుకొని రూ.1,155.37 కోట్లుగా నమోదైంది. కంపెనీ షేరు 2.19 శాతం పెరిగి రూ.1,176 వద్ద నిలిచింది. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో రూ.625 కోట్ల నికర లాభాన్ని నివేదించింది. వార్షిక ప్రాతిపదికన 25శాతం వృద్ధి నమోదైంది.



## జియో శాటిలైట్ ఆధారిత ఇంటర్నెట్..

**న్యూఢిల్లీ, అక్టోబరు 27:** భారత్‌లో తొలి ఉపగ్రహ ఆధారిత గిగా ఫైబర్ సర్వీస్‌ను విజయవంతంగా అమలు చేసినట్లు ప్రముఖ టెలికం సంస్థ రిలయన్స్ జియో ప్రకటించింది. భారత్‌లో ఇప్పటి వరకు ఇంటర్నెట్ సదుపాయం లేని ప్రాంతాలకు దీని ద్వారా వేగవంతమైన బ్రాడ్‌బ్యాండ్ సేవలను అందించనున్నట్లు తెలిపింది. జియో స్పేస్ ఫైబర్‌గా పిలుస్తున్న ఈ సర్వీస్‌ను భారత మొబైల్ కాంగ్రెస్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ సమక్షంలో శుక్రవారం రిలయన్స్ జియో విజయవంతంగా ప్రదర్శించింది. జియో ఇప్పటికే భారత్‌లో 45 కోట్ల కస్టమర్లకు ఫిక్స్‌డ్ లైన్, వైర్‌లెస్ మార్గాల ద్వారా వేగవంతమైన బ్రాడ్ బ్యాండ్ సేవలను అందిస్తోంది. దేశంలోని ప్రతి ఇంటికీ డిజిటల్ సేవలను చేరువ చేయడంలో భాగంగానే జియోఫైబర్, జియో ఎయిర్‌ఫైబర్ వంటి బ్రాడ్‌బ్యాండ్ సర్వీసుల సరసన జియో స్పేస్‌ఫైబర్‌ను కూడా చేర్చినట్లు కంపెనీ తెలిపింది. ఇప్పటికే ఎలాంటి జాప్యం లేని, వేగవంతమైన ఇంటర్నెట్‌ను, ఎంటర్‌టైన్‌మెంట్ సేవలను ప్రాంతంతో సంబంధం లేకుండా అందిస్తున్నట్లు పేర్కొంది. తాజా శాటిలైట్ నెట్‌వర్క్‌తో జియో ట్రూ 5జి సేవలు కూడా దేశంలోని ప్రతి ప్రాంతానికి అందుతాయని వివరించింది. ప్రపంచంలో తాజా 'మీడియం ఎర్త్ ఆర్బిట్' శాటిలైట్ టెక్నాలజీ కోసం జియో ఎస్ఇఎస్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు జియో తెలిపింది.



గిగాబిట్, స్పేస్ నుంచి ఫైబర్ తరహా సేవలను అందించగల ఎంఇఒ ఉపగ్రహాల కూర్పు ఇదొక్కటేనని పేర్కొంది. తద్వారా జియోకు ఎస్ఇఎస్‌కు చెందిన ఒ3బి, ఒ3బి ఎంపవర్ శాటిలైట్ల నెట్‌వర్క్‌ను యాక్సెస్ లభిస్తుందని తెలిపింది.

దీంతో దేశవ్యాప్తంగా అత్యంత కచ్చితత్వంతో ఈ అత్యాధునిక సాంకేతికతతో బ్రాడ్‌బ్యాండ్ సేవలను అందిస్తున్న ఏకైక సంస్థగా జియో నిలుస్తుందని పేర్కొంది. జియోస్పేస్ ఫైబర్ సామర్థ్యాన్ని ప్రదర్శించేందుకు ఇప్పటికే నెట్‌వర్క్‌లో గుజరాత్ గిర్, ఛత్తీస్‌గఢ్, కోర్బా, ఒడిశా నవరంగాపూర్, అసోం ఒఎన్‌జిసి జోర్హాట్ వంటి మారుమూల ప్రాంతాలనుచేర్చినట్లు జియో తెలిపింది. 'భారత్‌లో లక్షలాది ఇళ్లు, వ్యాపారాలకు జియో బ్రాడ్ బ్యాండ్ ఇంటర్నెట్ సేవలను ప్రారంభించాం. ఇప్పటివరకుఇంటర్నెట్ అనుసంధానతకు దూరంగా ఉన్న లక్షలాది మందికి కూడా జియోస్పేస్ ఫైబర్‌ద్వారా సేవలనువిస్తరిస్తున్నాం. జియోస్పేస్ ఫైబర్‌తో ఎవరైనా, ఎక్కడి నుంచైనా కొత్త డిజిటల్ సమాజంలో చేరి గిగాబిట్ యాక్సెస్‌తో ఆన్‌లైన్ ద్వారా ప్రభుత్వ, విద్య, ఆరోగ్య, వినోదాత్మక సేవలను పొందొచ'ని ఆకాశ్‌అన్నారు.

# వాణిజ్యం

## వన్‌వెబ్ శాటిలైట్ బ్రాడ్‌బ్యాండ్ సేవలు: సునీల్ మిట్టల్

**న్యూఢిల్లీ, అక్టోబరు 27:** వన్ వెబ్ శాటిలైట్ కమ్యూ నికేషన్ సేవలు వచ్చే నెల దేశవ్యాప్తంగా అందుబాటులోకి రానున్నాయని భారతీ ఎయిర్‌టెల్ చైర్మన్ సునీల్ మిట్టల్ తెలిపారు. ఇండియా మొబైల్ కాంగ్రెస్ ప్రారంభ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గతేడాది 5జి సేవలను ఎయిర్‌టెల్ ప్రారంభించిందని, ఇప్పటి వరకు 5వేల నగరాలు, పట్టణాలు, 20వేల గ్రామాల్లో సేవలు అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. ఈ సందర్భంగా శాటిలైట్ బ్రాడ్‌బ్యాండ్ సేవల గురించి మిట్టల్ మాట్లాడారు. వన్‌వెబ్ ప్రపంచంతోపాటు దేశానికిసేవలు అందించడానికి సిద్ధమైందని సునీల్ మిట్టల్ తెలిపారు. దీని ద్వారా దేశంలో ఏ మారుమూల ప్రదేశంలోనైనా, ఎవరైనా ఈ సేవలు పొందొచ్చని చెప్పారు. వచ్చేనెల నుంచి ఈసేవలు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. భారతీ ఎయిర్‌టెల్‌కు చెందిన వన్‌వెబ్ లండన్‌కు చెందిన యూటెల్ శాట్ కంపెనీలో విలీనం అయింది. విలీన సంస్థలో ఎయిర్‌టెల్ 21.2శాతం వాటాతో అతిపెద్ద వాటాదారుగాఉంది. భూ సమీప కక్ష్యలోని 618 శాటి లైట్ల ద్వారా వన్‌వబ్ ప్రపంచవ్యాప్తంగా ఇంటర్నెట్ సేవలు అందించనుంది. దేశవ్యాప్తంగా 5జి సేవల ప్రారంభం, 4జి విస్తరణ కోసం పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టనున్నట్లు ఆదిత్యా బిర్లా గ్రూప్ చైర్మన్ కుమార్ మంగళం బిర్లాచెప్పారు. మొబైల్ కాంగ్రెస్ సదస్సులో ఈ మేరకు ఆయన మాట్లాడారు.

## అధిక రిస్క్ ఫండ్ ప్రారంభించాలని కోరిన సెబి!

**ముంబై, అక్టోబరు 27:** కేపిటల్ మార్కెట్ రెగ్యులేటర్, సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి) అధిక రిస్క్‌తో కూడిన కొత్త మ్యూచువల్ ఫండ్‌ని ప్రవేశపెట్టాలని ప్రతిపాదించింది. ఇది అధిక రాబడిని పొందే అవకాశాన్ని అందిస్తుందని పేర్కొంది. ఇందుకు సంబంధించి అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఆఫ్ ఇండియాకు సెబి లేఖ రాసింది. సెబి మొదట ఎఎంఎఫ్ఐతో జరిగిన సమావేశంలో ఈ ప్రతిపాదనను ముందుకు తెచ్చింది. చాలా మంది పెట్టుబడిదారులు-అధిక రాబడిని సంపాదించే రేసులో అధిక రిస్క్ పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ సర్వీసెస్‌కి లేదా కొన్ని సార్లు నమోదు కాని సలహాదారుల వద్దకు వెళుతున్నారని సెబి ఆందోళన వ్యక్తం చేసింది. స్టాక్స్ వంటి సాధనాల్లో పెట్టుబడి పెట్టడానికి అనుమతించే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు. రూ.45 లక్షల కోట్ల భారతీయ ఎంఎఫ్ పరిశ్రమలో ఇప్పుడు ఈ కొత్త కేటగిరీ ఎలా ఉంటుందో-లేదో ఎలా ఉండాలో అనే దానిపై చర్చలు మొదలయ్యాయి. అటువంటి పథకాలు డిఫాల్ట్ అయితే లేదా వారి అధిక రిస్క్ వ్యూహాల కారణంగా చాలా డబ్బును పోగొట్టుకుంటే, ఫండ్ హౌస్ బ్రాండ్ మాత్రమే కాకుండా 'మొత్తం ఎంఎఫ్ పరిశ్రమపై కూడా' ప్రభావం చూపుతుందని వారు భయపడుతున్నారు. చిన్న పెట్టుబడిదారులు అధిక రిస్క్ వ్యూహాల ద్వారా లాగబడకుండా చూసుకోవడానికి, సెబి ఈ కొత్త కేటగిరీ ప్రతిపాదన నెరవేరితే అధిక కనిష్ట పెట్టుబడి అవరోధాన్ని కలిగి ఉండాలని ప్రతిపాదించింది.

ఇలా కాకుండా మ్యూచువల్ ఫండ్స్ అధిక రిస్క్ ఉత్పత్తిని ప్రారంభించినట్లయితే, పెట్టుబడిదారులు మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టే అవకాశం ఎక్కువగా ఉంటుందని సెబి పేర్కొన్నట్లు తెలిసింది. ఈ ఫండ్ పెట్టుబడి పెట్టగల సాధనాలను సెబి పేర్కొనలేదు. 'విషయాలు ఇంకా సంప్రదింపుల దశలో ఉన్నాయి' అని ఈ అధికారి తెలిపారు. కానీ ఎంఎఫ్ పరిశ్రమ అధికారులు, అటువంటి పథకం మొమెంటం



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.